ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

మంగళవారము, ఫిబ్రవరి 28, 2006

12 వ శా.స. VI స. వాల్యూం -- II నంబరు --4

శక సంవత్సరము - 1927, ఫాల్గుణం - 9

## TUESDAY, THE 28th FEBRUARY, 2006

12 L.A. VI S. VOL-- II No. - 4

9 - Phalgun , 1927 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా.(శ్రీమతి) కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి. నరేంద్ర కుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( ఆరవ సమావేశము : పదవరోజు )

మంగళవారము, ఫిబ్రవరి **28, 2006**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపుగుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు(అనుబంధము -1)
3. సభా కార్యక్రమము
4. 2006-07 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ (కొనసాగింపు)
5. ప్రకటన
6. 2006-07 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ (కొనసాగింపు)


---------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: The adjournment motion notice given by Dr. N. Janardhan Reddy and others regarding utilisation of Godavari Waters has been disallowed.

The adjournment motion notice given by Dr. G. Vijaya Rama Rao and others regarding " A just quota of Krishna Waters for the projects in Telangana Region in the context of hearings before the Brajesh Kumar Tribunal " has been disallowed.

The adjournment motion notice given by Sri Nomula Narasimhaiah and others regarding Reconstitution of Regional Development Boards for the removal of regional disparities in the context of lack of basic minimum facilities to the people has also been disallowed.

The adjournment motion notice given by Sri Chada Venkat Reddy and others regarding the constitution of Regional Development Boards for all round development of the State in the context of growing regional disparities and the likely dispute in the utilisation of Godavari Waters has been disallowed.

The adjournment motion notice given by Sri G. Kishan Reddy regarding protection of interest of the State in the context of the arguments before the Krishna Water Tribunal by the States of Karnataka and Maharashtra to prevent the construction of projects in our State has been disallowed.

The adjournment notice given by Sri Komireddi Ramulu regarding increasing the height of Rallavagu Project to irrigate entire lands in Koratla and Kathlapur Mandals has also been disallowed.

(ఈ సందర్భంగా తెలుగుదేశం, సి.పి.ఐ, సి.పి.ఐ.(ఎమ్), టి.ఆర్.ఎస్., బి.జె.పి.లకు చెందిన గౌరవసభ్యులు తమతమ స్థానాలనుండి లేచి వాయిదా తీర్మానాలలో ఇచ్చిన అంశాలను చర్చకు తీసుకోవాలని పట్టుపట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం, టి.ఆర్.ఎస్. సభ్యులు ప్లకార్డ్లు ప్రదర్శించారు.)

శ్రీ ఎమ్.ఎ. గఫూర్ (కర్నూలు): అధ్యక్షా, రీజినల్ ఇంబేలన్స్‌లు ఉన్నాయి. దీనిపై ఈరోజు చర్చకు తీసుకోండి.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ) : ఈనాడు తెలుగుదేశం ప్రాధాన్యతగల అంశం ప్రస్తావించింది సర్.

డా. జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్): కృష్ణానది జలాల్లో తెలంగాణా ప్రాంతానికి న్యాయమైన వాటాను కేటాయించటానికి బ్రజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌ముందు ప్రతిపాదించవలసిన అవసరం ఉన్నది.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): సమగ్రాభివృద్ధి లేక అల్లాడుతున్నారు. ప్రాంతీయ అసమానతలు ఉన్నాయి. పాదయాత్రలు చేస్తున్నారు.

MR. SPEAKER: All the matters are important.

(అంతరాయం)

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి) : అధ్యక్షా, రీజినల్ ఇంబేలెన్స్‌లు ఉన్నాయి. ప్రాంతీయబోర్డ్‌లను ఏర్పాటుచేయటంపై ప్రభుత్వాన్ని స్పందించమనండి.

మిస్టర్ స్పీకర్: వెంకటరెడ్డిగారు, నర్సింహయ్యగారు, కేశవ్‌గారు, విజయరామారావుగారు, కిషన్‌రెడ్డిగారు, రాములుగారు all the matters are of paramount importance. The question is - ఈ అంశాలను ఏ రోజు ఏవిధంగా చర్చించాలనేదే. I will convene one more BAC meeting. If possible, 2nd తరువాత మరలా బి.ఎ.సి. పెడదామని అనుకున్నాము. మొదటి బి.ఎ.సి. సమయంలోనే if need be, 2nd BAC పెట్టాలని అనుకున్నాము.

Kesav garu, Janardhana Reddy garu, even the subject of Irrigation Projects came up for discussion on that day. After 2nd, if need be, we will have another BAC meeting. I will convene BAC meeting after 2nd. ఇప్పుడు లేవనెత్తిన అంశాలన్నీ ఏ రోజు ఏవిధంగా టేకప్ చేయాలో we will finalise in the BAC.

శ్రీ నోములు నర్సింహయ్య: ప్రాంతీయ అసమానతలు చెప్పటానికి వీలుకాకుండా పెరిగిపోతున్నాయి. పాదయాత్రలు చేస్తున్నారు. కనీసం ఆ విషయాలు చర్చకు రావటంలేదు.

మిస్టర్ స్పీకర్: రీజినల్ డిస్పారిటీస్, గోదావరి వాటర్స్, కృష్ణా వాటర్స్, అదేవిధంగా మిగిలిన ఇష్యూస్ కూడా ఉన్నాయి. వాటన్నింటిని చర్చించటం కోసం I will call for the BAC and finalise the agenda.

డా. జి. విజయరామారావు: బచావత్ ట్రిబ్యునల్‌ద్వారా తెలంగాణా ప్రాజెక్ట్‌లకు నీటి కేటాయింపులు సక్రమంగా జరగలేదు. ఈసారి బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ముందు అయినా తెలంగాణా ప్రాంత అవసరాలను ప్రతిబింబించాలి.

మిస్టర్ స్పీకర్: ఫ్లోర్ లీడర్స్ అందరూ కలసి కూర్చుని డిసైడ్ చేయవచ్చు. ఇందులో అనుమానం లేదు. 2nd తరువాత I will call for another BAC meeting and finalise the agenda.

శ్రీ నోముల నర్సింహయ్య: రోశయ్యగారిని ఏదైనా ఒక మాట చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్: స్పీకర్‌కంటే రోశయ్యగారు చెబితేనే మీకు బాగుంటుందా? దీంట్లో ఏదైనా dispute ఉంటే, ambiguity ఉంటే the Legislative Affairs Minister will definitely comment. After 2nd I will convene BAC and finalise the agenda.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య: ఇమ్మీడియెట్‌గా షార్ట్ డిస్కషన్‌లో తీసుకోమనండి.

శ్రీ ఇ. దయాకరరావు (వర్ధన్నపేట) : స్పీకర్ సర్, కనికరం చూపించండి.

డా. జి. విజయరామారావు: గతంలో బచావత్ ట్రిబ్యునల్ ముందు …………………..

(అంతరాయం)

MR. SPEAKER: I am not going into the subject. మీరందరూ సూచించినమేరకే ఆరోజు నిర్ణయం చేశాము. 2nd తరువాత బి.ఎ.సి. పెడదామని అనుకున్నాము. I will convene BAC and finalise the agenda.

(అంతరాయం)

Do you want to waste time like this? I came to your rescue and I said that I would convene BAC again and sort out the problems.

శ్రీ ఇ. దయాకరరావు: ఈరోజు చర్చ పెట్టండి సర్.

శ్రీ నోముల నర్సింహయ్య: గోదావరి జలాల వినియోగం, ప్రాంతీయ అసమానతలు ఒకటే. దీనిపై షార్ట్ డిస్కషన్ పెట్టండి.

మిస్టర్ స్పీకర్: ఏ సబ్జక్ట్, ఏ రోజు చర్చకు తీసుకోవాలో మనందరం కలసి మాట్లాడి నిర్ణయం చేద్దాము. It has been agreed to have a discussion on the Projects. I will definitely convene B.A.C., meeting and after taking the opinion of all the Floor Leaders, I will fix up the agenda.

శ్రీ కె. రోశయ్య: సర్, గౌరవసభ్యులకు ఒక్క విషయం మనవిచేయదలచాను. కృష్ణా వాటర్‌లో ఏ రీజియన్‌కు ఎంత ఎలొకేషన్ అనేది మనం చర్చిద్దామని మిత్రులు చెబుతున్నారు. ఒకవైపు కృష్ణావాటర్ ట్రిబ్యునల్‌వద్ద వాద ప్రతివాదనలు జరుగుతున్నాయి. అందరం కలసి ఎక్కువ వాటా మన రాష్ట్రానికి సంపాదించేదానికి సమిష్టిగా కృషిచేసి ఆవిధంగా తెచ్చుకున్న తరువాత ఏ రీజియన్‌కు ఎంత కేటాయించాలనేది అక్కడ ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మనలో మనం చర్చించుకుందాము. పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటకలు మనమీద దండెత్తుతున్న పరిస్థితుల్లో ట్రిబ్యునల్‌ముందు మన వాదనను గట్టిగా, పటిష్టంగా వినిపించి కొంత అదనంగా నీరు సంపాదించుకునే ప్రయత్నం సమిష్టిగా చేయాలి. లేకపోతే రాష్ట్ర ప్రయోజనాలకు భంగంకలుగుతుంది. గోదావరి వాటర్స్‌కు సంబంధించి షార్ట్ డిస్కషన్‌లో పెడదామని అన్నారు. ఆ డిస్కషన్‌లో దానిని కవర్‌చేసుకోవచ్చు. కృష్ణావాటర్‌కు సంబంధించినంతవరకు ముఖ్యంగా విజయరామారావు మిగిలిన స్నేహితులకు నేను చెప్పేదేమంటే ఇప్పుడు డిస్కస్‌చేసుకుని ఎక్కడైతే వాదనను పటిష్టంగా వినిపించాలో అక్కడ వెనుకపడిపోయేందుకు ఆస్కారం కల్పించవద్దు. మనం ట్రిబ్యునల్‌ముందు ఫైట్‌చేసి మన రాష్ట్ర వాటా ఎంతమేరకు తెచ్చుకోవటానిక అవకాశం ఉంటే అంతమేరకు తెచ్చుకునేందుకై కలసి ప్రయత్నం చేద్దాము. మీకేమైనా ప్రత్యేకమైన ఆలోచనలు ఉంటే ఇరిగేషన్ మినిస్టర్‌గారికి, ఛీఫ్ మినిస్టర్‌గారికి దయచేసి చెప్పండి. మీ సలహాలను కూడా తీసుకుని గవర్నమెంట్ ఆలోచన, మనందరి ఆలోచనలను కూడా తీసుకుని సమిష్టిగా తీసుకుని రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటానికి, రాష్ట్రానికి అదనంగా తీసుకురావటానికి వీలైనంత వాటర్ తీసుకురావటానికి ప్రయత్నం చేద్దాము.

MR. SPEAKER: We will have BAC after 2nd.

ఉ.8.40

SRI K. ROSAIAH: Yes, sir. తమరు చెప్పిన ప్రకారం బి ఎ సి లో డిస్కస్ చేసుకొని డిసైడ్ చేద్దాం.

MR. SPEAKER: (Addressing the Hon'ble Members belonging to T.D.P) Even Godavari Waters will be taken up in the discussion.

(Interruptions from Sri G. Kishan Reddy)

On 2nd I will convene B.A.C. meeting and we will finalise the agenda.

(Interruptions from Sri T. Devender Goud)

In consultation with all the Floor Leaders, we will finalise the agenda in the B.A.C.

SRI T. DEVENDER GOUD (Medchal) : Why don't you convene the B.A.C., tomorrow itself?

MR. SPEAKER: It is a question of two days. In the first B.A.C., meeting itself, it was agreed that discussion will be taken up on the subject. In order to decide the time and date, I will convene B.A.C. on 2nd. Accordingly, we will finalise the agenda in a day or two.

(Interruptions)

That is enough.

(At this juncture, the Hon'ble Members belonging to T.R.S., rushed to the podium and demanded to take up their adjournment motion for discussion)

Vijaya Rama Rao garu, the Legislative Affairs Minister was very clear. We will take up. సెకండ్న బి ఎ సి జరుగుతుంది కాబట్టి ఆ రోజున డిసైడ్ చేద్దాము.

(Interruptions)

Will you please listen to what I am saying? I have decided to convene B.A.C. on 2nd and we will finalise the entire agenda. ఎప్పుడెప్పుడు ఏమేమి డిస్కస్ చేయాలనేది టైమ్ కూడా డిసైడ్ చేద్దాము. నేను సబ్జెక్ట్‌లోకి వెళ్లడం లేదు. I am only trying to facilitate the subject for discussion. It has been very clear now. You all have to agree. Day after tomorrow, I will call for the B.A.C.

(Interruptions from Dr. G. Vijaya Rama Rao)

విజయరామారావుగారూ, ఏ సబ్జెక్ట్ అయినా It has to come through proper rule. You don't quote any rule. I have already suggested you that we will finalise the agenda in the B.A.C.

(Interruptions)

For raising any matter you have to either quote a rule or procedure or precedent. Unless you cooperate, how can I run the House?

(Interruptions)

When I have made a provision for you ...... బి ఎ సిలో చర్చించిన మీదట ఆ ఇష్యూస్ హౌస్‌లో చర్చించాలా, ఫ్లోర్ లీడర్స్ మీటింగ్‌లో చర్చించాలా లేకపోతే ఆల్ పార్టీ మీటింగ్‌లో చర్చించాలా అనేది నిర్ణయం చేద్దాము. You have to cooperate with the chair. I am not disputing the subject. I am only tryinng to facilitate the discussion on the matter.

డా. జి విజయరామా రావుః బచావత్ ట్రిబ్యునల్ అవార్డు మేరకు తెలంగాణా ప్రాంతానికి క్రిష్ణా జలాల్లో రావలసిన వాటా సక్రమంగా వచ్చిందా ప్రభుత్వాన్ని స్పష్టంగా చెప్పమనండి సార్? మళ్లీ ఇప్పుడు కూడా అదే అన్యాయం జరగబోతున్నది సార్........

(ఈ దశలో తెలంగాణా రాష్ట్ర సమితికి చెందిన గౌరవ సభ్యులు కొందరు స్పీకర్ పోడియం వద్దకు చేరుకుని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు.)

మిస్టర్ స్పీకర్ః ఏం పద్ధతండీ ఇది? All the options available before the chair have been put to you. What is this? You have to be sensitive. What did I say? I have made it clear that B.A.C. will be convened. సెకండ్‌న జరిగే బి ఎ సిలో కూర్చొని ఇష్యూస్ అన్నీ డిసైడ్ చేద్దామని చెప్పిన తరువాత కూడా ఈ విధంగా చేయడమనేది this is very bad.

(Interruptions)

The House is adjourned for ten minutes.

**(Then the House was adjourned at 8.46 a.m. for ten minutes)**

**THE HOUSE REASSEMBLED AT 9.30 A.M. WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR**

MR. SPEAKER: Short Discussion on "Jalayagnam" will be taken-up on Thursday, the 02nd March, 2006.

డా. జి. విజయరామారావు : తెలంగాణా ప్రాజెక్టులకు వాటర్ ఎలోకేషన్ ఎంతో చెప్పమనండి సార్.

MR.SPEAKER: Now, Single Supplementaries.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### జాతీయ ఉపాధి హామీ పథకం అమలు

ప్రశ్న నెం.81(4805)

sri/Smt. S. Udayabhanu (Jaggaiahpet), Anam Vivekananda Reddy (Nellore), Adala Prabhakara Reddy (Sarvepalli), K. Vishnuvardhan Reddy (Alluru), Magunta Parvathamma (Kavali), Anam Ramanarayana Reddy (Rapur), and M. Chandrasekhar Reddy (Udayagiri) - Will the Hon'ble Minister for Rural Development, Rural Water Supply and Employment Generation be pleased to state:

a) Whether there is any proposal to make contract appointments to assist to the authorities in implementing the National Employment Guarantee Programme:
b) If so, the details of the proposals; and
c) The number of persons will be appointed on contract basis and the remuneration offered to them?

**MINISTER FOR RURAL DEVELOPMENT(BY SRI D. SRINIVAS):**

a) Yes Sir,

b) One Programme Officer will be recruited for each Mandal in all the 13 Districts where Andhra Pradesh Rural Employment Guarantee Scheme is under implementation. It is proposed to recruit 75% of Program Officers on contract basis and 25% on deputation from other Government Departments. Two Computer Operators will be recruited for every Mandal to assist the Program Officer and MPDO in implementation of the programme. Three Technical Assistants in each Mandal will be recruited to prepare the estimates, to take the measurements of the works and extend technical assistance to Gram Panchayats in implementation of the programme.

c) It is proposed to recruit the persons for the following posts on contract basis to implement the Andhra Pradesh Rural Employment Guarantee Scheme

| **At mandal level** | **Nos.** | **Remuneration offere** |
|---|---|---|
| Program Officers | 490 | Rs. 9,000/- incl. fixed TA |
| Computer Operators | 1314 | Rs. 4,000/- per month |
| Technical Assistants | 1971 | Rs. 4,000/- + 1,000 per month for fixed TA. |

In addition, about 100 professionals will be taken on contract to work in the District EGS units and at State Level. It is also proposed to position one Field Assistant at every Gram Panchayat on fixed honorarium of Rs. 1200/- per month. The person will be engaged by the Gram Panchayat.

శ్రీ ఎస్. ఉదయభాను : అధ్యక్షా, ఈ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అమలు చేస్తున్నాయి. ఎంతో ప్రతిష్టాకరమైన ఈ పథకాన్ని మన రాష్ట్రానికి కూడా తీసుకొచ్చారు. గత తెలుగుదేశం ప్రభుత్వం తమ పాలనలో గ్రామీణ ప్రాంతాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసి, గ్రామాలలో నివశించే పేద వర్గాలవారికి, కూలీలకు సరైన ఉపాధి కల్పించడంలో పూర్తిగా విఫలమైంది. దాని పర్యవసానంగా పేదలంతా పల్లెటూర్లను విడచిపెట్టి పట్టణ ప్రాంతాలకు వెళ్లడం, అక్కడ వారికి సరైన జీవనోపాధి లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ చివరికి ఆకలి చావులకు గురికావడం జరిగింది. వాటన్నింటినీ కూడా ఆనాడు ప్రతిపక్షంలో వున్న ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారు తన సుదీర్ఘ పాద యాత్రలో ప్రత్యక్షంగా చూసి ఇటువంటి పరిస్థితి రాష్ట్రంలో మళ్లీ రాకూడదని భావించి నేడు ఒక వినూత్నమైన పథకాన్ని రాష్ట్రానికి తీసుకొచ్చారు. గ్రామీణ ప్రాంతాలలోని పేద వర్గాలకు, కూలీలకు ఇది ఒక మంచి అవకాశం . చాలా మంచి పథకం ఇది. మీ వల్ల(తెలుగుదేశ) కాలేదు. మన ముఖ్యమంత్రిగారు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈ పథకాన్ని రాష్ట్రానికి తీసుకొచ్చారు. దీని రాష్ట్రంలో 13 జిల్లాలలో అమలు చేస్తున్నారు. ఈ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మొట్టమొదటిసారిగా డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డిగారు రాష్ట్రానికి తీసుకొచ్చారు. ఈ పథకాన్ని రాష్ట్రంలో చేవెళ్లలో ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్‌గారు ప్రారంభించగా దాన్ని మన ప్రభుత్వం అమలు చేస్తోంది. రాష్ట్రంలో 13 వెనుకబడిన జిల్లాలను ఎంపిక చేసి, ఆ జిల్లాల్లో నివశించే పేద వర్గాల వారికి పని కల్పించడానికి గ్రామ సభలు నిర్వహించి, వాటి ద్వారా వారికి పని కల్పించే నిమిత్తం జాబ్ కార్డులు ఇచ్చారు. ఈ జాబ్ కార్డులు ఇచ్చిన వారికి ఆ జిల్లాలలో ఎప్పటి నుంచి పనులు కల్పిస్తారు? జాబ్ కార్డులున్న వారందరికీ పని కల్పిస్తారా? వారికి కనీస వేతనం ఎంత ఇస్తారు? ఆ కనీస వేతనాలను ఎవరి ద్వారా పంపిణీ చేస్తారు? గతంలో పనికి ఆహార పథకంలో దుర్వినియోగం జరిగినట్లు కాకుండా, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది కాబట్టి, ఈ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని విజయవంతం చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీదే వుంది. జాబ్ కార్డులు ఎవరి ద్వారా ఇస్తారు? దీనికి ప్రభుత్వం ఎవరిని నియమించారు? ఈ పథకం మానీటరింగ్ కోసం ఎవరిని నియమించారు? దీన్ని అమలు చేయడానికి, పనులు చేపట్టడానికి ఏమైనా నిధులు మంజూరు చేశారా? మన రాష్ట్రంలో ఈ పథకాన్ని అమలు చేయడానికి ఎన్ని నిధులు కేటాయించారు, అందులో కేంద్రం వాటా ఎంత,రాష్ట్రం వాటా ఎంత? ఏఏ జిల్లాలకు ఎంతెంత కేటాయించారు? ఇప్పటివరకు జాబ్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య ఎంత? దయచేసి ఈ వివరాలు చెప్పాలని మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, వాస్తవంగా జాతీయ స్థాయిలో పొట్ట చేతపట్టుకుని పోయే పేద వారిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్ణయించడం, దీంట్లో భాగంగా ఇంట్రెస్ట్ తీసుకుని రాష్ట్రంలో 13 జిల్లాలలో ఈ పథకాన్ని అమలు చేయడంలో మన ముఖ్యమంత్రిగారి పాత్ర చాలా గొప్పగా వుంది. ఎక్కడికక్కడ వలసలను ఆపడం, లేదా పనులు లేనందు వల్ల పస్తులుంటూ ఆకలి చావులకు గురికావడం, ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులను అధిగమించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. జాబ్ కార్డ్స్ ఎవరికైతే ఇస్తామో, వారు ఏ రోజైతే మేము పని చేయడానికి సిద్ధంగా వున్నామని అప్లై చేసుకుంటారో, పదిహేను రోజుల లోపల వారికి పని కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంది. ఒకవేళ వారికి ఉపాధి కల్పించలేకపోతే First month లో 25% of wage , from second month onwards 50% of wage నిరుద్యోగ భృతి ఇవ్వవలసిన అవసరం వుంది. ఒకరోజు వేతనం క్రింద రూ. 80 లు ఇవ్వడం జరుగుతుంది. అయితే కేవలం పనికి వెళ్లినంత మాత్రాన డబ్బులు ఇవ్వడం జరగదు. నిబంధనల మేరకు ఏదైతే పని చేయవలసి వుంటుందో ఆ పని చేసినపుడే రూ. 80 లు ఇవ్వడం జరుగుతుంది. ఆవిధంగా చేయకపోతే ఈ పథకం కూడా దుర్వినియోగం అయ్యే అవకాశం వుంది. ఈ పథకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వాటా 10 శాతం, కేంద్ర ప్రభుత్వం వాటా 90 శాతం వుంటుంది. ఇప్పటి వరకు 34 లక్షల అప్లికేషన్స్ వచ్చాయి. రాష్ట్రంలో ఈ పథకం అమలుకు కేంద్ర ప్రభుత్వం ఎంత కేటాయించిందనే ప్రశ్న ఉత్పన్నం కాదు, ఎందుకంటే ఎంత డబ్బు అవసరముంటే అంత డబ్బును ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా వుంది. మనం పది శాతం ఖర్చు చేయవలసి వుంటుంది కాబట్టి అవసరాన్నిబట్టి వీలైనంత డబ్బును బడ్జెటులో పొందుపరచడం జరుగుతుంది.

శ్రీ ఎస్. ఉదయభాను : అధ్యక్షా, ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వ నిధులున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మినిమమ్ వేజెస్ ఎంత నిర్ధేశించారు? పని చేసే స్త్రీలకు, పురుషులకు ఒకే వేతనం ఇస్తారా? లేక ఏదైనా తేడా వుందా?

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, మినిమమ్ వేజెస్ నిబంధనల మేరకు రూ. 80 లు ఫిక్స్ చేయడం జరిగింది. స్త్రీలకు, పురుషులకు ఇద్దరికీ కూడా సమానంగా వేతనాలు ఇవ్వబడుతాయి. దీంట్లో వ్యత్యాసం ఏమీ లేదు.

MR.SPEAKER: Question No. 82(5335) is postponed at the request of the Member.

## తెలుగు గంగ ప్రాజెక్టులో 38,39వ బ్లాకుల నిర్మాణం

ప్రశ్ననెం.83(4785)

Sri D.L.Ravindra Reddy (Maidukur), K. Prabhavathamma (Rajampet) & E. Prathap Reddy (Atmakur ) - Will the Minister for Major and Medium Irrigation be pleased to State:

a) Whether it is a fact that seven thousand acres are getting benefitted in Cuddapah and Kurnool Districts, if 38th and 39th blocks under Telugu Ganga Project were taken-up;
b) if so, the reasons for not taking up 38th and 39th blocks; and
c) whether there is any proposal before the Government to take-up under AIBP?

**Minister for Major & Medium Irrigation( Sri P. Laxmaiah )**

a) No, Sir, About 4670 Acres are getting benefitted in Cuddapah District,
b) The survey work under these two blocks is taken-up and after the survey, the work will be grounded
c) No. Sir.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి : అధ్యక్షా, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నీటిపారుదల రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారనడానికి ఈ ప్రశ్నే మంచి ఉదాహరణ . తెలుగుగంగ ప్రాజెక్టు పనులు మేమే మొదలు పెట్టాం, మేమే దీని క్రింద మొట్ట మొదటిసారిగా ఆయకట్టును డెవలప్ చేశామని చెబుతున్నారు. ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ తెలుగుగంగ ప్రాజెక్టు మీద దృష్టిని కేంద్రీకరించి, జల యజ్ఞంలో భాగంగా మొత్తం ఆయకట్టును రెండు, మూడు సంవత్సరాలలో తీసుకరావడానికి ప్రయత్నం చేస్తున్నారు.

ఉ.9.40

తెలుగు గంగ ప్రాజెక్టు ఎప్పుడు మొదలు పెట్టారు? 2004 వరకు ఎంత ఖర్చు పెట్టారు? 2004 వరకు ఎంత మేర ఆయకట్టుకు నీళ్ల ఇచ్చారు? అంటే మంత్రిగారు ఇంగ్లీషులో ఇచ్చిన ఆన్సర్‌లో నో సర్,4670 ఎకరాస్ ఆర్ గెటింగ్ బెనిఫిటెడ్ ఇన్ కడప డిస్ట్రిక్ట్. దీనిని తెలుగు సమాధానంలో చూసినట్లయితే లేదండీ, కడప జిల్లాలో దాదాపు 4670 ఎకరాలు లబ్ధి పొందుతున్నాయని అన్నారు. ఇక్కడ గెటింగ్ బెనిఫిటెడ్ ఇంకా ఇవ్వలేదు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఎన్నిసార్లు జన్మభూమి కార్యక్రమాలు పెట్టారు? ఏ జన్మభూమి కార్యక్రమంలో ఈ ఆయకట్టుకు నీరు రావడం లేదని ఎవరూ చెప్పలేదు. కాని మా ముఖ్యమంత్రిగారు గత సంవత్సరం ప్రజాపథంలో బాగంగా ఈ వాస్తవం గుర్తుకు వచ్చింది. మైదుకూరు నియోజక వర్గంలో కర్నూలు జిల్లా ప్రాంతంలో ఇడమడక,నారాయణపల్లి, కిష్టం పల్లి,బాయనపల్లి, కనగూడూరులో ప్రజా పథంలో ప్రజలు మా దృష్టికి తెచ్చారు. ముఖ్యమంత్రిగారికి చెబితే తెలుగుగంగ ప్యాకేజిలో లేదని ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని ఆ పనులు మొదలు పెట్టమని అన్నారు. గత సంవత్సరం సెప్టెంబర్‌లో 14న ప్రజాపథంలో భాగంగా ముఖ్యమంత్రిగారు శ్రద్ధ తీసుకొని 38, 39 బ్లాకులలో ఆయకట్టు ఏమైందని? పనులు ఎప్పుడు మొదలు పెడుతున్నారని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దయచేసి మంత్రిగారు స్పందించి ఈ పనులు త్వరితగతిన చేయించాలని కోరుతున్నాను. జవాబులో పని చేపట్టడమయిందని అన్నారు. పనులు ఎప్పుడు మొదలు పెడతారు? ఎప్పుడు పూర్తి చేస్తారు? 4670 ఎకరాలు కాదు, 7000 ఎకరాలు వాస్తవమా, కాదా? ఎంత కాలంలో ఈ పనులు పూర్తి చేస్తారు?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: తెలుగు గంగ పథకం ప్రారంభించిన నాటి నుండి 2004 వరకు సమారు 21 సంవత్సరాలలో మొత్తం రు.1650 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. దీనిలో రు.580 కోట్లు తమిళనాడు షేర్ మన రాష్ట్ర ప్రభుత్వానికి అందచేశారు. 2004 మే వరకు అంటే 21 సంవత్సరాలలో 48వేల ఎకరాలకు సాగునీరు అందించే కార్యక్రమం చేపట్టబడింది. 1995లో మొదటి సారిగా 6వేల ఎకరాలకు, 2004 వరకు దాదాపు 48 వేల ఎకరాలకు నీరు అందివ్వడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 48వేల ఎకరాలకు నీరు అందించడం జరిగింది. ఇందులో కడుపకు 10 వేల ఎకరాలకు, కర్నూలు 23వేల ఎకరాలకు, చిత్తూరు 5 వేల ఎకరాలకు, నెల్లూరు 10వేల ఎకరాలకు నీరు అందిస్తుంది. 2006 రబీ నాటికి లక్షాయాభైవేల ఎకరాలకు నీరు అందించడానికి ప్రభుత్వం పనులు పూర్తి చేస్తుంది. అందులో కర్నూలు26వేల ఎకరాలకు, కడప 5వేల ఎకరాలకు, చిత్తూరు 65 వేల ఎకరాలకు, నెల్లూరు 65 వేల ఎకరాలకు నీరు అందిస్తాము. కడప ఆయకట్టుకు సంబంధించి ఆలస్యం జరిగింది. దానిని గుర్తించి సర్వే కూడా ఆర్డర్ చేశాము. 1,2 నెలల్లో సర్వే పూర్తి అవుతుంది. సర్వే అయిన తరువాత టెండర్సు పిలిచి పనులు మొదలు పెడతాము. దీనిలో ఆందోళన అవసరం లేదు.

డా. డి.ఎల్.రవీంద్రారెడ్డి: నెక్స్ట్ రబీకి 4670 ఎకరాలకు నీటి సరఫరా చేస్తారా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: తెలుగు గంగ పథకంలో బాగంగా లక్షా యాభై వేల ఎకరాలకు నీళ్లు అందించే కార్యక్రమం రబీలో చేస్తాము. తన నియోజక వర్గంలో ఉన్న 4670 ఎకరాలు చాల ప్రత్యేకంగా అడిగారు. ఏప్రిల్ మాసంలో త్వరితగతిన చేస్తాము.

## పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం

ప్రశ్న నెం . 84(5177)

శ్రీ పి. కేశవ్ – గౌరవనీయులైన రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ. రాష్ట్రంలో గత సంవత్సరం సెప్టెంబరు నుండి డిసెంబరు వరకు సంభవించిన భారీ వర్షాలు, వరదల వల్ల పంటలు కోల్పోయిన విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, జిల్లా వారీగా నష్టపోయిన పంటల వివరాలేమిటి?

ఇ. పంటలు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించిన విషయం వాస్తవమేనా?

ఈ. అయితే, రైతులకు నష్ట పరిహారం చెల్లించే విషయంలో అవకతవకలు జరిగినట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? అయితే ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

ఉ. కొన్ని ప్రాంతాలలో ఇంకనూ నష్టపరిహారం చెల్లించని విషయం కూడా వాస్తవమేనా?

**రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి( శ్రీ ధర్మాన ప్రసాదరావు ):**

అ. అవునండీ.

ఆ. వివరణ సభా పక్షంలో ఉంచడమయింది.

ఇ. అవునండీ. 2005 సెప్టెంబరు నుండి డిసెంబరు వరకు సంభవించిన భారీ వర్షాలు, వరదల మూలంగా, పంటలు నష్టపోయిన సన్నకారు, పేద రైతులకు ఉత్పాదకాల సబ్సిడీ రూపంలో నష్టపరిహారాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది.

ఈ. అవునండీ. విశాఖపట్టణం కలెక్టరు ఒక ఆరోపణను నివేదించారు. దేవరాపల్లి మండలం రెవిన్యూ అధికారి నష్టపరిహారం చెల్లింపు కోసం రైతులకు చెల్లించదగిన మంజూరైన పైకంలో నుండి 20 శాతం తగ్గిస్తూ పైకాలను ఇచ్చారని ఆరోపిస్తూ పంచాయితీ కార్యదర్శుల నుండి ఫిర్యాదు అందిందని ఆయన 21.2.2006 తేది నాటి తమ నివేదికలో తెలియపరిచారు. ఈ విషయంలో విశాఖపట్టణంలోని ఎస్సార్ పైప్‌లైన్సు ప్రత్యేక డిప్యూటి కలెక్టరు /భూసేకరణ/ విచారణ జరిపారు. దేవరపల్లి మండల రెవిన్యూ అధికారి, శ్రీ ఎస్.వి. లక్ష్మణ మూర్తిని విచారణ పెండింగులో ఉండగా, సస్పెన్షన్‌లో ఉంచడమయింది. విశాఖపట్నంలోని స్పెషల్ గ్రేడ్ డిప్యూటి కలెక్టరు, డిప్యూటి సివిల్ డిఫెన్సు కంట్రోలర్‌ను 30.12.2005న విచారణ అధికారిగా నియమించడమయింది. ఈ విషయం విచారణలో ఉంది. పై కేసు మినహా, ఎలాంటి సంఘటన ప్రభుత్వ దృష్టికి రాలేదు. ఏదైనా అట్టి ఫిర్యాదు ప్రభుత్వానికి అందినట్లయితే, అమలులో ఉన్న నియమావళి ప్రకారం చర్యతీసుకోవడమవుతుంది.

ఉ. అవునండీ. జిల్లాల్లోని పంటలకు వాటిల్లిన నష్టాలను పూర్తిగా మదింపు చేసిన తరువాత, జిల్లా కలెక్టర్ల నుండి ఇటీవల కొన్ని ప్రతిపాదనలు అందాయి. ఆ ఫైళ్లు సర్క్యులేషన్‌లో ఉన్నాయి. తగినంత సమాచారం లేకుండా, జిల్లా కలెక్టర్ల నుండి కొన్ని ప్రతిపాదనలు అందాయి. అంటే సన్నకారు, పేద రైతుల సంఖ్య , వర్షాల మూలంగా వారు నష్టపోయిన పంట విస్తీర్ణం వంటి వివరాలు కొంతమంది కలెక్టర్ల నుండి అందలేదు. ఈ విషయంలో తదుపరి చర్య తీసుకోవడానికై ఈ శాఖకు వీలు కల్పించేందుకు ఎటువంటి జాప్యం లేకుండా కావలసిన సమాచారాన్ని వెంటనే పంపమని ఈ జిల్లాలను కోరడమయింది.

**రాష్ట్రంలో ఇటీవలి వరదల వల్ల సంభవించిన పంట నష్టాలకు ఉత్పాదకాల సబ్సిడీ క్రింద మంజూరైన మొత్తాలను తెలిపే పట్టిక :**

| వరుస సంఖ్య | జిల్లాపేరు | ఉత్పాదకాల సబ్సిడీ క్రింద ఇప్పటికే మంజూరు చేయబడిన నష్టపరిహారం విస్తీర్ణం/హెక్టార్లలో/ | విడుదల చేసిన మొత్తం /రు.లక్షలలో/ |
|---|---|---|---|
| 1. | శ్రీకాకుళం | 12025.17 | 237.93 |
| 2. | విజయనగరం | 21563.07 | 456.46 |
| 3. | విశాఖపట్టణం | 3656 .00 | 76.61 |
| 4. | తూర్పుగోదావరి | 143042.27 | 3065.69 |
| 5. | పశ్చిమగోదావరి | 77863.85 | 1973.86 |
| 6. | కృష్ణ | 43129.00 | 813.70 |
| 7. | గుంటూరు | 42045.46 | 873.29 |
| 8. | ప్రకాశం | 62885.35 | 1218.64 |
| 9. | ఖమ్మం | 55187.65 | 1676.98 |
| 10. | వరంగల్ | 11398.80 | 1175.81 |
| 11. | నల్గొండ | 14131.69 | 202.10 |
| 12. | అనంతపూర్ | 1134.00 | 21.09 |
| 13. | నిజామాబాద్ | 9163.34 | 150.72 |
| 14. | మహబూబ్‌నగర్ | 19505.77 | 315.28 |
| 15. | కర్నూలు | 3258 .00 | 120.84 |
| 16. | కడప | 517.70 | 9.16 |
| 17. | కరీంనగర్ | 4194 .10 | 76.14 |
| 18. | నెల్లూరు | 7234.56 | 189.32 |
| 19. | చిత్తూరు | 292.95 | 5.57 |
| 20. | రంగారెడ్డి | 2819.56 | 67.33 |
| 21. | ఆదిలాబాద్ | 19192.04 | 317.56 |
| | మొత్తం | 554230.33 | 13044 .08 |

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ నష్టపరిహారం గురించి కొన్ని జిల్లాల నుండి రాష్ట్రంలో ఇంత ఇచ్చాము అని దానికి సంబంధించి పట్టిక పెట్టారు. సెప్టెంబరు నుండి డిసెంబర్ వరకు కురిసిన వర్షాల వల్ల , వరదల వల్ల జరిగిన నష్టం ఎంత? అని అడిగాము. వివిధ జిల్లాల నుండి ఎంత క్లెయిమ్స్ వచ్చాయి? ఎన్నిటికి జిఒలు ఇచ్చారు? వాటిలో ఎంత మొత్తం రిలీజ్ చేశారు? జిల్లాలోని పంటలకు వాటిల్లిన నష్టాలను పూర్తిగా మదింపు చేసిన తరువాత సెప్టెంబర్ నుండి మరల ఇప్పుడు మార్చిలో ఉన్నాము. ప్రభుత్వం ఎంత సమర్థవంతంగా పనిచేస్తుందో రైతుల పట్ల వారికి ఉన్న ఆలోచన స్పష్టంగా చెప్పకనే చెబుతున్నారు. రైతుల పట్ల ప్రభుత్వం ఎంత నిర్లక్ష్య వైఖరితో ఉందో తెలుస్తుంది. శాసనసభలో గత డిసెంబర్‌లో జరిగిన సమావేశాలలో ఒక స్పెషల్ మెన్షన్ ద్వారా ఈ సమస్య పట్ల ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాను. ఆ రోజు ప్రభుత్వం స్పందించి గవర్నమెంట్ 3, 4 స్టేట్‌మెంట్లు ఇచ్చింది. అది కూడా ప్రభుత్వానికి క్లారిటీ లేదు. ముందు రెవిన్యూ మంత్రిగారు వారి స్టేట్‌మెంట్‌లో ఈ ప్రభుత్వ పరిశీలనలో ఉంది అనంతపూర్ వరకు పెట్టాము. రాష్ట్రం మొత్తం మీద ఏమి చేస్తున్నారంటే రు.112

కోట్లు ఇవ్వాలని పరిశీలన చేస్తున్నామని అన్నారు. మరల హౌస్‌లో అగ్రికల్చర్ మినిస్టర్ స్టేట్‌మెంట్ వచ్చింది. అది తమ దృష్టిలో ఉందో లేదో తెలియదు. మొదటిసారి రెవిన్యూ మినిస్టర్ సారాంశం మొత్తం సేమ్ ఉంది. రు.112 కోట్ల సబ్సిడీ అందులో లేకుండా పోయింది. మూడవ రోజు రెవిన్యూ మినిస్టరుగారి స్టేట్‌మెంట్ శాసనసభలో అవకాశం దొరికితే ప్రజలను , ప్రతిపక్షాలను తప్పుదోవ పట్టించేదిగా ఉంది.

ఉ.9.50

ఈరోజు ప్రభుత్వాన్ని స్పష్టంగా అడుగుతున్నాను-- ఎన్ని జిల్లాల నుండి ఎంత క్లెయిమ్ వచ్చింది? అది ఒకటి కావాలి సార్. జి.ఓ.లు ఇచ్చినా రిలీజ్ కానిది ఎంత? మంత్రిగారు రిలీజ్ చేసిన దాంట్లో జరిగిన ఒక్క ఇన్సిడెంట్ గురించే చెప్పడం జరిగింది. ఒక శాసనసభ్యుడి భార్య పేరు మీద చెక్ వచ్చింది సార్. పత్రికల్లో పతాక శీర్షికల్లో వచ్చింది. దాని గురించి మంత్రిగారు ప్రస్థావన చేయడం లేదంటే ఏ రకంగా మంత్రిగారు సమాధానాలు చెపుతున్నారో ఆలోచించండి. పూర్తిగా అర్థసత్యాలతో వస్తున్నారు. మినిస్టర్‌గారి స్వంత జిల్లాలో మాత్రం పూర్తిగా నూటికి నూరు శాతం ఇచ్చుకున్నారు. అయితే అక్కడ కూడా కోకోనట్‌కు ఇంతవరకు ఇవ్వలేదు. కౌలుదార్లకు ఇంతవరకు ఇవ్వలేదు. పశ్చిమ గోదావరి జిల్లాకు వచ్చేసరికి మాత్రం పూర్తిగా అవకతవకల మయమయింది. ప్రజల నుండి నిరశన వ్యక్తమైన తరువాత, రెండవ లిస్టు తయారుచేస్తున్నాము ఇస్తామని అంటున్నారు. అనంతపురం జిల్లాలో 8 లక్షల 76 వేల హెక్టార్లో అంటే దాదాపుగా 22 లక్షల ఎకరాల్లో వేరుశనగ సాగు చేశారు. గతంలో ఎన్నడూ లేనంతగా పంట ఆశాజనకంగా చేతికి వచ్చిన పరిస్థితుల్లో అక్టోబరు 26 నవంబరు 3 మధ్య కురిసిన భారీ వర్షాల వల్ల పంట సమూలంగా నాశనం అయింది. గతంలో రాజశేఖర్‌రెడ్డిగారు నష్టపరిహారం ఇస్తామని చెప్పి గత సంవత్సరం ఇవ్వకుండా పోయారు. ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తానని ప్రకటించిన ముఖ్యమంత్రిగారు సభలో ఉండి ఉంటే సంతోషించి వాడిని. ఈ సంవత్సరం కూడా రైతులు ఎంతో ఆశతో ఉన్నారు......

( అధికార పక్షం నుండి అభ్యంతరం, అంతరాయం )

సార్, వాగ్దాన భంగం విషయం మెన్షన్ చేసేసరికి మిత్రులకు ఏదో ఇబ్బందికరంగా ఉన్నట్లు ఉంది. ముఖ్యమంత్రిగారు రాజీవ్ పల్లెబాట కార్యక్రమం సందర్భంగా ప్రకటన చేశారు. అగ్రికల్చర్ మినిస్టర్ అయితే వచ్చేసింది, వస్తోంది, పలాన తేదీన పంచుతామని కూడా ప్రకటన చేశారు. ఆ తరువాత ఏదో టెక్నికల్ రీజన్స్ చూపించి ఇవ్వలేదు. ఈరోజున స్పష్టంగా అడుగుతున్నాము. అనంతపురం జిల్లా కాకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ప్రభుత్వం డబ్బులు పంపిణీ చేసింది. జీ.ఓ.లు నా దగ్గర ఉన్నాయి. అనంతపురం జిల్లా ఏ పాపం చేసుకుంది అని ముఖ్యమంత్రిని స్పష్టంగా అడుగుతున్నాము. కలెక్టర్ల నివేదికలు అంటున్నారు. అనంతపురం జిల్లా కలెక్టర్ చాలా సవివరమైన నివేదిక పంపించింది. అంతకు మించి సమాచారం ప్రభుత్వానికి అవసరం ఉందని నేను అనుకోవడం లేదు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ప్రతి జిల్లా నుండి ఎంత నష్టపరిహారం ఇచ్చారు, ఎంత ఎక్స్‌టెండ్‌లో ఇచ్చారు అని అడిగారు. దానికి సంబంధించి annexure ను సభ ముందు ఉంచడమయింది. దానిని చదవమంటే చదువుతాను.

MR.SPEAKER: It is not necessary to read out that statement.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ఇప్పటి వరకు ఇన్‌పుట్స్ సబ్సిడీ కింద ఇచ్చింది రూ.130 కోట్ల 44 లక్షల, 8 వేల రూ.లు . జిల్లాల నుండి ఇప్పటి వరకు వచ్చిన క్లెయిమ్స్ విలువ రూ.59, 78, 58, 948లు, ఈ ఫైల్స్ సర్క్యులేషన్‌లో ఉన్నాయి. అట్లాగే రూ.8,48,78,276 విలువ గల క్లెయిమ్స్ ఫైల్స్ ప్రాసెస్‌లో ఉన్నాయి. అనంతపురం జిల్లాలో వేరుశనగ పంటకు నష్టం జరిగింది. దానికి సంబంధించిన క్లెయిమ్ ప్రభుత్వానికి అందింది. గత సమావేశాల్లో కూడా సభ్యులు అడిగారు. సి.ఆర్.ఎఫ్. క్రింద కొంత

ఫిక్స్‌డ్ అమౌంట్ ఉంటుంది. మీకు తెలియంది కాదు. ఆ విధంగా రూ.338 కోట్లు ఉంటుంది. ఈ అమౌంట్ దాటిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం తన స్వంత నిధుల నుండి మీట్ అవుతుంటుంది. ఈ సంవత్సరం కూడా మీకు తెలుసు రాష్ట్రంలో భారీ వర్షాలు రావడం వల్ల పంట బాగా నష్టం జరిగింది. క్లెయిమ్స్ కూడా బాగానే వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం మ్యాగ్జిమమ్ చేసింది. ఇప్పుడు స్వంత నిధుల కింద కొంత మొత్తాన్ని పెట్టడానికి ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తోంది. అయితే కొన్ని చోట్ల అబ్జెక్షన్స్ ఉన్న దగ్గర కలెక్టర్లను క్లారిఫై చేయమంటూ ఫైనాన్స్ డిపార్టుమెంట్ వాళ్ళు, రిలీఫ్ కమీషనర్ వారితో చర్చలు జరుపుతునానరు. జిల్లా కలెక్టర్ల నుండి నివేదికలు వచ్చిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం స్వంత నిధుల నుండి కొంత మొత్తాన్ని ఇవ్వాలని నిర్ణయించింది. ఇస్తుంది. అనంతపురం జిల్లాకు సంబంధించి రకరకాల స్టేట్‌మెంట్ వచ్చాయని సభ్యులన్నారు. అదేమి కరెక్టు కాదు. నష్టం జరిగిన మాట వాస్తవము. నేషనల్ కంటిజెన్స్ రిలీఫ్ కింద కొంత మొత్తాన్ని ఇవ్వమని కేంద్రప్రభుత్వాన్ని అడిగాము. అయితే ఇప్పటి వరకు వారి నుండి నివేదిక రాలేదు. నివేదిక రావలసి ఉంది. దాని మీద అవసరమైన మేరకు సంప్రదింపులు జరుపుతున్నాము. అది వస్తే, సుమారు రూ.122 కోట్ల మేరకు క్లెయిమ్స్‌ను పరిష్కరించడానికి వీలుంటుంది. కేంద్ర ప్రభుత్వం నుండి సమాధానం వచ్చిన తరువాత తప్పనిసరిగా తగిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

శ్రీ పి. కేశవ్ :స్పీకర్ సార్, మంత్రిగారేమో సభలో పెట్టింది చెపుతున్నారు. కాని డిసెంబరు 15వ తేదీన ధర్మాన ప్రసాదరావుగారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. 16వ తేదీన అగ్రికల్చర్ మినిస్టర్‌గారు మరొకటి ఇచ్చారు. ఇది నేను ఇక్కడ కలెక్టు చేసుకున్నదే, నేను ప్రింట్ చేసింది కాదు. రెండు ఎవిడెన్స్‌లున్నాయి. మళ్లీ 19వ తేదీన ధర్మాన ప్రసాదరావుగారు ఇచ్చారు. ఈ రెండు స్టేట్‌మెంట్లల్లో ఒకటే డిఫరెన్స్ ఉంది. లాస్ట్‌లైన్‌లో ఉంది అధ్యక్షా the Government is taking all the possible steps to provide the necessary insurancfe to the farmers. అని రఘువీరారెడ్డిగారు ఇన్స్యూరెన్స్ ఇస్తామని రైతుల్ని మభ్యపెట్టి, భ్రమ పెట్టే విధంగా స్టేట్‌మెంట్లు ఇచ్చారు. ఇన్స్యూరెన్స్ ప్రీమియం అంటే అది రైతులు ఇచ్చుకున్నది. నష్టం జరిగితే ఇన్స్యూరెన్స్ కంపెనీలు ఇచ్చేది. రెవిన్యూ మినిస్టర్ దగ్గరకు వచ్చేసరికి, నష్టపోయిన రైతుల్ని ఆదుకోవడానికి గాను రూ. 112 కోట్లు ఇవ్వాలి. వేరుశనగ పంట వేసుకుని నష్టపోయిన రైతుల విషయంలో మాత్రం పరిశీలనలో ఉన్నట్లుగా మంత్రిగారు చెపుతున్నారు. సార్ నష్టం జరిగింది ఎప్పుడు? పరిశీలనలో ఉన్నట్లుగా శాసనసభకు చెప్పింది ఎప్పుడు? ఇప్పటికి ఎన్ని నెలలు అయింది? పరిశీలన అంటే ఎన్ని రోజులు? ఎన్ని రోజులు మేము వేచి ఉండాలి?

శ్రీ ధర్మాన ప్రసాదరావు : దీంట్లో అబ్జెక్షన్ ఏముంది అధ్యక్షా? అగ్రికల్చర్ మినిస్టర్ చెప్పింది ఇన్స్యూరెన్స్ గురించి, నేను చెప్పింది ఇన్‌పుట్స్ సబ్సిడీ గురించి. ఇన్‌పుట్స్ సబ్సిడీ రెండు రకాలుగా ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సిఆర్ఎఫ్ ఫండ్ పూర్తిగా అయిపోయింది. కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోంది. కంటిజెన్స్ ఫండ్ ఇవ్వమని చెప్పాము. Memorandum సబ్మిట్ చేశాము. కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నాము. అక్కడి నుండి వచ్చిన తరువాత అవసరమైన మేరకు పంపిణీ చేయడం జరుగుతుంది. ఇందులో దాపరికం ఏమీ లేదు. ఇందులో భిన్నమైన స్టేట్‌మెంట్లు ఏమి ఉన్నాయి? ఆక్షేపణ ఏముందో నాకు అర్థం కావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గానే ఆలోచిస్తోంది.

శ్రీ పి. కేశవ్ : స్పీకర్ సార్, ఆ మంత్రి ఏమి చెప్పాడో, ఈ మంత్రి ఏమి చెప్పాడో మీ ముందు సభలో పెడతాను. స్పష్టత మీకు లేదు, మాకు కాదు. రూ.112 కోట్ల మేరకు ఇన్‌పుట్స్ సబ్సిడీ ఇస్తామని చెప్పి ఇవ్వలేదు. ప్రభుత్వాన్ని సేవ్ చేసుకోవడానికి చివరి నిమిషంలో మీరు యాడ్ చేసుకున్నారు. అనంతపురం జిల్లా కలెక్టరు చాలా స్పష్టంగా నివేదిక పంపింది, 8.76 లక్షల హెక్టార్లో పంట నష్టం జరిగింది అని. మేము ఏదో దేహీ అని అడుక్కోవడం లేదు. ఆ నష్టం జరగడానికి ఈ ప్రభుత్వం కారణం కాదా?

(అధికార పక్షం నుండి అంతరాయం )

అధ్యక్షా, 2001-02 లో నవంబర్ నెలలోనే క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంట్ చేశారు. అనంతపురం జిల్లాలో పంటలు బాగా పండాయి అని చెప్పి ఇన్‌స్యూరెన్స్ కంపెనీలకు నివేదిక ఇచ్చారు. కాని క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంట్ చేసేసరికి 50 శాతం క్రాప్ కటింగ్ అయిపోయింది. వాస్తవానికి అక్కడ నష్టం జరిగింది. ఆ నివేదిక వాస్తవాల్ని ప్రతిబింబించలేదు. వారి దగ్గర స్టాఫ్ లేని విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఎక్సపరిమెంట్ చేసి, ఈ ప్రభుత్వం చేసిన తప్పిదానికి రైతుల్ని ఈ రకమైన నష్ట పెట్టడం సరైన చర్య కాదు. సిఆర్ఎఫ్ నిధులకు సంబంధించి అన్ని జిల్లాలకు ఫైళ్లు వెళ్లి వస్తాయి, ఒక్క అనంతపురం జిల్లాకు వచ్చేసరికి ప్రాసెస్‌లో ఉంటాయి. గతంలో అనంతపురం జిల్లాను ఆదుకోవడానికి చంద్రబాబునాయుడుగారు 80 కోట్ల రూ.లు ఇచ్చారు. రెండవ సారి, 100 కోట్ల రూ.లు ఇచ్చారు. ఈ ప్రభుత్వం చేసిన పొరపాటును సరిదిద్దుకోవడానికి రూ.112కోట్లు ఇవ్వమంటే సాచివేత ధోరణి అవలంభిస్తున్నారు. ఇస్తారా లేదా స్పష్టంగా తేల్చి చెప్పాలి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు :అధ్యక్షా, వర్షాలుపడితే అది ప్రభుత్వం తాలూకు పొరపాటు అంటే, గత అయిదు సంవత్సరాల్లో వర్షాలు లేకపోవడానికి కారణం తెలుగుదేశం ప్రభుత్వం కారణమవుతుందా? ఇదెట్లా అధ్యక్షా.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

అధ్యక్షా, వర్షాల వల్ల ఒక ప్రాంతంలో ఒక పంటకు నష్టం జరిగితే, ఇంకొక ప్రాంతంలో ఇంకొక పంటకు ప్రయోజనం కల్గుతుంది. ఇన్‌స్యూరెన్స్ అంటే కొన్ని నార్మ్స్ ఉంటాయి. అవి fit-in కావాలి. కాబట్టి ఆ విషయంలో ఏదో ఇబ్బంది వచ్చి ఉండొచ్చు. అనంతపురం జిల్లాకు సాధ్యమైనంత వరకు మేలు చేయాలనే ఉంది. అన్ని విధాలుగా ఆ జిల్లాను ఆదుకోవడానికి గత రెండు సంవత్సరాలుగా అనేక చర్యలు తీసుకోవడం జరిగింది. వేరుశనగ పంటకు సంబంధించి కేంద్రప్రభుత్వానికి నివేదిక పంపించాము. దానిపై కేంద్ర ప్రభుత్వం యొక్క స్పందన చూసిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుంది. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని హామి ఇవ్వడం జరిగిందని సభ్యులు అన్నారు. గత శాసనసభ సమావేశంలో పరిశీలిస్తామని మాత్రమే చెప్పడం జరిగింది. ఇస్తామని చెప్పలేదు. ఆ పరిశీలనలో భాగంగానే మేము Memorandum పంపించాము. కేంద్ర ప్రభుత్వం యొక్క స్పందన చూసిన తరువాత తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుంది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, మిత్రులు కేశవ్‌గారు మాట్లాడుతూ నేనొక స్టేట్‌మెంట్, రెవిన్యూ మినిస్టర్ ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారని చెప్పారు. కాదు, ఇద్దరము సమన్వయంతో ఇవ్వడం జరిగింది.

నష్టపరిహారం వచ్చేసరికి, రెవిన్యూ మినిస్టర్‌గారికి పోతుంది. ఇన్‌స్యూరెన్స్ అనే సరికి నేను చూసే పరిస్థితి ఉంది.
ఉ 10.00

ఇప్పటికే ప్రాధమికంగా ఇన్‌స్యూరెన్స్ కంపెనీ నుంచి వచ్చిన ఇన్‌ఫర్మేషన్. దాదాపు రు.120 కోట్లు ఇన్‌స్యూరెన్స్ అనంతపురం జిల్లాలో వేరుసెనగ పంట నష్టపోయినటువంటి రైతాంగానికి వస్తున్నది. ఒక రు.5.00 కోట్లు అటూ, ఇటూ కావచ్చు. ఫైనల్ దానిలో ఉంది. 15 రోజులలో వస్తుంది. తరువాత కేశవ్ గారు అన్నారు. చంద్రబాబు నాయుడు గారు ఉన్నప్పుడు రు.80 కోట్లు ఇచ్చారు. 100 కోట్లు ఇచ్చారు అన్నారు. మీరు 9 సంవత్సరాలు అధికారంలో ఉన్నారు. 7 సంవత్సరాలు వేరుసెనగ పంట ఫెయిల్ అయింది. రెండు సందర్భాలలో మాత్రమే ఇచ్చారు. మిగతా 5 సందర్భాలలో ఇవ్వలేదు. ఆ రెండు సందర్భాలు ఇచ్చినప్పుడు కూడా ఎలక్షన్స్ వచ్చాయి. అందుకే ఇచ్చారు కానీ మరెప్పుడూ ఇవ్వలేదు. ఎలక్షన్స్‌తో మాకు సంబంధం లేదు. మేము ముఖ్యమంత్రి గారితో మాట్లాడడం జరిగింది. ఏది ఏమైనా we are committed. వారికి ఇన్‌పుట్ సబ్సిడీనా, ఇంకొకటా, ఏ విధంగా దానిని ఇవ్వాలి అని ఆలోచన ఉంది. పోయిన సారి కూడా వేరుసెనగ ఎంత వేశారో అంతా ఇవ్వడం జరిగింది. దానిలో వెనుకకు పోయే సమస్య లేదు. ఇప్పుడు కూడా ఇన్‌స్యూరెన్స్ వచ్చిన తరువాత మిగిలిన రైతులకు ఆ విధంగా హెల్ప్ చేయాలనే

దానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇన్‌పుట్సా, సబ్సిడీనా? రైతాంగానికి వేరుసెనగ ఇన్‌పుట్ అదే విధంగా సహాయం అందచేయడం జరిగింది. దీని ద్వారా రాజకీయ లబ్ధి పొందడానికి దయచేసి ప్రయత్నం చేయవద్దు. Government is totally committed. అనంతపురంలో జరుగుతున్న కార్యక్రమం వారికి తెలియనిది కాదు. రు.150 కోట్లతో ----

శ్రీ పి. కేశవ్. సబ్జెక్ట్ డీవియేట్ చేస్తున్నారు.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- I am not deviating. I am confining to the subject. రు.150 కోట్లతో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతి ఇంటికీ కూడా ఏదో ఒక పాడి పశువు కావాలని దానిలో మంజూరు చేయడం జరిగింది. ఏప్రిల్ 1 వ తేదీ నుంచి ఆ కార్యక్రమం ప్రారంభం అవుతుంది అని చెబుతున్నాను. దయచేసి దానిని దృష్టిలో పెట్టుకుని నేషనల్ ఎంప్లాయ్‌మెంట్ ప్రోగ్రామ్, నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ ప్రోగ్రామ్ , హంద్రీ-నీవా విషయం కానీ, లేకపోతే అక్కడ రైతు డైవర్సిఫికేషన్ కోసం ప్రతి రైతు కూడా ----

(అంతరాయం)

మీరు ప్రభుత్వంలో ఉన్నప్పుడు అనంతపురం రైతాంగం ఎంతో నష్టపోయారు సర్. ప్రతీసారి వేరుసెనగ వేశారు. ప్రతి సారి వేరుసెనగ వేసి పంట నష్టపోయారు. పంట మార్పిడి జరగాలని ఆరోజు ముఖ్యమంత్రి గారు మొదలుకొని, కేశవ్ గారు మొదలుకొని ప్రతి ఒక్కరు చెప్పారు. దానిని విభేదించడం లేదు. నిజంగా పంట మార్పిడి జరగాలంటున్నాము. ఈ రోజు మేము పంట మార్పిడి జరగాలంటే దానిని వారు రాజకీయం చేస్తున్నారు. పంట మార్పిడి గురించి ఉత్తుత్తి సలహాలు ఇవ్వడం కాదు. గౌరవ ముఖ్యమంత్రి గారు 5 ఎకరాల భూమి ఉంటే కనీసం రెండు ఎకరాలలో కానుగ చెట్లు వేసుకున్నట్లయితే గవర్నమెంట్ ఫ్రీగా ఇస్తుంది. పది వేల రూపాయలు ఖర్చు అయినా ఆ పదివేల ఖర్చు కూడా ప్రభుత్వం ఇస్తుంది అన్న కార్యక్రమం తెచ్చాము.

**(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం)**

ఈ రోజు కేశవ్ గారు చెబుతున్నారు. మీకు తెలుసు. వేరుసెనగ పంట ఫెయిల్ అయితే వారిని ఆదుకోవడానికి ప్రభుతం సిద్ధంగా ఉంది. కేశవ్ గారు మొసలి కన్నీరు కార్చవలసిన అవసరం లేదు.

శ్రీ పి. కేశవ్:- నేను చాలా స్పష్టంగా ప్రశ్న అడిగాను. మేము అడిగింది - ఎక్కడ ఇచ్చారు? జిల్లా నుంచి క్లెయిమ్స్ ఎంత? రిలీజెస్ ఎంత? డిస్‌బర్స్‌మెంట్ ఎంత? అని అడిగితే వారు చెప్పలేదు. తూర్పు గోదావరి జిల్లా నుంచి రు.10 కోట్లు కావాలని వచ్చింది. కృష్ణా జిల్లా నుంచి రు.3.00 కోట్లకు పైగా ఉందని వచ్చింది. గుంటూరు జిల్లాకు రు.3.10 కోట్లు కావాలని అడిగారు. జి.ఓలు ఇచ్చారు. రిలీజెస్ కాలేదు. వీటికి ఎప్పుడు ఇస్తున్నారు? ఏమి ఇస్తున్నారు అన్నది చెప్పాలి. మంత్రి గారు వేరే స్టేట్‌మెంట్ పెట్టలేదు అన్నారు. నేను ఇప్పుడే తమకు పంపిస్తున్నాను. ధర్మాన ప్రసాద రావు గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. రఘువీరా రెడ్డి గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. మళ్లీ తరువాత ధర్మాన ప్రసాద రావు గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇవన్నీ అధ్యక్షా తమకు పంపుతున్నాను. వాటిలో ఉన్న తేడా తమరు గుర్తించాలి.

(సభాపతి గారికి పేపర్లు అందచేయడమైనది)

రెండవది - రఘువీరా రెడ్డి గారు మినిస్టర్‌గా తనకున్న పలుకుబడిని ఉపయోగించి ముఖ్యమంత్రి గారితో ఆ జిల్లాను కనికరించమని చెబుతారనుకుంటే మేము రాజకీయం చేస్తున్నాము అంటున్నారు. రాజకీయం చేయడం అంటే ఎస్ సర్. మేము రాజకీయం చేస్తున్నాము. మరి రఘువీరా రెడ్డి గారు ఏమిటి సర్? శాసన సభలో తన స్వామి భక్తిని చాటుకున్నారు. తనను గెలిపించిన ప్రజల గురించి మాట్లాడం లేదు. మేము ఈ రోజు స్పష్టంగా అడుగుతున్నాము. అనంతపురం జిల్లాకు రు.112 కోట్లు ఇస్తారా, లేదా? మీరు ఆలోచన అంటే ఆరు నెలలు, పరిశీలిస్తాము అంటే పది నెలలు అన్న వైఖరి ఉంది. శాసన సభలో చెప్పిన తరువాత పది నెలలు కూడా దాటి పోయింది. ఎప్పుడు ఇస్తారు? ఇస్తారా, లేదా? స్పష్టంగా చెప్పమని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావు:– అధ్యక్షా, ఇప్పటి వరకు రు.130 కోట్లు రిలీజ్ చేసి దీని గురించి ఇవ్వడం జరిగింది. వివిధ జిల్లాల నుంచి అందిన డ్యామేజ్ క్లెయిమ్స్ సర్క్యులేషన్‌లో ఉన్నది రు.59,79,58,948 కోట్లు అని చెప్పాను. సభ్యులు వినిపించుకున్నట్లు లేరు. Files under process. మూడు జిల్లాల నుంచీ రు.8,43,73,276 కోట్లు వచ్చింది. ప్రాసెస్‌లో ఉంది. సి.ఆర్.ఎఫ్ అయిపోయినప్పటికీ కూడా స్టేట్ ఫండ్‌లో నుంచి మీట్ అవ్వవలసిన మొత్తం రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఫైల్స్ సర్క్యులేషన్‌లో ఉన్నాయి. జి.ఓ లు ఇస్యూ అయితే రిలీజ్ చేయడం జరుగుతుంది. ఈ పరిశీలనలో ఉన్నటువంటి వాటికి ఫర్దర్‌గా క్లారిఫికేషన్స్ కోసం జిల్లా కలక్టర్లకు పంపడం జరిగింది. క్లారిఫికేషన్స్ వచ్చిన తరువాత చేయడం జరుగుతుంది. అనంతపురానికి సంబంధించి గ్రౌండ్‌నట్ నష్టపరిహారానికి సంబంధించి ఒక మెమొరాండం రాష్ట్ర ప్రభుత్వంనుంచి కేంద్ర ప్రభుత్వానికి పంపించాము. కేంద్ర ప్రభుత్వం యొక్క స్పందన చూసిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది. అయితే ముందే చెప్పడం జరిగింది. ఇన్స్యూరెన్స్ గురించి ప్రత్యేకంగా అగ్రికల్చర్ మినిస్ట్రీ సంప్రదింపులు జరుపుతోంది. దాని గురించి ప్రయత్నం చేస్తున్నాము. పాజిటివ్ గానే వారు రెస్పాండ్ అవుతారు అన్న విషయాన్ని ఇప్పుడే అగ్రికల్చర్ మినస్టర్ గారు చెబుతున్నారు. తప్పకుండా రైతాంగానికి మేలు చేసే దిశ వైపు ప్రభుత్వం కృషి చేస్తున్నది.

## పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థలలో చెత్త తొలగింపు

ప్రశ్న నెం. 85 (4448)

సర్వశ్రీ ఆనం వివేకానంద రెడ్డి, ఆదాల ప్రభాకర్ రెడ్డి, శ్రీ ఎం. చంద్రశేఖర రెడ్డి, శ్రీమతి మాగుంట పార్వతమ్మ.

(అంతరాయం)

గౌరనేయులైన మునిసిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్లు, మునిసిపాల్టీలలోని చెత్త చెదారాన్ని తొలగించేందుకు ట్రాక్టర్లు లభ్యంగా లేని విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ?

ఆ) చెత్త చెదారాన్ని తొలగించేందు కోసం కాంట్రాక్టర్లకు పెద్ద మొత్తాలను చెల్లిస్తున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

(అంతరాయం)

**మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు):**

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం )

శ్రీ పి. కేశవ్:– మోసం సర్. రైతాంగానికి నష్టం జరుగుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు కొంతమంది తమ తమ సీట్లు వదిలి ముందుకు వచ్చి అంతరాయం కలిగించసాగారు)

మిస్టర్ స్పీకర్:– వారు రిలీజ్ చేస్తామని చెప్పారు. It is under circulation అని చెప్పారు. I am sorry. No more on that.

(అంతరాయం)

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి ''రైతులను వెంటనే ఆదుకోవాలి'' '' రైతాంగానికి నష్ట పరిహారం చెల్లించాలి'' అన్న నినాదాలు)

MR.SPEAKER: How do you want me to do, please tell me. It is Single Supplementary. As I have already told you that you have got various Legislative options to use.

ఉ. 10.10

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు (కుప్పం ): అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు ఏదయితే చెప్పారో అది ఏమాత్రం సంతృప్తికరంగా లేదు. రెండవ విషయం అనంతపురానికి సంబంధించి రు. 112 కోట్ల చెల్లింపు విషయంలో నేషనల్ కెలామిటీ ఫండ్ నుంచి యివ్వవలసిందిగా సెంట్రల్ గవర్నమెంట్‌కు పంపించామని అన్నారు. ఒక్క అనంతపూర్ విషయంలోనే ఎందుకు పంపించారు? మిగతావి ఎందుకు పంపించలేదు? ఒక వేళ మీరు కేంద్రానికి పంపినా, మీరు ముందుగా యిచ్చి రియంబర్స్‌మెంట్ తీసుకోవచ్చు. ఎందుకు ముందుగా యివ్వడం లేదు? గత అసెంబ్లీలో, యిప్పుడు కూడా అడుగుతున్నాము.

2003-04 సంవత్సరంలో ముఖ్యమంత్రిగారు ఆ జిల్లాకు పోయినప్పుడు రు. 80 కోట్లు అంతకుముందు ఎనౌన్స్ చేస్తే , ఆ రు. 80 కోట్లు యివ్వనీయకుండా చేశారు. ఆ రు. 80 కోట్లు యివ్వలేదు. ఇప్పుడు రు. 112 కోట్ల విషయంలో కాలయాపన చేస్తున్నారు. 'మేము ఢిల్లీకి పంపించాము. నేషనల్ కెలామిటీ ఫండ్ క్రింద చెల్లించవలసిందిగా పంపాము. వారు రిప్లయ్ యిచ్చిన తరువాత ఆలోచిస్తాము' అంటున్నారు. ఏమి ఆలోచిస్తారు? కనీసం మేము యిస్తాము అనేమాట చెప్పలేకపోతున్నారు. దాన్ని బట్టి చూస్తే మాకు డౌట్ వస్తోంది. రాష్ట్రం మొత్తంలో ఈ విషయంలో స్పష్టత లేదు. మరొక విషయం చెప్పారు. ఇన్సూరెన్స్ విషయం కూడా రాజకీయం చేస్తున్నారు అని అన్నారు. వర్షాలు పడ్డాయి కాబట్టి యివన్నీ జరిగాయి అని అంటున్నారు. గవర్నమెంట్ మెషినరీ సకాలంలో స్పందించకుండా వుండడమే కాకుండా క్రాప్ ఎక్స్‌పరిమెంట్స్ కూడా సరిగా చేయలేదు. తప్పు జరిగింది, సరిచేయండి అంటున్నాము. అది చేశారా, లేదా? మనం నిర్లక్ష్యం చేయడం వల్ల రైతులు నష్టపోతున్నారు. నేను గవర్నమెంట్‌ను స్పష్టంగా కోరుతున్నాను. రు. 250 కోట్లు దగ్గర దగ్గర పేమెంట్స్ చేయవలసి వున్నది. మీ ఫైల్స్ ప్రాసెస్‌లో వుండడం గాని, అదనపు సమాచారం తెప్పించుకుంటూ వుండడం గాని, ఢిల్లీకి పంపుతూ వుండడం గాని, ఏది జరుగుతూ వున్నప్పటికీ రు. 250 కోట్లు రైతులకు యివ్వవలసి వున్నది. పది రోజుల్లోనో, యిరవై రోజుల్లోనో చెల్లిస్తాము అని హౌస్‌కు స్పష్టమైన హామీని యివ్వండి. సెప్టెంబర్‌లో ఎప్పుడో జరిగితే యింకా మీరు సమాచారం తెప్పించుకునే దశలోనే వుండడం కరెక్ట్ కాదు. దీనిపై స్పష్టంగా సమాధానం యివ్వవలసిందిగా మంత్రిగారిని డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, గతంలో ఈ రాష్ట్రంలో డ్రింకింగ్ వాటర్ సప్లయ్ చేస్తే పది సంవత్సరాలు పరిపాలన చేసిన తెలుగుదేశం ప్రభుత్వం బకాయిలు పెట్టి వెళ్లిపోయింది.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

వాటర్ ట్రాన్స్‌పోర్టేషన్ బకాయిలను యిస్తే తప్ప నీరు తోలము అని కాంట్రాక్టర్లు మొండికేశారు. మంచినీటికి సంబంధించిన డబ్బు యిచ్చిన సందర్భం లేదు. గత నవంబర్‌లో జరిగిన కెలామిటీ విషయంలో ఫిబ్రవరిలోనే , ఎందుకు యివ్వలేదు అని అడుగుతున్నారు. ప్రభుత్వం సంప్రదింపులు చేస్తున్నది. చెరుకు రైతులకు సంబంధించి రు. 21 కోట్ల చెరకు మీరు తోలుకోని కోఆపరేటివ్ ఫ్యాక్టరీలలో బకాయిలు పెట్టి మీరు యివ్వకుండా వెళ్లిపోయారు. ఈ ప్రభుత్వం వచ్చాక బకాయిలు తీర్చింది. వీరా మమ్ములను అడిగేది? ఇది బిగ్గెస్ట్ ప్రాసెస్. మీ బకాయిలు మేము తీర్చాము. అనంతపురం విషయంలో కేంద్రప్రభుత్వానికి పంపించాము. నేషనల్ ప్రొడక్షన్‌లో అనంతపురం వాటా 20 శాతం . అంటే పెద్ద భాగం అధ్యక్షా. నేచురల్ కెలామిటీగా భావించండి అని కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్గ్యూ చేస్తుంది. కేంద్రప్రభుత్వం అంగీకరిస్తే ఆ ఫండ్స్‌తో వారికి చెల్లించడానికి అవకాశం వుంటుంది. కాకపోతే రాష్ట్రప్రభుత్వం యితర రెమిడీల విషయం కూడా ఆలోచిస్తుంది. ఇందులో దాచేది ఏమీ లేదు. ఇప్పటివరకు క్లెయిమ్సుకు యిస్తున్నాము. ఉన్న క్లెయిమ్స్ కొన్ని సర్క్యులేషన్‌లో, కొన్ని పరిశీలనలో వున్నాయి. ఇవి పరిశీలన చేసిన తరువాత స్టేట్ ఫండ్ నుండి మీట్ కావడం జరుగుతుంది. ప్రతి రాష్ట్రానికి ఫిక్స్డ్ ఫండ్స్ వుంటాయి. ఈ రాష్ట్రంలో కంప్లీట్ అయింది. అడిషనల్‌గా రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి మీట్ అయిన సందర్భాలు కూడా వున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల ఉదార వైఖరితో లేదు అనేది కరెక్ట్ కాదు. తప్పకుండా గత ప్రభుత్వం చేసిన బకాయిలు తీర్చి ఈనాడున్న అవసరాలను ఆదుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుంది. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుంది.

( ఇంటరప్షన్స్ )
( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు తమ సీట్లను వదలి ముందుకు వచ్చారు )

మిస్టర్ స్పీకర్ : ప్రశ్న నం . 4448(85), వివేకానందరెడ్డి గారూ , మాట్లాడండి.

( ఇంటరప్షన్స్ )

శ్రీ ఎ. వివేకానందరెడ్డి: అధ్యక్షా, ప్రతిరోజు కావాలని వారు గొడవలు చేస్తున్నారు. వారిని పాత అసెంబ్లీ హాలులో పెట్టండి.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు శ్రీ జి. శాయన్న, శ్రీ డి. నరేంద్రకుమార్, శ్రీ పి. కేశవ్, శ్రీమతి పీతల సుజాత, శ్రీమతి పి. అరుణ, శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు తదితరులు పోడియం ముందుకు వెళ్లి నినాదాలు చేయసాగారు )

Mr. Speaker: Get back to your seats. ఇది క్వశ్చన్ అవర్. రిప్లయ్ సంతృప్తికరంగా లేకపోతే నిరసన తెలియజేయవలసిందిగా చెప్పాను.

( 'రైతులపట్ల దయలేని ప్రభుత్వ వైఖరి నశించాలి' అంటూ తెలుగుదేశం సభ్యుల నుండి నినాదాలు)

Mr. Speaker: Please resume your seats.

( నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోలేని ప్రభుత్వ వైఖరి నశించాలి అంటూ నినాదాలు )

MR.SPEAKER During the course of the Question Hour, if you are not satisfied with he reply given by theMinister concerned, you have got various Legislative options to avail them. I am sorry, I cannot help you.

( శ్రీ నోముల నర్సింహయ్య, శ్రీ ఎం . ఎ . గఫూర్ నుండి యింటరప్షన్స్ )

ఐ యాం సారీ, నర్సింహయ్యగారూ, నేను నెక్స్ట్ క్వశ్చన్‌కు వెళ్లిపోయాను.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి యింటరప్షన్స్ )

Mr. Speaker: Please resume your seats. మీరు ఈ సబ్జెక్ట్‌పై మాట్లాడాలంటే డిఫరెంట్ ఫారంలో రండి. అందరూ మాట్లాడాలంటే వీలుకాదు. అజెండా పూర్తి కావాలి కదా. Kindly cooperate with the Chair.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి యింటరప్షన్స్ )

if they are not satisfied, they have every right to protest or else if you want to discuss further over the issue, you can come in a different form.

(INTERRUPTIONS)

Rest of the questions from 86 to 90 are deemed to have been answered. (అనుబంధము -1) Now the House is adjourned for ten minutes for Tea Break.

(The House then adjourned at 10.18 a.m. for ten minutes for Tea Break .)

(The House reassembled at 10.34 and the Hon'ble Speaker was in the Chair.)

## సభా కార్యక్రమము

MR. SPEAKER: Get back to your seats. మీరు మీ సీట్లలో కూర్చోండి. You spoke thrice. I cannot help more than this.

( ' అనంత రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలి. ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి. ఆరు నెలలైనా రైతులకు నష్టపరిహారం చెల్లించలేని ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి' అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి నినాదాలు)

Get back to your seats. You have to get back to your seats.

( ' అనంత రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలి. ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి. ఆరు నెలలైనా రైతులకు నష్టపరిహారం చెల్లించలేని ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి' అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి నినాదాలు)

I request the Hon'ble Members to go back to their seats. క్వశ్చన్ అవర్‌లో మీకు తగినంత అవకాశం యివ్వబడింది. Inspite of that if you do like this it is not proper.

( ' అనంత రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలి. ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి. ఆరు నెలలైనా రైతులకు నష్టపరిహారం చెల్లించలేని ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి' అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి నినాదాలు)

Get back to your seats. You have been given the option.

(ఇంటరప్షన్స్ )

No. This is not good.

( ' అనంత రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి. ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి. ఆరు నెలలైనా రైతులకు నష్టపరిహారం చెల్లించలేని ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి' అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి నినాదాలు)

I am sorry. This behaviour is not good. ఇది సమస్యకు పరిష్కారం కాదు. Absolutely unruly.

The House is adjourned for ten minutes.

(The House then adjourned at 10.37 A.M)

( సభ తిరిగి ఉదయం 10.58 గంటలకు ప్రారంభమైనది.
గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## సభా కార్యక్రమము

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, ఇన్‌పుట్స్ సబ్సిడీకి సంబంధించిన విషయాలు సభ్యులు లేవనెత్తినవి వినడం జరిగింది. దీనిలో పర్టిక్యులర్‌గా అనంతపురం జిల్లాకు సంబంధించి, రాష్ట్ర ప్రభుత్వం ఇన్సూరెన్సు అధికారులతో సంస్థలతో చర్చలు జరుపుతోంది. అది ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. దాని వల్ల మళ్లీ ఆల్ పార్టీకి సంబంధించిన రిప్రజెంటేటివ్సును పిలిచి మాట్లాడటం జరుగుతుంది. సెపరేట్‌గా ఒక మీటింగ్ జరుగుతుంది. విషయాలన్నీ తెలియజేయడం జరుగుతుంది. నేను, అగ్రికల్చర్ మినిస్టరు గారు అన్ని పార్టీలతో చర్చించడం జరుగుతుంది.

శ్రీ పి. కేశవ్ : ఆల్ ఎఫెక్టెడ్ ఏరియాస్ సార్.

మిస్టర్ స్పీకర్ : ఎస్. ఆల్ ఎఫెక్టెడ్ ఏరియాస్.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : మీ రిప్రజెంటేటివ్సును అన్ని జిల్లాల వారిని పంపించండి. నాకు అభ్యంతరం లేదు.

MR. SPEAKER: Yes, we will go on to the Budget. Nadendla Manohar Garu.

## 2006-07 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ (కొనసాగింపు)

శ్రీ నాదెండ్ల మనోహర్ (తెనాలి) : అధ్యక్షా..

డా. ఎన్. జనార్ధన రెడ్డి (నాగర్‌కర్నూలు): అధ్యక్షా, కన్‌క్లూడ్ చేస్తాను సార్.

మిస్టర్ స్పీకర్ : జనార్ధన రెడ్డి గారూ, టైము స్పష్టంగా చెప్పడం జరిగింది. Yesterday Manohar has already started from his party side. Janardhan Reddy Garu, one minute. When the budget initiation started ప్రతి పార్టీకి ఎంత సమయం అనేది నేను స్పష్టంగా చెప్పడం జరిగింది. ఉదాహరణకి, తెలుగుదేశం వారికి, మీరన్నారు, as per

the proportion in the ten hours' discussion, two hours has been allocated to your party. మొదటి రోజు 35 నిముషాలు మీరు మాట్లాడేరు. రెండవ రోజు 1 గంటా 25 నిముషాలు మాట్లాడేరు. అంటే మొత్తం 2 గంటలు. అంటే మీ పార్టీ మొత్తం టైము మీరే తీసుకున్నారు.

ఉ 11 .00

ఎంటైర్ పార్టీ టైం మీరు తీసుకున్నారు . You have to listen to me. You have taken ample time. On your party side entire time of two hours is taken by you. మనోహర్‌గారూ, మీరు కూర్చోండి . Now we will leave it here.

డా ఎన్ . జనార్ధన రెడ్డి ః కన్‌క్లూడ్ చేయాలి కదా సార్ .

MR.SPEAKER: The only option I will give to you is...This is the third day. దర్డ్ డే అంటే it is almost hattrick. You can express thanks to the Chair for giving time to speak. You have to conclude. బడ్జెట్‌పైన మిగతాపార్టీల వారు కూడా మాట్లాడాలి . మూడురోజులు మాట్లాడారు కాబట్టి ఛైర్‌కు ధన్యవాదాలు చెప్పడానికి రెండు నిముషాలలో ముగించండి . జనార్ధన రెడ్డిగారూ, I am very specific. After that mike will be withdrawn. I am telling you very clearly. Please conclude in two or three minutes. Then the mike will be withdrawn. I am giving time for two minutes. ఇప్పుడు స్టార్ట్ చేసి పూర్తి చేయండి .

డా ఎన్ . జనార్ధన రెడ్డి ః రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది . 12 గంటలకు ఒక రేప్, 6 గంటలకు ఒక కిడ్నాప్, 3 గంటలకు ఒక హత్య, 2 గంటలకు ఒక దోపిడీ, గంటలకు ఒక దొంగతనం జరుగుతున్నాయి . ఇది శాంతిభద్రతల పరిస్థితి .

( అంతరాయం )

74 మంది టిడిపి కార్యకర్తలను, నేతలను పొట్టనబెట్టుకున్నారు . రాష్ట్రంలో పరిస్థితి ఎట్లా ఉందంటే ..................

మిస్టర్ స్పీకర్ ః జనార్ధన రెడ్డిగారూ, time is given to you to conclude and say thanks to the Chair for giving opportunity to speak. దాని కొరకు ఇవ్వబడింది . వైండింగ్ అప్ టిడిపికే ఉంటుంది కాబట్టి now thanks to the Chair is deemed to have been expressed. It is over. It will be enough... You just thank the Chair and conclude.

డా ఎన్ . జనార్ధన రెడ్డి ః 5 నిముషాలు ఇవ్వండి .

MR.SPEAKER: You have to conclude. You have taken already two days. రెండు నిముషాలు మాత్రమే ఇస్తున్నాను .

డా ఎన్ . జనార్ధన రెడ్డి ః ప్రతిపక్షం వారిని చిన్న చిన్న విషయాలలో కూడా కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారు . ఆదిలాబాద్ జిల్లాలో మా నాయకుడు దేవేందర్ గౌడ్‌గారు వస్తుంటే టెర్రరిస్ట్‌లు, ఐ ఎస్ ఐ ఏజెంటుల్ల వస్తున్న మాదిరిగా వందలాది మంది పోలీసులను తీసుకుని వెళ్లి అరెస్ట్ చేయడం జరిగింది . ఇక్కడ మంత్రులు గానీ, శాసనసభ్యులు గానీ .........

( అంతరాయం )

MR.SPEAKER: You have spoken for two days Janardhan Reddy Garu.

శ్రీ నాదెండ్ల మనోహర్ : అధ్యక్షా, మన రాష్ట్ర శాసనసభ స్వర్ణోత్సవాల సందర్భంగా ప్రవేశపెట్టిన ఈ రాష్ట్రబడ్జెట్ డిస్కషన్‌లో పాల్గొనే అవకాశం ఇచ్చినందుకు ..................

మిస్టర్ స్పీకర్ : జనార్థన రెడ్డి గారూ, మీ స్పీచ్ పూర్తి అయిన తరువాత సమయం తీసుకోవడంలో మీరే నిర్ణయం తీసుకుంటారా ? You cannot dictate to the Chair like this. You have been given two days time. You have taken total two hours time. రెండు గంటల సమయం పార్టీకి ఇస్తే మొత్తం మీరే తీసుకున్నారు . వైండింగ్ అప్ చేయాలి . ఇంకా 8, 9 రాజకీయపార్టీల వారు కూడా మాట్లాడాలి . I am sorry Janardhan Reddy Garu. Ample time has been given to you. That is enough. ఈ రోజు మీకు కేవలం ధన్యవాదాలు చెప్పడానికి మాత్రమే ఇస్తాను . మీపార్టీ నుండీ వైండింగ్ అప్ ఉంటుంది . ఇతర సభ్యులకు కూడా అవకాశం ఇవ్వాలి . వారి సమయం పూర్తిగా మీరు తీసుకోవడం న్యాయం కాదు .

డా ఎన్ . జనార్థన రెడ్డి : 5 నిముషాలు ఇవ్వండి . కన్‌క్లూడ్ చేస్తాను .

మిస్టర్ స్పీకర్ : జస్ట్ థాంక్స్ చెప్పడానికి సమయం ఇస్తే కేసులు ఎక్కడెక్కడ పెట్టాలు ఎట్లా అయింది చెబుతున్నారు . మీరు ఒక్కరే కాదు . అందరికీ ఇవ్వాలి . I have already said that I deemed it-- మీరు ఛైర్‌కు కృతజ్ఞతలు తెలిపినట్లు భావిస్తున్నాను . మీరు కన్‌క్లూడ్ చేసే సబ్జక్టు కూడా if you want to continue, then it becomes difficult. బడ్జట్ పైన రెండు రోజులు మాట్లాడారు . You are concluding. Let your conclusion be something which will be beneficial. Let it not be a controversial one. Conclude in two minutes' time. I am telling you for the last time. You conclude in two minutes.

( కాంగ్రెస్‌పార్టీ గౌరవసభ్యులు సర్వశ్రీ ఇ ప్రతాప రెడ్డి, ఆనం వివేకానంద రెడ్డి లేచి అభ్యంతరం తెలుపసాగారు )

డా ఎన్ . జనార్థన రెడ్డి : వాళ్లను ఆర్డరులో పెట్టండి సార్ . ఏమిటి సార్ ఇది ?

MR.SPEAKER: He is concluding. You conclude in two minutes.

میرا مقصد تو پورا ہو گیا ۔ مجھے کچھ یاد نہیں کوئی مرے یا کوئی خودکشی کرے مجھے کوئی غم نہیں ۔

డా ఎన్ . జనార్థన రెడ్డి : సార్ . ఈ రాష్ట్రంలో ఎట్లా ఉందంటే, మన ముఖ్యమంత్రిగారి పరిస్థితి ఆ విధంగా ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు బడ్జెట్ కేవలం కంట్రాక్టర్లకు, రియల్ ఎస్టేట్ వారికి మీకు ఇచ్చే కలల బడ్జెట్‌గా ఉంది గానీ పేదవాడికి పీడకలల బడ్జెట్‌గా ఉందని మనవిచేస్తున్నాను . ఈ బడ్జెట్ పార్టీ వ్యతిరేకిస్తుంది . నేను ఒక్కటే అడుగుతున్నాను . దీనికి తగిన సవరణలతో ముందుకు రావాలని ఆర్థిక మంత్రిగారిని కోరుతున్నారు . ఇది ప్రజాస్వామ్య పరిపాలన కాదు . అడ్డగోలు పరిపాలన సాగుతున్నది .

*శ్రీ నాదెండ్ల మనోహర్ : స్పీకర్ సర్, రాష్ట్ర శాసనసభ స్వర్ణోత్సవాల సందర్భంగా రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన ఈ డిస్కషన్‌లో నాకు మీరు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను . ఈ రాష్ట్రాన్ని, దేశంలో ఒక ఆదర్శవంత రాష్ట్రంగా ప్రభుత్వం చేస్తున్న చిత్తశుద్ధి కార్యక్రమాలలో ఆర్థికమంత్రి రోశయ్యగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌ను మన రాష్ట్రంలో అందరూ కూడా హర్షిస్తున్నారు . ముఖ్యంగా తనవద్ద అద్బుతాలు కల్పించడానికి అల్లావుద్దీన్ అద్భుతదీపం లేదని రోశయ్యగారు అంటునే మన రాష్ట్రానికి అధ్బుతమైన బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది . 8వ సారి రోశయ్యగారు మన రాష్ట్ర శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టి తనవంతు చోటు తాను దక్కించుకుని రికార్డు సృష్టించారు . మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు గవర్నరుగారి ప్రసంగానికి సమాధానం ఇస్తూ, మమ్మలను అందరినీ ఉత్తేజపరిచారు . రాష్ట్రప్రభుత్వ విధానాల గురించి, పాలసీ గురించి ఎలాబరేట్ చేస్తూ, జలయజ్ఞం, బడ్జెట్ గురించి ఆయనకు ఉన్న విజన్, కమిట్‌మెంట్ గురించి మన అందరికీ వివరించారు . I am reminded of the great speech, a historic speech by John F.Kennedy in 1962, about landing a man on the moon. ఆ రోజు 1962 లో ఇచ్చిన స్పీచ్‌లో he said, "We choose to go to the moon not because it is easy, but because it is hard and because it shows the progress of our energies and skills. Because it is a challenge and it is difficult, we have chosen to accept this challenge and we are going to win it." Exactly seven years later man landed on the moon. It is a great statement. It is a great vision and it is also a great commitment. Fortunately I was sharing this experience with our Minister for Major Irrigation, P.Lakshmaiah Garu. He was in U.S. at that time. ఆ రోజులలో మరి అమెరికా లాంటి దేశం కూడా ఒక బోల్డ్ స్టేట్‌మెంట్ చేసి మానవుడు మూన్ మీద ఎట్లా ల్యాండ్ చేయగలిగారు అని ప్రతి ఒక్కరూ హర్షించడం జరిగింది.

**ఉ.11.10**

అదే కమిట్‌మెంట్, అదే విధానం, అటువంటి క్లారిటీతో మన వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన వెంటనే జలయజ్ఞం కార్యక్రమం క్రింద ప్రాజక్టులను చిత్తశుద్ధితో తీసుకోవడం జరిగింది.

డా. ఎన్.జనార్ధన రెడ్డి : జల యజ్ఞం కాదది, ధన యజ్ఞం.

శ్రీ నాదెండ్ల మనోహర్ : సర్, తమరు కొంచం టైమ్ ఇస్తే, వారు చేసిన ఆరోపణలను గురించి తప్పకుండా సమాధానం చెబుతాను. ఈ రోజు ఈ వార్షిక బడ్జెట్‌లో కనీ వినీ ఎరుగని రీతిలో రు.10,000 కోట్లను ఇరిగేషన్ ప్రాజక్టులకు కేటాయించి ఒక సృష్టిని చేసారు మన ఆర్థిక మంత్రి రోశయ్య గారు. ఇటువంటి కమిట్‌మెంట్ మన దేశంలోనే లేదు ఎక్కడా. Our irrigation budget is highest in the country. 18 రాష్ట్రాల ప్లాన్ అవుట్‌లే కన్నా మన రాష్ట్ర బడ్జెట్ ఎక్కువ వుంది. ఇటువంటి విధానం, ఇటువంటి కమిట్‌మెంట్‌తోనే మన బడ్జెట్‌ను రూపొందించుకోగలిగాము. Sir, annual budget is not only a presentation of statement of accounts, but also has a greater meaning. It is also important for the state to invest in different spheres and to create social and physical assets. యాన్యువల్ బడ్జెట్‌ను రాష్ట్రం ఒక సాధనంగా వాడుకోవచ్చు. పేద ప్రజల, రైతుల, జీవితాలను మార్చే విధంగా వాడుకోవచ్చును. అదే విధంగా సామాజిక మార్పులకు సాధనంగా కూడా వాడుకోవచ్చు. ముఖ్యంగా ప్రాంతీయ అసమానతలను తొలగించడానికి ఈ వార్షిక బడ్జెట్‌ను ఉపయోగించుకోవచ్చు.

ఈ కార్యక్రమంలో రోశయ్య గారు ఒక గొప్ప బడ్జెట్‌ను రూపొందించి రాష్ట్రానికి ఎంతో మేలు చేసారు. రు.63,528 కోట్లతో మన రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టి స్టేట్‌లో వున్న ఫండ్స్‌ను అన్ని ప్రాంతాలకూ, అన్ని డిపార్ట్‌మెంట్లకూ ఉపయోగపడేటట్లుగా

* An asterisk bewfore the name indicates confirmation by the Member.

ఎలొకేట్ చేయడం జరిగింది. కేవలం గత ప్రభుత్వంలో చేపట్టిన కార్యక్రమాల మాదిరిగా కాకుండా ఫిజికల్‌గా అసెట్ క్రియేషన్ వల్ల ఎంతో బాగా రాష్ట్రానికి ఉపయోగపడుతుంది. ఒక రాష్ట్రం యొక్క ఫైనాన్షియల్ పొజిషన్ గురించి చూసినపుడు అసెట్ లయబిలిటీ రేషియో, హ్యూమన్ డవలప్‌మెంట్ ఇండెక్స్, అదే విధంగా జి.ఎస్.డి.పి. అనేది ఖచ్చితంగా 3 మెయిన్ పారామీటర్లు వుంటాయి.

ఈ మూడింటినీ ఎడ్రస్ చేసి రోశయ్యగారు మన బడ్జెట్‌లో ఎక్కువ కేటాయింపులు అగ్రికల్చర్ మీద, ఇరిగేషన్ మీద కేటాయించి, తప్పకుండా మన రాష్ట్రంలో ఒక గ్రేట్ గ్రోత్ తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ముందుకు వచ్చారు. ఒకసారి 1994-2004 మధ్య కాలంలో హ్యూమన్ డవలప్‌మెంట్ ఇండెక్స్ చూస్తే, అది దాదాపు 50 శాతానికి పడిపోయింది. అసెట్ లయబిలిటీ రేషియో గణనీయంగా తగ్గిపోయింది. గతంలో రు.100 కు కేవలం రు.108 పెట్టారు. ఈ సంవత్సరం, ఈ బడ్జెట్‌లో అసెట్ లయబిలిటీ రేషియో 120 : 100 కు పెరిగింది. ఒకసారి జి.ఎస్.డి.పి.ని గత 10 సంవత్సరాలతో పోల్చుకుంటే, మన రాష్ట్రంలోనే కాకుండా 1983 – 1993 మధ్య కాలంలో మన రాష్ట్రంతో పాటుగా దేశంలోని ఫిగర్స్‌తో పోల్చుకుంటే చాలా తక్కువగా వచ్చింది. ఇటువంటి బ్యాడ్ ఫైనాన్షియల్ ఫిస్కల్ మేనేజ్‌మెంట్ వల్ల సుమారు రు.57,000 కోట్ల అప్పులు తీసుకొచ్చారు. కాని ఈ రు.57,000 కోట్లు వ్యవసాయానికి ఉపయోగించలేదు, ఇరిగేషన్ సెక్టార్‌లో ఉపయోగించలేదు, ఎంతో కష్టపడి చదువుకున్న మన యువతకు ఉపాధి కల్పించడానికి ఉపయోగించలేదు.

మన ఎంప్లాయ్‌మెంట్ రేషియో కనుక చూసినట్లయితే, దేశమంతటా 2.4 శాతం వుంటే, మన రాష్ట్రంలో 1.1 శాతం మాత్రమే వుంది. గత 10 సంవత్సరాలలో మన రాష్ట్రంలో జాతీయ స్థాయిలో ఆర్థికాభివృద్ధి రేటు 6.3 శాతం వుంటే మన రాష్ట్రంలో కేవలం 5.3 శాతం మాత్రమే వుంది. కాని ఈ సంవత్సరం అది సుమారు 7.55 శాతానికి పెరుగుతోంది. నాగం జనార్ధన రెడ్డి గారు, తన బడ్జెట్ స్పీచ్‌లో మాట్లాడుతూ, వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సెస్ గురించి ప్రస్తావించారు. అసలు డబ్బు ఖర్చు పెట్టలేదు కాబట్టి మీరు వేస్ అండ్ మీన్స్ తీసుకోలేదని అన్నారు. కాని వారి ప్రభుత్వ హయాంలో ఎన్నిసార్లు వేస్ అండ్ మీన్స్ ఉపయోగించారో ఆర్థిక మంత్రి గారు తమ సమాధానంలో చెప్పాలని తమ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. That reflects the financial mismanagement of the Telugu Desam Party Government. గత 10 సంవత్సరాలలో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ ఈ రోజు ....we are spending 75% on capital expenditure. వారు కేవలం 43 శాతం మాత్రమే చేయగలిగారు. But we are going to create more assets. ప్రజలకు ఉపయోగపడే విధంగా మంచి అసెట్స్‌ను తీసుకురావాలి కాని కేవలం ఇంకుడు గుంతలు, ఆదరణ వంటి కార్యక్రమాలు కాకుండా పర్మనెంట్‌గా వుండే అసెట్స్‌ను క్రియేట్ చేయాలి, అదే మన లక్ష్యం కావాలి. మన రిజల్ట్స్ పొజిషన్ ఎంత ముఖ్యమైనదంటే ప్లానింగ్ కమీషన్ గతంలో ఎన్నడూ లేని విధంగా మొత్తం భారత దేశంలోనే ఆంధ్ర రాష్ట్రానికి ప్రాధాన్యతనిచ్చి, రు.15,500 కోట్లు ఈ సంవత్సరం మన ప్లాన్ అవుట్‌లేలో కేటాయించడం జరిగింది. టాక్సెస్ డెఫిసిట్ విషయానికొస్తే, తప్పకుండా 2008 సంవత్సరానికల్లా జీరో టాక్స్ బేస్డ్ బడ్జెట్ తయారు చేస్తామని మన ఆర్థిక మంత్రి రోశయ్య గారు చెప్పారు. మనం చేసే ప్రయత్నాలతో, మనం అనుసరిస్తున్న విధానాలతో, తప్పకుండా 2008వ సంవత్సరానికల్లా మన రాష్ట్రంలో మనం గొప్ప బడ్జెట్ తీసుకురాగలుగుతామని కాన్ఫిడెన్స్ వుంది.

' వాట్ ' గురించి గౌరవ ప్రతిపక్ష సభ్యులు కొంతమంది మాట్లాడారు. ఒక్కసారి వెనుకకు తిరిగి చూడాలి. ' వాట్ ' గతంలో ఎన్.డి.ఎ. ప్రభుత్వం కేంద్రంలోనూ, తెలుగుదేశం ప్రభుత్వం మన రాష్ట్రంలోనూ వున్నపుడు ఇనీషియేట్ చేయడం జరిగింది. Sir, it is a great tax programme. We are not disputing that. We are only implementing as to what has been decided in the country. ' వాట్ ' వల్ల డిజ్‌అడ్వాంటేజెస్ కన్నా అడ్వాంటేజెస్ ఎక్కువగా వున్నాయి. మన రాష్ట్రంలో. ఒక్కసారి వాస్తవాలను చూసినట్లయితే మన రాష్ట్రంలో సామాన్యుడికి దాదాపు రు.750 కోట్ల ప్రయోజనం ' వాట్ ' వల్ల చేకూరుతుంది. దీనికి ఒక చిన్న ఉదాహరణ – ప్రతి సామాన్యుడికీ ఉపయోగపడే మందులపై గతంలో 10 శాతం టాక్స్ వుంటే,

ఇప్పుడది కేవలం 4 శాతానికి తగ్గింది. దీనివల్ల మన రాష్ట్రానికి సుమారు రు.140 కోట్లు రెవిన్యూ లాస్ అయినా కాని, It is absolutely people friendly.

సామాన్యుడికీ, చిన్న వ్యాపారస్తుడికీ, ప్రత్యేకంగా పేద వారికీ ఉపయోగపడేటట్లుగా ఈ టాక్స్‌ను రూపొందించడం జరిగింది. సామాన్యుడికి ఏ విధంగా ఉపయోగపడుతుందంటే, రు.5 లక్షల వరకూ టర్నోవర్ వున్న వారికి ఈ ' వాట్ ' వర్తించదు. వారు ఏ మాత్రమూ కూడా ఇబ్బందులకు గురి కాకుండా, ...they don't even have to file the returns. గతంలో హయ్యస్ట్ టాక్స్ స్లాబ్ రేట్ మన రాష్ట్రంలో 20 శాతం వుండేది. ' వాట్ ' వల్ల, యూనిఫామ్ పాలసీ వల్ల అది కేవలం 12 శాతానికి దిగింది.

ఒకసారి మీరు ఎంతో కష్టపడి మన శాసన సభ్యులందరికీ ఒక గొప్ప అవకాశం కల్పించారు. మన భారత రాష్ట్రపతి అబ్దుల్ కలాం గారు మన రాష్ట్ర శాసన సభలో మమ్మల్ని అందరినీ ఎడ్రస్ చేసి, ప్రజా ప్రతినిధులుగా మేము చేపట్టవలసిన బాధ్యతల గురించి వివరిస్తూ మన రాష్ట్రానికి అగ్రికల్చర్ అతి ముఖ్యమైనదని ఆయన తన స్పీచ్‌లో చెప్పడం జరిగింది. ఆయన 10 మిషన్ స్టేట్‌మెంట్స్‌ను తయారు చేసి మన శాసన సభలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కూడా చేసారు. 14-07-2004 నాడు, మేమందరమూ ఎన్నికైన అసెంబ్లీ ఫస్ట్ సెషన్ లోనే ఒక గొప్ప అవకాశం కల్పించి ప్రెసిడెంట్ గారు మమ్మల్ని ఎంతగానో ఉత్తేజపరిచారు.

Mission-1 is meant to transform at least 50% of the waste land available into productive land by increasing availability of water in the State. ఆయన ఎంతో దూరదృష్టితో, కమిట్‌మెంట్‌తో, గొప్ప ఆలోచనతో ఈ పాయింట్ లేవదీసారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రజా ప్రస్థానం చేపట్టినపుడు సామాన్యుడు ఎదుర్కొంటున్న, రైతాంగం ఎదుర్కొంటున్న, ఇబ్బందులను గురించి తెలుసుకుని ఈ జలయజ్ఞం గురించి ఫోకస్ చేయడం జరిగింది. గతంలో ఆర్థిక శాఖా మంత్రిగా పని చేసి, ప్రస్తుతం ప్రతిపక్షంలోవున్న యనమల రామకృష్ణుడు గారు 2003-04 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వారు చేసిన ప్రసంగం నుంచి రెండు లైన్లు చదివి వినిపిస్తాను. " మన రాష్ట్రం ప్రధానంగా వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు నిలయమని, పారిశ్రామిక రంగంలో పురోగతి అంతర్గతంగా వ్యవసాయంలోని పురోగతితో ముడిపడి వుంటుందని గౌరవనీయ సభ్యులకు విదితమే. ఈ దూరదృష్టితోనే సేద్యపు నీటి పారుదల, వ్యవసాయం, తోటల పెంపకం రంగాలకు కేటాయింపులను గణనీయంగా పెంచాము " అని ఆ రోజు చెప్పడం జరిగింది.

ఉ.11.20

వాస్తవానికి ఒక్కసారి చూసినట్లయితే, తెలుగుదేశం ప్రభుత్వం ఉన్న 9 సంవత్సరాల్లో ఇరిగేషన్ సెక్టార్‌ని పూర్తిగా విస్మరించింది. ముందుగా నీరు ఎక్కడుందన్నారు, తరువాత నీరు ఉంది అంటే నిధులు ఎక్కడున్నాయని వ్యంగ్యంగా చెప్పడం జరిగింది. గత 9 సంవత్సరాల్లో వారు ఈ రంగానికి కేటాయించింది రు.9615 కోట్లు. కానీ రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం చిత్తశుద్ధితో కేవలం రెండు సంవత్సరాల్లో రు.9,900 కోట్లు కేటాయించడం జరిగింది. దానికితోడు ఈ సంవత్సరంలో రు.10,000 కోట్లు కేటాయించి ఒక చరిత్ర సృష్టించారు. 2003-04 ఎన్నికల సమయం, ఆ సమయంలో, ఇరిగేషన్ సెక్టార్‌కి రు.1,528 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. 9 సంవత్సరాలతో పోలిస్తే అదే ఎక్కువ. ఇంతకన్నా దారుణం ఏమైనా ఉంటుందా? ఎన్నికలప్పుడు ఓట్ల గురించి ప్రజలను మభ్య పెట్టాలని ఇరిగేషన్ సెక్టార్‌కి కేవలం ఖర్చు పెట్టారు. డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారిని ఎన్నో సంధర్భాలలో Where there is a will , there is a way అన్నారు. డబ్బు ఎక్కడ అన్నప్పుడు, రాష్ట్ర బడ్జెట్‌లో ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ రంగానికి ప్రాధాన్యత ఇవ్వాలనే ఆలోచనతో గొప్పగా కమిట్‌మెంట్‌తో ఈ బడ్జెట్‌లో రు.10,000 కోట్ల కేటాయించడం జరిగింది. వారు ఖర్చు పెట్టిన ఫిగర్స్ చెబితే, ఎంత ఘోరంగా వారు విఫలమయ్యారో తెలుస్తుంది. 9 సంవత్సరాల్లో కేవలం రు.2,081 కోట్లు ఖర్చు పెట్టారు. మన రాష్ట్ర ప్రభుత్వం 20 నెలల్లో రు.6,105 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఈ సందర్భంలో నెహ్రూ గారు నాగార్జునసాగర్ డ్యామ్ ఫౌండేషన్ సమయంలో ఇచ్చిన స్పీచ్ గురించి ప్రస్తావిస్తాను.

డిసెంబర్ 10వ తేదీ 1955న వారు అన్నారు. " When I lay the foundation stone here at this Nagarjuna Sagar, I considered it to be a sacred ceremony. It is a foundation for the temple of humanity of India, a symbol of new temples that we are building all over India." అదే లక్ష్యంతో రాష్ట్రంలో ఏ మాత్రం ప్రాంతాల వారీగా తేడాలు చూపకుండా అందరికి ఉపయోగపడేటట్లుగా, ఈ రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం ఈ ఇరిగేషన్ సెక్టార్‌లో గొప్పగా నిధులు కేటాయించి, ఖర్చు పెట్టడం జరిగింది. కోస్తా ఆంధ్రలో 9 సంవత్సరాలు తెలుగుదేశం ప్రభుత్వం రు.322 కోట్లు ఖర్చు పెట్టింది . కాంగ్రెస్ ప్రభుత్వం రు.1,806 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. రాయలసీమలో రు.1,024 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రు.893 కోట్లు కేటాయించింది. తెలంగాణా గురించి మిత్రులు చాలా మంది ఆవేశాలతో మాట్లాడుతున్నారు. అక్కడ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ ఫిగర్స్ చూస్తే, తెలుగుదేశం ప్రభుత్వం కేవలం రు.734 కోట్లు ఖర్చు పెట్టగా, కాంగ్రెస్ ప్రభుత్వం 20 నెలల్లో రు.3,405 కోట్లు ఖర్చు పెట్టి ఈ ప్రాంతానికి అన్ని విధాలా న్యాయం చేయాలనే దృష్టితో దృఢ సంకల్పంతో ముందుకు పోతోంది. ఇటువంటి వాస్తవాలు ఉన్నప్పుడు కేవలం ఏదో విధంగా దీనిని డ్యామేజ్ చేయాలనీ, ప్రభుత్వాన్ని అడ్డు కోవాలని చూస్తున్నారు. మన రాష్ట్ర అభివృద్ధి కోసం మంచి సూచనలు సలహాలు కూడా వారు ఇవ్వడం లేదు. Sir, there is definitely a relationship between agriculture and irrigation. మన రాష్ట్రంలో ఈరోజు కూడా 60 శాతం వ్యవసాయం వర్షాల మీద ఆధారపడి ఉంది. భగవంతుడి దయ వల్ల ఇతర దేశాలతో పోలిస్తే మన దేశంలో వ్యవసాయ భూమి 55 శాతం ఉంది. చైనాలో చూస్తే 18 శాతం, యూరప్‌లో 30 శాతం ఉంది. మన రైతు మిత్రులు, వారి కుటుంబాలు ఎంతో కష్టపడి మన రాష్ట్రం భారతదేశంలో 5వ స్థానాన్ని వ్యవసాయంలో పొందడానికి కారకులయ్యారు. షుమారుగా 15 మిలియన్ టన్నులు వ్యవసాయ రంగంలో ఉత్పత్తి చేస్తున్నాము. అష్యూర్డ్ ఇరిగేషన్ ఫెసిలిటి ఉన్నప్పుడు తప్పకుండా రైతాంగానికి మనం న్యాయం చేయగలుగుతాము. అష్యూర్డ్ ఇరిగేషన్ ఫెసిలిటి వల్ల రైతు లబ్ధి పొందేది ఏమిటంటే, పంజాబ్‌లో భాక్రానంగల్ డ్యామ్ కట్టకముందు అక్కడ రైతు ఒక హెక్టార్‌కి 1,000 కిలోల గోధుమలు పండించేవారు. భాక్రానంగల్ డ్యామ్ కట్టిన తరువాత అదే రైతు హెక్టార్‌కి 4,500 కిలోల గోధుమలను పండించడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటువంటి ఆలోచనతో ఇటువంటి దృఢ సంకల్పంతో అగ్రికల్చర్ టెక్నాలజి మిషన్‌ని ప్రారంభించడం జరిగింది. నేను ఈమధ్యనే సోమయాజులుగారితో చర్చించాను. వారు గొప్ప ఎక్స్‌పరిమెంట్ గురించి చెప్పారు. వారు ఏమన్నారంటే, మన దగ్గర జొన్నలు ప్రత్యేకంగా వర్షాధార ప్రాంతాల్లోనే పండిస్తున్నారు. గత సంవత్సరం ఎక్స్‌పీరియన్స్ డెల్టా ప్రాంతానికి జొన్నను తీసుకువెళ్లడమేనని చెప్పారు. వర్షాధార ప్రాంతాల్లో కేవలం హెక్టార్‌కి 3,500 కిలోలు పండించాలి. కోస్తా ప్రాంతాల్లో జొన్న ప్రవేశపెడితే 9,000 కిలోలు పండించారు. వారి గొప్పదనం, వారు చేస్తున్న కృషే. వ్యవసాయ రంగానికి ప్రతిఒక్కరు ఈనాడు ప్రాధాన్యతను ఇస్తున్నారు. చైనా ఈనాడు హైఎస్ట్ ప్రొడ్యూజంగ్ దేశంగా మారింది. 1994-95 నుండి చేస్తున్న రిఫార్మ్స్ వల్ల ఆ స్థానానికి చేరుకున్నారు. మరొక గొప్ప విషయం, ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ మొట్టమొదటిసారిగా చరిత్రలో గత రెండు నెలల క్రితం ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయంలో వారు కాన్ఫరెన్స్ నిర్వహించగలిగారు. మన దేశమే కాకుండా, యావత్ ప్రపంచంలో వ్యవసాయానికి ఇస్తున్న ప్రాధాన్యతను తెలుసుకోన్నాము. గొప్పదనం ఏమంటే, మార్చ్3వ తేదీన అమెరికా అధ్యక్షులు జార్జ్ బుష్‌గారు హైదరాబాద్‌కు వస్తున్నారు. అదే రోజు వారు మన ఆచార్య ఎన్.జి. రంగా విశ్వవిద్యాలయాన్ని సందర్శిస్తారు. రైతులతో ఇంటర్ యాక్షన్ చేయబోతున్నారు. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఒక ఫోకస్ డైరెక్షన్‌లో ముందుకు పోతోంది. అయితే, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో బిల్ క్లింటన్ ఇక్కడికి వచ్చినప్పుడు కేవలం మాదాపూర్‌కి కూడా కాదు. కేవలం హైటెక్ బిల్డింగ్‌కి తీసుకువెళ్లి చూపించారు. అక్కడ డ్వాక్రా మహిళలను చూపించారు. ల్యాబ్‌టాబ్‌లో ఆన్‌లైన్ క్రింద ట్రైనింగ్ ఇస్తున్నారని ప్రతి ఒక్కరిని మభ్య పెట్టడం జరిగింది. ఈనాడు డ్వాక్రా మహిళల గురించి అందరికి తెలుసు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గొప్ప కార్యక్రమాల్లో ఇంధిరా క్రాంతి పథకం , పావలా వడ్డీకి ఏ విధంగా ఈ గ్రూప్స్‌ని ప్రోత్సహిస్తున్నామో తెలుసు.కేవలం ఒక సెకండ్‌లో గ్రీన్ రెవెల్యూషన్ వస్తుందనుకోవడం సరిపోదు. దానికిగాను అన్ని విధాలా రైతులకు సహకరించాలి వారికి తగు ఇన్సెంటివ్స్ కల్పించాలి. మంత్రిగారు రఘువీరారెడ్డిగారి చొరవతో సబ్సిడీ మీద ఎప్పుడూ లేని విధంగా విత్తనాలను ఇవ్వడం జరిగింది. నాకు తెలిసినంతగా ఇదివరకూ ఎన్నడూ ఇలా జరగలేదు. మా జిల్లాలో 50 శాతం సబ్సిడీ మీద ఇవ్వడం జరిగింది. ఎన్నో గొప్ప

కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇటువంటి వాటిని మనందరం పార్టీలకు అతీతంగా ముందుకు వచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలంటే, ముందు ప్రాధాన్యత వ్యవసాయం, ఇరిగేషన్‌కి ఇవ్వాలి. దేశంలో 8 శాతం రూరల్ ఎకనామిక్ గ్రోత్ రావాలంటే 4 శాతం, అగ్రికల్చర్ రంగంలో రావాలి. రాష్ట్రంలో ఇటువంటి గ్రోత్ రేట్ రావాలి. వస్తే సామాన్య రైతులు ఎక్కువ శాతం ఉన్నారు కాబట్టి 70 శాతం మన రాష్ట్రంలో ఉన్నారు. అటువంటి రైతాంగానికి దోహద పడాలి. వారికి అన్ని విధాలా సౌకర్యాలు కల్పించాలి. పార్టీలకు అతీతంగా ముందుకు వచ్చి వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకువెళ్లాలని సభాపూర్వకంగా మనవిచేస్తున్నాను. ఎన్నో కార్యక్రమాలను చేపట్టారు. శ్రీవారిసాగు, వెర్మి కాంపోనెంట్స్ గురించి, పొలంబడి గురించి, రైతు పొలాల్లో శాస్త్రవేత్తలని రైతుకు గొప్ప కార్యక్రమాలు రఘువీరారెడ్డిగారు ప్రవేశపెట్టారు. ఇటీవల కాలంలో గత సంవత్సరం మనకి 25 శాతం తక్కువ వర్షాలు కురిసినా, మన gross domestic product is high. అది ఎందువల్ల అంటే, మన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన క్రాప్ డైవర్సిఫికేషన్ స్కీమ్ , ఇరిగేషన్ సెక్టార్‌లో అన్ని విధాలా శాస్త్రజ్ఞులను రైతు వద్దకి తీసుకువెళ్లి సామాన్యులకు అర్థమయ్యే విధంగా కొత్త నూతన వ్యవసాయ పద్ధతులు వారికి ఇవ్వడం జరిగింది. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరేదేమంటే, ఈ జలయజ్ఞం కార్యక్రమంతోబాటు రైతులకు ఒక మంచి ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ పెట్టాలి. దీని వల్ల 71 లక్షల ఎకరాలలో మనం కొత్తగా వ్యవసాయం చేస్తున్నాము కాబట్టి ప్రత్యేకంగా ఒక ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ విజన్ స్టేట్‌మెంట్ వ్యవసాయం గురించి చేపట్టాలి.
ఉ.11.30

అటువంటప్పుడు ప్రతి గ్రామంలో, ప్రతి మండలంలో పంచాయితీ ఆఫీసర్ల ద్వారా, అగ్రికల్చర్ ఆఫీసర్‌ల ద్వారా రైతులకు అన్ని విధాలైన సౌకర్యాలు అందిచాలి. వ్యవసాయ రంగంతోబాటు రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే పరిశ్రమలు కూడా చాలా ముఖ్యమైనవి. పరిశ్రమలంటే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కాదు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అవసరమే. గత ప్రభుత్వం సాఫ్ట్ వేర్ ఇండస్ట్రీనే ప్రోత్సహించింది. దీనితోబాటు హార్డ్‌వేర్ ఇండస్ట్రీని కూడా ప్రోత్సహించాలి. 2002వ సంవత్సరంలో 5000 ఎకరాలు శంషాబాద్ ఎయిర్‌పోర్టు దగ్గర హార్డ్ వేర్ పార్క్ నిమిత్తం కేటాయించామని చెప్పారు. కానీ ఒక్క ఎకరం కూడా వారు డెవలప్ చేయలేదు. ఈ రోజు 43వేల కోట్లతో మన రాష్ట్రంలో ఇన్‌వెస్ట్ చేయడానికి ఎన్నో ఇండస్ట్రీస్ ముందుకు వచ్చాయి. ఒక మంచి వాతావరణం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కల్పించినప్పుడే మన రాష్ట్రానికి ఇండస్ట్రీస్ వస్తాయి. పేపర్‌లో స్టేట్‌మెంట్స్ ఇవ్వడం వల్ల రావని తెలియజేస్తున్నాను. వారు ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీపై ఫోకస్ చేశారు. పరిశ్రమలను కేవలం హైదరాబాద్‌కే పరిమితం చేశారు. వారు గతంలో విశాఖపట్టణం, కాకినాడ, విజయవాడ, తిరుపతి పై దృష్టి పెట్టలేదు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలని అన్ని ప్రాంతాల్లో నివసిస్తున్న యువకులకు ఉపాధి కల్పించడం, అటువంటి ఆలోచన ఉన్నప్పుడు సబ్సిడీలు ఇచ్చినా పొరపాటు కాదు. ఈ రోజు ఉన్న పోటీ పరిశ్రమల్లో మన రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకురావాలంటే సబ్సిడీలు తప్పక ఇవ్వాలి. 1996 నుండి వారి నాయకులు కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో కింగ్‌మేకర్‌గా పేరుపొందారు. వారి పార్టీ గుర్తు సైకిల్. కనీసం సైకిల్ పరిశ్రమనైనా రాష్ట్రానికి తీసుకు రాలేదు. మూడు లక్షల సైకిళ్లు వివిధ పథకాల క్రింద వారు పంపిణీ చేశారే గానీ ఒక్క చెప్పుకోదగ్గ పరిశ్రమను కూడా వారు రాష్ట్రానికి తీసుకురాలేదు. వారు ఎన్నో సెమినార్‌లను, ఏర్పాటు చేశామని చెప్పుకొన్నారు. పార్ట్నర్‌షిప్ సమిట్స్‌ని గురించి మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు చెప్పారు. 29 ప్రాజెక్టులు 47వేల కోట్ల విలువగల ఒప్పందాలు జరిగాయని 2003వ సంవత్సరంలో అన్నారు. ఆ పరిశ్రమలు ఎక్కడ ఉన్నాయి. ఒక్కటి కూడా రాష్ట్రంలో రాలేదని తెలియజేస్తున్నాను. బిల్‌గేట్స్‌ని తీసుకువచ్చారు, బిల్‌క్లింటన్‌ని తీసుకువచ్చారు. టోనీ బ్లెయర్‌ని తీసుకువచ్చారు, ప్రోటాన్ కార్లు అన్నారు. హోండా మోటర్ సైకిల్స్ అన్నారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తీసుకువస్తామని అన్నారు. కానీ వారు చేసిందేమంటే, ఈ పరిశ్రమల డీలర్‌షిప్ మరియు షోరూంల ఓపెనింగ్ తప్ప ఉపాధి కల్పించలేదు. ఫ్యాబ్ సిటీ మా వల్లే వచ్చిందని వారు అంటున్నారు. ఒకసారి న్యూస్ పేపర్ చదివితే, రాజశేఖరరెడ్డి గారు ఢిల్లీ వెళ్లి ప్రధాన మంత్రిగార్ని, మారన్ గార్ని కలిసిన తరువాత ఫ్యాబ్‌సిటీ గురించి పత్రికల్లో చర్చనీయాంశమైనది. అంతకు ముందు నెల రోజుల ముందు బ్యాంగుళూరులో క్యాబినెట్ అయ్యాక బ్యాంగుళూరు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మినిస్టర్ ఫ్యాబ్‌సిటీ బెంగుళూరులో తీసుకువచ్చామని చెప్పారు. అంటే అది బ్యాంగుళూరు వెళ్లిపోయినా మీ ఘనతేనా. హైదరాబాద్‌కి వచ్చినా అది మీ ఘనతేనా. ఫ్యాబ్ సిటీకి రూ.13500 కోట్ల రూపాయలు ఇన్‌వెస్ట్ చేస్తున్నారు. సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీస్‌లో

హై వ్యాల్యూ జాబ్స్ వస్తాయి. కానీ హార్డ్‌వేర్ ఇండస్ట్రీస్‌లో సామాన్యుడు, కష్టపడి చదువుకొనే పాలిటెక్నిక్, ఐ.టి.ఐ. తదితర కోర్సులు చేసుకొన్న వారికి ఉద్యోగాలు వస్తాయి. రంగారెడ్డి జిల్లాలో హార్డ్‌వేర్ పార్క్ వస్తున్నందుకు మనందరం హర్షించాలి. ఫ్యాబ్‌సిటీ వల్ల అలాగే అపాచీ, ఆదిదాస్ ఫ్యాక్టరీ వారు తడలో సుమారు 25 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా మొన్ననే ముఖ్యమంత్రి గారు ఫౌండేషన్ స్టోన్ వేశారు. దీనికి రూ.5వందల కోట్లను వారు ఇన్‌వెస్ట్ చేస్తున్నారు. విశాఖపట్టణం స్టీల్ ప్లాంట్ ఫేజ్ II కి 8700కోట్ల రూపాయలు, ఓఎన్‌జీసి రిఫైనరీ 7500కోట్లు. ఇన్‌ఫోసిస్ Infosys is the benchmark in software industry. మొత్తం బ్యాంగుళూరు పరిశ్రమ మన హైదరాబాద్‌కి తరలి వస్తోంది. జనరల్ మోటార్స్, ఓక్స్‌వ్యాగన్, ఇవన్నిటికన్నా స్పెషల్ ఎకనామిక్ జోన్ క్రియేట్ చేస్తున్నాము. ఇది క్రియేట్ చేయడం వల్ల ఎంతో మంచి వాతావరణం వస్తుంది. గొప్ప అవకాశాలు వస్తాయి. ముఖ్యంగా విద్యా రంగంలో ఎన్నో మంచి మార్పులు వస్తాయి. ఇది చాలా గొప్ప నిర్ణయం. రాజస్థాన్ వెళ్లి బిట్స్ పిలాని లో చదువుకోవాల్సి వస్తుండేది. కానీ నేడు హైదరాబాద్‌లో దీన్ని ప్రారంభిస్తున్నాము. వేదాంత యునివర్శిటీ అనే గొప్ప యూనివర్శిటిని ఇక్కడ స్థాపిస్తున్నారు. అలాగే హ్యాండ్‌లూం వీవర్స్ కి, ఆ రంగానికి ప్రాధాన్యత ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో బ్రాండిక్ అపెరల్ పార్క్ ప్రారంభించబోతున్నాము. సుమారు మూడు లక్షల మందికి ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా ఈ సంవత్సరంలోపు ఇటువంటి గొప్ప కార్యక్రమాలు తీసుకువస్తున్నందుకు గౌరవ ముఖ్యమంత్రి గార్ని వారి సహచర క్యాబినెట్ మంత్రులను అభినందిస్తున్నాను. విజన్ 2020 లో చంద్రబాబునాయుడు డి.ఎఫ్.ఐ.డి.తరువాత ఓవర్ సీస్ డెవలప్‌మెంట్ ఏజన్సీల వారిని కన్సల్‌టెంట్స్ గా తీసుకొన్నారు. ఓవర్‌సీస్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూషన్స్ అక్టోబరు 2003లో వర్కింగ్ పేపర్ సబ్మిట్ చేరు. దాంట్లో జన్మభూమి కార్యక్రమం గురించి చెప్పారు. దాంట్లో రెండు లైన్స్ చదివి వినిపిస్తాను.

(అంతరాయం)

డా. ఎన్. జనార్ధనరెడ్డి :- వారు బడ్జెటుపై మాట్లాడుతున్నారా అధ్యక్షా. ఈసంవత్సరం బడ్జెటుపై మాట్లాడమనండి.

శ్రీ నాదెండ్ల మనోహర్ :- అధ్యక్షా, వారు రెండున్నర గంటలసేపు కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టో గురించి మాట్లాడారు. కాపీ తీసుకొని మాట్లాడారు. అది సరిగా చూసుకొంటే మేము చెప్పిన వాగ్దానాలను ఖచ్చితంగా అమలు చేశాము. ఎలక్షన్ మ్యానిఫెస్టోపై యింప్లిమెంటేషన్ కమిటీని వేసిన ఘనత మా పార్టీకే దక్కింది. మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతి అంశాన్ని రెవ్యూ చేస్తున్నాము. జన్మభూమి కార్యక్రమం గురించి ఓవర్‌సీస్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ వారు ఏమన్నారంటే. " There is no doubt that the Janma Bhoomi Programme has been instrumental for the Telugudesam Party in strengthening its base at the local level. The various committees are packed with Telugudesam Party supporters and local Telugudesam Party politicians. Because of their influence, they are the ones, who are doing the contracts. In fact, the Chief Minister with his party activisty has said that he would allow 1/3 of the funds to be eaten up. " వారు యింప్లిమెంట్ చేసిన జన్మభూమి కార్యక్రమం ఇది. ఇదేదో లోకల్ న్యూస్ పేపర్ పబ్లిష్ చేసింది కాదు లండన్‌లో ఓవర్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ చేసిన కామెంట్స్ అధ్యక్ష. ఇటువంటి కార్యక్రమాలు వారు చేసి ఎందుకు అంత భయపడుతున్నారు. మేము ఇందిరమ్మ ప్రోగ్రామ్, రాజీవ్ యువశక్తి ప్రోగ్రామ్, జలయఘ్నం పేర్లు పెడితే క్రిటిసైజ్ చేస్తున్నారు. సామాన్యుడికి అందుబాటులో ఉండేందుకు, సామాన్యుడు అర్ధం చేసుకొనేందుకు వీలుగా ఇందిరమ్మ రాజ్యం తెస్తామని అంటే వారికి కష్టంగా ఉంది. వీరు గతంలో వివిధ కార్యక్రమాలకు పేర్లు పెట్టడానికి కన్సల్‌టెంట్స్‌ని నియమించుకొనారు. ప్రతి పథకానికి పేర్లు పెట్టడానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేశారు.

(అంతరాయం)

" In a party meeting, the Chief Minister himself has said that certain degree of corruption is allowed and 1/3 of the funds can be eaten away. " ఇంత దౌర్భాగ్యమైన పరిస్థితి మనకు ఎందుకు ఏర్పడింది అధ్యక్షా. వరల్డ్ బ్యాంకు రిపోర్టు 73వ రాజ్యాంగ సవరణ గురించి తెలుగుదేశం ప్రభుత్వం ఎట్లా విమర్శించిందో డీటేల్డ్‌గా ఇచ్చారు. దీంట్లోకి నేను వెళ్లడం లేదు. నిధులు పూర్తిగా డైవర్ట్‌చేసి ఏమాత్రం ఉపయోగపడని జన్మభూమి కార్యక్రమాన్ని తీసుకువచ్చి కేవలం తెలుగుదేశం కార్యకర్తలకు ఉపయోగ పడే విధంగా దీన్ని రూపొందించారు.

ఉ.11.40

ఎంతో గొప్ప ఆలోచనతోటి రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఇందిరమ్మ కార్యక్రమం తీసుకొచ్చారు. ఇది పార్టీలకు అతీతంగా జరిగే కార్యక్రమం 33శాతం గ్రామాల్లో , మున్సిపాల్టీ వార్డులలో రాబోయే సంవత్సరంలో ప్రతి ఒక్క లబ్దిదారుడు అన్ని విధాలుగా హౌసింగ్, శానిటేషన్, డ్రింకింగ్ వాటర్ కార్యక్రమం, తరువాత పేదలకు వృద్దులకు, వికలాంగులకు పెన్షన్సు ఇవ్వడం జరుగుతుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా 30 లక్షల 47 వేల పెన్షన్సు ఈ సంవత్సరం మంజూరు చేయడం జరిగింది. 75 రూపాయలుగా ఉన్న పెన్షను ఈ రోజు 125 రూపాయలకు పెంచారు ఎంతోమంది దీని మీద ఆధారపడి గ్రామాల్లో ఉన్నారు. రాబోయే సంవత్సరంలో 17 లక్షల గృహాలను నిర్మించబోతున్నాము. ఫిగర్సు ఒకసారి పోల్చుకుంటే 9 సంవత్సరంలో వాళ్లు చేసింది కేవలం 13 లక్షల 28 వేల గృహాలు శాంక్షన్ చేశారు. ఈ రెండుసంవత్సరాలలో 13.9 లక్షల గృహాలు మేము శాంక్షన్ చేశాము. గొప్ప కార్యక్రమం చేపడుతున్నాము. దానిని కూడా వాళ్లు తప్పు పడుతున్నారు. పేద ప్రజల ఇళ్ల స్థలాల గురించి ఎప్పుడైనా ఆలోచించారా? 14 లక్షల రేషన్ కార్డ్సు ఇస్తే దానిని కూడా వాళ్లు తప్పు పడుతున్నారు. ఎన్నో చీటీలు రాసి ఇచ్చారు. ఈరోజు మేమగ్రామాలు కాని వార్డ్సు కాని తిరుగుతుంటే జన్మభూమిలో ఇచ్చిన కాగితాలు తీసుకొచ్చి దీని సంగతి ఏమైనదని చూపిస్తున్నారు. కేవలం దాని మీద ఒక నెంబరు రాసి ఇచ్చారు. ఎక్కడైనా ఇంత గొప్ప కార్యక్రమం జరిగిందా? రేషన్ కార్డ్సు పంపిణి కూడా వారు తప్పు పట్టారు. అర్హత కల్గిన ప్రతి లబ్దిదారుడికి వైట్ రేషన్ కార్డు, పింక్‌రేషన్ కార్డు ఇవ్వడం జరిగింది. ఇందిరమ్మ పథకం క్రింద 500 కోట్ల రూపాయలు పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయించడం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చాలా గొప్ప కార్యక్రమం . మా ప్రాంతంలో ఎక్కడికి పోయినా ఉండడానికి 20 సెంట్లు కాదు, 20, 30 గజాల స్థలం అడుగుతున్నారు. ఎంత దారుణమైన పరిస్థితి వుంటే వాళ్లను దృష్టిలో పెట్టుకొని పేద ప్రజల కోసం ఒక మంచి కార్యక్రమం తీసుకురావడం జరిగింది. రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే కేవలం హైద్రాబాదు సిటీ అభివృద్ధి కాదు గ్రామాల్లో నివశిస్తున్న పేదల గురించి మనం అలోచించినప్పుడే రాష్ట్ర అభివృద్ధి మనం తీసుకురాగల్గుతాము. అటువంటి ఆలోచనతోటే ఈ గొప్ప కార్యక్రమం చేపట్టాము. ఈ ఇందిరమ్మ పథకం సుమారు 71 కోట్ల రూపాయాలు రాబోయే సంవత్సరంలో మనం ఎన్నో అభివృద్ధి కార్యక్రమం తీసుకొని వస్తున్నాము. ఇంకో గొప్ప కార్యక్రమం సోనియా గాంధీగారు, మన్మోహన్‌సింగ్‌గారు అనంతపూర్ వచ్చి ఆంధ్రప్రదేశ్ రూరల్ ఎంప్లాయిమెంటు గ్యారింటీ స్కీమ్‌ని ప్రారంభించారు. ప్రతి కుటుంబంలో ఒకరికి సంవత్సరానికి 100 రోజులు అన్‌ఎంప్లాయిమెంటు ఎలవెన్సు ఇవ్వడం జరుగుతుంది. కేవలం క్రిటిసైజ్ చేస్తున్నారు. ఇటువంటి గొప్ప కార్యక్రమాలు గొప్ప ఆలోచనలు మీకు ఎందుకు రాలేదు. 900 కోట్ల రూపాయలతో ఈ కార్యక్రమం 13 జిల్లాలలో చేపట్టారు. ఇంత కన్నాగొప్ప కార్యక్రమం ఎప్పుడైనా ఆలోచించారా? వెల్‌పేర్ స్కీమ్స్ గురించి నేను ఇప్పుడే ప్రస్తావించాను. ఈయొక్క సంవత్సరంలోనే 8 లక్షల 47 వేల మందికి కొత్త పెన్షన్సు ఇస్తున్నాము. వెల్ఫేర్ స్కీమ్స్ గురించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం దీని ఇంపార్టెన్సు గుర్తించి ప్రతి ఒక్కరికి మనం ఏ విధంగా సహాయం చేయాలి. ప్రతి కుటుంబానికి ఏ విధంగా ఉపయోగపడాలనే భావనతో ఈ కార్యక్రమం చేపట్టాము. ఇందిరాక్రాంతి పథకం 2003-04 లో కేవలం 1240 కోట్ల రూపాయల కేటాయించారు. మహిళా సంఘాలకు 2500 కోట్ల రూపాయలు పావలా వడ్డీకి సబ్సిడీ మీద రాష్ట్ర ప్రభుత్వం వాళ్లకి అందచేస్తుంది. దీనివల్ల దాదాపు లక్షా 80 వేల మంది లబ్ది పొందుతారు. అర్బన్‌డెవలప్‌మెంటు శానిటేషన్ గురించి మన ఆలోచన కేవలం సిమెంటు రోడ్సు వేశారు. పట్టణాల అభివృద్ధి గురించి ఏమిటి, అభివృద్ధి అంటే సిమెంటు రోడ్డో లేదా హైద్రాబాదులోని 2,3 రహదారులలో కాదు. ఈ రోజు రోడ్డు వైడనింగ్ కార్యక్రమం చేపట్టాము. సమగ్రమైన డ్రైనేజ్ పథకం చేపట్టాము. దాని మీద మనందరం హర్షించాలి. ముఖ్యంగా రైతుల ఆత్మహత్యలు. ఇది చాలా ఇంపార్టెంటు. హిందూ దిన పత్రికలో సాయినాధ్ అని రూరల్ ఎడిటర్ ఉన్నారు. 2003 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తప్పుడు నిర్ణయాలు ఏ విధంగా అగ్రికల్చర్ సెక్టారును దెబ్బతీస్తున్నాయో వాటి గురించి ప్రతివారం '' హిందు''లో ఒక గొప్ప ఆర్టికల్ "Bus to Mumbai" రాశారు. ఈ విధంగా మహబూబ్‌నగర్ జిల్లా, రంగారెడ్డి జిల్లాల నుంచి 125 రూపాయల కూలీ కోసం వలస పోతున్నారు. ఆయన డిస్‌క్రైబ్ చేసి వదిలివేశారు. శంషాబాదు ఎయిర్ పోర్టుకు 12

కిలోమీటర్ల దూరాన ఉన్న ఒక గ్రామాన్ని సర్వే చేసి దాదాపు 60 శాతం గ్రామస్థులు బాంబే వెళ్లారని ఆర్టికల్ రాశారు. ఒకసారి రైతు ఆత్మహత్య గురించి ప్రతిపక్ష సభ్యులు చాలా సార్లు ప్రస్తావించారు. దీనిని డిస్‌క్రైబ్ చేశారు మీకు చెబుతున్నాను.. " To lay the deaths at the door of the new Government as some have sought to do is to ignore the fundamental evidence that the victims gave up after years of trying to cope with the situation made impossible by others beyond their control. After seven years of being crushed, defeated and ruined, people did not wake up one morning and say that the new Government has come, let me die. That is not what they said, sir. In fact, theirs was a heart rending, heart breaking and ultimate protest against the Government and the Society that showed no concern for them. It would be right to haul the new Government if it fails to give the State a fundamental and directional change. " దృఢ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణమే రైతులకు ఉచిత విద్యుత్ గురించి సంతకం చేయడం జరిగింది. చాలా మంది ఇది చేయగల్గుతారా అని మాట్లాడారు. ఇది సాధ్య పడుతుందా అన్నారు. మన ఫైనాన్సు సరిపోతుందా అన్నారు. ముఖ్యమంత్రిగారు చేసిన కమిట్‌మెంట్ ఈ రోజుకు 22 నెలలు అయినా కూడా కమిట్‌మెంటుని నిలబెట్టుకున్నారు. రైతుల బకాయిల గురించి మాట్లాడారు. ఈ రోజు 7 గంటలు ఇస్తున్నారు, 9 గంటలు ఇస్తున్నారు 7 గంటలకు కూడా రైతుకు చేరడం లేదు అంటున్నారు. రాజశేఖరరెడ్డిగారు పదే పదే చెప్పారు, ఒక్క ఎకరం పంట నష్టం జరగకుండా చూడాలని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ప్రజాప్రతినిధులం మనందరం కూడా చూడవలసిన బాధ్యత -ఉంది. Definitely, we should sit with the Government and we should sit with the officers. తగిన సబ్‌స్టేషన్లో కూర్చొని అధికారులతో చర్చించి రైతులకు పంట నష్టం జరగకుండా ప్రతి ఒక్కరం దీంట్లో పాల్గొనాలని మనవిచేస్తున్నాను. కేవలం ప్రతిపక్షం అంటే క్రిటిసిజం కాదు. వాళ్లు కూడా ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొని ఒక మంచి కార్యక్రమాలు రైతులకు తీసుకొనివచ్చినప్పుడు రైతులు మనల్ని హర్షిస్తారు. As on 25-02-2006 the total number of Suicide cases are 1228. But upto June, 2005 the relief measure given is Rs.1137-00. Apart from that - వీళ్లకి ఉపాధి కల్పించింది 171 మందికే. ఇటువంటి గొప్ప కార్యక్రమం , అదే విధంగా ఇది చాలా దురదృష్టకరం .

ఉ.11.50

ఒక ఫ్యామిలీలో వారి సొంత తమ్ముడునో, కొడుకునో కోల్పోతే ఎంత బాధకలుగుతుందో మనందరికీ తెలుసు. అటువంటి పరిస్థితి రాకూడదు. రైతు అభివృద్ధి చెందాలి, రైతు కుటుంబాలు ఆశీర్వదించాలనే లక్ష్యంతో మా ప్రభుత్వం రాగానే రైతులకు రిలీఫ్ మెజర్స్ ఇవ్వటం జరిగింది. గతంతో పోలిస్తే మే, 2004 నాటికి 1,480 genuine cases ఉండగా అందులో 317 మందికి మాత్రమే సెల్ఫ్‌ఎంప్లాయ్‌మెంట్ ఇచ్చారు. రిలీఫ్ మెజర్స్ 1416 మందికి ఇచ్చారు. Figures speak for themselves. We are not going into the details, I am not quoting for slander match. మనందరం కలసికట్టుగా ప్రయత్నించి రైతాంగానికి దురదృష్ట పరిస్థితి రాకుండాచూడాలి. ఎన్నికల ప్రణాళికలో మేము ప్రామిస్ చేసిన మేరకు ముఖ్యమంత్రిగారి సారథ్యంలో మనం అగ్రికల్చర్ టెక్నాలజి మిషన్ స్థాపించటం జరిగింది. అగ్రికల్చర్ టెక్నాలజి మిషన్‌ద్వారా క్రాప్ డైవర్సిఫికేషన్‌గురించి, క్రొత్త విధానాలగురించి అలాగే రైతులకు ఉపయోగపడేటట్లు సప్లై చైన్ ప్రతిచోట స్థాపించాలనే భావనతో పనిచేయటం జరుగుతోంది. అదేవిధంగా క్రాప్ ఇన్సూరెన్స్ కూడా చాలా ముఖ్యమైన అంశం. 2003 వరకు రూరల్ బ్యాంకర్స్ క్రెడిట్ డిపాజిట్ రేషియో కేవలం 86% మాత్రమే. కాని ఈ సంవత్సరం 108%కు పెంచాము. అంటే వంద రూపాయల డిపాజిట్‌కు నూట ఎనిమిది రూపాయల లోన్స్ రూరల్ బ్యాంక్స్‌నుండి ఇవ్వటం జరిగింది. ఈ గొప్పతనం రాష్ట్రప్రభుత్వానికే దక్కుతుంది. రాజశేఖరరెడ్డిగారు మన ఎ.ఐ.సి.సి. సెషన్‌లో చేసిన ప్రసంగంలో ఒక మంచి మాట చెప్పారు, 2004 election is a lesson to both the victor and vanquished. The message was that people occupying better positions are insensitive to the problems of the poor which constitutes majority. They will not be excused. అంటే మన రాష్ట్రంలో సుమారు 70% మంది ఈరోజుకు కూడా వ్యవసాయంపైన ఆధారపడి ఉన్నారు. ఆ 70% మంది గురించి మనం ఈనాడు పట్టించుకోకపోతే, మనం చేపట్టే కార్యక్రమాలలో ప్రతి క్షణం మనం వారిగురించి ఆలోచించకపోతే వారు ఎన్నడూ మనలను క్షమించరు. ఇండస్ట్రియల్ గ్రోత్ చాలా అవసరం. మన సాఫ్ట్‌వేర్ గ్రోత్ 65%. గత సంవత్సరంకంటే

పెంచగలిగాము. అది కేవలం ఏదో పేపర్ స్టేట్‌మెంట్ కాదు. ప్రతిఒక్కరికీ ఉపయోగపడేట్లు, ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ గ్రోత్ కోసం మనం ఒక కొత్త పాలసి తీసుకువచ్చాము. ఆ పాలసీమేరకు గొప్ప ఇండస్ట్రీస్ మన ఆంధ్రప్రదేశ్‌కు రావటం జరిగింది.

చీఫ్ మినిస్టర్స్ రిలీఫ్ ఫండ్‌లో ఛేంజెస్ చేయటంద్వారా ఒక గొప్ప కార్యక్రమాన్ని చేపట్టారు. సామాన్యుడు వైద్య సేవల కోసం కార్పొరేట్ హాస్పటల్స్‌కు వెళితే ఏవిధంగా ధరలు వసూలుచేస్తున్నారో మనందరకు తెలుసు. చిన్న హార్ట్ సర్జరీ చేయించుకోవాలంటే లక్ష రూపాయలు, లక్షా యాభైవేల రూపాయలు వసూలుచేస్తున్నారు. ఒక రైతుకూలీ, రిక్షాతొక్కేవాడు అంత ఖర్చు భరించగలడా? అటువంటి సామాన్యుడికి మనం ఏవిధంగా ఉపయోగపడగలం అనే భావనతో ముఖ్యమంత్రిగారు చీఫ్ మినిస్టర్స్ రిలీఫ్ ఫండ్ కార్యక్రమాన్ని చాలా గొప్పగా ఛేంజ్ చేశారు. I want to give the figures. 2000 నుండి 2004 మధ్యకాలంలో చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్‌క్రింద గత ప్రభుత్వం కేవలం 15,207 కేసెస్‌కు రూ.35.89 కోట్లు మాత్రమే శాంక్షన్‌చేశారు. మే 2004 నుండి ఫిబ్రవరి 20, 2006 వరకు ఫిగర్స్ తీసుకుంటే 19,000 మందికి ఈ పథకం క్రింద సుమారు రూ.58 కోట్లు శాంక్షన్ చేశారు. ఈనాడు ఎమ్.ఎల్.ఎ.లుగా మేమెంతో గర్వపడుతున్నాము. ఒక సామాన్యుడికి రూ.40,000 లేక రూ.30,000 లేక రూ.20,000 కేవలం రెండు రోజుల్లో, అంటే అప్లికేషన్ ఇచ్చిన 48 గంటలలో ముఖ్యమంత్రిగారివద్దనుండి సామాన్యుడికి చెక్ తీసుకెళ్లి అందచేయటం జరుగుతోంది. తప్పకుండా ఇటువంటి గొప్ప కార్యక్రమాలను మనం ప్రమోట్‌చేయాలి. ఇది పార్టీలకు అతీతంగా జరుగుతున్న కార్యక్రమం. ఎవరికైతే ఇబ్బంది ఉందో, ఎవరైతే డబ్బు కట్టుకోలేరో వారికి మనం ఉపయోగపడాలనే భావనతో ముఖ్యమంత్రిగారు ఎంతో పెద్ద మనసుతో ఆలోచించి చేపడుతున్న గొప్ప కార్యక్రమం ఇది.

చివరగా ప్రజాపథంగురించి చెప్పదలచాను. ఇది ఒక గొప్ప కార్యక్రమం. గత సంవత్సరం సమ్మర్‌లో ఈ కార్యక్రమం చేపట్టాము. ప్రజాపథం కార్యక్రమంలో భాగంగా మేము ప్రతిఒక్కరి ఇళ్లకు వెళ్లి, ప్రతి గడప త్రొక్కి, సామాన్యులు ఏవిధంగా ఇబ్బందులుపడుతున్నారు, వారికి మనం ఏవిధంగా సహాయపడగలమనేది మేమందరం తెలుసుకున్నాము. మంచినీటి మీద, రూరల్ ఏరియాస్ మీద లాస్ట్ టైమ్ కాన్‌సన్‌ట్రేట్ చేయటం జరిగింది. నా కాన్‌స్టిట్యుయెన్సీలో జరిగిన ప్రజాపథం కార్యక్రమం నాకు బాగా గుర్తు. ఒక పేద కుటుంబానికి నేను కలెక్టర్‌ద్వారా ఎంతో ఉపయోగపడగలిగాను. ఎలక్ట్రికల్ షాక్‌వలన ఒక యువకునికి కాళ్లుచేతులు రెండూ పోయాయి. ప్రజాపథం కార్యక్రమంలో భాగంగా ప్రతి వార్డులో మనం డోర్ టు డోర్ పర్యటన చేస్తున్నాము కాబట్టి అటువంటి వ్యక్తులను చూడగలుగుతున్నాము. జనరల్‌గా మనం ఆఫీసులలో కూర్చుంటాము, అప్పుడప్పుడు వార్డులకు వెళుతుంటాము. కాని ప్రతి వార్డులో డే టు డే చెకప్ చేసినప్పుడు ఇటువంటి సమస్యలు మన దృష్టికి వస్తాయి. కలెక్టర్‌గారితో డిస్కస్‌చేస్తే తక్షణమే ఆరోజు ఆ యువకునికి రూ.25,000 ఆర్థిక సహాయం చేయగలిగాము. అటువంటి గొప్ప కార్యక్రమం ఇది. ప్రజాపథంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగారి సందేశం రెండు లైన్లు చదువుతాను, "ప్రతి ఒక్కరి కోసం ప్రతి ఒక్కరం సమిష్టిగా శ్రమిద్దాం. హరితాంధ్రప్రదేశ్ సాధనకు పునరంకితం అవుదాం. ప్రతి పథం ప్రజల కోసం, ప్రతి నిమిషం ప్రజల కోసం." ఇటువంటి గొప్ప స్లోగన్స్ ఇచ్చి రాజశేఖరరెడ్డిగారు మా అందరినీ ఉత్తేజపరచి మన రాష్ట్రాన్ని రాబోయే రోజులలో ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ధ్యేయంతో రోశయ్యగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌ను ప్రతిఒక్కరు హర్షించటమేకాకుండా గర్వపడి రాష్ట్రానికి అన్నివిధాలుగా ఉపయోగపడుతుందనే భావనతో మనందరం దీనిని సపోర్ట్ చేయాలి. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెల్పుతూ శెలవుతీసుకుంటున్నాను. జైహింద్.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి (ఆర్మూర్) : అధ్యక్ష, నేను ముగించేవరకు తమరు బెల్ మ్రోగించవద్దు. మీరు బెల్ మ్రోగించేలోపు నేను సహకరిస్తాను. ఈ రాష్ట్ర శాసనసభలో, ఆగస్ట్ హౌస్‌లో 13 సంవత్సరాల క్రితం నేను రెండుసార్లు బడ్జెట్ ప్రెజెంట్ చేయటం జరిగింది. రోశయ్యగారు 8వ పర్యాయం బడ్జెట్ సమర్పించారు. తేడా ఏమంటే, నేను ఆరోజు బడ్జెట్ సమర్పించినప్పుడు 6 రోజులపాటు ఈ సభ సజావుగా కొనసాగింది. చాలా చక్కగా అన్ని పార్టీలవారు చర్చలో పాల్గొన్నారు. కొందరు తీవ్రంగా కఠినమైన పదజాలంతో మాట్లాడారు. కొంతమంది చక్కని సూచనలు చేశారు. ఆనాటికి, ఈనాటికి చాలా తేడా కన్పిస్తోంది.

మ.12.00

కాని రోశయ్య గారేమో తరానికి తరానికి మారుతున్న అంతరాలకు అడ్జస్ట్ అవుతూ చక్కగా మమేకమై అందరితో కలిసిపోతున్నారు. కాని నాకేమో ఈ శాసన సభ వ్యవహారాలు చూస్తే ఆవేదనగా వుంది. బాధగా వుంది. ఆనాడు ఈ శాసనసభలో తరిమెల నాగిరెడ్డి గారు వాటిని ప్రస్తావించడమే కాకుండా ఆవేదన వ్యక్తం చేస్తూ పార్లమెంటులు, శాసన సభలు బాతాఖానీ కాఫీ క్లబ్బులుగా మారిపోయాయని బాధ పడుతూ రాజీనామా చేశారు. మరి ఆయన అప్పటికే అంతరించిపోతున్న రాజకీయ నైతిక విలువలపై ఆయన ఆవేదన చెందితే ఇప్పుడు ఇది శాసన సభా లేకపోతే కుస్తీ కాట్లాడే అకాడాలాగా కనపడుతున్నదని బాధగా వుంది. నేను ఎవరినీ నిందించడం లేదు. వారికి వుండేరాజకీయ పరిజ్ఞానం, వారి రాజకీయ విజ్ఞతల మేరకు ప్రతి రోజూ ఏ విధమైన సమస్య వస్తే సభాపతికి విజ్ఞప్తి చేసుకోవాలి లేకపోతే సభాపతి ముందుంచాలి. మనం కూర్చున్న చోటి నుంచే చక్కగా స్పందించాలి. కాని ప్రతి రోజూ పోడియం దగ్గరకు వెళ్లి అల్లరి చేయడం ఈ శాసన సభ గౌరవాన్ని తగ్గిస్తుంది. నేనెవరినీ ఉద్దేశించి అనడం లేదు. దానికి మా సభ్యులు కూడా అతీతులు కారు. ఈ పార్టీ, ఆ పార్టీ అనకుండా అందరి గురించి మాట్లాడుతున్నాను. నేను చైర్‌ను అడ్రెస్ చేస్తున్నాను. దయచేసి ఎవరు కూడా నాకు అంతరాయం కలిగించకుండా వుండాలని కోరుతున్నాను. నేను ఆవేదన చెంది మాట్లాడుతున్నాను తప్ప నేను ఎవరినీ నిందించడం కోసమో లేక విమర్శించడం కోసమో కాదు. కాని మనం ఒక ఉన్నతమైన ప్రజాస్వామ్యాన్ని, ప్రజా స్వామ్య విలువల్ని కాపాడాల్సిన అవసరముంది. పాలక పక్షం కాని ప్రతి పక్షం కాని మనం అనుకుంటున్నదేమంటే కేవలం పాలకపక్షానికే ఈ రాష్ట్రాన్ని కాని, రాష్ట్ర ప్రజలను కాని కాపాడే బాధ్యత వుందన్న భావనతో వున్నాము. కాని అది సరియైన భావన కాదు. పాలక పక్షం, ప్రతిపక్షం మనమంతా మానవుని దైనందిన జీవితంలో మన ప్రతిబింబాన్ని చూసుకునే విధంగా వుండాలనే మాట నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అంతే కాదు మనం పాలక పక్షానికి చక్కగా నిర్మాణాత్మకమైన సూచనలు, అదేవిధంగా సద్విమర్శలు చేస్తే దానికి సరియైన జవాబు వస్తుంది. లేకపోతే ఈ రోజున ప్రజలు చూస్తున్నారు. మనం పోడియంలోకి వెళ్లి తగాదా పెట్టుకోవడమనేది వారు చూస్తున్నారు. చక్కగా మాట్లాడే వారినీ చూస్తున్నారు. అందుకనే దయచేసి మనం ఈ శాసన సభ్యులుగా సభా సాంప్రదాయాలను పాటిస్తూ, అంతరించి పోతున్న విలువలను కాపాడుతూ రాజకీయ నాయకులుగా కాకుండా రాజనీతిజ్ఞులుగా పేరు తెచ్చుకునే ప్రయత్నం చేయాలనే మాట నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రోశయ్య గారు ప్రవేశపెట్టిన బడ్జెట్ గురించి నేను నిర్మొహమాటంగా మాట్లాడతాను. రోశయ్య గారికి బాధ కలిగినా నాకు అభ్యంతరం లేదు. కాని రోశయ్య గారు ప్రవేశపెట్టిన బడ్జెట్ బాగా లేదు అంటే మనల్ని మనం నిందించుకున్నట్లే. అలాగని బాగుందంటే ఏందయ్యా, ప్రతిపక్షంలో వుండి బాగుందంటావా అని అంటారు. కాని ఈ సందర్భంగా నేను మనవి చేసేది ఏమంటే రోశయ్య గారు ప్రవేశ పెట్టిన బడ్జెట్ వారికుండే అపారమైన రాజకీయ అనుభవం, వారికుండే మేథా సంపత్తి వీటన్నిటినీ క్రోడీకరించి చక్కని బడ్జెట్‌రూపొందించడానికి చేసిన ప్రయత్నం ఇది. ఈ ప్రయత్నంలో అన్నీ బాగున్నాయని కూడా నేను చెప్పడం లేదు. ఒక్క ఇరిగేషన్‌కు ఇచ్చిన ప్రాధాన్యత చాలా బాగుందని మనవి చేస్తున్నాను. ఇక్కడ నేను ఎవరినో కాకా పట్టడానికి మాట్లాడడం లేదు సుమా! కాని జనార్థన రెడ్డి గారి లాగా మాట్లాడడం నాతో కాదు.

శ్రీ కె. సుబ్బారాయుడు (నర్సాపురం): గుమ్మడికాయల దొంగా అంటే భుజాలు తడుముకున్నట్లుంది............

శ్రీ ఎస్. సంతోష్ రెడ్డి: నేను ఇందాకే చెప్పాను. దురదృష్టం ఇది. గుమ్మడికాయలు ఏమిటో.... దొంగ ఏమిటో.......దొంగతనం ఏమిటో...... అవన్నీ వారికే తెలుసు కాబట్టి నేను ఏమీ చెప్పదలచుకోలేదు. ఇక్కడ శాసనసభ్యులం మనందరం స్నేహితులుగా,ఒక కుటుంబసభ్యులుగా , ప్రజాప్రతినిధులుగా మనకు ఒక అవినాభావ సంబంధం, బాంధవ్యం, స్నేహం వుండాల్సింది పోయి......... దురదృష్టం ఏమంటే నిన్న మొన్నటి వరకు కూడా మనతో పాటు వున్న సభ్యుడు గతిస్తే, అకాల మరణం పాలైతే కనీసం ఒక నిమిషం సంతాపం కూడా వెలిబుచ్చే ఔదార్యం లేని మనం ఈ శాసనసభలో ఏమి మాట్లాడుతున్నామో నాకు అర్థం కాడం లేదు. ఈ రకంగా ఆపాదిస్తున్నారు. అయినా నేను జంకేవాణ్ణి కాదు. నేను చెప్పాలనుకున్నది చెప్పకుండా వుండలేను. రోశయ్య గారంత పెద్ద వారు ఎవరూ లేరు. నవ్వకండీ....... వారి ధాటికి తట్టుకోలేకే మీరు శాసన మండలిని రద్దు చేశారనే మాట మనవి చేస్తున్నాను. నాకు జనార్థన రెడ్డి గారి లాంటి పర్సనాలిటీ వుండి, గొంతు

వుండి వుంటే మైకు లేకుండా వుర్రూతలూగించే ఉపన్యాసం ఇచ్చేవాణ్ణి. కాని నాకు ఆరోగ్యం సరిగా లేదు కాబట్టి అంతగా మాట్లాడలేకపోతున్నాను. ఏమైనా సభాపతి గారు నన్ను క్షమించాలి. తమరు ఈ శాసనసభకు అధిపతి. ఈ సభలో తమరి అధికారాన్ని ధిక్కరించే అధికారం ఎవరికీ లేదు. సభా నాయకుడికి లేదు, ప్రతిపక్ష నాయకుడికీ లేదు. మాకెవరికీ లేదు. కాబట్టి మేము ఎవరమైనా నిబంధధనలను ఉల్లంఘిస్తే కఠినంగా నిర్ణయం తీసుకోండి. మీరు చర్య తీసుకోండి. అట్లా చర్య తీసుకుంటే శాసన సభ ఎందుకు సవ్యంగా నడవదో చూడండి. దయచేసి మిమ్మల్ని కోరేది ఒక్కటే. కఠినంగా వ్యవహారం చేయండి. చేయడం లేదని కాదు. మీరు సౌమ్యులు. చక్కగా మాట్లాడతారు. అది అడ్వాంటేజ్‌గా తీసుకుంటున్నాం మేం. కాబట్టి మీరు కొంతకఠినంగా వ్యవహరించాలని మనవి చేస్తున్నాను. ఇకపోతే రోశయ్య గారు ప్రవేశపెట్టిన బడ్జెట్, 2006-07 సంవత్సరానికి గాను సమర్పించిన రు. 63 వేల 527 కోట్ల 74 లక్షలు, అందులో ప్రణాళికా వ్యయం రు. 22 వేల903 కోట్లు, ప్రణాళికేతర వ్యయం రు. 40, 624 కోట్లు. అందులో రు. 94.32 కోట్ల లోటు చూపించారు. 2005-06లో 36, 270 కోట్ల రుణ వసూళ్లను ఈ సంవత్సరం రు.44,338 కోట్లుగా అంచనాలు వేశారు. ప్రభుత్వం కొత్తగా పన్నులు వేయలేదని చెప్పారు. కాని గణాంక వివరాలు చూస్తే పరోక్ష పన్నులు తప్పేటట్లు లేవు. మళ్లీ ఏదైనా పన్నులు వేసేది వుంటే నిర్భయంగా చెయాలి. ఎందుకంటే పన్నులు వేయకుండా అభివృద్ధి సాధించలేము. కాని ప్రజలు వాటిని భరించేవిధంగా వుండాలి. కాబట్టి ముందే చెప్పి చేయాలి. అంతిమ నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలన్న భావనతో తమరికి నేను మనవి చేస్తూ పన్నులు వేసేది వుంటే డైరెక్ట్‌గా చేద్దాము. పన్నులు వేయండి. దానిని భరించే విధంగా ప్రచారం చేయండి. ఈ డబ్బులను ఈ విధంగా ఖర్చు చేస్తున్నాము కాబట్టి మీరు సహకరించాలని మనం ప్రజలకు చెప్పాలి.

మ.12.10

ఇవన్నీ కూడా మనకు ఇచ్చిన పుస్తకాలలో ఉన్నప్పటికీ, రెవెన్యూ లోటు రూ. 995 కోట్లు చూపిస్తూ 2008–09 లో మిగులు చూపిస్తామనే మాట చెప్పారు, ఇది చాలా ముదావహమైన మాటని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. బాగా అప్పుల్లో కూరుకు పోయాం, ఎవరు అప్పుల చేశారని గాని, వాళ్లా వీళ్లా అనే విషయం జోలికి నేను వెళ్లడం లేదు. ఎన్నికల్లో చూశాం, ఎన్నికల సమయంలో మాట్లాడుకున్నాం . అప్పులు తీసుకొచ్చి డబ్బులు ఖర్చు చేసినా, రాష్ట్రంలో ఒక్క ప్రాజెక్టు కూడా కట్టలేదు, ఒక్క పరి శ్రమ నెలకొల్పలేదు. జన్మభూమి పేరు మీద భోంచేయడం జరిగింది. ఇప్పుడు తీసుకొచ్చే అప్పులను నిర్మాణాత్మకమైన పను లకు ఖర్చు చేయాలని, అనుత్పాదకమైన పనులకు గాకుండా ఉత్పాదకమైన పనులకు అప్పులు తీసుకురావాలని కోరుతున్నాను.

అధ్యక్షా, మనం అవునన్నా కాదన్నా ఈ రాష్ట్రంలో మూడు ప్రాంతాలున్నాయి. ఈ మూడు ప్రాంతాలు కలిసి ఏర్పడినది ఆంధ్రప్రదేశ్. అసమానతలు, అన్యాయం వీటి వల్ల కొంత నిరాశ, నిస్పృహ, వేర్పాటువాదం బయలుదేరాయనే మాటను నేను కాద నను. నేను ఈరోజు ఇక్కడ నిలబడి మాట్లాడుతున్నానంటే అది టిఆర్ఎస్ పార్టీ తరపునే. ఆ పార్టీకి ఉన్న ఏకైక ఎజెండా ప్రత్యేక తెలంగాణా. ప్రత్యేక తెలంగాణా నినాదం ఎందుకు పుట్టుకొచ్చిందో మీకందరికీ తెలుసు . అసమానతలు, అన్యాయాలు, అక్ర మాలు ఇవన్నీ కూడా జరిగాయనే భావనతో తెలంగాణా నినాదం పుట్టుకొచ్చింది. దీనికి ఇప్పుడున్న వాళ్లను నేను నిందించదలు చుకోలేదు. చాలా కాలంగా జరుగుతున్నదే ఇది, దాన్ని సవరించడానికి ప్రయత్నం చేస్తున్న మిమ్ములను నిందించడం న్యాయం కాదు. కాని ఆ ప్రయత్నం చిత్తశుద్ధితో కూడుకుని ఉండాలి. పోయినసారి అంటే 2004–05 సంవత్సర గణాంకాలు చూస్తే, ఇరి గేషన్ ప్రాజెక్టులకు సంబంధించి కేటాయించిన నిధులు, ఖర్చు చేసిన నిధులు చూస్తే, కొన్ని ప్రాజెక్టుల విషయంలో కేటాయించిన డబ్బులు ఖర్చు పెట్టకపోవడం, కొన్ని ప్రాజెక్టులకు డబుల్ ఖర్చు పెట్టడం అన్నది వివక్షతో కూడుకున్నది. నేను ఆవిషయాన్ని చెప్ప కపోతే న్యాయం జరగదు. శ్రీరాంసాగర్ స్టేజ్–1 కు రూ. 249.74 కోట్లు కేటాయించి రూ. 210కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. ఎస్ఎల్‌బిసి కి రూ. 154 కోట్లు కేటాయించి రూ. 100 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. శ్రీరాంసాగర్ సెకండ్ స్టేజ్ కు రూ. 126 కోట్లు పొందుపరచి రూ. 107 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. వరద కాలువకు రూ. 211 కోట్లు పొందుప రచి రూ. 188 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. భీమా ఎత్తిపోతలకు రూ. 120 కోట్లు కేటాయించి రూ. 96 కోట్లు

ఖర్చు చేశారు . నెట్టెంపాడు కు రూ. 10 కోట్లు కేటాయించి కేవలం రూ. 1కోటి మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. జూరాల ప్రాజెక్టుకు రూ. 185 కోట్లు కేటాయించి రూ. 78 కోట్లు ఖర్చు చేశారు. ఈ విధంగా రూ. 1052 కోట్లు కేటాయించి రూ. 783కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. అంటే 74 శాతం మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. అదే తెలుగుగంగకు రూ. 200 కోట్లు కేటాయించి రూ. 212 కోట్లు ఖర్చు చేయగా, గాలేరు-నగరి కి రూ. 50 కోట్లుంటే రూ. 67 కోట్లు ఖర్చు చేశారు. హంద్రీ-నీవా ప్రాజెక్టుకు రూ. 11 కోట్లుంటే రూ. 41 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. పోలవరం కు రూ. 1కోటి వుంటే రూ. 108 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. తాడిపూడి కి రూ. 30 కోట్లుంటే రూ. 41 కోట్లు ఖర్చు చేశారు. గుండ్లకమ్మకు రూ. 10కోట్లుంటే, రూ. 25కోట్లు ఖర్చు చేశారు. వెలిగొండ ప్రాజెక్టుకు రూ. 14 కోట్లు కేటాయించి రూ. 34 కోట్లు ఖర్చు చేయగా, తోటపల్లి కి రూ. 74కోట్లు కేటాయించి రూ. 111కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఎందుకు జరిగింది, ఎలా జరిగిందన్నది నాకు తెలియదు. ఇదంతా వివక్షతో కూడుకున్నది. ఏదేమైనా ఇది వివక్షతతో కూడుకున్నది కాబట్టి దీన్ని సవరించడానికి ఇరిగేషన్ మినిస్టర్‌గాని, సిఎం గారి పేషీలో గాని నెలకు, రెండు నెలలకు ఒకసారి మానీటరింగు చేస్తూ ఎంత డబ్బు ఖర్చు అవుతోంది, ఎందుకు ఖర్చు కావడం లేదు, కాకపోతే దానికి సంబంధిత అధికారులను బాధ్యులను చేస్తే నష్టం జరగదనే విషయాన్ని సూచిస్తున్నాను. ఊరకే విమర్శించుకుంటూ పోతూ దానికి ప్రత్యామ్నాయం చెప్పకపోవడం న్యాయం కాదు కాబట్టి ఈ విధంగా సూచిస్తున్నాను. ఈవిధంగా మళ్లీ భవిష్యత్తులో పునరావృతం గాకుండా దయచేసి మీరు చర్యలు తీసుకోవాలని రోశయ్యగారికి, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పుడు రూ. 10వేల కోట్లు ఇచ్చారు. కాని మేధావులు లెక్కలు చూసి ఏమన్నారంటే, తెలంగాణాకు దామాషా ప్రకారం 40 శాతం నిధులు రావాలని . దామాషాను పాటించలేదు కాబట్టి బడ్జెటులో ఏమైన సవరించగలిగితే బాగుంటుందని సూచిస్తున్నాను.

అధ్యక్షా, సాంఘిక సంక్షేమం గాని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి గాని ప్రధానంగా నీటిపారుదల మీద ఆధారపడి వుంది. పొలాలకు జలాలను సమకూరిస్తే పేదరికం దూరమవుతుంది. పేదరికం దూరం కావడమేగాకుండా ఆర్థిక పరిపుష్టిని సాధించుకోవడం జరుగుతుంది. సాంఘిక సంక్షేమం తక్కువైందన్నది కాదు. ఈరోజు తప్పనిసరిగా ఆర్థిక సమతుల్యతను పాటించవలసిన అవసరం వుంది, ఎందుకంటే దీనికి మనం అధిక ప్రాధాన్యం ఇచ్చాం కాబట్టి .

ఇక వైద్యం, ఆరోగ్యం విషయంలో నేను ఏమీ చెప్పడానికి వీలులేదు. కేశవ్‌గారనుకుంటా, ఆయన చాలా చెప్పారు. దాని మీద నేను కూడా కొంత స్పందించాను. నేను గతంలో కేబినెట్ లో ఉన్నపుడు రోశయ్యగారితో మాట్లాడినపుడు చెప్పాను. గ్రామీణ ప్రాంతాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఒక్క డాక్టరు కూడా లేడు, కారణమేమంటే డాక్టర్లంతా పట్టణాలకు ఎగబ్రాకుతున్నారు. తమ పిల్లలకు స్కూల్స్ బాగుండాలని, మంచి సౌకర్యాలుండాలని కోరుకుంటున్నారు. వారికి సేవాభాం లేదని చెప్పడం లేదు. హైదరాబాదులో ఉస్మానియా ఆసుపత్రి చారిత్రాత్మకమైనది. అలాగే గాంధీ ఆసుపత్రి, వరంగల్‌లోని ఎంజిఎం హాస్పిటల్స్ వున్నాయి. అక్కడ డాక్టర్లు లేరు, మందులు లేవు. వైద్య సదుపాయాలు సరిగా లేవు. డాక్టర్లు సేవా భావంతో పని చేయడం లేదు. లోగడ డాక్టర్లను చితకబాదిన సంఘటనలను కూడా ఉన్నాయి. ఈనాడు పేదవాళ్లు అప్పు చేసైనా కార్పోరేట్ ఆసుపత్రులకు వెళుతున్నారు. వాళ్లు కార్పోరేట్ ఆసుపత్రులకు పోకుండా ప్రభుత్వం ఆసుపత్రులను పటిష్టం చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. ఎందుకంటే, మన ముఖ్యమంత్రిగారు స్వయంగా డాక్టర్, ఈవిషయంలో నాకంటే ఆయనకు ఎక్కువ నాలెడ్జ్ వుంది. దయచేసి వారు ఈ విషయంపై తగిన శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. గ్రామీణ ప్రాంతాలలో డాక్టర్లు లేకపోవడానికి మరొక కారణం కూడా వుంది. హైదరాబాదులో మడిగ తీసుకుని క్లినిక్ పెట్టుకుంటే నెలకు రూ. 50వేలు సంపాదిస్తున్నారు. అటువంటిది మనం వాళ్లకు నెలకు రూ. 10 వేలు ఇస్తే ఎవ్వరూ రారు. కావున వారికి జీతాలు పెంచి గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలకు వైద్య సేవలందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇకపోతే ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలు – దీని విషయంలో ఎలాంటి బేధాభిప్రాయాలు లేనే లేవు. ఎందుకంటే ఇందిరమ్మ ఈ దేశానికి ఆశాజ్యోతి . పేద ప్రజల తల్లిగా ఆమె పేరు గాంచారు. పి. జనార్ధన్‌రెడ్డిగారు నాకు అందిస్తూ, ఇందిరమ్మ ఈ ప్రపంచానికే ఆశా జ్యోతి అని చెబుతున్నారు, మంచిది.

(ఈదశలో టిడిపి సభ్యులు డా.ఎన్. జనార్ధన్ రెడ్డి మైకు లేకుండా మాట్లాడుతూ – సార్, ఆయన టిఆర్ఎస్(వైయస్) లేక టిఆర్ ఎస్(కెసిఆర్) – ఏ పార్టీకి చెందిన సభ్యులో చెప్పాలన్నారు.)

చివరికి అది కూడా చెబుతాను. జనార్ధన్‌రెడ్డిగారూ, తమరు కూడా మంత్రిగా పని చేశారు. చంద్రబాబు నాయుడు గారికి మీరేమైనా చెంచాగిరి చేశారా? అలాంటి మాటలు మాట్లాడకండి. నా జీవితంలో నేను ఎవ్వరికీ చెంచాగిరీ చేయలేదు. మర్రి చెన్నారెడ్డిగారు ఆనాడు బహుశా కాంగ్రెస్ అధ్యక్షులుగా వున్నారు, ఇంకా ముఖ్యమంత్రి కాలేదు. ఇందిరాగాంధీకి సంబంధించి ఎవరో అన్నారు –personality cult, వ్యక్తి పూజ అని అన్నారు . అప్పుడు ఆయన అన్నాడు,

ماں کو ماں بولے تو Personality cult ہوتا ہے؟ اس قسم کی غلط بات سننے کے لئے تیار نہیں ہونا ۔

—

అనవసరమైన ముచ్చట్లు మాట్లాడితే కరెక్ట్ కాదు. అమ్మను అమ్మా అంటే తప్పా? బాగా పని చేసే వాళ్లను తప్పనిసరిగా పొగుడుతాం, అభినందిస్తాం, బాగా పని చేయకపోతే అభిశంసిస్తాం కూడా . అది పనులను బట్టి వుంటుంది.
మ.12.20

నేను వెన్నుపోటు పొడవ లేదు.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి (ఖైరతాబాద్)ః వెన్నుపోటు పొడిచారు.

/అంతరాయం/

MR. SPEAKER : Let him continue. Santosh Reddy Garu, you please get on to the subject.

శ్రీ ఎస్. సంతోష్ రెడ్డిః వారేమి ఆశించి ఈ విధంగా మాట్లాడుతున్నారో నాకు తెలుసు. దానిలోకి పోదలచుకోలేదు. నేను నా జీవితంలో ఎంత పెద్దవాడైనా విమర్శించడానికి, ఎదురు తిరగడానికి వెనుకంజవేయను. విజయ భాస్కర రెడ్డిగారు చెప్పుడు మాటలతో వ్యవహారం చేస్తే ఆయనను సైతం ఎదిరించాను. చెన్నారెడ్డిగారిని కూడా ఎదిరించాను. రాజశేఖర్ రెడ్డిగారితో నాలుగు సంవత్సరాలు మాట్లాడలేదు. మంత్రి పదవి ఇస్తానన్నా తీసుకోను. అవసరమైతే శాసనసభకు కూడా రాజీనామా చేస్తానని కూడా చెప్పాను.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, అన్నను అనలేదు. ఎన్‌టిఆర్‌ను వెన్నుపోటు పొడిచారు................

/అంతరాయం/

MR. SPEAKER : Now, we will get on to the Budget. You are being diverted.

శ్రీ ఎస్.సంతోష్ రెడ్డిః నేను వెన్నుపోటు పొడవ లేదు. నేను వెన్నుపోటు పొడిస్తే..........

/అంతరాయం/

MR. SPEAKER : P. Janardhana Reddy Garu, leave him alone now. Yes, Santosh Reddy Garu, we will get on to the Budget now.

శ్రీ ఎస్.సంతోష్ రెడ్డిః నేను వ్యక్తిగతంగా ఎవరినీ నిందించడం లేదు. నాకు అవసరం లేదు? ఇందిరమ్మ గ్రామాల గురించి ఈ సభలో కొంతమంది సభ్యులు ఏమి చెప్పారంటే పక్షపాత వైఖరితో వేరే పార్టీల వారి యొక్క గ్రామాలను పెట్టలేదని అన్నారు. ఇందులో మనం ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ఇది మూడు సంవత్సరాల కార్యక్రమం . నా స్వంత గ్రామం కూడా రాలేదు. ముఖ్యమంత్రిగారికి కూడా చెప్పాను. ఆ విషయంలో మా ఇన్‌ఛార్జి మంత్రి డా. గీతారెడ్డిగారికి కూడా చెప్పాను. ఆమె నిస్సహాయురాలు , ఆమె ఏమి చేయలేకపోయింది. నేను బాధపడలేదు. ఈ సంవత్సరం రాకపోతే వచ్చే సంవత్సరం, వచ్చే సంవత్సరం రాకపోతే మరల వచ్చే సంవత్సరం వస్తుందని అనుకున్నాము. ఏదైనా ఒక సంవత్సరంలో పెట్టకుండా ఎలా ఉంటారు? బేధాభిప్రాయాలు లేవు. ముఖ్యమంత్రిగారు నిర్వహించిన కార్యక్రమం . కాబట్టి నేను దీనిని అభినందిస్తున్నాను.

ఉపాధి హామీ పథకం ఇది జాతీయ హామీ పథకం . ఈ పథకం గురించి భిన్నాభిప్రాయం ఉంది. గుండె మీద చేయి వేసుకొని ఈ పథకం ఎలా అమలు చేస్తారో చెప్పండి. నేను ప్రత్యేక తెలంగాణా విడిచి పెట్టి పోవడం లేదు............

/అంతరాయం/

ఈ పథకం ఎలా అమలౌతుందో చెప్పండి. మనం ప్రతి రోజు రు.80లు చొప్పున వంద రోజుల ఉపాధి కల్పిస్తాము. వంద రోజు ఉపాధి కల్పించే కార్యక్రమం . ఊరికే ఎలా డబ్బులు ఇస్తారు? ఏదైనా పని చేయాలి కదా.. అన్‌లెస్ అండ్ అంటిల్ మీరు మెషినరీ పెట్టకుండా ఎక్కడా పని జరగదు. నిబంధనలు ఎలా ఉంటాయంటే లొసుగులతో కూడుకున్న నిబంధనలు . ఈ నిబంధనలతో మెషీన్ పెడితే వారు శిక్షార్హులు . ఈ కార్యక్రమం గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. నిర్మాణాత్మకమైన పనులు చేయడానికి 40 శాతం పొందుపరచే ఈ కార్యక్రమాలు చేస్తే లాభం చేకూరుతుంది. లేదంటే నిష్ప్రయోజనం అవుతుందని మనవి చేస్తున్నాను. ఎలక్ట్రిసిటీ విషయంలో మొన్న జరిగిన చర్చ తీరుతెన్నులు , ప్రతిపక్షనేత చంద్రబాబుగారు మాట్లాడిన తీరు, షబ్బీర్ అలీ మాట్లాడిన తీరు దురదృష్టంతో కూడుకున్నది. నేను చేశానంటే, నేను చేశాను. తొమ్మిది గంటలు ఇమ్మని నేను చెప్పానుఅని ఒకరు, అంతరాయం లేకుండా ఏడు గంటలు సరిపోతుందయ్యా అని ఒకరు చెప్పడం జరిగింది. నేను ఇంకొక మాట కూడా చెప్పాను. క్రాప్ పాటర్న్ బేస్ చేసుకొని..........

/అంతరాయం/

దౌర్భాగ్యమేమిటంటే వీళ్లలో పరివర్తన రాదు. శాసనసభ గౌరవం ఇనుమడింపదు. ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉంది. మనకు మాట్లాడే స్వేచ్ఛ ఉంది. మీరు మాట్లాడితే నేనెప్పుడైనా అన్నానా?

/అంతరాయం/

24 గంటలు ఇవ్వమనండి. అది కాదు. నేను ఏమంటున్నానంటేక్రాప్ పాటర్న్ బట్టి పొలానికి రాత్రి అయితే స్టార్ట్ చేసి వస్తే ఇబ్బంది లేదు. ఐడి క్రాప్స్‌కు అయితే కాగడా కట్టుకొని వడ్లు నరుకుతూ మడి మడికి మనం నీరు పారించాలి. కాబట్టి ప్రాక్టికల్‌గా చూడాలి. ఇంకొక గంట అయినా ఇస్తామని అన్నారు. ఎమ్ఎల్ఏలందరం రిప్రజంట్ చేశాము. దురదృష్టమేమిటంటే నా హయాంలో ఇన్ని మెగావాట్లు పెంచాము, నా హయాంలో ఇన్ని మెగావాట్లు పెంచాము, అనే మాట కరెక్టు కాదు. మీరెవరండీ పెంచడానికి? అసలు అక్కడ ఉన్న వాళ్లు ఇక్కడకు వచ్చారు/కాంగ్రెసును ఉద్దేశించి/,ఇక్కడ ఉన్న వాళ్లు /తెలుగుదేశంను

ఉద్దేశించి/ అక్కడకు వెళ్లారు. ఇది ప్రజల తీర్పు అని ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవలసి ఉంది. ప్రభుత్వంలో ఉన్నా, లేకున్నా రాజ్యాంగం ద్వారా మనం చేస్తున్నాము. మనం నిమిత్తమాత్రులము. కేవలం ప్రియారిటీస్ మాత్రమే ఫిక్స్ చేయగలము. మీరు మొన్నటి వరకు తొమ్మిది సంవత్సరాలు పాలన చేశారు. కాంగ్రెసు పార్టీ వాళ్లు ఐదు సంవత్సరాలు పాలన చేస్తున్నారు. ప్రధానమంత్రి కాని ముఖ్యమంత్రి కాని తలతీసి మొలవేయగలుగుతారా? ఎవరైనా నిబంధనల మేరకు పని చేస్తారు. మనం చేయడానికి రాజ్యాంగం అవకాశమిస్తుంది. కాబట్టి రాజ్యాంగాన్ని కాపాడాలి. కాని నేను చేశానని అనడం కాదు. ప్రజలు చెప్పాలి. ఈ విధంగా మాట్లాడవద్దని మనవి చేస్తున్నాను. జి.ఒ.610 విషయంలో చాలా చర్చించడం జరిగింది. క్యాబినెట్‌లో మాట్లాడడం జరిగింది . ఆమోదం చేశారు. తెలంగాణా ఉద్యమం ఎన్‌జిఒలతో ప్రభుత్వ అధికారులతో ముడిపడి ఉంది. వారికి యాభై సంవత్సరాలుగా అన్యాయం జరుగుతుంది. ఈ అన్యాయాన్ని ఆపాలి. ఔదార్యంతో చేసినా, చిత్తశుద్ధితో నిర్ణయాలు తీసుకున్నా, అమలు చేయకపోతే నష్టం జరుగుతుంది. చరిత్రలో నష్టం జరుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.
మ. 12.30

నాకు విశ్వాసం ఉంది. కాని, చాలా జాప్యం జరుగుతుందనే అనుమానం. కాబట్టి ఒక టైం బౌండ్ పెట్టి, దానికి ఆఫీసర్‌ను నియమించి ఇంప్లిమెంట్ చెయ్యాలని కోరుతున్నాను. ఇక యూనివర్సిటీస్ విషయానికి వస్తే, మొన్న మూడు యూనివర్సిటీలు ఇచ్చారు, అందులో నిజామాబాద్‌కి ఒక యూనివర్సిటీ ఇచ్చారు. తెలుగుదేశం వాళ్లు ఇవ్వలేదు. మా తెలంగాణాలోని నిజామాబాద్ జిల్లాకు ఒక యూనివర్సిటీ ఇచ్చినందుకు ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యుల నుండి హర్షధ్వానాలు)

అధ్యక్షా, మొన్న కడపలో ఒక యూనివర్సిటీకి శంఖుస్థాపన చేసారు. వంద కాలేజీలకు ఒక యూనివర్సిటీ కావాలని చెప్పినప్పుడు, పరిశీలిస్తామని చెప్పారు. అది వాస్తవం అయితే మేము కృతజ్ఞులమై ఉంటాము. ఉస్మానియా యూనివర్సిటీ క్రింద ఎనిమిది వందల కాలేజీలు, కాకతీయ యూనివర్సిటీ క్రింద 590 కాలేజీలు, ఈ ధామాషాలో మాకు 12 యూనివర్సిటీలు రావాలి. పన్నెండు యూనివర్సిటీలు పెట్టాలంటే అది నాతో కాదు, మీతో కాదు, దేవుడితో కూడా కాదు. సంవత్సరానికి రెండు చొప్పున ఇవ్వండి. మూడు సంవత్సరాలలో ఆరు వస్తాయి. తరువాత కూడా రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయితే అది కూడా పూర్తి చేద్దురు. దయచేసి ఇవ్వండి.

అధ్యక్షా, నిజామాబాద్ జిల్లా గురించి మీకు తెలియనిది కాదు. నిజామాబాద్‌లో నిజాంసాగర్ ప్రాజెక్టు ఉండడం మూలంగా తెలంగాణాకు ధాన్యాగారంగా ఏర్పడింది. ఈరోజు అక్కడ అన్నమో రామచంద్ర అనే పరిస్థితులలో ప్రజలు ఉన్నారు. అక్కడి రైతులు విద్యుచ్ఛక్తి మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. మా జిలాకు, ఇతర జిల్లాలకు చాలా తేడా ఉంది. వేరే జిల్లాలు గ్రిడ్‌కు దగ్గరగా ఉన్నాయి, మా జిల్లా గ్రిడ్‌కు దూరంగా ఉంది. దాని మూలంగా ట్రాన్స్‌మిషన్ లాస్ వస్తుంది. ట్రాన్స్‌మిషన్ లాస్ రావడం వల్ల లో ఓల్టేజ్ ప్రాబ్లం ఏర్పడుతుంది. షబ్బీర్ అలీ గారు మొన్న మాట్లాడుతూ 400 కె.వి. సబ్‌స్టేషన్‌ని పెడతామని చెప్పారు, , అయినప్పటికీ మా అవసరాలు తీరవని నేను మనవిచేస్తున్నాను. నాకు అంత సాంకేతికపరమైన నాలెడ్జ్ లేదు. 500 మె.వా పవర్ ఉత్పత్తి చేసే పవర్ జనరేటర్ పెడితేకాని ఈ అవసరాలు తీరవని ఇంజనీర్లు అన్నారు. కాబట్టి ఆ పవర్ జనరేషన్ ప్రాజెక్టును ఎప్పుడు పెడతారని అడుగుతున్నాను. మనకు గోదావరి నదీజలాలు ఉన్నాయి, పక్కనే సింగరేణి కాలరీస్ ఉన్నాయి, బొగ్గు ఉంది. పవర్ జనరేషన్ ప్రాజెక్ట్ పెడితే చాలా కాస్ట్ అవుతుందని అన్నారు. ప్రపంచంలోనే ఆంధ్రప్రదేశ్‌లో గ్యాస్ ఎక్కువ ఉంది, మా జిల్లాలో గ్యాస్ బేస్డ్ పవర్ జనరేషన్ ప్రాజెక్టును ఏర్పాటు చేసి, ప్రజల అవసరాలు తీర్చాలని కోరుతున్నాను. ఇక, ఇచ్చంపల్లి ప్రాజెక్టు గురించి చెప్పారు. పోలవరం, ఇచ్చంపల్లి రెండూ ఒకే సారి మొదలైన ప్రాజెక్టులు. పోలవరం ప్రాజెక్టు మీద చూపిన శ్రద్ధ ఇచ్చంపల్లి మీద ఎందుకు చూపించడం లేదని అడుగుతున్నాను. ఇచ్చంపల్లి మీద కూడా శ్రద్ధ చూపాలని

కోరుతున్నాను. రెండు లక్షల మంది ఆదివాసులు జీవితాలకు నష్టం జరగకుండా ఏమి చేస్తారో అది చెయ్యండి. అనవసరమైన పథకాలు పెట్టి అబాసుపాలు కావొద్దని మనవిచేస్తున్నాను. అక్కడ ముప్పై అయిదు గ్రామాలు మునిగితే ఇక్కడ ఏడు గ్రామాలు మునుగుతాయి. దయచేసి ఈ రెండింటినీ చేపట్టండి. రైతులకు ఏ విధమైన నష్టం కలగకుండా చూడాలని మేము డిమాండ్ చేస్తున్నాము. హైదరాబాద్ జంటనగరవాసుల దాహార్తి తీర్చవలసిన బాధ్యత ఉందని మనవిచేస్తున్నాను. అక్కడ నిజాంసాగం ఎండిపోయింది. హైదరాబాద్‌కు కృష్ణానదీ జలాలను తీసుకురావాలని, సింగూర్ ప్రాజెక్టును మాకు ఇవ్వాలని నేను డిమాండ్ చేస్తున్నాను. పెద్దలు సత్యనారాయణ గారు ఇక్కడే కూర్చున్నారు. బడ్జెట్ లీక్ అయిన సందర్భాలు చాలా ఉన్నాయి. ప్రపంచంలోని కొన్ని ప్రభుత్వాలు కుప్పకూలిపోయాయి. క్లర్క్, టైపిస్ట్, అటెండర్ ఎవరు బయటపెట్టినా ఆ బాధ్యత ప్రభుత్వం చేపట్టి పదవులకు రాజీనామాలు చేసిన సందర్భాలున్నాయి. బడ్జెట్ ప్రెజెంటేషన్ కంటే ముందే బడ్జెట్ లీక్ చేసి పదకొండు కోట్ల రూపాయలు కోత విధించామని చెప్పడం సరైనది కాదు. రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన వారమవుతాము. మనం ఆదర్శవంతంగా ఉండాలి, ఇలాంటివి మళ్లీ మళ్లీ పునరావృతం కాకుండా జాగ్రత్త పడాలని సూచిస్తున్నాను. ఎవరూ కూడా అపార్థం చేసుకోవద్దని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, నేను ఎక్కువ సమయం తీసుకోను. లాస్ట్ ఏమిటంటే, తెలంగాణా ప్రాంతంలో రెండు జీవ నదులు ప్రవహిస్తున్నాయి. కృష్ణా, గోదావరి ఈ రెండు జీవనదులు ప్రవహించే ప్రాంతం వంద అడుగుల ఎత్తు నుండి ఆరు వందల అడుగుల ఎత్తు. దాని వల్ల మెట్ట ప్రాంతాలలోని భూములకు చాలా ప్రయోజనం ఉంది. వాటికి అధనంగా నీటిసౌకర్యాన్ని కలిగించడానికి , మాకు రావలసిన వాటా ఎదో లెక్కలు వేసి చెప్పవలసిందిగా ఈ సందర్భంగా రోశయ్య గారిని డిమాండ్ చేస్తున్నాను. దిండి, పైరా, నిజాంసాగర్, కోయిలసాగర్ ఈ విధంగా అనేక చిన్న చిన్న గుంటలు తప్ప వేరేవి లేవు, వీటినన్నింటిని పటిష్టపరచడానికి, అంతరించిన సందర్భాలలో వాటిని వెలికి తీసి, అవసరమైతే కాన్స్‌టిట్యూషన్ పవర్స్ కలిగిన ఒక సంస్థను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

మ 12.40

కాన్స్టిట్యూషనల్ పవర్ ఉన్న సంస్థ ద్వారా దానికి కొద్దిగా నిధులు ఇచ్చి ఈ చెరువులను, కుంటలను అభివృద్ధి చేసి పూర్వపు వైభవం తీసుకురావాలని ఈ సందర్భంగా మరొకసారి కోరుతున్నాను. మరొకసారి అంతరించిన విలువల గురించి మనవి చేస్తున్నాను. A politician thinks for next election. A Statesman thinks for next generation. అన్న మాట మళ్లీ ఒకసారి గుర్తు చేస్తున్నాను. అంటే ఒక రాజకీయ నాయకుడు రేపటి ఎన్నికల గురించి పరితపిస్తాడు. రాజనీతిజ్ఞుడు రేపటి తరం కోసం నినదించుకుంటాడన్న మాట మనవి చేస్తున్నాను. ఇప్పటి వరకు నేను ప్రత్యేక తెలంగాణా కొరకు కట్టుబడి ఉన్నాను. నేను ఏమీ మారలేదు. నేను ఏమి మాట్లాడినా, ఎక్కడ మాట్లాడినా అభివృద్ధి నోచుకోని తెలంగాణా కోసమే.. తెలంగాణా కోసమే మా పార్టీ ఏర్పడింది. నేను దాని కోసమే కట్టుబడి ఉంటాను అని మనవి చేస్తున్నాను. 610 జి.ఓ గురించి వెంకటరెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు ఔదార్యంగా ఉన్నారు. మీరూ ఔదార్యంగా ఉండండి. మా మనోభావాలను దెబ్బ తీయవద్దు. వెంకట రెడ్డి గారు పెద్దలు. గౌరవనీయులు. మా మనోభావాలను దెబ్బ తీయవద్దని, మాకు ఇబ్బంది కలిగించవద్దని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు ఔదార్యంగా ఉన్నారు. ఎవరూ కూడా అభ్యంతరం కలుగజేయవద్దని మనవి చేస్తున్నాను. ఆర్థిక మంత్రిగా ఉండి చాలా రోజుల తరువాత ఈ శాసన సభలో మళ్లీ ఈ బడ్జెటు పైన మాట్లాడడం జరిగింది. ఈ మహద్భాగ్యం కలిగినందుకు నేను ఆనందిస్తున్నాను. ఈ బడ్జెట్ రోశయ్య గారి ఆలోచనలతో కూడుకున్నది కాబట్టి ఇంప్లిమెంటేషన్‌లో ఎక్కడా పొరపాటు లేకుండా చేయాలని దయచేసి తెలంగాణా ప్రాంతాలకు న్యాయం చేయాలని కోరుతూ నాకు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గాదె వెంకట రెడ్డి (బాపట్ల):- అధ్యక్షా, నేను మాట్లాడేవాడిని కాదు. కానీ సంతోష్ రెడ్డి గారు పెద్ద మనిషి, ఎక్స్‌పీరియన్స్ ఉన్న మనిషి. తెలంగాణాలో వారిని అభిమానించే ప్రజలు ఉన్నారు. రెచ్చగొట్టే అనే మాటకు I am strongly

objecting for that. ఒక మాట మనవి చేస్తాను. నేను అప్పుడూ చెప్పాను. ఇప్పుడూ చెప్పాను. మూడవ సారి కూడా అసెంబ్లీలో చెబుతున్నాను. 610 జీ.ఓకు నేను వ్యతిరేకం కాదు. తెలంగాణా ప్రాంత అభివృద్ధికి నేను వ్యతిరేకం కాదు. 610 జి.ఓ ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కు లోబడి సిక్స్ పాయింట్ ఫార్ములాకు లోబడి అమలు జరుగుతుందని నేను చెప్పాను. ఫ్రీ జోన్ గురించి కానీ ఇంకొకటి కానీ నేను మాట్లాడడం లేదు. కానీ ఒక్కటి మాత్రం మనవి చేస్తున్నాను. హైదరాబాదు జిల్లా మీద కానీ ప్రెసిడెన్షియల్ ఆర్డర్ గురించి కానీ ఇంటర్‌ఫియర్ కావడం నాకు ఇష్టం లేదు. రెచ్చగొట్టడం అన్న మాట భావ్యం కాదని నేను మనవి చేస్తున్నాను. నా స్టాండ్ అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పుడూ అదే. ఫ్యూచర్‌లో కూడా అదే స్టాండ్ ఉంటుందని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- వారి ఇంటెన్షన్ కూడా అది కాదు. We will leave it there.

శ్రీ ఎస్. సంతోష్ రెడ్డి:- మనం అందరమూ కూడా తెలంగాణా అభివృద్ధి కొరకు ఉండాలి. ముఖ్యమంత్రి గారు ఒక మాట అన్నారు. అభివృద్ధి చేయలేని పరిస్థితి ఉంటే తెలంగాణా వస్తుంది అన్న మాట అన్నారు. దయచేసి దానిని కూడా గుర్తుంచుకోండి. నేను కూడా ఒక మాట చెబుతున్నాను. మాకు సోనియా గాంధీ గారి మీద విశ్వాసం ఉంది. రాజశేఖర రెడ్డి గారి మీద విశ్వాసం ఉంది. తెలంగాణా తప్పనిసరిగా వస్తుందని నేను అనుకుంటున్నాను.

MR. SPEAKER : I have an announcement to make.

## ప్రకటన

I am to announce to the House that a working lunch has been arranged at 1.00 p.m. today for the Hon'ble Members in the inner lobby of the Assembly Hall and for the Press behind the Committee Hall No.1 of the Assembly Building. All the Members and the Press are requested to participate in the working lunch.

## 2006-07 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ (కొనసాగింపు)

శ్రీ నోముల న ర్సింహయ్య (నకిరేకల్):- అధ్యక్షా, ఆర్థిక మంత్రి గారు సభకు సమర్పించినటువంటి బడ్జెట్‌కు సంబంధించి మాట్లాడిన సోదరులు చాలా విషయాలు చెప్పారు. కానీ ఆర్థిక మంత్రి గారికి నా విజ్ఞప్తి ఏమంటే ఈ బడ్జెట్ బ్రీఫ్ వీటి అన్నిటిలో ఒక కాలమ్‌కు సంబంధించి సవరించిన బడ్జెట్ చూపించారు. అంచనాలు బడ్జెట్‌లో చూపించకపోవడం వల్ల అన్ని పుస్తకాలు తిరగవేయవలసి వచ్చింది. చాలా ఇబ్బంది అయింది. కానీ వీటిని ఎక్కువ శాతం రాబట్టగలిగాను. ఆర్థిక మంత్రి గారు బడ్జెట్ ప్రస్తావనలో సంతోషం వ్యక్తం చేశారు. సరే. ఇది సంతోషం వ్యక్తం చేయడం మంచిదే కానీ ఆర్థిక పరిస్థితి ఆరోగ్య కరంగా ఉన్నదా, లేదా అని కాస్త లోతుగా వెళ్లి చూస్తే బాగుంటుంది. మృదువుగా ఉండి లోపల చూస్తే పోషకాహార లోపం వల్ల కునారిల్లుతోంది. ఈ పరిస్థితి ఆదాయ అంచనాలకు సంబంధించి, ఈ బడ్జెట్‌కు సంబంధించి పరిస్థితులు మనం ఒకసారి పరిశీలించాలి. అప్పుల భారం రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 1/3 వంతు మాత్రమే ఉంది. ఎవరు అప్పులు చేసినా ఆ రకమైన అప్పుల పరిస్థితి ఉంది. అంచనా వేసుకున్న వడ్డీ కాస్త తగ్గుతుంది. దానితోబాటు 10 వ ఆర్థిక ఫైనాన్స్ వెసులుబాటు వల్ల కేంద్రంతో రాష్ట్రం చెల్లించవలసిన డబ్బులో కొంత తగ్గుతుంది. నేను చెప్పవలసిన ప్రధానమైన అంశం ఏమంటే సుమారు రు.7800 కోట్లు వడ్డీ చెల్లించే బదులు రు.875 కోట్లు మాత్రమే వడ్డీ చెల్లించారు. ఇది హర్షించదగిన విషయమే.

(శ్రీ బి. వేదవ్యాస్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

అలాగే రు.4058 కోట్లు మన రాష్ట్రం నుంచి కేంద్రానికి చెల్లించవలసిన దానిలో రు.750 కోట్లు చెల్లించారు. ఇది కూడా గొప్ప విషయమే. దానిలో సుమారు రు.4158 కోట్లు మనం అంచనా వేసుకున్న దానిలో మిగిలింది. ఈ మిగిలిన డబ్బు ఏమి చేయాలి? అంచనా వేసుకున్న డబ్బు మిగిలిన డబ్బు దాచిపెడితే వ్యక్తిగతంగా అయితే పిసినారి తనం అంటారు. కానీ ఇది వ్యక్తిగతమైనది కాదు. శ్రేయో రాజ్యం లో ఉన్న రాజ్యాంగ స్ఫూర్తికి సంబంధించినది. మరి ఇది ఆ రకంగా రాజనీతిని ఇక్కడ చూపి బాధలలో ఉన్న వారికి భాగస్వామ్యం కావలసిన అవసరం ఉంది. అటువైపు రోశయ్య గారి బడ్జెట్ లేదు. పైగా వారు చెప్పారు. ఏ రోజూ రిజర్వ్‌బ్యాంకు దగ్గర చేబదులుకు పోలేదు అన్నారు. ఖర్చు పెడితే కదా పోయేది. అవన్ని పక్కన పెడితే ఇక బ్యాంకుకు ఎక్కడ పోతారు? వారి సంతోషం పేదల సంతోషంతో జత కాలేదు. పేదలకు కన్నీళ్లు మిగిలాయి. వారికి సంతోషం మిగిలింది. ఈ విషయం సంక్షేమ రంగానికి సంబంధించి ఒకసారి పూర్తిగా పరిశీలన చేస్తే నూటికి డభై మంది జనాభా ఉన్న వ్యవసాయ రంగం కానీ నూటికి యాభై మంది పైన ఉన్నటువంటి కుల వృత్తులు కానీ వెనుకబడిన కులాలు కానీ అలాగే ఎస్‌టిలు కానీ గిరిజనులు కానీ వారి అభివృద్ధికి సంబంధించి ఆలోచిస్తే ఎస్‌సి లకు రు.1016 కోట్లు ఖర్చు పెడతామని సవరించి రు.956.42 కోట్లు ఖర్చు పెట్టారు. అయితే రు.59 కోట్లు ఖర్చు పెట్టలేదు. మళ్లీ ఈ సారి రు.1750 కోట్లు ఖర్చు పెడతాము అంటున్నారు. నమ్మాలా, వద్దా సర్? అందుకని గత ప్రభుత్వం, గత పాలకులు అనేక వాగ్ధానాలు విస్మరించారు. మీరు అనేక వాగ్ధానాలు ఎన్నికలలో చేశారు. మీరు వచ్చి రెండు సంవత్సరాలు అయింది. ఈ వర్గాలకు సంబంధించి ఆ రకమైన అన్యాయం జరగడం సరైనది కాదని మేము ఈ బడ్జెట్‌కు సంబంధించి భావిస్తున్నాను. వెల్ఫేర్‌కు సంబంధించిన అంశాలు ఇప్పుడున్న పరిస్థితులలో నిన్నా మొన్నా చెప్పాము. ఎస్.సి, ఎస్‌టి ల కోసం కేటాయించిన డబ్బు సుమారు రు.8.00 వేల కోట్లు ఖర్చు కాలేదు. ఏలకేటెడ్ ఎమౌంట్ ఖర్చు కాకుండా పోవడం అన్యాయం. మీరు ఇప్పుడు పెంచిన బడ్జెట్ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలకు చూస్తే 5 శాతం ధరల పెరుగుదల ఉంది. దాని మేరకైనా పెరగాలి కదా? అది శ్రేయో రాజ్యంగా ఉంటుంది. ఆదర్శ రాజ్యంగా ఉంటుంది. ఇందిరమ్మ 20 సూత్రాలు అమలు చేస్తున్నాము అంటూ ఇన్ని వర్గాలను విస్మరించారు. ఇటువంటి పరిస్థితులలో సంక్షేమం కరవైన తరువాత నామ మాత్రంగా సంక్షేమం మిగిలితే ఎట్లా? రోశయ్య గారికి బాగా తెలుసు. ''గుమ్మిలో వడ్లు గుమ్మిల్లో ఉండాలి, బిడ్డలు బాగా బుడంకాయలా '' ఉండాలి అంటే ఉంటారా సర్? వారికి మిగిలిన డబ్బు చెల్లించకుండా అంచనాలు వేశారు. అ రకంగా ఉంటే సరైనది కాదు. రెండవది – బడ్జెట్ అన్న దానికి ఒక విలువ ఉండాలి. అంచనా వ్యయం రు.55,331 కోట్లుగా వేసుకున్నాము. పోయిన 2005–2006 సంవత్సరానికి.

. మ.. 1250

ఖర్చు చేసింది రు. 49,622 కోట్లు మాత్రమే. బడ్జెట్ వేరియేషన్‌కు సంబంధించి ' ఇంత ఖర్చు చేస్తాము' అని చెప్పి ఎందుకు ఖర్చుచేయలేకపోవలసి వచ్చింది? రెవిన్యూ రాబడి రాలేదనా? రెవిన్యూ రాబడి వస్తేనే ఖర్చు చేస్తారా సర్? రెవిన్యూ రాబడి రు.744 కోట్లు తక్కువ వచ్చింది సర్. ఖర్చు కూడా అంతే పెట్టాలి కదా. ఖర్చు చేసింది, రు. 11 కోట్లు మాత్రమే అదనంగా ఖర్చు చేశారు. రాబడి వస్తే ఖర్చు, లేకపోతే లేదు. ఇది ఏమిటి సర్? ఈ రకంగా అవుతే మనం అనుకునేటటువంటి , ఎన్నికల్లో మీరు వాగ్దానం చేసినటువంటి పేదల సంక్షేమ రాజ్యం వస్తుందా? ఈ సందర్భంగా ఒక అంశం గమనించాలి. డాక్టర్ అంబేడ్కర్ గారు 1949 లోనే నవంబర్ 25వ తేదీ నాడు రాజ్యాంగ పరిషత్ సదస్సులో ఒక మాట చెప్పారు. మనం రాజ్యాంగం మీద ప్రమాణం చేసి పాలిస్తున్నాము కాబట్టి, పాలకులు గమనించవలసిన అవసరం వుంది. వారన్న మాట ' సరిగ్గా రెండు మాసాల్లో 1950 జనవరి 26 నాడు వైరుధ్య భరిత విధానంలోకి భారతీయులం అడుగుపెడుతున్నాము. ఈ రాజ్యాంగం ఆ రకంగా అమలులోకి వస్తుంది. రాజకీయంగా సమానాధికారం యిస్తున్నాము. ఆర్థిక, సామాజిక పరిస్థితులకు సంబంధించి వైరుధ్యాలు చాలా వున్నాయి. ధనవంతులు మరీ ధనవంతులుగా, పేదలు అతి పేదలుగా వున్నారు. ఇది తగ్గాలంటే పాలకులు , ప్రభుత్వాలు అన్ని రకాలుగా అన్ని వనరులను అభివృద్ధి చేయాలి. విద్య, వైద్యం, కనీస అవసరాలు అన్నింటిలో పెద్దలతో

సమానంగా అవసరాలు తీర్చుకునే విధంగా వుంటే రాజ్యాంగ ఫలాలు అందరికీ అందుతాయి. లేకపోతే రాజ్యాంగ ఫలాలు కొందరికే అందుతాయి. డబ్బువున్న వాడే ప్రజాస్వామ్యాన్ని కొనుక్కుంటాడు. ఈ రకంగా అన్యాయం జరుగుతుంది' అని డాక్టర్ అంబేడ్కర్ ఆనాడు చెప్పారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి, రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని మనం పరిపాలిస్తున్నాము. ధనికులు మరింత ధనికులు, పేదలు మరింత పేదలు అవుతూ వుంటే మనం ఆలోచించవలసిందే. స్వాతంత్ర్యం వచ్చిన నాటికి 200 కుటుంబాలు మాత్రమే కుబేరులు వుండేవారు. అంటే దేశానికి దేశాన్నే మొత్తంగా కొనే డబ్బున్న వారు. ఇప్పుడు వారి సంఖ్య 311కి పెరిగింది. అంటే భారతదేశాన్ని మొత్తాన్ని అమ్మి మళ్లీ కొని మళ్లీ అమ్మే తాహతుగల వారి సంఖ్య అన్నమాట. ఈ అంతరాలకు కారకులు ఎవరు? ఈ రకమైన బడ్జెట్‌ను మనం రూపొందించడం వల్ల లాభాలు వచ్చే వారికి మరీ లాభాలు రావడం, కునారిల్లేవారు మరీ కునారిల్లడం జరుగుతోందనేది ఈ సందర్భంగా అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. జియస్‌డిపి పెరిగిందని మంత్రిగారు చెప్పారు. గణనీయంగా పెరిగింది, నేను కాదు అనడం లేదు. ఆల్ ఇండియా లెవెల్ కంటే మించిందా? అది గమనించాలి. అది మించకపోయినా, జరుగుతున్నది ఆలోచిస్తే ప్రజల ఆదాయంలో గాని, వ్యయంలో గాని మార్పు రాలేదు. వారి వినియోగంలో మార్పు రాలేదు. దానితో అశాంతి పెరుగుతోంది. అశాంతి పెరగడం వల్ల అనేక రకాలైన ఆందోళనలు పెరుగుతున్నాయి. ప్రశాంతత లేకుండా పోయింది. పేదలు అభద్రతాభావంతో అల్లాడిపోతున్న పరిస్థితి వుంది. మనం ఒకసారి ఈ అంశాలను గమనించవలసిన అవసరం వుంది.

గత పాలన ప్రపంచ బ్యాంక్ నాయకుల పాలన. ఈ హౌస్‌లోనే ఆ విషయం ప్రకటించి, ప్రపంచబ్యాంకుకంటే ఉన్నతమైనది మరొకటి లేదు అని చెప్పిన పాలన అది. మనం ఒక విషయం గమనించాలి. ఇంత పెద్ద బడ్జెట్‌ను సభ ద్వారా ప్రజలకు యిస్తున్నాము. మనకు ఎక్స్‌టర్నల్ ఎయిడ్ ద్వారా వచ్చేది 2.6 శాతం మాత్రమే. రకరకాల ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్టుల ద్వారా వచ్చేది రు. 1672 కోట్లు మాత్రమే. ప్రజలకు వ్యతిరేకమైన ఆంక్షలతో వారిచ్చే ఎయిడ్‌కు మనం తల వంచవలసిన అవసరం లేదు. సంపన్న దేశాలలో వ్యవసాయానికి రాయితీలు యిస్తున్నారు. అన్ని వర్గాలకు వారు రాయితీలు యిస్తూ మనలను యివ్వవద్దని చెబుతారు. ప్రపంచబ్యాంకు అప్పు ఎక్స్‌టర్నల్ ఎయిడ్ ద్వారా వచ్చే అప్పు నిరుపేదలకు వ్యతిరేకమైనదని, పేదలను భ్రమలో ముంచి ధనికులను మరింత ధనికులుగా చేస్తుందని తెలియజేస్తున్నాను. ఈ స్ఫూర్తిని గమనించవలసిన అవసరం వుంది. రు. 1672 కోట్లు అప్పుగా తెచ్చుకోవాలంటే యల్ఐసీ, ఇతర దేశీయ సంస్థలు యివ్వడానికి సిద్ధంగా వున్నాయి. ఆ విధంగా రుణం తీసుకునే విషయం ప్రభుత్వం ఆలోచించాలి. షరతులతో కూడిన పరిపాలనకు పోకండి అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

వ్యవసాయ రంగానికి సంబంధించి ప్రాజెక్టులు చాలా ముఖ్యమైనవే. కాని అవి వ్యవసాయానికి రా మెటీరియల్ మాత్రమే. కానీ కోటి కుటుంబాలకు వ్యవసాయంతో సంబంధం లేదు. వారు నిరుపేదలు. మన అభివృద్ధి రేటులో 70 శాతం వాటా వ్యవసాయానిదే అనే విషయం గమనించవలసిందిగా కోరుతున్నాను. 2005-06 సంవత్సరంలో వారికి బడ్జెట్‌లో రు.893 కోట్లు ఖర్చు చేస్తామని అన్నారు. కానీ ఖర్చు చేసింది రు. 804 కోట్లు మాత్రమే. అంటే 15 శాతం తగ్గించారు. అసలు కేటాయించిందే తక్కువ. అందులోను 15 శాతం కోత. దీనితో మీరు అనుకున్న ప్రాజెక్టులు కడతారు. సరే కట్టడం ఒక భాగం . ప్రాజెక్టులు కట్టడం పూర్తయ్యే దాకా వ్యవసాయం మిగలాలి కదా. వ్యవసాయం మిగలాలంటే , దాని వృద్ధి రేటు గమనంలోకి తీసుకోవాలి. 2001లో 160 లక్షల టన్నుల ధాన్యం పండేది. 2002-03 సంవత్సరంలో107 లక్షల టన్నులకు పడిపోయింది. అతివృష్టి , అనావృష్టి , వాతావరణ పరిస్థితుల మీద ఆధారపడి బ్రతుకుతున్నాము. వ్యవసాయానికి సంబంధించి 2000-01 సంవత్సరంలో రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తివలన వచ్చిన ఆదాయం గమనిస్తే రు. 16,608 కోట్లు సర్. ఇప్పుడు 2005-06 సంవత్సరంలో వ్యవసాయోత్పత్తులు బాగా పెరిగాయని అనుకుంటున్నాము. ఆర్థిక శాఖామాత్యులు సంతోషం కూడా వ్యక్తం చేశారు. ఇప్పుడు ఎంత సర్? రు. 15,862 కోట్లు మాత్రమే. ఎందుకని? నాలుగు సంవత్సరాల తరువాత ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది? మా దగ్గర గ్రామాలలో చెబుతూ వుంటారు ' ఏమి చేస్తున్నావమ్మా అని అడుగుతే ' నూరిందే నూరుతూ వుంటే రోలుకి యింత, రోకలికి

యింత పోయింది. వచ్చిందీ లేదు, యిచ్చిందీ లేదు ' అన్నదట. జియస్‌డిపి పెరిగింది. కానీ వ్యవసాయం ద్వారా వచ్చే ఆదాయం శాతం తగ్గింది. ఎందుకు సర్? వ్యవసాయోత్పత్తి ఖర్చులు బాగా పెరిగాయి. రైతులకు కనీస మద్దతు ధర లేదు. మద్దతు ధరలతోబాటు మిడిల్‌మెన్ యొక్కట ఎక్స్‌ప్లాయిటేషన్ కూడా ఆగాలి. జయతి ఘోష్ కమిషన్ సిఫార్సులను అమలుచేయాలి. అమలు చేయడం కోసం ఆ సిఫార్సులను గురించి చర్చిస్తున్నాము అనే మాట కూడా ప్రభుత్వం చెప్పలేదు. రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ఒక మాట చెప్పారు. మార్కెట్‌కు సంబంధించిన యింటర్‌వెన్షన్ కోసం , మార్కెట్ స్టెబిలైజేషన్ కోసం రు. 100 కోట్లు ఖర్చు చేస్తాము అని చెప్పారు. కానీ రు. 100 కోట్ల జాడ యింతవరకు లేదు. సమభావన సంఘాల పేరుతో డ్వాక్రా క్రింద ' కందులు, ఆముదాల కేంద్రం' అని పెట్టారు. పేరుకే కొనుగోలు కేంద్రం . మేము అడుగుతే ' రు. 1600 కి మొన్న కొంటే, రు. 1500 అయింది. అందుకే కొనడం లేదు' అన్నారు. వ్యవసాయదారులకు తగు ధర రావడం కోసం మార్కెట్ యింటర్‌వెన్షన్ అవసరం . అప్పుడే ఉపయోగం కలుగుతుంది.

బర్డ్ ఫ్లూ వల్ల పౌల్ట్రీలు మూతపడ్డాయి. ఇవన్నీ అగ్రికల్చర్ అల్లీడ్ సెకన్స్. మరొకపక్క మొక్కజొన్న రేటు తగ్గింది. జయతీ ఘోష్ కమిషన్ సిఫార్సులను గురించి ఆలోచించండి.

రైతుల ఆత్మహత్యలనేవి కేవలం ప్రాజెక్టుల నిర్మాణం వల్లనే తగ్గవు. దేశానికి ధాన్యాగారమైన పంజాబులో రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి. కృష్ణా జిల్లా రైతులు కిడ్నీలను అమ్ముకుంటున్నారు. గుంటూరు జిల్లా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వ్యవసాయంలో వృద్ధి రేటు పెరిగింది. అల్లీడ్ సెక్షన్స్ సజావుగా వుండాలి. మౌలిక మార్పులు రానందువల్ల ఉత్పత్తుల్లో మార్పు రాదు. ఈ విషయం గమనించవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ సారి అల్లీడ్ సెక్షన్స్‌కు యిచ్చేది ఐదు శాతమేనా సర్?

మ . 1 . 00

వ్యవసాయానికి సంబంధించి సాంకేతిక సలహా లేదు . మంత్రి రఘువీరా రెడ్డిగారు ఎక్కడికో వెళ్లారు . ఉన్నవారిని వూడబీకారు . ఎవోలను కొంతమందిని పెట్టారు . ఇల్లుపీకి పందిరి మహా గొప్పగా కట్టారు . అన్‌ట్రైన్డ్ వారు ఉన్నారు . ట్రైన్డ్ వారిని తీసివేశారు . వ్యవసాయ సలహాకు దిక్కు లేకుండా పోయింది . సాయిల్ టెస్టింగ్ లేదు, సేద్యం మెలకువలు లేవు . బోర్ల గురించి అల్లాడుతుంటే పట్టించుకునే పరిస్థితి లేదు . మెట్టపంటలు అన్యాయానికి గురి అవుతున్నాయి . ఈ పరిస్థితి గమనించి ఆర్థిక మంత్రిగారిని తమరిద్వారా సూచించేది ప్రస్తుతం ఫిజికల్ రెస్పాన్సిబిలిటీ, శిఖండి అంటే, భారతంలో శిఖండి అడ్డం పడితే యుద్ధం చేయరు . ఆ విధంగా ద్రవ్య బాధ్యత బడ్జెట్ నిర్వహణ చట్టం . ఇది ఎంత గొప్పగా ఉందంటే మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను . అదే సందర్భంగా పేదల సంక్షేమం, రైతాంగానికి ఇచ్చే సంక్షేమం తగ్గిపోతుంది, అది గమనించి 2004-05 రు 2558 రెవిన్యూ లోటు తగ్గించామని అంటున్నారు, రేపు రు . 1100 కోట్ల పై చిలుకు తగ్గించబోతున్నామని అంటున్నారు . 2006 07 లో రు . 997 కోట్లు అని ప్రకటించారు . నా కంటెన్షన్ తగ్గించాలి, రైతులకు గుదిబండ, పేదలకు గుదిబండగా తయారవుతున్నది . తగ్గించిన మేరకు రైతులకు సంక్షేమం చేయండి . మంత్రిగారికి బాగా తెలుసు . అనుభవం ఉన్నవారు . మేము గత 30 సంవత్సరాల నుండి అధికారంలో ఉన్న బెంగాల్‌లో రెవిన్యూ లోటు తగ్గకపోయినా, సంక్షేమం కొరకు ద్రవ్య బాధ్యత బడ్జెట్ నిర్వహణ చట్టానికి సంబంధించి పేదల సంక్షేమానికి కోత పెట్టకుండా లోబడకుండా, పరిపాలన సాగిస్తున్నాము . 6 సార్లు గెలిచాము . ఇప్పుడు గెలవబోతున్నాము . అధికారం కావాలంటే రెవిన్యూ లోటు మీద ఎందుకు పడతారు ? ప్రజలకు సంబంధించి ఆలోచించి, ఆకలిచావులు, జనం ఆత్మహత్యలు , రోగాల బారిన పడి కునారిల్లుతున్న వారి ఫిజికల్ రెస్పాన్సిబిలిటీ ఇవన్నీ ఎవరు చూడాలి ? ఈ సందర్భంలో ఒక అంశం గమనించాలి . గురజాడ వారు ఎప్పుడో చెప్పారు, దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్, ఈసురోమని మనుషులుంటే దేశమేగతి బాగుపడునోయ్ అన్నారు . రెవిన్యూ

లోటు చూస్తారా, సంక్షేమం చూస్తారా ? రోగాల బారిన, నొప్పుల బారిన పడేవారిని చూస్తారా రోశయ్యగారు ఆలోచించాలి. ఇంకొక అంశం తమరి ద్వారా విజ్ఞప్తి చేసేది పన్నులు మోయలేని వారిమీద వేయడం తప్పు, అదే సందర్భంలో పన్నులు చెల్లించడానికి సిద్ధంగా ఉన్న వారిమీద పన్నులు వేయకపోతే అంతకంటే పెద్దతప్పు . ఈ డిస్క్రిమినేషన్ ప్రభుత్వానికి లేకుండా పోయింది . పేదవాడి మీద యూజర్‌చార్జీలు పెట్టి ముంచివేస్తున్నారు తప్ప ఆర్థిక సమతుల్యం గురించి ఆలోచించాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను .

ఈ రోజు ఉన్న అంశాలు గమనించితే, వ్యవసాయం చాలా ఇబ్బందులకు గురి అవుతుందనే విషయం అర్థం చేసుకోవాలి . ఈ వ్యవసాయానికి సంబంధించి విద్యుత్ మంత్రిగారు రోశయ్యగారికి మొన్ననే ఒక స్టేట్‌మెంట్ ఇచ్చి పెద్ద గండం నుండి బయటపడ్డారు . మెట్టప్రాంతాలకు సంబంధించి 24 లక్షల పైచిలుకు , 29 లక్షలు అని మీ లెక్కలు చెబుతున్నాయి . 50 శాతం తెలంగాణా జిల్లాల్లో ఉంది, సుమారు 30 శాతం రాయలసీమలోను, మిగిలింది కోస్తా ప్రాంతంలో ఉంది . మీరు డిస్క్రిమినేషన్ చేయకుండా అల్లాడుతున్న రైతాంగం, విద్యుత్‌మీద ఆధారపడి వ్యవసాయం చేసే రైతాంగాన్ని డిస్క్రిమినేషన్ చేయకుండా రాయితీ ఇవ్వకుండా మేసినదానిని, మేయని దానిని ఒకేగాటకట్టి మేతమేపితే వ్యవసాయం ముందుపడుతుందా ? ఆ విధమైన తేడా లేకుండా చూడాలి . కేటాయింపులు పోయినసారి రు .1600 కోట్లు ఉంటే ఈ సంవత్సరం రు 1400 కోట్లు చేశారు . రు . 200 కోట్లు తగ్గించారు . జన్‌కో వాళ్లు రడీగా వున్నారు . రు . 263 కోట్ల కథ ఏమిటి ఇస్తారా ఇవ్వరా అంటున్నారు ? దానికి ఎట్లా చెల్లిస్తారు ? సబ్సిడీ తగ్గించి చెల్లించాలి అంటే ప్రపంచబ్యాంకును ప్రసన్నం చేసుకోడానికి మీరేమైనా ఆలోచించి ఈ కెపాసిటర్స్, ఐ ఎస్ ఐ మోటార్లు రైతులపై పెడుతున్నారా ? ప్రాక్టికల్‌గా ఉండే విషయం చెప్పాను . ఏమన్నా చేయండి, ట్రాన్స్‌పార్మర్ల పక్కన కెపాసిటర్స్ పెట్టడం వలన ఉపయోగం జరుగుతుంది, 6 మాసాలు చూస్తే రైతులు పెట్టుకున్నవి, మీరు పెట్టినవి ఎవరి వలన ఎంత ఆదా అవుతుందో చూడాలని అన్నా వినడంలేదు . వినడంలేదు అంటే ప్రపంచబ్యాంకు గురించి ఆలోచిస్తున్నారు కదా ? రైతాంగం గురించి ఆలోచించడంలేదు . పాపం శ్రీ వై ఎస్ రాజశేఖర రెడ్డిగారి నాయకత్వంలో మేము కూడా ఉపవాసం ఉన్నాము సార్ . ప్రభుత్వం కాల్చిచంపితే, ముగ్గురు బలయితే, ఇద్దరు మా కార్యకర్తలే సార్, ఆలోచించమని చెబుతున్నాను . ఎటువైపు పోతున్నామో ఆలోచించమని చెబుతున్నాను . ఎటువైపు పోయినా ప్రజలు చాలా తెలివైన వాళ్లు సార్, సమయం వచ్చినపుడు ఖచ్చితంగా బొక్కిరగ బెడతారు .

ఈ విషయం గమనించాలని తెలియజేస్తూ, ఇరిగేషన్ రంగంలో, రాష్ట్రానికి కరువు కాటకాలు ఎక్కువగా ఉన్నాయి . తెలంగాణా, రాయలసీమ అల్లాడుతున్న మాట నిజం . వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తున్నారు . దీనికి రు . 10 వేల కోట్లు కేటాయించారు . ఖచ్చితంగా దానికి మా వైపు నుండి స్వాగతం, ధన్యవాదాలు తెలుపుతున్నాము . ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులు కట్టాలా, వద్దా ? కట్టాలంటే అసలు లేనివారికి ముందు నీరిచ్చే కార్యక్రమంలోకి రండి . రెండుసార్లు తిన్నవాడికే మూడవసారి పెట్టడం ఆ అమ్మది ఎంత పక్షపాత ధోరణి ? మీరేమి చేస్తున్నారు ? పోలవరం మీ లెక్కలలో 25 వేలు స్టెబిలైజేషన్ అంటున్నారు . నల్గొండ అల్లాడుతున్నది . ఎస్‌ఎల్‌బిసి, ఎస్‌ఆర్‌బిసి లకు గౌరవ ముఖ్యమంత్రి ఎన్ . టి రామారావుగారు ఒకేసారి శంకుస్థాపన చేశారు . దానికి పని ఐపోయింది . వాళ్లు పంట పండించుకుంటున్నారు . 35 టిఎంసి కి 5 టిఎంసి కూడా మాకు ఇప్పటివరకు రాలేదు . జలవిధానంలో సమన్యాయం జరుగుతుందా ? ఈ విషయం గమనించకుండా ఎస్‌ఆర్‌ఎస్‌పికి సంబంధించి వరంగల్, నల్గొండ జిల్లాలకు కాలువలు త్రవ్వారు . త్రవ్వినంత మాత్రాన అభివృద్ధి అవుతుందా ? కరీంనగర్ జిల్లాలో శ్రీరాంసాగర్ నీళ్లు సరిచేయనందుకు వాడకంలోకి తగినవిధంగా వరంగల్ జిల్లా కు నీళ్లు రావడంలేదు . వరంగల్ జిల్లా పాదయాత్రకు పోతే పోరాటం చేసిన తరువాత కన్నారం నుండి నీళ్లువచ్చాయి , దీనికి సంబంధించి ఏమచేయాలి చెప్పండి అంటున్నారు . నల్గొండ జిల్లాలో కాలువలు త్రవ్వని పరిస్థితి . వరంగల్ జిల్లాలో త్రవ్వినా నీళ్లు రాలేదు . దేవాదులకు అప్పుడయితే స్థానిక ఎన్నికలు వస్తుందని ఇక్కడ అసెంబ్లీ

నడుస్తుంటే తొందరగా వెళ్లి ఒకా రాయి వేసి వచ్చారు . ఎప్పటికి అవుతుంది . ఆనకట్ట అనేది లేదు . అప్పుడు ఉన్న మంత్రిగారు కడియం శ్రీహరిగారు మేము ఏదో అంటే ఒంటికాలిమీద లేచారు . 3 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తునే ఉన్నానని అన్నారు . ఇప్పుడు లక్ష్మయ్యగారి కానిస్టిట్యుయెన్సీ, జనగాం, చెర్యాలకు సంబంధించి ఇప్పటివరకు నీళ్లకు నోచుకోలేదు . దేవాదులకు సంబంధించి ఎండమావి పట్టించే కార్యక్రమంలో ఉన్నారు . ఎండమావి పట్టించితే ఏమన్నా ఉపయోగం కలుగుతుందా ? ఎండమావి దొరుకుతుందా ? ఆ రకంగా దేవాదుల ప్రాజెక్టు పరిస్థితి ఉంది . గోదావరి మీద ఉన్న ఇచ్చంపల్లి, ఎల్లంపల్లి వీటికి సరైన పద్ధతిలో ఆలోచించడంలేదని, దుమ్ముగూడెం ప్రాజెక్టుకు రాయివేశారు . డబ్బులు పెట్టలేదు . రాయి వేసిన సందర్భంగా దానిని చేయాల్సిన అవసరం ఉందని కోరుతున్నాను . ఈ ప్రాణహిత చేవెళ్లకు సంబంధించి దేవేందర్ గౌడ్‌గారు ఇక్కడ లేదు . సోదరుడు దయాకర రావు నడిచి నడిచి కాలు విరగ్గొట్టుకున్నారు . కమ్యూనిస్ట్ సిపి ఐ ఎం వైపు నుండి చెబుతున్నాను . గోదావరి జలాలు ప్రతి సంవత్సరం సముద్రంలో కలుస్తుంది . కృష్ణానదీ జలాలు 10 సంవత్సరాలు తీసుకుంటే 4, 5 సంవత్సరాలు ఎక్సెస్ అవుతున్నది . గోదావరి వాటర్ యుటిలైజేషన్‌కు ఇవ్వండి, అల్లాడుతున్న తెలంగాణా ప్రాంతాన్ని ఆదుకోవాలని చెప్పాము . దానికి ఎల్లంపల్లిలో మూడు లిఫ్ట్‌లు పెట్టి 168 టిఎంసి మా మంత్రక్క సబితా ఇంద్రారెడ్డిగారి కానిస్టిట్యుయెన్సీ, రంగారెడ్డి జిల్లా నుండి హైదరాబాద్‌కు మంచినీరు ఇస్తామని అంటున్నారు . డబ్బు ఏది ? ఇప్పటికి రెండు సంవత్సరాలు ఐపోయింది ఎప్పుడు ఇస్తారు ? 5 సంవత్సరాలకు కొన్ని, 3 సంవత్సరాలకు కొన్ని, 2 సంవత్సరాలకు కొన్ని ప్రాజెక్టులు, వీటిలో పోలవరానికి గణనీయమైన డబ్బులు కేటాయించారు . దానికి సంబంధించి ఆలోచించమని చెబుతున్నాను . ప్రాజెక్టులకు సంబంధించిన జల అసమానతలు ఒకసారి చూస్తే మొన్న సింగూరు వెళ్లాను సార్ .

ను.1.10

సింగూరు విషయానికి పోతే వారి కాలంలోనే అయ్యింది. తర్వాత మీరు వచ్చారు. చాలా వాగ్దానాలు చేశారు. ఒక చుక్క నీరు కూడా మెదక్ జిల్లాకు ఇవ్వలేదు. 70 గ్రామాలు జలాలలో మునిగిపోయాయి. రిహేబిలిటేషను నామ మాత్రంగా ఇచ్చారు. నామ మాత్రపు కాంపెన్సేషను ఇచ్చారు. కనీసం సాగునీరు, త్రాగునీరు లేదు. మరి మెదక్ వంటి ప్రాంతాలలో ప్రాంతీయ ఉద్యమాలు రావా? ఎవరి కోసం ఇది? ఈ రకమైన పద్ధతులలలో ప్రాంతీయ వాదాలను రెచ్చగొట్టి, ఈ విధంగా పాలకులు ప్రాజెక్టులను కట్టడం సరైనది కాదు.

ప్రాజెక్టులకు సంబంధించి ఖర్చుల గురించి ఇంతకు ముందు చెప్పాను. హేతుబద్ధంగా ఉండాలి ఖర్చులు. ఇ.పి.సి. సిస్టంలో ప్రాజెక్టులు కడుతున్నాం. డీసిల్ రేటు పెరిగితే రోశయ్య గారు ట్రెజరీ నుంచి ఇవ్వాల్సిందే. డీసిలు, స్టీలు, సిమెంటు ఏది పెరిగినా అదనంగా ఇవ్వాల్సిందే. ఇ.పి.సి.లో తప్పించుకునేది లేదు. ఆ భూమిలో రాళ్లు వచ్చినా, రాక్ వచ్చినా వారికే లాభం. రాకపోయినా వారికి లాభమే. ఇది ఇట్లా ఉంటే మొదట కాంట్రాక్టు తీసుకున్నవాడికి ఎక్కువ లాభం. సబ్ కాంట్రాక్టు చేసే వాడు మొత్తం పని చేస్తున్నాడు. హేతుబద్ధంగా చేయమంటున్నాం. ఆలోచించండి. ఆ రకమైన పద్ధతులలో ప్రాజెక్టులను నిర్మాణం చేయమని మా సలహా. అంతకన్న వేరే రకంగా ఏనాడూ సిపిఎం ప్రాజెక్టులను వద్దనలేదు. మహానుభావుడు మా పార్టీ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య గారు చెప్పారు, దేశంలో ప్రతి ఎకరానికి నీరు ఇవ్వాల్సిన పరిస్థితి అని. జల వనరులను ఆ విధంగా వాడుకోవాలని చెప్పిన దానికి కట్టుబడి ఉన్నాం. పాలకులు ఆ విధంగా కట్టుబడి లేకపోవడం బాధాకరం.

వెనుకబడిన ప్రాంతాలు ముఖ్యంగా హంద్రీ నీవా అనంతపురం గురించి చెప్పాలంటే, మా దివాకర రెడ్డి గారు ఎక్కడికో వెళ్లినట్టున్నారు, మా వ్యవసాయ శాఖామంత్రి గారు కూడా లేరు. హంద్రీనీవాతో రాయలసీమకు ఎక్కువ నీళ్లు వచ్చే జిల్లా, ఒక వైపు నుంచి మనకున్న తుంగభద్రకు సంబంధించి వాటర్ కంటే పోతిరెడ్డిపాడు నుంచి తీసుకుంటారు కాబట్టి 10 టిఎంసి

అనంతపూర్‌కు ఇవ్వాలని పట్టుబట్టింది మా పార్టీ. ఇస్తామన్నారు మీరు. ఇస్తామన్నది స్టెబిలైజ్ చేయమని చెబుతున్నాం. ఆ రకంగా కేటాయింపులు చూపించమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం.

మీరు చెప్పినట్లు హైదరాబాదు సరౌండింగ్సులో ఇప్పుడు మనం అనుకున్న చేవెళ్ల, ప్రాణహితకు సంబంధించి చెప్పలేదు. 165 టిఎంసి ఎప్పుడు తెస్తారు? దానిని, ఫ్యాబ్ సిటీని కలిపి ఆలోచించాలి. విశాఖ సిటీ ఉక్కు ఫ్యాక్టరీకి పట్టే దానికంటే ఎక్కువ నీరు పడుతుంది దీనికి. దీనిని దానిని కలిపి చూడండి. ఇప్పటికే ఎ.ఎం.ఆర్.ప్రాజెక్టుకు నీళ్లు ఒప్పుకున్నారు. నల్గొండ జిల్లా బీడు అయింది. ఆ రకంగా నీళ్లు రాకపోవడం కాదు. ఇది కూడా ఆలోచించాలి. ఆ రకంగా ఇరిగేషను ప్రాధాన్యత గురించి ఆలోచించాలని తెలియజేస్తున్నాను.

ఇరిగేషనుకు సంబంధించి స్పష్టంగా చెబుతున్నాము. మునిగిపోతున్న గిరిజనులు వాళ్ల సంస్కృతిని కోల్పోతున్నారు. భారత రాష్ట్రపతి ఇచ్చిన షెడ్యూల్డు ఏరియాస్ గురించి కూడా ఆలోచించడం లేదు. కోర్టును ఏ రకంగానూ విశ్వాసంలోకి తీసుకోవడం లేదు. మీరు చేసే దానికి వ్యతిరేకం కాదు. మీరు ఈ రోజు పోలవరం లిఫ్టులకు సంబంధించి, వాటికి డబ్బు ఖర్చు చేసి, లిఫ్టుల ద్వారా ఎంత సేద్యం చేస్తారో పోలవరంలో కూడా అంతే సేద్యం అవుతుంది. రూ.1300 కోట్లు కేటాయించారు. ఎల్లంపల్లి, చేవెళ్ల, మిగిలిన ప్రాజెక్టులకు ఈ డబ్బు ఇవ్వండి. ఇందులో కొంత డైవర్టు చేయండి. ఆ విధంగా జల విధానంలో సమ న్యాయం ఉండాలని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

ఇకపోతే గిరిజనులు, వారి సంక్షేమం. చెప్పుకుంటే ఏడుపు, చూస్తే మురిపెంలా ఉంది. వారి సంస్కృతి బట్టలు లేని సంస్కృతి. బాధలు చూస్తే చెట్లలో చెట్లులాగా, జంతువులలో జంతువులులాగా బ్రతుకుతున్నారు. వారికి ప్రకృతి తప్ప మనం చేసే చికిత్స అతి తక్కువ. ఖర్చు చేస్తున్నది చూస్తే 2005-06కి బడ్జెటు కేవలం రూ.656 కోట్లు. అదనంగా పెట్టాము అంటే ఇన్‌ఫ్లేషనుకు ఈక్వెల్ అవుతుంది కదా. పెరిగిన ధరలకు సమతూకంతో ఉన్నపుడు వాళ్లు ఎప్పుడు అభివృద్ధి చెందుతారు? మేము కోరేది గిరిజనులకు 6.6 శాతం నిధులు కేటాయించాలి. కాని ఎక్కడ చూసినా దానికి సంబంధించిన ప్లాను ఎక్కడా అమలు లేదు.

ఎస్‌సిలు, దళితులు. వీరికి సంబంధించి గత సంవత్సరం కంటే ఇప్పటికి కోత పెట్టారు. వెల్ఫేర్ రంగం చూస్తే అధ్వాన్నమైన పరిస్థితి. మా వద్ద ఒకటి చెబుతారు. పెళ్లి కుదిర్చారు పెద్దలు. అమ్మాయికి, అబ్బాయికి నత్తి. కుదిర్చిన వారు ఇది తెలియకుండా కుదిర్చారు. పల్లకిలో వెడుతుండగా చింత చెట్లని చూస్తూ పెళ్లికూతురు అన్నది '' చింత చెట్లు ఎంత దాదా తూతేయో '' అని. వెంటనే పెళ్లికొడుకు కూడా అన్నాడు '' తూతే తాలం వత్తే తూయకుందా ఉంతాయా '' అని. ఇద్దర్నీ చూసి పురోహితుడు అన్నాడు '' దొందూ దొందే'' అని. ఏడుస్తూ ఉంటే తండ్రి అన్నాడు, '' ఏడ్పులో ఏడ్పు ఎడమ చెయ్యి ఎళ్లబెట్టు'' అని. ఎడమ చెయ్యి తొంటిది. అంటే సంక్షేమ రంగాన్ని ఈ విధంగా నిర్వీర్యం చేస్తే, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలు మీకు హారతి పట్టి, అధికారంలోకి తెచ్చారు. ఈ రకమైన పరిస్థితులలో ఉండటం న్యాయం కాదు. ఈ ప్రాజెక్టులకు పెడుతున్న ప్రాధాన్యత దీనికి కూడా చూపించాలి. అప్పుడే ప్రాజెక్టులు వచ్చే వరకూ సారవంతంగానూ, ఆరోగ్యవంతం గాను ఉంటాడు. ప్రాజెక్టుల కింద లక్ష కుటుంబాలకు భూములు లేవు. 60 లక్షల ఎకరాలకు భూములు ఉన్నా పంచలేదు. సద్వినియోగం చేయలేదు. ఏదో ఈ రోజే మీదంతా అయిపోయిందని చెప్పడం లేదు. ఇంకా టైముంది మీకు. సరిదిద్దుకోడానికి వీలుంది. ఈ రకమైన పద్ధతులలో ఆలోచించండి.

బి.సి.వెల్ఫేర్‌కు సంబంధించి 2005-06కి మహా అయితే 357 కోట్ల 97 లక్షలు ఉంటే రూ.55 కోట్ల 17 లక్షలు పెంచారు. అంటే ఈ రూ.55 కోట్లు ఏ మూలకు సరిపోతాయి? బిసి వెల్ఫేర్ కు 2003-04 చూడండి. వచ్చే సంవత్సరం రూ.403 కోట్లు

ఉంది. ఇప్పటి వరకూ రూ.263 కోట్లు పోయింది. అంటే క్రమంగా తగ్గుతూ వస్తోంది. ఇప్పుడున్న దానిలో 2005-06 మార్జిన్ మనీ కింది కేటాయించింది రూ.3 కోట్ల 64 లక్షలు. రోశయ్య గారు గమనించాలి. మీరు ఆ మేరకు ఖర్చు చేస్తే ఎట్లా? బిసి విద్యార్థులు 5 లక్షల మందికి ఉపకార వేతనాలు రావాలి. రూ.160 కోట్లు అవసరం అయితే రూ.114 కోట్లు కేటాయించారు. ఇంకా రూ.46 కోట్లు రావాలి. వృత్తిదారులకు రాజీవ్ అభ్యుదయ యోజన పథకం అన్నారు. మీరు ఇచ్చే రూ.256 కోట్లు ఖర్చు చేస్తామన్నారు. రూ.5 కోట్లు ఖర్చు చేశారు. ఇంకా ఖర్చు పెడతామంటున్నారు. ఏమనుకోవాలి? మిమ్మల్ని నమ్మాలంటే, మాటలు ఘనంగానే చెప్పవచ్చు. " భోజన ప్రియుడా, రా, తుమ్మ ఆకులతో విస్తరి కుట్టి, మంచి రంధ్రాలున్న గరిటెతో బాగా పెడతాను, తిందువు గాని " అన్నట్లుంది. మాటలు చెప్పడానికి బాగానే ఉంటాయి. ఈ కేటాయింపుల గురించి ఆలోచించమని చెబుతున్నాను. మెజారిటీ ప్రజలు రాజ్యాంగ హక్కుల్ని కలిగిన వాళ్లు, వీరి గురించి ఆలోచించకపోతే ఎట్లా?

గొర్రెల గురించి చెప్పాలి. మంత్రి గారు ఎక్కడికో పోయారు. 11 లక్షలు చచ్చిపోతే 3 లక్షలు అని చెబుతున్నారు. గొర్రెల గురించి మాట్లాడినపుడు ప్రతిపక్షంలో ఉన్నపుడు మా రఘువీరారెడ్డి గారు ఒంటికాలి మీద లేచేవారు. ఏమయిందో గాని, ఫెడరేషను పెట్టారు. పైసకేటాయించరు. ఇదేమిటి సార్? బెల్లం లేకుండా బూరెలు చేసి పెడతారా గొర్రెల పెంపకందార్లకు? ఇంకా 2 సంవత్సరాలు అయినా చేతనావస్థకు రాదా? మాటలకు చేతలకు పొంతన లేదు. మిమ్మల్ని నమ్మి అధికారంలోకి తెచ్చిన వాళ్లకు చేస్తున్నది ఏమిటి?

డ్వాక్రా మహిళలు. వీరికి సంబంధించి రూ.10 కోట్లు బుక్ ఎడ్జస్టుమెంటు. నూటికి నూరు శాతం ఇది వాస్తవం. రూ.16 కోట్లు ఇస్తామని గవర్నరు అడ్రసు లోను, బడ్జెటు స్పీచిలోను చెప్పారు. డ్వాక్రా మహిళలు మన ఇంటి ఆడపడుచులు. అమ్మలు, చెల్లెళ్లు. మా కోర్టుల్లో చెబుతారు, కొందరు స్టాక్ విట్నెస్‌లు అని. కేసులు వచ్చినపుడల్లా వారినే పిలిచి సంతకాలు పెట్టిస్తారు. అంతకు ముందు పాలకులు ఏం చేశారు? ఏ కార్యక్రమం చేసినా ఈ అమ్మలనే తీసుకువచ్చి చేశారు. మీరూ అట్లా చేసుకోరాదా? రూపాయి వడ్డీ అన్నారు. రూ.16 కోట్లు ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యం అన్నారు. గొర్రెలు ఏమయ్యాయి? ఇంటింటి సంక్షేమం, మోటార్లు ఏమయ్యాయి? బోర్లు ఏమయ్యాయి? రైతును ఆదుకునే పద్ధతి ఏమయింది? అన్నీ చేస్తామని చెబుతున్నారు.

అంగన్‌వాడీ వర్కర్సు. వీళ్ల పని అన్యాయంగా ఉంది. మహిళలను గౌరవిస్తామంటారు. 33 శాతం రిజర్వేషను ఇస్తామన్నారు. అంగన్‌వాడీ వర్కర్సు విషయంలో శ్రమ దోపిడీ. ఆ రోజు కర్రలతో కొట్టించినది మరిచిపోలేదు అంగన్‌వాడీ కార్యకర్తలు. మళ్లీ వాళ్లు శ్రమ దోపిడీకి గురవుతున్నారు. ఆ రోజు బాసటగా ఉండి ఈ రోజు మొహం చాటేస్తే ఏం చెప్పాలి? ఏ రకంగా అనుకోవాలి? ఇది ఆలోచించమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఏది ఏమయినప్పటికీ, ఇప్పుడున్న పరిస్థితులలో ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీల నిధులను మళ్లించకండి. మళ్లించడం వల్ల మానవ అభివృద్ధి రేటు తగ్గిపోతుంది.

మ.1.20

భూమి పంపిణీ చేయండి, కనీస అవసరాలు ఇవ్వండి, దాంతో పేదలకు సంబంధించిన మానవాభివృద్ధి రేటు పెరుగుతుందని అమర్త్యసేన్ చెప్పాడు. మనం దానిని గమనించాలి కదా ! ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి మహారాష్ట్ర, ఆఖరకు ఉత్తర ప్రదేశ్ కూడా అన్ని డిపార్టుమెంట్లకు వచ్చే ఎస్సీ, ఎస్టీ అలొకేటెడ్ అమౌంట్‌ను ఒక అటానమస్ ఏజెన్సీ దగ్గర పెట్టి ఖర్చు చేయిస్తున్నారు. దాంతో కొంత అభివృద్ధి వస్తుంది. మిమ్మల్ని ఖర్చు పెట్టమంటే, దేనికి పడితే దానికి ఖర్చు పెడుతున్నారు. మొన్ననే రోశయ్యగారి పుస్తకం చూశాను కళా రంగాలకు ఎన్నో కోట్లు అని చెప్పారు. కళా రంగాలకు కాదు కదా సార్ ఎస్సీ, ఎస్టీ డబ్బుల్ని ఖర్చు పెట్టేది. ఆడింత, ఈడింత ఖర్చు పెడితే ఎట్లా? మా దగ్గర ఎప్పుడూ చెపుతుంటారు సార్ --అత్తా నువ్వు బొట్టు పెట్టుకుంటావా అంటే అత్త కస్సున లేచి కోడలి లెంపలు పగలుగొడుతుంది. పాపం దురదృష్టవశాత్తు ఆమె భర్తను కోల్పోయింది. అయితే తల్లి అన్నం తిన్నదో లేదో కనుక్కోమని కొడుకు భార్యకు చెప్పితే, భార్య వెళ్లి అన్నం తిన్నావా అని అడగకుండా, చిన్నగా బొట్టు పెట్టుకుంటావా అని అత్తను అడిగేసరికి కస్సున లేస్తుంది, అదిగో మీ అమ్మ అన్నం తినడం లేదని భర్తకు కోడలు చెపుతుంది. ఆ విధంగా ఉంది మీరు ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి ఖర్చు చేస్తున్నది. ఆ వర్గాలకు కేటాయించిన డబ్బును మీరు ఎక్కడికో మళ్లించి, ఎంఎల్ఏలకు ఇంత, వీరికి కొంత అన్నట్లు ఇస్తే, ఎట్లా అభివృద్ధి జరుగుతుంది? మేము ఇంటర్, డిగ్రీలో ఉన్నప్పుడు జిల్లా పరిషత్ కార్యాలయాల్లో వ్రాసిన 20 సూత్రాల పథకాన్ని చదువుకుని, అవన్నీ జరుగుతాయోమో అనుకునే వాళ్లము. ఇప్పుడు కూడా అదే విధంగా ఇందిరా రాజ్యం అంటున్నారు. మీరు ఎక్కడకి పోతున్నారు ? ఆ రకంగా మీరు ఇస్తున్న మాట మీద నిలబడతారా? అందుకే నేను కోరేదేమిటంటే, 32 ప్రభుత్వ శాఖలకు సంబంధించి స్పెషల్ కాంపొనెంట్ ప్లాన్ కింద ఎస్సీ, ఎస్టీలకు రూ.10,189 కోట్లు ఖర్చు చేయాలి. కాని రూ.500 కోట్లు ఖర్చు పెట్టారు. పాపం నిన్న మా మంత్రిగారు చాలా విషయాలు చెప్పారు. కాని ఆ 500 కోట్ల రూపాయల్లో ఖర్చు పెట్టింది 143 కోట్లు మాత్రమే. నియోజకవర్గాల అభివృద్ధి కోసమని మనందరికీ ఇచ్చి , రూ.445 కోట్లకు ఎగనామం పెట్టారు. నేను చెప్పింది తప్పా? కాబట్టి ఈ విషయాలన్నింటిని గమనించాలని కోరుతున్నాను.

ఇకపోతే, చేతి వృత్తుల వారు. నూటికి ఏభై మంది పైనే ఉన్నారు. మంత్రిగారికి బాగా తెలుసు. రోశయ్యగారూ మిమ్మల్ని చేతులు జోడించి ఒక విషయం ఆలోచించమని చెపుతున్నాను. వ్యాట్ పెట్టారు. ఆ నాలుగు శాతం ఎక్కడ నుండి వచ్చిందో మీకు తెలియకుండా వచ్చింది. దాంతో ఈనాడు అన్ని వస్త్రాల దుకాణాలు మూసుకుని కూర్చొన్నారు. నేసిన వాడి దగ్గర 4 శాతం, అమ్మే వాడి దగ్గర 15 శాతం, మొత్తం 19 శాతం అంటే వంద రూ.ల బట్ట రూ.119 అయ్యేసరికి కొనడమే బంద్ అయింది. రెక్కాడితే గాని డొక్క ఆడని పరిస్థితి చేనేత కార్మికుడిది. వాడి రెక్కాడకుండా, డొక్క ఎండబెడుతున్నది మీ వ్యాట్. దానిని మీరు ఆలోచించరా? వాళ్ల కోసమే ఉన్నామని చెప్పారు కదా ! ఆలోచించి, ఆ సంక్షోభం నుండి వారిని బయటపడేయండి. మీరు పెన్షన్లు ఇస్తున్నామంటున్నారు. అవి ఎక్కడికి పోతున్నాయో నాకైతే తెలియదు. కాని మీరు ఆ రకంగా ఆలోచించకపోతే నష్టం జరుగుతుంది.

ఇకపోతే, ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి వెనుకబడిన తరగతుల సహకార సంస్థ. పెద్దలు వెనుకబడ్డ మంత్రులందరికీ నేను ప్రత్యేక ధన్యవాదాలు చెల్లించేది ఎందుకంటే, మీరు మీ యొక్క కేటాయింపులు ఒకసారి చూసుకోండి. జనాభాలో 50 శాతం పైనే ఉన్నారు. 2005-06 సం.లో ప్లాన్ కింద 4.24 లక్షల రూ.లు ఇచ్చారు ఆర్థిక సహకార సంస్థకు. 2005-06లో అదే రూ.4.24 కోట్లు, 2006-07లో కూడా అంతే. ఒక్క పైస పెరిగితే బాగుండదు, బతకవు బిడ్డా అంటున్నారు. ఏమిటిది? ఎవరికి సహాయం చేస్తారు? మీరు ఒకసారి కనీసం ఆత్మ విమర్శ చేసుకోండి. పెద్దలు సత్యనారాయణగారు మాట్లాడిన మాటలు, మరొకరు మరొకరో మంచిగా లేవనెత్తినా కూడా ఆత్మాభిమానం చంపుకోలేక చెప్పిన మాట. వెనుకబడిన తరగతులను రిప్రజెంట్ చేస్తున్నాం అంటున్నారు. ఇంకా వెనుకబడిన తరగతుల వారికి మంత్రి పదవులు కావాలంటున్నారు. ఆ పేరు చెప్పుకుని ఓట్లు అడుక్కొని, ఎం.ఎల్.ఏ.లుగా వచ్చారు. మీరు ఇచ్చేది ఇదా? మీ పద్ధతి ఇదా? ఆంధ్రప్రదేశ్ రజక ఫెడరేషన్‌కు కేవలం 34 లక్షల రూ.లు కేటాయించారు. పోయిన సంవత్సరము కూడా అంతే. రోశయ్యగారికి మనవి చేసేది ఏమిటంటే, ముక్కోటి ఆంధ్రులం ఎనిమిది

కోట్లు అయ్యాము, జనాభా పెరిగింది, రజకులకు వేసే బట్టలు పెరిగాయా తగ్గాయా? నీ డబ్బు పెరగడం లేదు. దోభీఘాట్‌లు లేవు. నొప్పుల పాలు,రోగాల పాలు అయి, చేతులు, కాలు పడిపోతే కనీసం వారికి వైద్య సహాయం లేదు. వృద్ధాప్యపు పెన్షన్ లేదు, ఇళ్లు లేవు, కనీస సంక్షేమం లేదు. దానిని మీరు ఆలోచించరా? అన్ని కార్యాలకు వాళ్లు మన ముందు ఉంటే, మనం వెనక పెట్టి పట్టుకుని పోతుంటాము. వారికి మీరు చేసేది ఇదా?

నాయి బ్రాహ్మణులు. పాపం వారు అందరికీ క్షవరం చేస్తారు. కాని ఈ ప్రభుత్వం వారికే క్షవరం చేస్తోంది. బడ్జెట్‌లో వారికి కేటాయించింది ఆ 8.35 లక్షల రూపాయలే. ఒక్క పైస మించి ఇవ్వలేదు. ఇప్పుడేమో 8 లక్షలు . ఇదేమి?

ఇక గొర్రెల పెంపకందార్లు. వీరి ఫెడరేషన్ కొరకు బడ్జెట్‌లో కేటాయింపులు నాకు ఎక్కడా అగుపడలేదు. పెద్దలు రఘువీరారెడ్డిగారు గతంలో ఇక్కడ ఉన్నప్పుడు, ఒంటి కాలి మీద లేచి, అక్కడకు ఉరుకుతుండే. ఇప్పుడు ఆ బడ్జెట్ బుక్‌లు కనిపిస్తే, ఆ బుక్ నంబరు పేజీ నంబరు చెప్పవలసిందిగా అడుగుతున్నాను. ఫెడరేషన్‌కు సంబంధించి డబ్బులు కేటాయించలేదు. అసలు మీరు ఫెడరేషన్ తీసుకుని వస్తారా లేదా? పిండి లేకుండా రొట్టెలు చేసి ఇస్తారా?

ఇక గీత కార్మికుల ఫెడరేషన్ విషయానికి వస్తే, పాపం రోశయ్యగారి కళ్లకు అగుపడకుండా కమీషనర్ రూ.2 లక్షలు మాత్రమే ఇచ్చారు. కాని విచిత్రం ఏమిటంటే, మద్యం తాగొద్దని చెప్పి ప్రచారం చేయడానికి మాత్రం పది కోట్ల రూ.లు ఇచ్చారు. ఇదేమిటి సార్? ఇది ఎట్లా ఉందంటే నోటితో మాట్లాడి, నొసటితో వెక్కిరించినట్లు కాదా చేతి వృత్తుల్ని?

మత్స్యకారులకు నామమాత్రపు కేటాయింపు. చేనేతకు సంబంధించి 7 కోట్ల రూ.లు ఇస్తున్నారు. దేని కోసం ఇస్తున్నారు? మీ ద్వారా ప్రభుత్వానికి నా విజ్ఞప్తి ఏమిటంటే బి.సి. వర్గాలను own చేసుకుని, ascertain చేసుకుని ఎం.ఎల్.ఏలు, అయ్యారు, మంత్రి పదవులు పొందారు, అటువంటి వారందరికీ నా విజ్ఞప్తి ఏమిటంటే, మీరు ప్రభుత్వాన్ని అడగండి, 52 శాతం ఉన్నాము అని. మట్టి తవ్వేవాడు అల్లాడుతున్నాడు, బుట్టలు అల్లే వాడు అల్లాడుతున్నాడు. సార్, ఆఖరికి బుడగ జంగం వాళ్లు కూడా వచ్చారు మేము బి.సి.లమే అని. మీరు ఒక లిస్టు ఇచ్చారు. మన మంత్రి శ్రీనివాస్‌గారి దగ్గర పెద్ద లిస్టు ఉంది. 350 వెనుకబడిన కులాలు ఉన్నాయి. వారి కోసం ఆలోచించకపోతే చరిత్ర క్షమించదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

ఇకపోతే గ్రామీణాభివృద్ధికి సంబంధించి, గాంధీ టోపి వారసత్వంగా పెట్టుకున్న పార్టీకి నాయకత్వం వహిస్తున్నందుకు మీకు ధన్యవాదాలు. గ్రామీణాభివృద్ధి జరగాలని, గ్రామ స్వరాజ్యం ఉండాలని, గ్రామాలు సస్యశ్యామలంగా ఉండాలని మహనీయుడు మహాత్మగాంధీ కలలు కన్నాడు. ఆ మేరకు మీ కేటాయింపులు ఉండాలి కదా ! 2005-06లో రూ.945 కోట్లనే? 2006 వచ్చేసరికి 883 కోట్ల రూపాయలనే? అంటే 62 కోట్లు తెరుగుదల, అది 6.6 శాతం తగ్గించారు. ఇది ఎట్లా ఉందంటే, అరిచేతిలో పెట్టి మోచేతితో తాగిస్తున్నారు గ్రామీణ పేదల్ని. ఇది న్యాయమా? మీరు చేస్తున్న కేటాయింపులు ఎవరి కోసమో అని ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను.

సార్, ఆదర్శ గ్రామాలు. ప్రతి దానికీ మీరు రాజీవ్ గాంధీ పేరు పెట్టుకుంటారే. రాజీవ్ పల్లెబాట అని, నగర బాట అని. మరి ఆయన తెచ్చిన 73,74 రాజ్యాంగ సవరణల్ని మీరు గౌరవించరా? మీకు స్థానిక సంస్థలు అంటే గౌరవం లేదా? వాటిని విశ్వాసంలోకి తీసుకోరా? అభివృద్ధికి నోచుకోని గ్రామాల్ని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ఉన్నటువంటి ప్యారామీటర్స్ అనుగుణంగా వాటిని ఎంపిక చేయరా? ఏమిటి ఇది? ఏ రకంగా మీరు ఇతర గ్రామాల్ని ఎంపిక చేశారు? ఎవర్ని విశ్వాసంలోకి తీసుకుని చేశారు? ఇటు వైపు ఉన్న పెద్దలు గతంలో అటు వైపు ఉన్నప్పుడు బియ్యం తిన్నావు , నువ్వు బియ్యం రెడ్డి అని,

నూకలు తిన్నావు, నూకల రెడ్డి అని మీరు, మేము అందరం చెప్పామే. మరి ఇప్పుడు మనం ఏమి చేస్తున్నాము? మని పరిస్థితి ఏమిటి? ఎటు వైపు పోతున్నాము?

అధ్యక్షా, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో చెట్టు పేరు చెప్పుకుని కాయలు అమ్ముకునే విధంగా ఉండొద్దు. వెనుకబడిన తరగతులకు సంబంధించి మాటలు మాట్లాడుతున్నారు. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న పెద్ద మనిషి 9 వేల కోట్ల రూ.లు ఖర్చు పెట్టామని చెప్పారు 1999 ఎన్నికలకు ముందు. ఇక వెనుకబడిన ప్రాంతాలన్నింటిని ముందర పెడుతున్నాము, ఇక అన్నీ సమానమైపోతాయి అని చెప్పాడు. ఆ తొమ్మిది వేల కోట్ల రూపాయలు లేవు. అప్పుడు ఆయన అధికారంలోకి వచ్చాడు. ఓడ దాటాక తెప్ప తగలబెట్టే పరిస్థితికి తీసుకుని వచ్చేంత పని చేశాడు.
మ.1.30

నేను అనేదేమంటే, ఇప్పుడున్న పరిస్థితులలో, ఈ అంకెలను కాగితాలకే పరిమితం చేయకుండా కేటాయించిన నిధులను సక్రమంగా ఖర్చు చేయాలని కోరుతున్నాను. ఉత్పాదక రంగాలపై ఖర్చు చేస్తు న్నామని అన్నారు. ప్రాజక్ట్లు కట్టడం ఉత్పాదకతకు సంబంధించినవే, మనకు ప్రాపర్టీస్ ఇన్‌క్రీజ్ అవుతున్నాయి, నేను ఒప్పుకుంటున్నాను. మనకు ప్రాపర్టీస్ పెరిగినందువల్ల లాభం జరగాలి. లాభం జరగకపోతే ఎట్లా ? ఆ పెట్టుబడి పెట్టినందువల్ల మనకు ప్రయోజనం అందకపోతే ఎట్లా ? మనకు ప్రయోజనం వాస్తవంగా అందుతోందా ? పెట్టుబడి పెట్టినందుకు మనకు అభివృద్ధి జరగాలి.

ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీకి సంబంధించిన చట్టానికి సంబంధించి, కేంద్ర ప్రభుత్వం, 70 పేజీల నివేదికను తయారు చేసింది. అందులో అన్ని రకాల వివరాలనూ నమోదు చేసారు. వారు పెట్టిన ఖర్చు ఎంత, జరిగిన అభివృద్ధి ఎంత, ఎంత మందికి ఉపయోగాలు కలిగాయి, ఒకవేళ డవలప్‌మెంట్ లేనట్లయితే అందుకు గల కారణాలేమిటి అనే వివరాలను పేర్కొంటూ ఒక నివేదికను తయారు చేసారు. మరి మనం అట్లా ఏమైనా చేసామా ? ఫిస్కల్ పాలసీని ఎవరు తయారు చేసారో, వారే ఆ నివేదికను తయారు చేయాలి. మరి మనం తయారు చేస్తున్నామా అంటే తయారు చేయడం లేదు.

మన రాష్ట్రానికి గవర్నరుగా పనిచేసి, ప్రస్తుతం ఫైనాన్స్ కమీషన్‌కు చైర్మన్‌గా వున్న డా. సి.రంగరాజన్ గారు ఒక మాట అన్నారు. మన రాష్ట్రం ఆదాయంలో 11వ స్థానంలో వుంది, మానవాభివృద్ధి విషయంలో 20వ స్థానంలో వుందని అన్నారు. పేదలకు విద్య పోయింది, వైద్యం పోయింది, ఆరోగ్యం పోయింది, సంక్షేమం పోయింది. దీనిని గురించి ఆలోచించవలసిన అవసరం వుంది. విద్యా రంగం మానవాభివృద్ధిలో భాగమే. ప్రభుత్వ స్కూళ్లలో టీచర్లు ఎప్పుడొస్తారో, ఎప్పుడు పోతారో ఎవరికీ తెలియదు. ఎకడమిక్ ఇయర్ ప్రారంభం ఎప్పుడో ఎవరికీ తెలియదు. మరి మనకు కొత్త ప్రభుత్వం వచ్చి 2 సంవత్సరాలైంది. మనం రకరకాలైన కారణాలను చూపుతున్నాము. మరి విద్యా వాలంటీర్ల పరిస్థితి ఏమిటి ? గిరిజన ఉపాధ్యాయులు అల్లాడుతున్నారు. ఇందిరా పార్కు ముందర వారు టెంట్ వేసి కూర్చుని ఆందోళన చేస్తున్నారు. మీరు చేస్తామనో, చేయమనో తేల్చి చెప్పండి. అసలు ఇస్యూ ఏమిటో చూసి, దానికి సంబంధించి రెవ్యూ చేసి, ఆ వైపుగా ముందుకు పోవాలి.

మధ్యాహ్న భోజన పథకం గురించి ఒకసారి ఆలోచించండి. 6 మాసాలకు ఒకసారి డబ్బులు ఇస్తారు. డ్వాక్రా మహిళలు దానిని నిర్వహిస్తున్నారు. బయట అప్పులు చేసుకుని పిల్లలకు భోజనాలు పెడుతుంటే, అప్పులు ఇచ్చిన వాళ్లు వారి బాకీలు తీర్చమని తిడుతుంటే, ఇంట్లో భర్త, కుటుంబ సభ్యుల చేత చీవాట్లు. మరి వారికి సకాలంలో డబ్బులు ఇవ్వవలసిన అవసరం వున్నది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు ఇచ్చేదైనా సరే, మీరు చేసేది ఖచ్చితమైన పద్ధతులలో వుండాలి.

మరి బి.సి., ఎస్.సి. రెసిడెన్షియల్ పాఠశాలల సంగతేమిటి ? వారి అభివృద్ధి గురించి మీరు ఎన్ని కథలు చెబుతారు ? మేము ఒక కమిటీతో నాగార్జునసాగర్ బి.సి. రెసిడెన్షియల్ స్కూల్‌కు వెళ్లాము. అక్కడ వారు త్రాగడానికి నీరు లేని దయనీయమైన పరిస్థితులలో వున్నారు. కూర్చోడానికి బెంచీలు లేని పరిస్థితి వుంది. వారికి డబ్బు 6 మాసాలకు ఒకసారి వస్తుంది. అప్పులు చేసి సామాన్లు కొనుక్కునే పరిస్థితి వుంది. మరి మనం ఆ వైపుగా ఆలోచించాలి. మనం అట్లా ఆలోచించకపోతే మానవాభివృద్ధిలో మార్పు రాదు. అభివృద్ధి కూడా మానవాభివృద్ధిలో భాగమే.

మనం వైద్యం మరియు ఆరోగ్య రంగానికి రు.717,48,57,000 కేటాయించి, ఖర్చు చేసింది ఎంతయ్యా అంటే, రు.587.76 కోట్లు. ఇదేమిటి ? మీరు రు.129 కోట్లు కోత పెట్టి 18 శాతం తగ్గించారు. విషజ్వరాలు అరికడతామని అంటున్నారు. మేము దానిని స్వాగతిస్తు న్నాము, బలపరుస్తున్నాము. మరి డబ్బులు లేకుండా ఎట్లా చేస్తారు ? ఎవరూ మనకు ఏ వస్తువులూ ఫ్రీగా ఇవ్వరు. మరి ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించే ప్రభుత్వమే ఆ రంగానికి ఇచ్చే నిధులలో కోత పెడితే ఎట్లా ? ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల నుంచి టీచింగ్ ఆసుపత్రుల వరకూ, లంకలో పుట్టిన వాళ్లందరూ రాక్షసులే అన్నట్లుగా ఆ జబ్బేమిటో నాకు తెలియదు, పొమ్మంటారు. అటువంటపుడు సర్కారు ఆసుపత్రులను మూసివేయండి. టీచింగ్ ఆసుపత్రులలో మీరు అధికారానికి వచ్చిన ఈ 2 సంవత్సరాలలో ఏమైనా మార్పు వచ్చిందా ? పేదలకు ఆరోగ్యాన్ని ఇస్తున్నారా ? పేదలకు అన్ని రకాలైన సౌకర్యాలనూ కల్పిస్తున్నారా ?

మందులు కొనుక్కు రావాలి, పేద వాడిపై భారం పడుతోంది, మిగతా చిన్న చిన్న ఎక్విప్‌మెంట్ వంటివి కొనుక్కోవాలి, పేద వాడిపై భారం పడుతోంది. అయినా పాపం వారు డబ్బులు ఖర్చు పెట్టి ఆ మురికి కంపు కొట్టే ఆసుపత్రులలోనే వుంటున్నారు. ఇక ఆయుర్వేదానికి వస్తే, ప్రపంచమంతా ఆయుర్వేదానికి విపరీతమైన ఆదరణ లభిస్తోంది. మరి మన దగ్గర పరిస్థితి చూస్తే, ఆయుర్వేదానికి ఒక డాక్టరు వున్న మాటే ప్రజలకు తెలియదు. బడ్జెట్‌లో ఆ రంగానికి మనం కేటాయించిన నిధులూ అంతంత మాత్రం గానే వున్నాయి. ముత్తాత పేరు తెలియని వాడు కూడా తరగని ఆస్థిని అనుభవిస్తున్నట్లుగా, ఆయుర్వేదం మనదైనా, అది ఇతర దేశాలలో గట్టిగా వుంది. ఇక యునాని, హోమియోపతి నిరాదరణకు గురవుతున్నాయి.

ఇక నేచురోపతి విషయానికి వస్తే, ఆ ఆసుపత్రి పెద్దాయన ఇంటి ప్రక్కనే వుంది. ఆ సిస్టమ్‌ను డవలప్ చేయండి. తక్కువ డబ్బు ఖర్చుతో రకరకాలైన రోగాలు తగ్గే అవకాశం వుంది. ముందర నేచురోపతి ఆసుపత్రికి వుండే జబ్బును తగ్గిస్తే, అది ప్రజల జబ్బులను తగ్గిస్తుంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రు.1.50 లక్షలు నెలకు వేతనాలకు ఇస్తోంటే, మందులు నెలకు రు.20 వేలు మాత్రమే ఇస్తున్నారు. మీకు మాన్ పవర్ వుంది, ఎకామడేషన్ వుంది, మరి ఏ రకమైన పద్ధతులలో చేస్తారో చూడవలసిన అవసరం వుంది.

వ్యవసాయ కార్మికులకు అందించే పౌర సరఫరా చాలా అద్వాన్నంగా వుంది. వారికి మనం ఇవ్వాల్సిన పెన్షన్లు లేవు, ఇళ్ల స్థలాలు లేవు, ఏ ప్రయోజనాలూ వారికి అందడం లేదు. మీరు ఇందిరమ్మ గ్రామాలు అన్నారు. మేము అడుగుతున్నాము. స్లమ్ ఏరియాలను, వెనుకబడిన గ్రామాలనూ చూడండి. అక్కడ అల్లాడుతున్న వారిని అడగండి. వ్యవసాయ కార్మికులకు సంబంధించి 60 లక్షల ఎకరాల భూమిని పంచడానికి వీలుంది, కోటిన్నర కుటుంబాల వారికి ప్రయోజనం చేకూరుతుంది. దాని గురించి ఆలోచించండి. వారికి కనీస వేతనాలను అమలు చేయండి, కనీస సౌకర్యాలను గురించి ఆలోచించండి. ఉపాధి హామీ చట్టం గురించి మా సోదరుడు చాలా చెప్పారు. ఇవి మిస్‌యూజ్ కాకుండా వారికి ఉపయోగపడడానికి ఖచ్చితమైన చర్యలు తీసుకుని, ఎన్.జి.ఓ.లతో కాక, జి.ఓ.లతో అమలు చేయించాలని కోరుతున్నాను. అకౌంటబిలిటీ వున్న వారితో, ఆన్సరబిలిటీ వున్న వారితో అమలు చేయించినట్లయితే ఉపయోగకరంగా వుంటుందని మనవి చేస్తున్నాను. 50 శాతం మంది ప్రజలకు ఫలితాలు అందని

ప్రాజక్ట్ల మీద కాకుండా ఎక్కువ మంది ప్రజలకు ఉపయోగం కలిగే విధంగా కార్యక్రమాలను రూపొందించి, ఖచ్చితంగా అమలు చేసినట్లయితే బాగుంటుందని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

ఇక ఉద్యోగులకు సంబంధించి, రు.10,000 కోట్ల ఖర్చుతో ప్లాన్, నాన్ ప్లాన్ క్రింద ప్రజలకు సేవ అందజేస్తున్నారు. సెక్రటేరియట్కు ఒక వారం రోజులు తాళం వేయండి, మనకు ఒక్క పైసా ఆదాయం తగ్గదు. నీకు పని చేస్తే, నాకేమిస్తావనే ధోరణిలోనే వుంది పరిస్థితి. గ్రామాలలో కూడా సచివాలయాలున్నాయి. ఉద్యోగులలో కూడా మంచి వారున్నారు కాని, వారు కూడా ఆ చెడులో కలసిపోతున్నారు. వారికి కూడా ఇబ్బందులున్నాయి. వారు ప్రమోషన్లలో చాలా ఇబ్బందులకుగురవుతున్న పరిస్థితి వుంది. డి.పి.సి. కూర్చుంటున్నా అన్యాయం జరుగుతున్న పరిస్థితి వుంది. అనంతపురం, చిత్తూరు, రంగారెడ్డి జిల్లాలలో, దీపం క్రిందనే చీకటిలాగా, రూల్ ఆఫ్ రిజర్వేషన్ను పాటించడం లేదు.

రంగారెడ్డి జిల్లా డి.ఇ.ఒ. గారు ఆయన ఇష్టం వచ్చినట్లుగా చేసారు. కట్టలుగా కంప్లయింట్లు ఇచ్చారు, పట్టించుకోలేదు. చిత్తూరు, అనంతపురం జిల్లాలలో కూడా అదే పరిస్థితి వుంది. అనంతపురం జిల్లాలో ఇద్దరు మంత్రులు పోటీ పడినట్లుగా వుంది. అనంతపురం డి.ఇ.ఒ. అవినీతిని బయట పెట్టలేదు.
మ.1.40

చిత్తూరు జిల్లాకి సంబంధించి అదే పరిస్థితి ఉంది. ఈ రోజు కాంట్రాక్ట్ టీచర్స్, కాంట్రాక్ట్ లెక్చరర్స్, కాంట్రాక్ట్ ప్రొఫెసర్స్ కూడా, ఎటు పోతున్నారు. జవాబుదారీతనం అనిపించడం లేదా?

( అంతరాయం )

రోశయ్యగారికి తమ ద్వారా విజ్ఞప్తి చేసేదేమంటే, పంచాయితీరాజ్ క్రింద, మినిస్టీరియల్ స్టాఫ్కి ఆరు నెలలకు ఒకసారి జీతం ఇస్తున్నారు. పని చేయడం లేదు. రెగ్యులర్ పేమెంట్ ఇవ్వండి. వారు చేసి పోయిన దానిని మీరు కొనసాగించవద్దు. ఐడిసి., ఉద్యోగులు, ఏ.ఈలు., డి.ఇ.ఇలు 400 మంది గాలిలో తేలాడుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితిలో ఆర్ అండ్ బి., పరిస్థితి, గ్రామ పంచాయితీ వర్కర్స్, అంగన్వాడీ వర్కర్స్, గ్రామ సేవకులు అందరికీ, ముఖ్యంగా గ్రామ సేవకులు, క్రింది నుండి పై వరకూ సేవ చేస్తున్న వారు మా గ్రామ సేవకులు. వారి గురించి ఆలోచించే పరిస్థితి ఉంది. మున్సిపల్, విద్యుత్ రంగాల్లోని ఉద్యోగులు, ఐసిడిఎస్లోసూపర్వైజర్స్ అనేక మంది అబద్రతా భావంతో ఉన్నారు. వారు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆ విధంగా ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇవి ఆలోచించకపోవడం వల్ల, ఇక ప్రాంతీయ అసమానతలు పెరుగుతున్నాయి. 610 జీ.ఓని ఇంటర్ప్రిట్ చేస్తున్నారు. దాని నిర్వచనం చేయడానికి మనం ఎవరం? మనం లా ఇంటర్ప్రీటర్స్ కాదు. కోర్టులు ఉన్నాయి కోర్ట్ నిర్వర్తిస్తుంది. మనం శాసన కర్తలం మాత్రమే. శాసన కర్తలుగా ఆరు సూత్రాల రాష్ట్రపతిగారి ఉత్తర్వులను అమలుచేయవలసిన వారము. అమలు చేయవలసిన బాధ్యత మన మీద ఉంది. ఇంటర్ప్రిట్ చేసి మన ప్రాంతాల మధ్య అనవసరమైన తగాదాలను ఉసి గొలిపే విధంగా మనమే అవకాశవాదంగా, ఎవరికి నోటికి వచ్చిన విధంగా వారు మాట్లాడడం మన హుందాతనాన్ని కోల్పోవడం తప్ప మరొకటి కాదు.

610 జీ.వోకి సంబంధించి ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. గిర్గ్లాని కమీషన్లో ఉన్నది ఉన్నట్లు అమలుచేస్తామన్నారు, ధన్యవాదాలు. ఎప్పుడు అమలుచేస్తారు? రామాయణం అంతా విని రాముడికి సీత ఏమవుతారన్నట్లుగా తయారయింది. ఆ విధంగా కాంగ్రెస్ యం.యల్.ఏలు మూడు విధాలుగా తయారయ్యారు. నేను అడిగేదేమంటే, ఇంతకుముందు కూడా చెప్పాను. ప్రభుత్వం నిర్ణయించిన తరువాత క్యాబినెట్ సబ్ కమిటి చెప్పిన తరువాత, క్యాబినెట్ నిర్ణయం తీసుకున్న తరువాత, ఫలానా నెల వరకూ, సంవత్సరం వరకూ చేస్తామని చెప్పమనండి. ఒక్క హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్కే ఇవ్వడం

లేదు. ఆఖరికి నా ప్రక్కన ఇంతకుముందు కూర్చొని ఉన్న కె.సి. ఆర్‌గారు పోయిన సారి ప్రభుత్వాన్ని నిలదీసి హౌజ్ కమిటిని వేయించడం జరిగింది. ఆ రోజు కూడా రాకపోతే వెంటబడి ప్రిన్సిపల్ శెక్రటరీస్‌ని అందరిని పిలిపించి, దండించి చేశాము. కోర్ట్ నుండి ఒక్కటి కూడా రాలేదు. రాష్ట్రంలో 610 ఉత్తర్వు వాయిలేషన్‌లో కోర్ట్ నియామకాలు చాలా ఉన్నాయి. కోర్ట్ ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో ఒక భాగమే. వారు కోర్ట్ జడ్జిమెంట్‌ని ప్రశ్నించడం లేదు. ఖచ్చితంగా ఉద్యోగులనేవారు ప్రజా ధనాన్ని తీసుకుంటున్నారు. కాబట్టి 610 జీ.వోకి బద్ధులై ఉన్నారు. ఏ డిపార్ట్‌మెంట్ ఇవ్వకుండా ఉందో, అక్కడి నుండి తెప్పించి తప్పకుండా 610 జీ.వో, గిర్‌గ్లానీ కమీషన్‌ని అమలుచేయవలసిన బాధ్యత ఉంది.

ఆ విధంగా చేస్తే, ప్రాంతీయ అసమానతలకు తావు ఉండదు. లేకుంటే పెరుగుతాయి. దెయ్యం ఉందో లేదో తెలియదు కానీ, ఒకసారి దయ్యాన్ని లేపితే, ఆ లేపిన వాడిని మింగుతుంది. ఆ పరిస్థితిలో గతంలో మిగింది. అటువైపు పోకుండా ఉండాలనే కోరుతున్నాను. నాగార్జునసాగర్ కుడి కాలువ లిఫ్ట్ నిర్వహించారు. ప్రస్తుతం వెంటబడి మమ్మల్ని దాని కింద చేయమంటే చేయడం లేదు. కానీ దానిని తీసుకువచ్చి మాకు కలిపారు. చప్పుడు కాకుండా కూర్చునే పరిస్థితి ఏర్పడింది. ఇది ఎంత అన్యాయం? లక్ష ఎకరాలు నాగార్జునసాగర్‌లో అంతర్భాగం. మాకు ప్రభుత్వం నీరు ఇవ్వవలసిన బాధ్యత ఉంది అది ఇవ్వకుండా ప్రాంతీయ అసమానతలను రెచ్చగొట్టే పరిస్థితి ఉంది. ఈ విషయం గమనించాలి.

రోశయ్యగారు సంతోషం అన్నారు. పెద్దలు ముఖ్యమంత్రిగారు ఇది నా కలల బడ్జెట్‌అని అన్నారు. అవును, అధికారంలోకి వచ్చిన తరువాత వారు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి అక్కడ రాయలసీమ, తెలంగాణా, నల్గొండ, ఎస్.ఎల్.బి.సికి సంబంధించి సొరంగం మార్గం ద్వారా అంటున్నారు. దాని డయాస్ ఎంత అంటున్నాము. మహబూబ్‌నగర్‌కి సంబంధించి లిఫ్ట్స్ అడిగాము. కలల బడ్జెట్. మరి పేదవారి కలల సంగతేమిటి? వారి కలలు కలలుగా ఉండాలి, పేదవారి కలలు కల్లలుగా ఉండాలా? ఇది కూడా ఆలోచించాలి. అది కూడా ఆలోచిస్తే ఉపయోగ అవుతుంది.

శాంతిభద్రతల గురించి మాట్లాడాలి. సభలో జానారెడ్డిగారు లేనట్లున్నారు. శాంతి భద్రతలు మూడు పువ్వులు, ఆరు కాయలు శాంతిభద్రతల విషయం తమకు తెలుసు. అన్నీ ఆముదాల కాయలే. ఇటు ట్రాఫిక్ లైట్స్ నుండి అటు గ్రామ సీమలలో వరకూ ఎక్కడ చూసినా వారి సమస్యలే. రోశయ్యగారి బడ్జెట్ వల్ల వ్యవహారం తేలదు. తేలడం లేదల. వారికి 6 నెలల నుండి టి.ఏ రావడం లేదు. ప్రమోషన్స్ లేవు. మేము సెక్యూరిటీగా పోమని అంటున్నారు. 610 జీ.ఓ., ద్వారా పంపించవలసిన వారిని పంపించరు. ఈ విధంగా మండల స్థాయి హోమ్‌గార్డ్ నుండి ట్రాఫిక్ కాన్‌స్టేబుల్ వరకూ సమస్యలే. రోశయ్యగారు ఈ శాఖకు ఇచ్చిన బడ్జెట్‌కన్నా, ట్రాఫిక్ ఉన్న దగ్గర ఒక పుస్తకం పట్టుకొని ఒకరు, యూనిఫార్మ్‌తో ఒకరు వసూలు చేసుకునేవి ఎక్కువగా –ఉన్నాయి. అదంతా రోశయ్యగారి ఖజానాకు పోతుంది. జానారెడ్డిగారి ఖజానాకు పోదు. వసూలు చేసేది వీరు. పేదల మీద పెనాల్టీ వేయవద్దు. ఆ విధమైన పెనాల్టీ వేయకుండా ఎవరు పడితే వారి మీద కాలేజ్ పిల్లల పరిస్థితి చూస్తుంటే అతి దారుణం. బాధాకరం. డబ్బులు ఇస్తున్నాము, పాలేరుని, కూలీవారిని కానీ, ఏమయ్యా, పుణ్యానికి వచ్చామాఅని అంటాము. పుణ్యానికి వారు వచ్చారా? బడ్జెట్ ప్రొవైడ్ చేస్తున్నాము. అటువైపు నుండి కూడా ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. వారి ప్రమోషన్స్ విషయంలో కూడా ఎవరెవరికి ఇన్‌ఫ్లుయన్స్ ఉంటే వారికి ప్రమోషన్స్ . ఇది అత్యంత బాధాకరము. దానితో పని చేయవలసిన పోలీసు ఆఫీసర్ కూడా పని చేయరు.

ఇంకొక బాధాకరమైన విషయం ఏమంటే, 5 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలకు మనం వెళ్లిరావాలి. పోలీసు వారికి సంబంధించి కమీషనరేట్ మన ప్రక్కనే ఉంది. కమీషనర్ ఎన్ని సంవత్సరాలయింది. ఎన్ని సంవత్సరాలయింది. చంద్రబాబునాయుడుగారు, వీరూ ఇద్దరూ కలిసి పట్టా వ్రాసి ఇచ్చారా? ఆయన చేసిన క్రైమ్ తగ్గిందా? మొద్దుసీను ఎలా దొరికారు. ఇంతకుముందు ఎందుకు దొరకలేదు. బాంబు పేలుడు ముందు ఎందుకు దొరకలేదు. కంప్యూటర్లు, అనేక రకాల లైట్స్ అన్నీ పెట్టి అన్నీ చూస్తున్నా, ఎవరికి లైట్స్, వారి మాటల మీద లైట్స్, వారి చేతల మీద లైట్స్. మీ పనిలో లైట్లు.

అందుకు ఇక్కడ రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన మంత్రులు ప్రభుత్వం నడుపుతున్నారు. కుల, మత రాగ ద్వేషాలకు అతీతంగా ప్రభుత్వాలు చూడవలసిన పరిస్థితి ఉంది. అప్పుడే లా అండ్ ఆర్డర్ సక్రమంగా ఉంటుందని మనవిచేస్తున్నాను. రోశయ్యగారి బడ్జెట్‌ని విమర్శించాలనే ఉద్దేశ్యం ఏ కోశానా నాకు లేదు. అటువంటి ఉద్దేశ్యం ఉన్న వారిని అనండి.

( అంతరాయం )

ప్రక్కన కూర్చున్న వారిని అనండి. ( తెలుగు దేశం పార్టీ సభ్యులను చూపుతూ ) నన్ను కాదు. 30 సంవత్సరాల నుండి నిర్విఘ్నంగా, పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వాన్ని మేము నడుపుతున్నాము. ఇప్పుడూ నడుపుతున్నాము. అధికారంలోకి రాబోతున్నాము. ఛాలెంజ్ చేస్తున్నాను. నేను చెప్పిన మాట జరిగి తీరుతుంది. మేము చెప్పే సలహాలు వాస్తవానికి దగ్గరగా ఉంటాయి. మీరు అధికారంలో ఉండడానికి ఉపయోగపడతాయి. అధికారంలో ఉపయోగపడడం కోసం, ప్రజలకు మేలు చేయడం కోసం సుపరిపాలన అందించకపోయినా స్వపరిపాలన అందించండి. వీరు పారదర్శకత అంటున్నారు. ఇందిరమ్మ గ్రామాలే సాక్ష్యం. అటువైపు పోకుండా ఆ విధంగా కాకుండా ఉండండి. రోశయ్యగారు క్రీడలకు కూడా బడ్జెట్ తగ్గించారు. క్రీడా శాఖామాత్యులు బాధపడ్డారు. ఇతర విద్యా, వైద్యం కోసం మరొక్కసారి అడ్జస్ట్ చేయమంటున్నాను. రేపు అప్రాప్రియేషన్ బిల్లులో అయినా, మా మొర ఆలకించాలనేది మా బాధ. మా మొర మాది కాదు. అల్లాడుతున్న అతి పేదలది, క్రింద ఉన్న దళితులది, క్రింది వర్గాల ప్రజలది. ఒక్కసారి ఆలోచించాలని కోరుతున్నాను. నేను చెప్పిన సూచనలలో కొన్నైనా స్వీకరించి తగిన విధంగా బడ్జెట్‌ని సవరణలతో పెట్టాలని మనవిచేస్తూ, అవకాశం ఇచ్చినందుకుగాను ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

మ. 1.50

•శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్) :- అధ్యక్షా, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి గౌ. రోశయ్య గారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై జరుగుతున్న చర్చలో పాల్గొనడానికి అవకాశం కల్పించినందునకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 2006-07వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెటు ను ఆర్థిక శాఖామాత్యులు పెద్దలు రోశయ్య గారు ఫిబ్రవరి 20వ తేదీన ప్రవేశపెట్టారు. ' రోశయ్య గారు ప్రవేశ పెట్టిన బడ్జెటు లేదు సామాన్యుడికి ఎటువంటి పన్నుపోటు, సాగునీటి ప్రాజెక్టులకు పెద్ద పెట్టు ఇదే ముఖ్యమంత్రి కలలు కన్న ఇందిరమ్మ రాజ్యానికి రూటు' అని తెలియజేస్తున్నాను. రైతులకు పేద బలహీన వర్గాల అభ్యున్నతికి ఇందిరమ్మ రాజ్యం స్థాపిస్తామన్న మన ముఖ్యమంత్రి గారి కలల సాకారానికి, ఆశయాలకు అనుగుణంగా ఈ బడ్జెటును ప్రవేశపెట్టినట్లు తేటతెల్లమైనది. ప్రజలపై ఎటువంటి పన్నుల భారం లేకుండా ప్రజారంజక బడ్జెటుగా ఏర్పడి అర్థ శతాబ్ది పూర్తి కావస్తున్న సందర్భంలో స్వర్ణోత్సవ బడ్జెట్‌ని సభామోదం కోసం ప్రవేశపెట్టిన పెద్దలు రోశయ్య గార్కి నా ధన్యవాదములు తెలియజేస్తున్నాను. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అనుత్పాదరంగాలపై అధిక మొత్తంలో బడ్జెట్‌ను కేటాయించి, ఓపెన్ బడ్జెటు పేరిట ప్రజల అభిప్రాయాల మేరకు నిధులు కేటాయిస్తున్నామనే అభిప్రాయాన్ని కలిగించి అనాలోచిత నిర్ణయాలతో ప్రజలను మభ్యపెట్టడం జరిగింది. మనది వ్యవసాయాధారిత రాష్ట్రం. రాష్ట్రంలో 70% జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. అటువంటి వ్యవసాయ రంగాన్ని మరియు తత్సంబంధిత నీటిపారుదల రరగాలను గత 9 సంవత్సరాలుగా తెలుగుదేశం ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం జరిగింది. రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి మన ఆర్థిక వ్యవస్థను అచేతనావస్థకు దిగజార్చిన ఘనత ఆ ప్రభుత్వానిదే.. వారి పాలనకు పర్యాయం చూస్తే, 'అప్పుల కుప్పలే కదా, గత ప్రభుత్వ ఘనకార్యం, నిప్పులాంటి నిజాలెన్నుతే ఎందుకో ఆక్రోశం. నిజం ఒప్పుకోవడం సజ్జనుల లక్షణం. పొరపాటు గ్రహిస్తే క్షమిస్తారు వారిని జనం'. ఆ విధంగా రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసిన సందర్భాన్ని గుర్తుచేసుకోవాలని తెలియజేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మన ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో మన ఆర్థిక మంత్రి గారి అనుభవంతో చిన్నాభిన్నమైన మన ఆర్థిక వ్యవస్థను గత రెండు సంవత్సరాలుగా

• An asterisk before the name indicates confirmation by the Member.

చైతన్యపూరితం చేసి మన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊపిరైన, వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చి దాని తత్సంబంధిత రంగమైన నీటిపారుదల శాఖకు బడ్జెటులో ఎక్కువ మొత్తాలను కేటాయించినందుకు ఒక రైతుగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసుకొంటున్నాను.

2006-07 వార్షిక సంవత్సరానికి రూ.22,903.50 కోట్లుగా, ప్రణాళికేతర వ్యయం క్రింద 40.624 కోట్లు ఖరారు చేశారు. ఇది ఈ సంవత్సర ప్రణాళిక కన్నా రూ.14వేల కోట్లు ఎక్కువని తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం ప్రణాళికలో భాగంగా సాగునీటి రంగానికి పది వేల కోట్ల రూపాయలు కేటాయించడం నిజంగా రైతుల అదృష్టంగా భావిస్తున్నాను. మన రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికి, హరితాంధ్రప్రదేశ్ సాధనకు, జలయజ్ఞాన్ని నిర్వర్తించడానికి కృతనిశ్చయంతో ఉన్నట్లు ఈ కేటాయించిన నిధులను బట్టి అర్థమౌతోందని. మన ప్రభుత్వానికి నిర్దేశించిన ప్రాజెక్టులను అనుకొన్న సమయానికి పూర్తి చేయాలన్న కృత నిశ్చయం , ఏ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సాహసించని విధంగా పదివేల కోట్ల రూపాయలను సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి కేటాయించి, రైతన్నల గుండెల్లో చిగురించిన ఆనందాన్ని శాశ్వతం చేయడానికి మన ముఖ్యమంత్రి గారి కృషిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. స్వాతంత్ర్యం రాక ముందు మన రాష్ట్రంలో ప్రాజెక్టులను నిర్మించిన వారు సర్ ఆర్థర్ కాటన్ గారు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు, ఆ తరువాత మన ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారికే ఆ ఘనత దక్కుతుందని సగర్వంగా తెలియజేస్తున్నాను.

కాంగ్రేస్ పార్టీ మాత్రమే రైతాంగ సమస్యలు తీరుస్తుందన్న గంపెడాశతో ప్రజలు మా పార్టీని గెలిపించారు. అప్పటి వరకు సభలో కుడివైపున ఉన్న పార్టీని ఎడమవైపు, ఎడమవైపు ఉన్న పార్టీని కుడివైపు కూర్చోబెట్టి రాష్ట్ర ప్రజలు సంచలన తీర్పును ఇవ్వడం జరిగింది. కానీ, తెలుగుదేశం వారు మాత్రం కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్ అనుకొంటూ, ఇక్కడ ఉన్నప్పుడూ ఇప్పుడు అక్కడ ఉన్నా (ప్రతిపక్షంలో) రైతాంగ వ్యతిరేక విధానాలే అవలంభిస్తున్నారు. అధికారం కోల్పోయి రెండు సంవత్సరాలు కావస్తున్నా, ఇంకా అధికారంలో ఉన్నమనే భ్రమ నుండి తెలుగుదేశం వారు బయటకు రాక, కాంగ్రెస్ ప్రభుత్వం సాధిస్తున్న విజయాలు, అభివృద్ధినంతా తమ ఘనకార్యంగానే అనుకొంటున్నారు. ఆ విధంగా వివిధ సందర్భాల్లో వ్యాఖ్యలు కూడా చేయడం జరిగిందని తెలియజేస్తున్నారు.

ఎన్నికల సమయంలో కోటి వరాలు ఇస్తామని హామీని ఇచ్చి ఎన్నికల తరువాత మర్చిపోయిన రాజకీయ పార్టీలు మన రాష్ట్ర చరిత్రలో ఉన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో నిధులు కెటాయిస్తూ ఒక్కొక్క హామీని నెరవేరస్తున్న పార్టీ కాంగ్రేస్ పార్టీనే అని ప్రజలందరూ నమ్ముతున్నారు. అదే విధంగా ఎన్నికల సమయంలో 26 ప్రాజెక్టులను పూర్తి చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తామని చెప్పిన మాటలను నిజం చేయడానికి జలయజ్ఞంలో భాగంగా వెనుకబడిన ప్రాంతాలైన తెలంగాణాలో సస్యశ్యామలానికై ఎల్లంపల్లి వద్ద శ్రీపాదసాగర్, దుమ్ముగూడెం వద్ద రాజీవ్ సాగర్, జె.చొక్కారావు ఎత్తిపోతల పథకం, ఇందిరాసాగర్, కోయల్ సాగర్, నెట్టెంపాడు, కల్వకుర్తి, భీమ ఎత్తిపోతల పథకం, ఎస్.ఆర్.ఎస్.పి. వరద కాలువ, ఎస్.అర్.ఎస్పి. ఫేజ్ II ఎస్.ఎల్.బి.సి., గుత్పా, అలీసాగర్ ప్రాజెక్టులు రాయలసీమలో కెసి. కెనాల్ కాలువ, ఆధునికీకరణ, గురురాఘవేంద్ర, వెలిగొండ, గాలేరు-నగరి, యాడికి, హంద్రీ-నీవ, చిత్రావతి, ఎస్.ఆర్బి.సి. తోటపల్లి బ్యారేజీ, జంఝావతి , పులిచింతల, గుండ్లకమ్మ, రామతీర్థం, వెలిగొండ, ఉత్తర కోస్తాలో నీటితోబాటు 17 మధ్యతరహా ప్రాజెక్టులు చేపట్టడం జరిగింది. రానున్న మూడు సంవత్సరాల్లో పూర్తి అయ్యే విధంగా ప్రణాళికలు రూపొందించి, అందుకనుగుణంగా నిధులను పొందుపరచడం నిజంగా సంతోషించతగ్గ విషయం. గత సంవత్సరం నీటిపారుదల శాఖకు రూ.8859 కోట్లు కేటాయించారు. ఈ సంవత్సరం పది వేల కోట్ల రూపాయలకు పెంచడం జరిగింది. ఇది రాష్ట్ర ప్రణాళికా వ్యయంలో 51.15% గా ఉంది. ప్రాజెక్టుల నిర్మాణం వలన 71 లక్షల ఎకరాల ఆయకట్టు వృద్ధిలోకి వస్తుంది. అనుకున్న సమయం కంటే ముందే జంఝావతి ప్రాజెక్టుని జాతికి అంకితం చేసిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారికే దక్కుతుంది. ఆసియాలోనే మొట్టమొదటి రబ్బర్ డ్యామ్‌గా ఈ ప్రాజెక్టు నిర్మిండడం మన రాష్ట్ర చరిత్రలోనే మరచిపోని ఘటన.

సాగునీటి వనరులు లేని ఒకప్పటి 'మెతుకుసీమ' గా పేరొందిన మెదక్ జిల్లాకు, రంగారెడ్డి జిల్లాలకు సాగునీరు అందించే దిశలో ముఖ్యమంత్రిగారు చేస్తున్న ప్రయత్నంలో భాగంగా ' 'ప్రాణహిత-చేవెళ్ల' ప్రాజెక్టుని తొందరగా ప్రారంభించి చెమ్మలేని రైతుల కన్నుల్లో వెలుగు కాంతులు నింపాలని కోరుకొంటున్నాను. ఈ జిల్లాలో ఎటువంటి ప్రాజెక్టులు లేవు. రైతులు కేవలం భూగర్భజలాలపైనే ఆధారపడి ఉంటారు. కాబట్టి మైనర్ ఇరిగేషన్‌కి ఎక్కువ నిధులు కేటాయించే విధంగా స్పెషల్ ప్యాకేజీని కూడా ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రానున్న వర్షాకాలంలో ప్రతి ఒక్కనీటి బొట్టును ఉపయోగించుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎత్తిపోతల పథకాల నిర్వహణ సులభతరం చేసేందుకు, ప్రభుత్వం రైతులపైన అధిక భారం పడకుండా చేయడానికి, ఉచితంగా విద్యుత్ సరఫరా చేయడమన్నది నిజంగా సంతోషించదగ్గ విషయం. 16 గంటలపాటు విద్యుత్ సరఫరా చేయడం నిజంగా రైతులకు వరంగా చెపుతున్నాను. ఈ నిర్ణయం వల్ల మూతపడ్డ అనేక ఎత్తిపోతల పథకాలు తిరిగి ప్రారంభించడానికి చక్కని అవకాశం ఏర్పడుతుందని తెలియజేస్తున్నాను. గత ఏడాది కాలంగా జలయజ్ఞం కార్యక్రమానికి కొందరు అడుగడుగునా అడ్డు తగులుతున్నారు. టెండర్లలో గోల్‌మాల్ అంటున్నారు. కాంట్రాక్టర్స్ కోసమే ప్రాజెక్టులు, నిధులు అంటున్నారు.

మ.2.00

ఇది జల యజ్ఞం కాదు, ధన యజ్ఞం అంటున్నారు, అవినీతి పెరిగిపోతుంది అంటున్నారు. కానీ ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా ప్రతి ప్రాజెక్టుపైన చర్చ జరిపితే కొన్ని చోట్ల రావడానికి డుమ్మాకొట్టడం జరిగింది. అక్కడ కూడా ప్రాజెక్టులుపైన అవినీతి నిరూపించుకోలేకపోయారు. అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకు రాని ప్రాజెక్టులు ఈ రోజు అధికారం కోల్పోయిన తరువాత వారికి గుర్తుకు వస్తాయి. మునుపు ఎన్నడూ కూడా అధికారంలో ఉండగా కనీసం తెలంగాణా అనే పదం కూడా మాట్లాడడానికి ఉచ్చరించడానికి భయపడేటటువంటి నాయకులు ఈ రోజు తెలంగాణాలో పాద యాత్రలు చేశారు. పుట్టిందండీ తెలంగాణాపై తెలుగుదేశంకి ప్రేమ. సాగునీటి ప్రాజెక్టులు పేర చేశారు, పాద యాత్ర అనే డ్రామా, 9 సంవత్సరాలు మీ పాలన అంతా భ్రమా, పులిని చూసి కదా నక్క వాతలు పెట్టుకుంది సుమా, ప్రజలు గమనిస్తున్నారు, మర్చిపోకు మిత్రమా, ఆ రోజు సిఎల్‌పి నాయకుడుగా రాజశేఖరరెడ్డిగారు ప్రజల సమస్యలు తెలుసుకోవాలని ఆలోచనతో మండుటెండలో 1400 కిలమీటర్లు దాదాపు 45 రోజులు పాదయాత్ర చేయడం జరిగింది. అప్పుడు పాద యాత్రను విమర్శించిన వారే ఈ రోజు పాదాలకు బొబ్బలు ఎక్కే విధంగా బాధపడుతూ కూడా పాదయాత్రలు చేసిన సందర్భం ఈ సందర్భం గుర్తు చేసుకోవలసిన అవసరం ఎంతైనా వున్నదని నేను తెలియచేస్తున్నాను. పల్లెలే మన రాష్ట్రానికి పట్టుగొమ్మలు గ్రామ స్వరాజ్యాన్ని సాధించాలంటే ప్రతి ఒక్క గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఆ ప్రాంతాలలో ఉన్న మౌలిక సదుపాయాలు కల్పించి తరువాత ప్రతి ఒక్క గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ రాజ్య స్థాపనకై మన ముఖ్యమంత్రిగారు కంకణబద్ధులై ఇందిరమ్మ పథకాన్ని రూపొందించడం జరిగింది. గరీబీ హటావో నినాదంతో 20 సూత్రాల కార్యక్రమం, భూసంస్కరణలు వంటి కార్యక్రమాలు చేపట్టి దారిద్ర్య నిర్మూలనకు కృషి చేసిన స్వర్గీయ ఇందిరాగాంధిగారి కలల సాకారమే ఈ ఇందిరమ్మ పథకం . ఈ పథకం ద్వారా రానున్న మూడు సంవత్సరాలలో ప్రతి ఒక్క గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడం జరుగుతుంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఏరాష్ట్రంలో ఇటువంటి బృహత్తరమైన కార్యక్రమం చేపట్టలేదు. మన రాష్ట్రంలో ముఖ్యమంత్రిగారు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం నిజంగానే గ్రామీణ ప్రాంత అభివృద్ధికి ఇది ఒక దర్పణంగా నేను భావిస్తున్నాను. ఈ పథకం ద్వారా 8 అంశాలపైన ప్రత్యేకంగా శ్రద్ధ వహించడం జరుగుతుంది. ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వడం జరుగుతుంది. అదే విధంగా స్థలంలేని వారి అందరికి కూడా స్థలాన్ని కొని ఇవ్వడం జరుగుతుంది. ఇంతకుముందు గ్రామాల్లో అర్హులైన చాలామంది ఉన్నప్పటికి కుల ప్రాతిపదికన ఏ పార్టీ అధికారంలో వుంటే ఆ పార్టీకి సంబంధించిన వారికి ఇల్లు కేటాయించే వారు. వీటి అన్నిటిని దృష్టిలో పెట్టుకొని మన ముఖ్యమంత్రిగారు ఇందిరమ్మ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్క నిరుపేదకు ఇల్లు ఉండాలనే ఆలోచనతో ఈ పథకాన్ని రూపొందించడం జరిగింది. ఆ విధంగా కూడా ముఖ్యమంత్రిగారు చెబుతూ వుంటారు. ఇందిరమ్మ గ్రామంలో మళ్లీ సవత్సరం కనుక ఆ గ్రామానికి వెళ్లి ఎవరికైనా ఎవరైనా మీకు ఇల్లు లేదని అంటే చేయి ఎత్తే వాడే ఉండకూడదు. అంటే

వారి ఉద్దేశ్యం ఏమంటే ప్రతి ఒక్కరికీ  సొంత ఇల్లులో ఉండాలి అనేది  ఉద్దేశ్యం . గత ప్రభుత్వ హయాంలో 9 సంవత్సరాలలో దాదాపు 11 లక్షలు ఇళ్లు కూడా కట్టలేదు. ఈ రెండు సంవత్సరాలలో ప్రభుత్వం దాదాపు 11 లక్షలు ఇల్లు  నిర్మించడం జరిగింది. ఈ ఇందిరమ్మ పథకం ద్వారా ఈ సంవత్సరం  17 లక్షల ఇళ్లు కట్టాలని నిర్ణయం తీసుకోవడం  ఇది ఒక సాహసోపేతమైన నిర్ణయం . ఇది గత సంవత్సరం కంటే 151 శాతం అధికం .దీనికోసం బడ్జెట్‌లో 1824 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది.  పట్టణ ప్రాంతాలలో రాజీవ్ గృహకల్ప కార్యక్రమం ద్వారా పేద ప్రజలకు గృహ వసతి ఏర్పాటు చేయడం నిజంగా చాలా సంతోషించ తగ్గ విషయం .   ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించే అవకాశాన్ని కూడా కల్పించడం జరుగుతుంది. ముఖ్యంగా మనం గ్రామ పంచాయితీలలో చూస్తు వుంటాము. ప్రధానమైన సమస్య మురికి కాలువల సమస్య. వారికి వచ్చేటటువంటి నిధులు తక్కువ చేయవలసిన పనులు ఏమో ఎక్కువ. ఈ పరిస్థితిలలో ఆదర్శ గ్రామాల్లోఉన్న చోట  మురికి కాలువలు నిర్మించి గ్రామాలలోని వాతావరణం కలుషితం కాకుండా  చేయడానికి ఇది ఒక చక్కని  అవకాశం అని నేను తెలియచేస్తున్నాను.  స్వాతంత్ర్యం వచ్చినా ఇప్ప టికి కూడా రోడ్లు లేని గ్రామలు చాలా ఉన్నాయి. ఇందిరమ్మ పథకం క్రింద  ఎంపిక చేసిన ప్రతి ఒక్క గ్రామానికి కూడా బిటి రోడ్డు శాంక్షన్ చేయడం జరిగుతుంది. దీని కోసం బడ్జెట్‌లో 500 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది.  గ్రామాల్లో ప్రతి ఒక్క వృద్దుడి,  వితంతురాలకు,  వికలాంగులకు పెన్షన్  ఇవ్వడం కూడా జరుగుతుంది.  మనం ఏదన్నా గ్రామానికి వెళితే ముఖ్యంగా మనకు దర్శనం ఇచ్చేది వృద్దులే. వారిని చూస్తే నిజంగా చాలా జాలి అనిపించేది.  ఆ గ్రామానికి ఒక ప్రజాప్రతినిధి వస్తున్నాడు అంటే ఏ అధికారి వస్తున్నాడు అన్నా కూడా తెల్లకాగితాన్ని చేత పట్టుకొని చదువుకున్న వారి దగ్గరకు వెళ్లి మాకు పెన్షన్ కోసం దరఖాస్తు రాయండి అని చెప్పి దరఖాస్తు తీసుకొనివచ్చి, గంపెడు ఆశతో మాకు పెన్షన్ మంజూరు చేయమని చెప్పి వారు అడిగేవారు.  అప్పుడు వారి పైన  జాలి తప్పితే మనం ఎటువంటి సహాయం చేసే పరిస్థితి లేకుండే. కాని ఇప్పుడు ఈ ఇందిరమ్మ పథకం ద్వారా ప్రతి ఒక్క వృద్దునికి వికలాంగునికి పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుంది.  తెలుగుదేశం పార్టీ హయంలో  75 రూపాయలు ఉన్న పెన్షన్, ఎన్నికల్లో  వాగ్దానం చేసిన మేరకు  పోయిన సంవత్సరం 100 రూపాయలు చేయడం జరిగింది. ఈ సంవత్సరం నుంచి  125  రూపాయలు చేశాము.   ఇందుకోసం 445 కోట్ల రూపాయలు బడ్జెటులో కేటాయించడం చూస్తు వుంటే  ప్రభుత్వానికి సీనియర్ సిటిజన్సు పైన ఉన్న గౌరవాన్ని సూచిస్తుంది.  అదే విధంగా  ఇందిరమ్మ గ్రామాల్లో  ప్రాధమిక పాఠశాలలు  అవసరమైన మేరకు అదనపు గదులు కేటాయించడం, నీటి సమస్య లేకుండా చూడడం, టాయిలెట్సు సమస్య లేకుండా  నిర్మించడం జరుగుతుంది.  ప్రతి ఒక్క ఇంటికి  వెలుతురు  ఇవ్వాలన్నా మన ముఖ్యమంత్రిగారి కోరిక మేరకు, విద్యుదీకరణ లేని ఇళ్లకు  125 రూపాయలు కట్టినట్లయితే  వాళ్లకి మీటర్ సప్లయి చేయడం కూడా జరుగుతుంది.  అదే విధంగా 8026 గ్రామ పంచాయితీలకు, విద్యుత్ సౌకర్యం లేని గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడం జరుగుతుంది. గ్రామాల్లో నీటి సమస్య లేకుండా  చేయడానికి  150 కోట్ల రూపాయలు  కేటాయించడం జరిగింది.  ప్రతి వెయ్యి మంది జనాభాకు  అంగన్‌వాడీ సెంటర్ వుండే విధంగా ప్రతి ఒక్క బాలబాలికకు పౌష్టికాహారం  అందించే విధంగా   చర్యలు  ఇందిరమ్మ పథకం ద్వారా చేపట్టడం జరుగుతావుంది. వ్యక్తిగత సమస్యలతోపాటుగ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల రూపకల్పనకు ఈ పథకం  అని  మీకు తెలియచేస్తున్నాను. బడ్జెటు అంటే  అక్షయపాత్ర వడ్డింపులు కాదు.   అల్లావుద్దీన్ అద్బుత దీపం కాదు, మాయలఫకీర్ చేసే ఇంద్ర జాలం కానే కాదు.   కాని పిండి కొలది రొట్టే  అంటారు.  ఇందులో ప్రాధాన్యత రంగాలను గుర్తించి వాటికి  ఎక్కువ నిధులు రోశయ్యగారు  కేటాయించడం జరిగింది.    కొత్తగా పన్నులు వేయవద్దు,  అంతా అభివృద్ది జరిగిపోవాలనే ఇంతకుముందు మాట్లాడిన తెలుగుదేశం పార్టీ వారు అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం జరిగింది.  దీనిని బట్టి చూస్తే నాకు ఒక సామిత గుర్తు వస్తుంది. కుండలోని  అన్నం కుండలోనే ఉండాలి బిడ్డలు మాత్రం దున్నలా ఉండాలి.   ఆ విధంగా అంటే కుదరదు . కాని  అది మన రోశయ్యగారికే అది సాధ్యము.   ప్రజలపై రూపాయి పన్నుల భారం వేయకుండా నీటిపారుదల రంగానికి గ్రామాభివృద్దికి, పట్టణ  అభిద్దికి  ఉపాధి పథకాలకు, సంక్షేమ రంగాలకు విద్య, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమ రంగాలకు దేనికి కూడా తక్కువ కాకుండా నిధులు పెంచడం  నిజంగా అద్భుతంగా ఉందని  నేను తెలియచేస్తున్నాను.  రాబడి శాఖలను పునర్‌వ్యవస్థీకరించి పన్ను ఎగగొట్టేదార్ల మెడలు వంచి వసూలు చేసే ఆదాయాన్ని పెంచాలన్న  దృడ సంకల్పంతో రోశయ్యగారి బడ్జెటు ప్రస్థావనతోనే స్పష్టంగా తెలిసింది.

మ.2.10

2005-06 సంవత్సరానికి తలసరి ఆదాయం కూడా దాదాపు రూ.2,373 వరకు పెరిగింది. ఇది కూడా తమ ఘనత అని టి.డి.పి. వారు అభివర్ణించటం చాలా బాధాకరం. పన్నుల విధింపులో మెరుగైన పద్ధతులు పాటించటం కోసం ఏప్రెల్ 1, 2005 నుండి ఇతర రాష్ట్రాలతోపాటు మన రాష్ట్రంలో కూడా వ్యాట్‌ను అమలుచేయటం జరుగుతోంది. వ్యాట్ విషయానికి వస్తే సభ దృష్టికి రెండు విషయాలను తీసుకురావాలి. కండసారి చెక్కర కర్మాగారాలు పూర్తిగా క్షీణ దశలో ఉన్నాయి. వాటిలో ఉత్పత్తి అయ్యే చెక్కరపై 4% వ్యాట్‌ని విధించటం జరుగుతోంది. ప్రక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో వ్యాట్‌నుండి కండసారి చెక్కరను ఎగ్జంప్ట్ చేయటం జరిగింది. మన రాష్ట్రంలో కూడా ఆవిధంగానే చేయాలి. అంతకుముందు నర్సింహయ్యగారు చెప్పినట్లు చేనేత వస్త్రాలపై ఈ వ్యాట్‌ను తొలగించాలని విజ్ఞప్తిచేస్తున్నాను.

ఇందిరాక్రాంతి పథంద్వారా మహిళలందరూ ఆర్థిక స్వావలంబన సాధించి వారి కుటుంబాలు ఆర్థికపరమైన ఇబ్బందులను అధిగమించటానికి మన ముఖ్యమంత్రిగారు స్వయంసహాయక సంఘాలను పటిష్టపరచటం జరుగుతోంది. దేశంలో అన్ని రాష్ట్రాలకు ఆదర్శవంతంగా నిలిచిన మన రాష్ట్ర పొదుపుసంఘాల సభ్యులకు నా శుభాభినందనలు. 2003-04లో మహిళా బృందాలకు సంబంధించిన అప్పులు రూ.753 కోట్లు ఉండగా రెండేళ్లలో అవి మూడింతలై రూ.2,200 కోట్లు కాగా 2006-07 సంవత్సరంలో రూ.2,005 కోట్లు పెరిగింది.

కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే పావలా వడ్డీకే ఋణ సదుపాయం కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా చేపట్టటం జరిగింది. ఈ సంవత్సరం 1.84 లక్షల మహిళాబృందాలకు రూ.16 కోట్లు వడ్డీ సబ్సిడీ ఇవ్వగా వచ్చే ఏడాది ఈ మొత్తాన్ని 5 రెట్లు పెంచి రూ.75 కోట్లుగా నిర్ణయించటం నిజంగా మహిళాభివృద్ధికి కృషిచేస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు. చిన్న సలహా ఇవ్వదలచాను. సబ్సిడి మాత్రం గ్రూపులు తీసుకున్న సమయానికి అనుకున్న టైమ్‌లో కడితేనే ఈ పావలా వడ్డీ వర్తింపచేయటం జరుగుతుంది. రికవరి శాతం 95%గా నమోదుకావటాన్ని చూస్తే ఈ గ్రూపులు ఎంత పటిష్టంగా నడుస్తున్నాయో అర్థమౌతుంది. ప్రభుత్వం ఇస్తున్న ఈ సబ్సిడి నేరుగా బ్యాంకుల ఖాతాలో వేయకుండా చెక్స్ రూపంలో గ్రామ సమైక్య సంఘాలకు ఇస్తే పావలా వడ్డీ ఋణ సదుపాయం అందుతుందా, లేదా అనే తెలిసే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా డిఫాల్ట్ అయిన గ్రూప్స్‌వద్దకు వెళ్లి వారిని ఎంకరేజ్‌చేసే విధంగా ఉంటుంది. కాబట్టి ఈ వడ్డీ చెక్ రూపంలో గ్రామ సమైక్య అధ్యక్షులకు ఇవ్వాలి.

మహిళా, శిశు సంక్షేమం కోసం బడ్జెట్‌లో రూ.445 కోట్లు కేటాయించటం జరిగింది. గత సంవత్సరం కంటే ఇది రూ.75 కోట్లు అధికంగా ఉన్నది. మహిళా, శిశు సంక్షేమశాఖ అసెంబ్లీ కమిటి చైర్మన్‌గా సభ దృష్టికి ఒక విషయం తీసుకురాదలచాను. ప్రతి జిల్లాలో ఒక మహిళా కోర్టు ఏర్పాటుచేయాలని తెలియచేస్తున్నాను. మహిళలకు సంబంధించిన చాలా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని తొందరగా డిస్పోజ్‌చేయటానికై మహిళా కోర్టులు ఏర్పాటుచేస్తే బాగుంటుంది.

ఈ సంవత్సరం మహిళా సమాఖ్యలతో మార్క్‌ఫెడ్‌ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను నెలకొల్పి దాదాపు 2.17 లక్షల మొక్కజొన్నలకు సేకరించటం జరిగింది. దీనివలన రైతులు దళారీల బారినపడకుండా, అధిక ట్రాన్స్‌పోర్టేషన్ ఖర్చులులేకుండా, మోసపోకుండా నేరుగా ప్రభుత్వం అందించే గిట్టుబాటుధర వారికే అందేవిధంగా చర్యలు చేపట్టటం జరిగింది. దీనివలన ఒక్కొక్క రైతుకు రూ.50 నుండి రూ.100 వరకు లాభం వచ్చింది. ఈ కేంద్రాలవలన మహిళా సమాఖ్యలకు లాభాలు రావటం జరిగింది. సమాఖ్యలద్వారానే గ్రామాలలో వృద్ధాప్యపు పెన్షన్‌లు, వితంతు పెన్షన్లు, వికలాంగుల పెన్షన్లు పంచటం జరుగుతోంది. ముఖ్యమంత్రిగారు కరీంనగర్‌కు వెళ్లినప్పుడు మాట్లాడుతూ హౌసింగ్ లోన్ కలెక్షన్ కూడా వారికే అప్పగిస్తామని,

దాంట్లో 3% నుండి 5% వరకు కమిషన్‌ను మహిళా సమాఖ్యలకు ఇస్తామని చెప్పటం చాలా సంతోషించదగ్గ విషయం. దీనివలన సంఘాలు ఆర్థికంగా పరిపుష్టి అవుతాయి.

ప్రజల మనిషిగా, పేదల పక్షపాతిగా పేరొందిన మన ముఖ్యమంత్రిగారు ప్రజలలోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు రూపొందించిన పథకాలలో రాజీవ్ పల్లెబాట, రాజీవ్ నగరబాట ప్రధానమైనవి. ఈ పథకాలను కూడా ప్రతిపక్షాలు విమర్శించాయి. రాజీవ్ పల్లెబాట, రాజీవ్ నగ రబాటల తరువాత ఇంటిబాటేనని ఎద్దేవా చేసినవారు ఈరోజు పాదయాత్రల పేరిట రాజకీయ ఉనికిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. రాజీవ్ పల్లెబాట, రాజీవ్ నగరబాటలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటానికి బడ్జెట్‌లో రూ.50 కోట్లు కేటాయించటం నిజంగా శుభసూచకం. ముఖ్యమంత్రులు జిల్లాలకు, నియోజకవర్గాలకు వెళ్లినప్పుడు వాగ్దానాలు చేస్తారు. గత ప్రభుత్వ హయాంలో వారు అనేక ఫౌండేషన్ స్టోన్స్ వేసినప్పటికీ ఆ ఫౌండేషన్ స్టోన్స్ అట్లానే మిగిలిపోయాయి తప్ప నిధులు కేటాయించకపోవటంవల్ల సమస్యలు తీరలేదు. చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మా నియోజకవర్గానికి రావటం, హామీలు ఇవ్వటం జరిగింది. అవన్నీ అట్లానే ఉన్నాయి. కాని పల్లెబాటద్వారా ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు రాజీవ్ పల్లెబాట సందర్భంగా మా నియోజకవర్గానికి వచ్చి ఇచ్చిన హామీలు నెరవేర్చేవిధంగా అనేక నిధులు కేటాయించి ఆ సమస్యలు తీర్చటం జరిగింది.

వ్యవసాయం విషయానికి వస్తే వ్యవసాయం అభివృద్ధి చెందిన నాడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే సత్యాన్ని నమ్మి పనిచేస్తున్న ఈ ప్రభుత్వం వ్యవసాయంలో నూతన శాస్త్ర సాంకేతిక విజ్ఞానం ప్రవేశపెట్టేందుకై అగ్రికల్చర్ టెక్నాలజి మిషన్‌ను ప్రారంభించటం జరిగింది. దీనిద్వారా పరిశోధనా క్షేత్ర ఫలాలు రైతు పొలాలకే నేరుగా అందేవిధంగా ఉత్పత్తులను పెంపొందించి రైతులకు లాభం చేకూర్చేందుకై ప్రయత్నాలు చేయటం జరుగుతోంది. రైతులు కల్తీ ఎరువుల బారినపడకుండా రక్షించటానికి ఆంధ్రప్రదేశ్ బయో ఫెర్టిలైజర్స్ యాక్ట్, 2005ను ప్రవేశపెట్టటం జరిగింది. తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ రాబడి వచ్చేవిధంగా శ్రీవరి సాగును ప్రోత్సహించటానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న అవగాహన సదస్సులు, ప్రాజెక్ట్ విధానం, ప్రదర్శనా క్షేత్రాలు ఒక మంచి పరిణామం. రైతులకు మంచి విత్తనాలు అందించటానికి విత్తన గ్రామీణ పథకం విస్తరించి మంచి విత్తనాలను ఉత్పత్తిచేసి రైతులకు అందించటం జరుగుతోంది. రైతుల పంట ఋణాల విషయానికి వస్తే చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా బ్యాంకులు కూడా తోడ్పడుతున్నాయి. గత ఏడాది రూ.13,300 కోట్ల పంట ఋణాలు ఇవ్వటం ఒక రికార్డ్. ఈ ఏడాది రూ.18,000 కోట్ల ఋణాలు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యం పెట్టుకోవటం నిజంగా అభినందనీయం.

"రెండు వసంతాల మా నవ్య ప్రభుత్వం
నాణ్యమైన పాలనకు నిదర్శనం
చితికిపోయిన రైతన్నలపై దాతృత్వం
ఇందిరమ్మ పాలనే మాకు ఆదర్శం"

పశువైద్యం విషయానికి వస్తే గత దశాబ్దకాలంగా ఎటువంటి ఆదరణకు నోచుకోని పశువైద్యశాలలకు గ్రహణం వీడిందని మనం అనుకోవచ్చు. ఎందుకంటే ఈసారి బడ్జెట్‌లో 45% ఎక్కువగా, రూ.296 కోట్లకు పెంచటం జరిగింది. క్రొత్తగా 85 పశువైద్యశాలలు నెలకొల్పుతామని చెప్పటం, దాని నిర్వహణకు అవసరమైన సిబ్బందిని కూడా నియమిస్తామని చెప్పటం చాలా మంచి నిర్ణయం. పశువుల మందుల కొనుగోలుకు బడ్జెట్‌లో ఎక్కువ నిధులు కేటాయించి ప్రతి ఒక్క హాస్పటల్‌లో మందులు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను.

విద్యా విషయానికి వస్తే విద్యా ప్రమాణాలను పెంచటానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నట్లు బడ్జెట్‌ను పరిశీలిస్తేనే తెలుస్తుంది. 2003–04 సంవత్సరంలో రూ.4,316 కోట్లు ఉన్న విద్యాశాఖ బడ్జెట్‌ను ఈసారి రూ.6911 కోట్లకుపెంచటం జరిగింది. ఈ సంవత్సరం 65 పాఠశాలల ఏర్పాటు, 251 ప్రాథమిక పాఠశాలలను ప్రాథమికోన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తామని, క్రొత్త భవనాలు నిర్మిస్తామని, నీటి వసతులు కల్పిస్తామని చెప్పటం జరిగింది. అదేవిధంగా బడి మానిన పిల్లలను తిరిగి బడిలోకి పంపించటం కోసం ఆర్.బి.ఎస్.లను ఏర్పాటుచేయటం జరిగింది. బాలికల విద్యాభివృద్ధికోసం మండలాల్లో కస్తూర్బా బాలికా విద్యాలయాలను ఏర్పాటు చేయడం ఈ సంవత్సరం బిల్డింగ్స్ నిర్మించాలని కోరుతున్నాను.

మ.2.20

(ప్యానల్ స్పీకర్ శ్రీ నాదెండ్ల మనోహర్ అధ్యక్ష స్థానంలో వున్నారు.)

అదేవిధంగా రాష్ట్రంలో మూడు కొత్త విశ్వ విద్యాలయాలను ఏర్పాటు చేసే ప్రతిపాదనలను సిద్ధం చేయడం వల్ల విద్య పేదలకు మరింత దగ్గరగా వెళ్లాలనే ప్రభుత్వం లక్ష్యాన్ని చేరువచేసినట్లవుతుంది.

ఇక వైద్య రంగానికి వస్తే బడ్జెట్‌లో రు. 2113 కోట్లు కేటాయించడం జరిగింది. వైద్య సదుపాయాలు ప్రతి నిరుపేదకూ చేరువ చేయాలనే విధంగా ప్రభుత్వం ప్రయత్నాలు కొనసాగిస్తున్నది. పేద ప్రజల అవసరార్థం వైద్య సదుపాయాలు అందించడం కోసం ఆరోగ్య బీమా పథకాన్ని కూడా అమలు చేయడం జరుగుతున్నది. మీకోసం 20 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. గుండె జబ్బులతో బాధ పడుతున్న చిన్నారులకు ఉచిత వైద్యం కోసం రు. 8 కోట్లు కేటాయించడం ద్వారా భావి తరాలను కాపాడుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం వున్నట్లు భావించవచ్చు. గత ప్రభుత్వ హయాములో కూడా గుండె జబ్బులున్న పిల్లలున్నారు. వారి తల్లిదండ్రులు వారి కోసం తమకున్న కొద్దోగొప్పో భూములను అమ్ముకొని వారి పిల్లలను కాపాడుకోవాలనే ప్రయత్నాల్లో వున్నా నోరువిప్పని తెలుగుదేశం ప్రభుత్వం ఇప్పుడు ఎనిమిది కోట్ల రూపాయలు ఏ విధంగా సరిపోతాయని అడుగుతుందంటే వారికి ఆ హక్కు లేదని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

ప్రజలకు అత్యవసరమైన రంగాలలో ఒకటైన విద్యుత్‌కు మనం రు. 1536.18 కోట్లు కేటాయించడం జరిగింది. మన విద్యుత్ శాఖ ఏ రాష్ట్రంలోనూ సాధించని రీతిలో తన నిర్వహణా సామర్థ్యాన్ని పెంచుకుంది. రైతులకు ఏడాదికి సమారు రు. 400 కోట్ల విద్యుత్ బిల్లులను మాఫీ చేస్తూ, వారికి వుచితంగా విద్యుత్‌ను సరఫరా చేయడం జరిగింది. అలాగే గృహ విద్యుత్ బకాయిలపై విధించిన సర్‌ఛార్జీను రు. 195 కోట్ల మేరకు చేయడం, వినియోగదారుల భారాన్ని తగ్గించడం హర్షణీయమని మనవి చేస్తున్నాను.

" ఉచిత విద్యుత్‌పై రైతుల హర్షం -పాత బకాయిల మాఫీ వారికి వరాల వర్షం"

" గృహ విద్యుత్ సర్‌ఛార్జీల మాఫీ కలిగిస్తుంది గ్రామీణ కుటుంబాలకు ఊరట - ఏ ప్రభుత్వం సాటి రాదు రాజన్న ప్రభుత్వం ముందట"

అనే విషయాన్ని కూడా నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈ ఏడాది ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల పథకం క్రింద వన్ థర్డ్ గ్రామాలను విద్యుదీకరణ చేయడం జరుగుతున్నది. రైతులకు విద్యుత్ సరఫరా విషయంలో అక్కడక్కడ విద్యుత్ శాఖ అధికారులు వేధిస్తున్నట్లు ఫిర్యాదులొస్తున్నాయి. కాబట్టి విద్యుత్ శాఖ అధికారుల్లో కొంత మార్పు తీసుకొచ్చి రైతులకు సరియైన విధంగా విద్యుత్‌సరఫరా అయ్యేటట్లు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఇక పారిశ్రామిక రంగం విషయానికి వస్తే రాష్ట్రంలో ఇది కొత్త పుంతలు తొక్కుతున్నదని చెప్పాలి. రెండేళ్ల క్రితం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులతో రాష్ట్రానికి రావడం చాలా సంతోషించదగ్గ విషయం. గతంలో ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు ప్రపంచమంతా చుట్టి పెట్టుబడులతో రండి అని పిలుపునిచ్చినా ఒక పెట్టుబడిదారు కూడా సరిగా రాలేదు. కొంతమంది పారిశ్రామిక వేత్తలు ఎమ్ ఓ యు పేరిట హడావుడి సృష్టించి ప్రభుత్వం ఇచ్చిన భూములను కూడా కాజేశారు తప్పితే ఎవరూ పెట్టుబడి పెట్టింది లేదు. ఒకరికి ఉపాధి ఇచ్చింది లేదు. కాని ప్రభుత్వం వారికి ఉల్టా పెట్టుబడి పెట్టి వాళ్లను కోటీశ్వరులు చేసిన సందర్భాలున్నాయి. గతంలో పారిశ్రామికాభివృద్ధి అంతా బ్రోచరు, ఇంటర్నెట్‌లలో కనిపించింది. కాని మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఖాయిలా పడ్డ పరిశ్రమల పునరుద్ధరణ కోసం స్పెషల్ ప్యాకేజి ప్రకటించడం ఉత్తమ ఫలితాలివ్వడం జరిగింది. ఎందుకంటే మా ప్రాంతం పారిశ్రామిక ప్రాంతం. ఎన్నో ఏళ్లుగా మూతపడ్డ పరిశ్రమలన్నీ తెరుచుకొని నేడు కార్మికులతో కళకళలాడుతున్నాయి. దీనివల్ల స్థానిక యువతకు ఉపాధి, రాష్ట్ర ఖజానాకు పన్నుల రూపేణా కొంత ఆదాయం వస్తుంది. 2005-06 సంవత్సరంలో 982 చిన్న తరహా పరిశ్రమలు కొత్తగా రూపొందించ బడ్డాయి. వాటి కోసం రు. 175 కోట్ల పెట్టుబడి పెట్టారు. దాదాపు 12,390 మందికి కొత్తగా ఉపాధి లభించింది. మన ముఖ్యమంత్రి గారి కృషి ఫలితంగా అడిడాస్, ఫ్యాబసిటి వంటి కొత్త ప్రాజెక్టులు త్వరలో తమ పెట్టుబడులు పెట్టబోతున్నాయి. దీని వల్ల కొన్ని లక్షల మందికి ఉపాధి లభించబోతున్నది. నిండుకుండ తొణకదు అన్నట్లు మా ప్రభుత్వం చేసిన కార్యక్రమాల విషయంలో ప్రచారం తక్కువగా వుంది. గత ప్రభుత్వంలో చేసిన పని వంద రూపాయలుంటే వెయ్యి రూపాయలుగా చిత్రీకరించుకునే వారు. కాని ఈ ప్రభుత్వం వెయ్యి రూపాయల పని చేసినప్పటికీ కనీసం పది రూపాయల ప్రచారానికి కూడా తావివ్వడం లేదు.

అదేవిధంగా సాంఘిక సంక్షేమానికి వస్తే ఈ ప్రభుత్వం పెద్ద పీట వేసింది. ఆ రంగానికి రు. 1553 కోట్లు కేటాయించడం జరిగింది. దీనిని బట్టి ఆ రంగం పట్ల ప్రభుత్వానికి వున్న ప్రేమ బహిర్గతమవుతుంది. గత ఏడాది పోస్ట్‌మెట్రిక్ స్కాలర్ షిప్పులను రు. 400 నుంచి రు.525కి పెంచడం జరిగింది. దానిని ఈ సంవత్సరం రు. 520 నుంచి రు. 740కి పెంచడం ద్వారా హాస్టల్ విద్యార్థులకు సరియైన వసతులను కల్పించడం వల్ల అది వారి చదువుపై ప్రభావం చూపించి మంచి ఫలితాలకు దారితీసింది. గత సంవత్సరం హాస్టల్ విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం 72.40 అయితే ఈ సంవత్సరం 74.41% కావటం ప్రభుత్వ విధానాలవల్లేనని తెలియచేస్తున్నాను. ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా ఇళ్ల స్థలాలు కేటాయించడం, సహకార ఆర్థిక సంస్థద్వారా రూ.238.12 కోట్లతో 54,687 మంది నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధి యూనిట్స్ మంజూరుచేయటం జరిగింది. ఈ ఏడాది అంతకంటే ఎక్కువ లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకువెళ్లాలని కోరుతున్నాను. అదేవిధంగా రూ.193 కోట్ల హడ్కో ఋణ సహాయంతో 80 ఎస్.సి. రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఒక్కొక్కటి రూ.2 కోట్ల వ్యయంతో అన్ని వసతులతో నిర్మాణం చేయాలని ప్రతిపాదించటం జరిగింది. అరకొర వసతులతో ఇబ్బందులకు గురవుతున్న విద్యార్దులకు ఇదొక వరంగా నేను భావిస్తున్నాను.

గిరిజన సంక్షేమానికి ప్రభుత్వంఇతోధికంగా రూ.656 కోట్లు కేటాయించింది. ఇది గిరిజన జీవితాలలో క్రొత్త వెలుగు ప్రసరిస్తుందని నేను అనుకుంటున్నాను. సమాజానికి దూరంగా అడవులలో నివసిస్తున్న గిరిజనులకు మరింత చేయూత ఇవ్వవలసిన అవసరం ఉన్నది. ప్రతి ఒక్క గిరిజన విద్యార్ధి చదువుకునే విధంగా ప్రోత్సహించవలసిన అవసరం ఉందని తెలియచేస్తున్నాను. గిరిజన ఆవాసాలకు రోడ్లు, విద్యుత్, మంచినీరు మొదలగు సౌకర్యాలు అందించటానికి అలాగే ఆయా విద్యార్దులు చదువుకునే అవకాశం కల్పించటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవటం హర్షణీయం. జనాభాలో అత్యధిక శాతం ఉన్న వెనుకబడిన తరగతుల వారికి ఈ సంవత్సరంలో చేసిన రు. 391 కోట్ల బడ్జె ట్ కేటాయిపులు సంతృప్తికరంగా వున్నాయి. బి సి విద్యార్దులకు గతంలో ఉపకార వేతనాలు అందని పరిస్థితులు ఉండటంవలన డ్రాపవుట్స్ అయ్యే పరిస్థితి ఉండేది. ఈ సంవత్సరం ఉపకార వేతనాల కోసం బడ్జెట్‌ను రూ.80 కోట్లనుండి రూ.120 కోట్లకు పెంచటంవలన వారికి ఉపకార వేతనాలు అందేవిధంగా చర్యలు చేపట్టేందుకు నేను ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. బి.సి.లకు, చేతివృత్తులవారికి, కులవృ

త్తులవారికి సహాయంచేయటానికిగాను రాజీవ్ అభ్యుదయ యోజన అనే పథకం ఈ సంవత్సరంనుండి ప్రారంభించటం జరిగింది. ఒట్టిపోయిన కులవృత్తులకు దీనిద్వారా జీవం పోసినట్లు అవుతుంది. ఈ పథకంద్వారా 21,000 మంది వృత్తిపనివారలకు సహాయం అందుతుంది.గ్రామాలలో నీటి సమస్యతో బాధపడుతూ బట్టలు ఉతకలేని పరిస్థితిలో ఉన్న దోభీల ఇబ్బందులు తొలగించటానికి ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలద్వారా దోభీగాట్లు నిర్మాణం చేపడితే తీరిపోతాయని నేను అనుకుంటున్నాను. ఆ గ్రామాలలో తప్పకుండా దోభీఘాట్‌లను నిర్మించాలని ఈ సందర్భంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఇక మైనారిటీ సంక్షేమం విషయానికి వస్తే గత ఏడాది కేటాయించిన దానికంటే రూ.20 కోట్లు ఎక్కువగా, అంటే రూ.69.6 కోట్లు బడ్జెట్‌లో పొందుపరచటం జరిగింది. అలాగే మైనారిటీ విద్యార్థులకోసం ప్రతి జిల్లాలో ఒక వసతి గృహం ఏర్పాటుచేయాలని ప్రభుత్వం భావించటం హర్షించదగిన పరిణామం. దీనితో ప్రతి మైనారిటీ విద్యార్థికి చదువుకునే అవకాశం కలుగుతుంది. అలాగే వారిని పోటీ పరీక్షలకు సంసిద్ధం చేసేందుకు వైజాగ్‌లో ఒక శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటుచేయటం హర్షించదగిన విషయం. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్‌ద్వారా గత సంవత్సరం 1.46 లక్షలమందికి ఆర్థిక సహాయం అందించారు. ఈ సంవత్సరం దానిని మరింతగా పెంచాలనే భావనలో ఉన్నారు. అదేవిధంగా యువకులకు స్వయం ఉపాధి పెంపొందించటానికి అవసరమైన శిక్షణ మరియు ఆర్థిక సహాయం అందించడం రాజీవ్ యువశక్తి పథకం యొక్క ఉద్దేశం. ఈ పథకం కోసం ఈ సంవత్సరం రూ.140 కోట్లు కేటాయించటం జరిగింది. ఈ పథకం అమలు విషయంలో బ్యాంకర్స్‌తో ఎటువంటి ఇబ్బందిలేకుండా చేయవలసిన అవసరం ఉన్నదని నేను తెలియచేస్తున్నాను. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ఉపాధి హామీ పథకం చాలా మంచి పథకం. గ్రామాలనుండి పొట్టచేత పట్టుకుని పట్టణ ప్రాంతాలకు వలసపోతున్న ప్రతి ఒక్క కుటుంబానికి చేయూత అందించే కార్యక్రమం ఇది. కేంద్రప్రభుత్వం ఒక చట్టాన్ని తీసుకువచ్చి ఆ చట్టం ద్వారా పని హక్కు కల్పించటం జరిగింది. ప్రపంచ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా ఈ చట్టాన్ని తీసుకురావటం జరిగింది. కాబట్టి పార్టీలకు అతీతంగా ఈ పథకానికి సహకరించవలసినదిగా కోరుతున్నాను.

మ.2.30

గ్రామాలలో పర్యటిస్తున్నపడు నిత్యం ఎదురయ్యేది రేషన్ కార్డుల సమస్య . ఇన్ని కార్డులున్నా ఇంకా కార్డులేమిటనే అనుమానం చాలా మందికి వస్తుంటుంది. వాస్తవంగా ఏమి జరిగిందంటే గత ప్రభుత్వ హయాంలో పచ్చ చొక్కాల వారికి తెల్ల కార్డులు, తెల్ల చొక్కాల వారికి గులాబి కార్డులు ఇవ్వడం జరిగింది. ఇచ్చిన రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయలేదు. ఆ తర్వాత ఆ కుటుంబంలో పిల్లలు పుట్టారు, ఆ తర్వాత పెళ్లిళ్లు అయినా కూడా వారి పేర్లు నమోదు చేయలేకపోయారు. కాని ఈ సమస్యను గుర్తెరిగిన ఈ ప్రభుత్వం అర్హత గల ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు వచ్చేలా చర్యలు చేపట్టడం జరిగింది. అందు కోసం బడ్జెటులో దాదాపు రూ. 720కోట్లు కేటాయించడం జరిగింది. తెల్ల కార్డులకు సంబంధించిన ఆదాయ పరిమితిని రూ. 11 వేల నుంచి రూ. 20 వేల వరకు పెంచడమన్నది నిజంగా చాలా సంతోషించదగ్గ విషయం . చేనేతకు కూడా చేయూతను ఈ ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. మీతోబాటు మేమున్నాం, మీ వెన్నంటి మేమున్నాం అనే విశ్వాసాన్ని వారికి కల్పించింది. మన ముఖ్యమంత్రిగారు వారానికి రెండు రోజులు చేనేత వస్త్రాలను ధరించాలని పిలుపునివ్వడం జరిగింది. దీంతో వారికి ఉపాధి అవకాశాలు మెరగుపడడంతోబాటు ఉత్సాహాన్ని, ప్రోత్సాహాన్ని ఇచ్చినట్లయిందని తెలియజేస్తున్నాను.

పర్యాటక రంగానికి, క్రీడలకు, సంస్కృతికి, కళలకు ప్రభుత్వం బడ్జెటును ఇతోధికంగా పెంచి ఆయా శాఖలు తమ పని తీరును మెరుగుపరుచుకునే అవకాశం కల్పించింది. వృద్ధ కళాకారులకు నెలకు రూ. 500 ల చొప్పున పెన్షన్ ఇవ్వడానికి రూ. 1.25కోట్లు కేటాయించడం, రవీంద్ర భారతికి కొత్త శోభను తెచ్చేందుకు బడ్జెటులో నిధులు కేటాయించడం నిజంగా ఆనందించదగ్గ విషయం . రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అన్ని శాఖలకు భారీ కేటాయింపులు చేసిన ఆర్థిక మంత్రి రోశయ్యగారు అపర కౌటిల్యుడు . రాజనీతి గలవాడు, ఆర్థిక రంగంలో గాని ఆయనకు ఆయనే సాటి అని నేను తెలియజేస్తున్నాను. ప్రణాళికా వ్యయం క్రింద రూ. 22903.50 కోట్లు, ప్రణాళికేతర వ్యయం క్రింద రూ. 40624.24కోట్లు మొత్తం రూ. 63527.74కోట్లు వివిధ అభివృద్ధి పథకాలకు పంచి అన్ని రంగాలలో అన్ని ప్రాంతాల సమతుల్యాన్ని పాటించిన ఆర్థిక మంత్రిగార్కి నా అభినందనలు

తెలియజేస్తున్నాను. ప్రజల మనోభావాలకు, వైయస్ కలల సాకారానికి , ఇందిరమ్మ రాజ్య స్థాపనకు దర్పణం పట్టే ఈ బడ్జెటు పేదల బడ్జెట్, బడుగు బలహీన వర్గాల బడ్జెట్, రైతు రైతు కూలీల బడ్జెటుగా అభివర్ణిస్తున్నాను. బీడు వారిన పొలాల్లో హరితానికై వైయస్ తపస్సు, విపక్షాలకు ఎందుకో రైతంటే అంత అక్కసు, రైతు బాగుపడితే గల్లంతే మీ అడ్రసు, వెర్రి కేకలతో మార్చలేరు ప్రజల మనసు, మీ వెర్రి కేకలతో మార్చలేరు ప్రజల మనసు అని తెలియజేస్తూ, నాకు ఈ అవకాశాన్ని ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి) : అధ్యక్షా, గౌరవ ఆర్థిక శాఖామాత్యులు రోశయ్యగారు 2006-07 సంవత్సరానికి సంబంధించిన బడ్జెటును – చాలా అపారమైన అనుభవంతో ఆచుతూచి చాలా లోతుగా అధ్యయనం చేసి, రొటీన్‌గా గాకుండా కొంత ఎక్సర్‌సైజ్ చేసి ఈ ప్రభుత్వ ఆలోచనా విధానానికి అనుగుణంగా, ఈ ప్రభుత్వం ఏదైతే లక్ష్యంగా పెట్టుకుందో , ప్రధానంగా ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలు ఈ రెండింటినీ ప్రతిబింబించే పద్ధతిలో రూపకల్పన చేశారని నేను భావిస్తు న్నాను. అయితే దీంతో ఈ ఆంధ్ర దేశంలో వున్నటువంటి ప్రజల యొక్క సమస్యలన్నీ పరిష్కారం అవుతాయా? అన్ని రకాల ప్రజల సమస్యలకు ఇది పరిష్కారమా? అన్న దానికి సంబంధించి వేరే నేను మాట్లాడినపుడు ప్రస్తావిస్తాను గాని ప్రధానంగా ఈ ప్రభుత్వ లక్ష్యానికి, ఆలోచన విధానానికి అనుగుణంగా రూపకల్పన చేయబడ్డ బడ్జెటుగా నేనుఅభిప్రాయపడుతున్నాను. బడ్జెట్ అంటే సహజంగా ఒక సంవత్సరానికి సరిపడే ఆదాయ వ్యయాల రూపకల్పన. ఆర్థిక సంస్కరణలు మన దేశంలో ప్రవేశపెట్టబడిన తర్వాత ఈ బడ్జెటు అన్నది ఒక తంతుగా మారిపోయింది. దీనియొక్క పవిత్రత కూడా తగ్గిపోతూ వస్తోంది. ప్రధానంగా నేను ఒకటి, రెండు విమర్శలను మీముందు ఉంచదలుచుకున్నాను. 2004-05 వ సంవత్సరంలో బడ్జెటులో అనుకున్న అంచనాలు, వాస్తవ సేకరణలు చూస్తే, రెవెన్యూ రూ. 5వేల కోట్లు తగ్గింది, దాంతో ఖర్చు కూడా రూ. 5400 కోట్లు తగ్గింది. ఆదాయం తగ్గింది కాబట్టి రెవెన్యూ ఖర్చు కూడా తగ్గుతుంది. అలాగే 2005-06 వ సంవత్సరంలో కూడా ఇదే పరిస్థితి. 2005-06లో ఆదాయం రూ. 6వేల కోట్లు తగ్గితే, ఖర్చు రూ. 5200 కోట్లు తగ్గింది. ఈ రెండు అంచనాలను పరిశీలిస్తే, అంచనాలను తనకు తానే ఎక్కువగా చూపెడుతున్నట్లుగా అర్థం అవుతోంది. ఈ ధోరణి చూస్తే పైపైకి భారీ కేటాయింపులు ఎక్కువగా కనబడుతు న్నాయి. కేటాయింపులు నిలబడుతాయా అన్నది ప్రశ్నార్థకంగా వుంది. చెప్పిన దానికి, అమలుకు తేడా వుందని, విశ్వసించే పరి సితి లేదని నేను అభిప్రాయపడుతున్నాను. ద్రవ్య క్రమశిక్షణ – బడ్జెట్ యాజమాన్యం చట్టాన్ని ఈ ప్రభుత్వం ఆమోదించింది. ఈ ధోరణి చూస్తే ద్రవ్య యాజమాన్యం లేదు, క్రమశిక్షణ లేదన్నది రుజువు అవుతోంది. ఈ సంవత్సరం చూస్తే దాదాపు రూ. 7వేల కోట్లు ఖర్చు పెట్టలేదు. అందువల్ల మనం బాగా మేనేజ్‌మెంటు చేసుకున్నామనే పరిస్థితి వచ్చింది. రిజర్వ్ బ్యాంకు దగ్గరకు వెళ్లే పరిస్థితి ఏర్పడలేదు, మరొక్కరి దగ్గరకు వెళ్లే పరిస్థితి ఏర్పడ లేదు. ఇక్కడ రోశయ్యగారు చాలా చాకచక్యంగా ఈ వ్యవహారాల ను చక్కదిద్దారని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఏదేమైనా ఆదాయాన్ని రాబట్టడానికి మాత్రం చాలా గట్టి కృషి చేశారని చెప్ప డంలో అతిశయోక్తి లేదు. ఒక విషయంలో మాత్రం నేను నిక్కచ్చిగా చెప్పగలను. రోశయ్యగారు రెవెన్యూను రాబట్టడంలో, ప్రధానంగా ఈ మద్యం విషయంలో మాత్రం ముందు చూపు పెట్టారు. 2004-05 లో ఎక్సైజ్ ఆదాయం, ప్రధానంగా మద్యం ద్వారా రూ. 2092కోట్లు వచ్చింది. 2005-06 లో రూ. 2851 కోట్లు, 2006-07లో బడ్జెటు ప్రతిపాదనల్లో చూపించినవి రూ. 3725కోట్లు . అంటే ఈ విషయంలో ముందు చూపు పెట్టి, మద్యం ద్వారా ఎక్కువ ఆదాయం రాబట్టడానికి ప్రయత్నం చేస్తున్న ట్లుగా ఈ లెక్కల ద్వారా అర్థం అవుతోంది. గత తెలుగుదేశం ప్రభుత్వాన్ని తూర్పారబట్టే పరిస్థితి ఉంది. గత తెలుగుదేశం ప్రభుత్వ కాలంలో మద్య నిషేధాన్ని అమలు చేస్తామని చెప్పి పూర్తిగా తిలోదకాలు ఇచ్చారు. తర్వాత మద్యం ద్వారానే ఎక్కువ ఆదాయాన్ని రాబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెల్లమెల్లగా మద్యపాన నిషేధం అమలు చేస్తామని చెప్పి మద్యం త్రాగించి పిచ్చిగా డబ్బులు గుంజుతోందని దీని వల్ల అర్థం అవుతోంది. ప్రజలను ఆర్థికంగా దివాలా తీయించి దాంతో ఆర్థిక సౌధాలు నిర్మిస్తారా, అని ప్రశ్నిస్తున్నాను. నూతన దృక్పథంతో పాలన చేస్తామన్నారు, ఇదేనా నూతన దృక్పథమంటే? అని ప్రశ్నిస్తున్నాను. ఆనాటి రామకృష్ణుడుగారికి, ఈనాటి రోశయ్యగారికి వున్న తేడాలు కొంచెం పరిశీలించుకుంటే మంచిదని అభిప్రాయపడుతున్నాను. కేంద్రం నుంచి నిధులు కూడా తగ్గుతున్నాయి. మన రాష్ట్ర వనరులను మనం ఎంత పెంచుకున్నా , కేంద్రం నుంచి వచ్చే నిధులు

తగ్గితే చాలా ఇబ్బంది ఏర్పడుతుంది, కేంద్ర నిధులుంటేనే మన వనరులను పెంచుకోగలం . అందువల్ల కేంద్రం నుంచి నిధులను రాబట్టడానికి సీరియస్‌గా ప్రయత్నం చేయవలసిన అవసరం వుంది. దానికి ఒక నినాదం వుంది. కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం వుంటే బ్రహ్మాండంగా నిధులు వస్తాయనే నినాదం మనం పెట్టుకున్నాం . ఈనాడు అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో ఒకే పార్టీకి చెందిన ప్రభుత్వం వుంది . లాబీయింగ్ ద్వారా ఎక్కువ నిధులు రాబట్టుకోవచ్చనే ఆలోచన సత్ఫలితాలు ఇవ్వడం లేద న్నది రుజువు అవుతోంది. అందువల్ల లాబీయింగ్ ద్వారా గాకుండా, దానికి సంబంధించి జాతీయ స్థాయిలో పన్నుల వాటాను రాబ ట్టుకునే సిస్టం , ఫెడరల్ ఫైనాన్స్ పునర్వ్యవస్థీకరణ ద్వారా, ఫెడరల్ విధానమన్నది వుంటే తప్ప అది మనకు సాధ్యం కాదని నేను అభిప్రాయపడుతున్నాను. కేంద్ర-రాష్ట్రాల మధ్య సంబంధాల గురించి వామపక్ష పార్టీలు అనేక సందర్భాలలో సర్కారియా కమి షన్ నుంచి ప్రత్యేకమైన పద్ధతుల్లో వాదనలు చేస్తూ వస్తున్నాయి. మనం రాష్ట్రం నుంచి పోయే పన్నుల్లో కనీసం 30 శాతం నిధులు రాబట్టుకుంటే తప్ప కేంద్రం నుంచి ఎక్కువ నిధులు రాబట్టుకోలేమనే విషయాన్ని చెబుతూ వస్తున్నాయి.
మ. 2.40

ఇప్పుడు కూడా అదే అభిప్రాయంతో ఉన్నాము. జాతీయాదాయంలో పన్నుల వాటా తగ్గుతుంది. ధనవంతులకు, కార్పోరేట్ రంగాలకు రాయితీలు ఇవ్వడం జరుగుతుంది. కాబట్టి పేదలకు తగ్గుతుంది. పన్ను నుండి జిడిపి 1 శాతం తగ్గితే భారతదేశంలో 30 వేల కోట్లు తగ్గుతుంది. ఆ విధంగా రాష్ట్రంలో కూడా తగ్గుతుంది. ముఖ్యమంత్రిగారు లాబీయింగ్ చేసే పద్ధతి ద్వారా రాష్ట్రానికి డబ్బులు వస్తాయనే దానికంటే ఫెడరల్ విధానాన్ని అనుసరించి ఎక్కువగా భారతదేశం నుండి నిధులు రాబట్టడానికి పార్టీలకు అతీతంగా ప్రత్యేకమైన పద్ధతులలో నిధులు రాబట్టాలని నేను అభిప్రాయపడుతున్నాను. ఇంత చేసినా సామాన్యులపైన పన్ను భారం ఉండదని రోశయ్యగారు చెబుతున్నారు. ఉండదా అని అడుగుతున్నాను. ఉండదంటూనే మరో రకమైన యూజర్ ఛార్జీలు వేస్తారనే ఆలోచన రాష్ట్ర ప్రజానీకంలో ఉంది. సామాన్యులపైన పన్నుల భారం మోపకుండా ఆదాయం పెంచుకుంటారా? లేక యూజర్ ఛార్జీల అంటూ ప్రజలపై భారం వేస్తారా? వార్షిక బడ్జెట్‌ను లోతుగా చూస్తే రు.63వేల కోట్లు , అందులో క్యాపిటల్ ఖర్చు రు.22,903 కోట్లు నీటికి శాశ్వత కట్టడాలు, నూతన అభివృద్ధి, ప్రాజెక్ట్సు , మిగతాది రు.40,624 కోట్లు ప్రభుత్వ నిర్వహణ, జీతభత్యాలు, మన మంత్రుల ఎమ్.ఎల్.ఎల ఖర్చులు, జీతాలు మొదలైనవి అభివృద్ధికి సంబంధించినవి కావు. నిర్వహణ ఖర్చు క్రింద పోతున్నాయి. దాదాపు 23 వేల కోట్లులో రు.10 వేల కోట్లు పైబడి ప్రాజెక్ట్సు క్రింద తీసుకుంటున్నాము. ఇది మా సిపిఐ పార్టీ తరపున మంచి కార్యక్రమంగా ప్రాజెక్టు నిర్మాణం కూడా మంచి అభివృద్ధి చర్యగా భావిస్తున్నాము. మిగతా రు.13 వేల కోట్లు వైద్యం, గ్రామీణ రహదారులు, సంక్షేమం, విద్య ఇంకా మిగిలిన అవసరాలకు ఏ మాత్రం సరిపోవని నేను అభిప్రాయపడుతున్నాము. మా పార్టీ ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదు. కాని సోషల్ సర్వీసులలో రు.13 వేల కోట్లు కాకుండా రు.20వేల కోట్లు కేటాయిస్తే బాగుండేదని అభిప్రాయపడుతున్నాను. ప్రాజెక్టుల విషయంలో 2005-6లో ప్లాన్‌లో రు.8589 కోట్లు అంటే 11.84 శాతం కేటాయింపు కేశారు. దానికి సవరింపులు రు.8858కోట్లు అంటే 12.13 శాతం పెంచారు. 2006-7లో ప్లాన్‌లో రు.12,894 కోట్లు అంటే 15.53 శాతం ఈ సంవత్సరం పెద్ద మొత్తంలో డబ్బు కేటాయించారు. ఇరిగేషన్ ప్రణాళికలో 51 శాతం అంటే రు.10 వేల కోట్లు కేటాయింపు చేశారు. ఇది మంచిదే. స్పష్టమైన జల విధానం లేకుండా నీటి పారుదల నిధులు కేటాయిస్తే అసమానతలు పెరుగుతాయి. ఇప్పటికే నీటి వనరులపై ఉన్న అసమానతలు ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతున్నాయి. నిధులతోబాటు జలవిధానం ఉంటే మంచిది. నేను కొన్ని సూచనలు ప్రభుత్వానికి చేయదలచుకున్నాను. రాష్ట్రంలో ఉన్న అన్ని పంట పొలాలకు సాగునీరు అందించాలి. జల విధానం ఎలా ఉండాలంటే రాష్ట్రం మొత్తం ఎన్ని భూములున్నాయో ఆ పొలాలకు ఒక పంటకైనా నీరు అందించే లక్ష్యంగా ఉండాలి. వెనుకబడిన ప్రాంతాల ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. తక్కువ నిధులతో త్వరగా పూర్తయ్యే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలి. భవిష్యత్తులో నీటి వనరులను ఎలా వినియోగించుకోవాలనే దీర్ఘకాలిక దృక్పథం ఉండాలి. న్యాయమైన జల విధానం ఆధారంగా ఇరిగేషన్ బడ్జెట్ ఉండాలి. ఈ రహదారుల ఇతర అభివృద్ధితోనే మొత్తం అభివృద్ధి అవుతుందని ఏకీభవించడం లేదు. దీనితో బాటు అభివద్ధి అంటే ఏమిటి? అని ప్రశ్నించుకోవాలి. అభివృద్ధి అంటే మానవాభివృద్ధి అనే విషయాన్ని పరిగణన లోనికి తీసుకోవాలి. కేవలం

ఇరిగేషన్, రోడ్సు, బిల్డింగ్సు అభివృద్ధి కాదు. మానవ అభివృద్ధి కావాలి. ఇవన్నీ పరిగణనలోకిని తీసుకుంటే ప్రముఖ్య ఆర్థిక వేత్త నోబుల్ గ్రీహీత ఆమర్త్యసేన్‌గారు, మగ్బుల్ హుల్ హక్ అనే పాకిస్థాన్ శాస్త్రవేత్తలుచాలా స్పష్టంగా చెప్పారు. అభివృద్ధి అంటే హ్యూమన్ డెవలప్‌మెంట్, మానవాభివృద్ధి అని వర్ణించారు. ప్రపంచం మొత్తం గుర్తిస్తూన్నా ఈ సత్యాన్ని బడ్జెట్‌లో ప్రతిపాదించకపోవడం శోచనీయం . డెవలప్‌మెంట్ అంటే రెండు రకాలు . రోడ్లు, రవాణా, విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, బ్యాంకులు మొదలైనవి స్థూలమైనవి. వీటికి సంబంధించి పబ్లిక్ సెక్టార్ మొదలైన రంగాలలో డబ్బులు పెట్టకుండా వీలైనంత వరకు మన ప్రయివేటు సెక్టారులోకి పోవడం సమంజసంగా ఉండదని మా పార్టీ అభిప్రాయం . ఇందులో ఆరోగ్యం, విద్య, పౌష్టికాహారం, పరిశుభ్రమైన త్రాగు నీరు సూక్ష్మమైనవి. వీటికి సంబంధించి ప్రధానంగా కేంద్రీకరించాలి. ఇప్పటికి మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 58 సంవత్సరాలు గడచినప్పటికీ మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ కాలం, తెలుగు దేశం పార్టీ తక్కువ కాలం పరిపాలన చేసింది. అయినా 60 శాతం మాత్రమే అక్షకరాస్యత ఉంది. పత్రికలు చదివేవారు 30 శాతం మంది మాత్రమే ఉన్నారు. మిగతా వారు కేవలం అక్షరాస్యత గలవారుగా ఉన్నారు. ప్రాథమిక విద్య అనేది అందరికీ విద్య అందరి బాధ్యత అని నినదీస్తున్నప్పటికీ, ఇంకా బడీడు పిల్లలు బడికి రాకుండా ఉంటున్నారంటే మనమంతా అనేక ప్రణాళికలు పెట్టి ఆలోచించాలి. ఎంత చేసినా విద్య అందరికీ రావడం లేదు. దీని వెనుకాల పేదరికం అనే ఒక పెద్దకథ ఉన్నది. దానిని పరిశీలనలోకి తీసుకోవాలి. మానవాళికి సంబంధించి చూస్తే ఉన్నత విద్యలో డిగ్రీ కళాశాలలు, జూనియర్ కళాశాలలు ఎలా ఉన్నాయంటే వాటి యొక్క పరిస్థితి సరిగా లేదు. వాటి గురించి లోతుగా పరిశీలన చేయాలి. ఈ రోజు ఆరోగ్యానికి సంబంధించి మనిషి ఆరోగ్యం ఉంటేనే ఏదైనా చేయగలడని మనం దృష్టిలో పెట్టుకోవాలి. ఆరోగ్యం మహాభాగ్యం . పేదవాడు అనారోగ్యంగా ఉంటే ప్రభుత్వ వైద్యశాలలో వైద్యం అందుబాటులో లేకుండా పోయింది. గత తెలుగుదేశం ప్రభుత్వం కాలంలో బ్రహ్మాండమైన గాంధీ హాస్పిటల్ లాంటి వైద్యశాలలు కట్టించారు. కాని అందులో తగిన మౌలిక సదుపాయాలు లేవు. వైద్యులు, వైద్య సిబ్బంది సరిగా లేనందున అలాంటి కట్టడాలు సుందర భవనాలుగా మిగిలిపోయాయి. అవి సదుపాయాలు లేక నిర్వీర్యం అయిపోయాయి.

ఉపాధి, పేదరిక నిర్మూలన –పెర్క్యులేషన్ థీరిలో పేదరికం పోవాలంటే ఉపాధి అవకాశాన్ని కల్పించాలి. మన రాష్ట్రంలో 70 శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని బడ్జెట్ ప్రసంగంలో రోశయ్యగారు పేర్కొన్నారు. మనం పేదరికాన్ని నిర్మూలించాలి. మన ఆలోచన విధానంలో మార్పు రావాలి. దీనికి సంబంధించి వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలి. మన పాలకులు ఇప్పటికి ప్రపంచ బ్యాంకు ఆదేశ సూత్రాలను అనుసరించి డాలరు విలువ ఆధారంగా బిపిఎల్ /దారిద్ర్యరేఖ/ను నిర్ధారించడం శోచనీయం . డాలరు విలువ రు.45లు ఆదాయం వచ్చిన వాడు బిపిఎల్ క్రిందకు వస్తాడు . ఇది చాలా లోపభూయిష్టమైనది. బిపిఎల్‌ను మనం ఆ విధంగా అంచనా వేయడం శోచనీయం . బిపిఎల్‌ను మనం మనకు అంచనా వేస్తుకోవాలి, ఎవరో చెబితే కాదు.

మ. 2.50

జనాభాలో 15 శాతం మాత్రమే దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారని చెప్పడం అన్యాయమని చెప్పదలచుకున్నాను. అసలు బి.పి.ఎల్ నిర్వచనం ఏమిటని ప్రశ్నిస్తున్నాను? నా ఆవేదన మేరకు, మేధావుల ఆలోచన మేరకు, బడుగు, బలహీన వర్గాల స్థితిగతులు క్రింది విధంగా ఉండాలి:

కనీసం ఒక ఇల్లు, కడుపునిండా భోజనం, అప్పులు లేకుండా ఉండడం, పేదావాడు తమ పిల్లలను చదివించేలాగ ఉండడం, కనీస విద్య ఉండాలి. ఇలాంటి వారు మన దేశం మన రాష్ట్రంలో ఎంత మంది ఉన్నారని ప్రశ్నిస్తున్నాను. ఈ ప్రభుత్వం సబ్సిడీ బియ్యం ఇవ్వడంలో కొంత వెసులుబాటు చూపిందని నేను అడుగుతున్నాను. దాదాపు 8 కోట్ల జనాభాలో కనీసం మూడున్న కోట్ల మంది దారిద్ర్యరేఖకు దిగువున ఉన్నారనేది వాస్తవం. ఈ 15 శాతం కరెక్ట్ కాదని చెప్పదలచుకున్నాను. వాస్తవంగా ఆలోచిస్తే మనం లెక్కలు ఎన్ని చెప్పుకున్నా కూడా గ్రామీణ ప్రాంతాలలో చూసినట్లయితే ఒక పేదవాడికి జ్వరం

వచ్చినట్లయితే ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేసుకునేటువంటి పరిస్థితిలో లేరని మనవి చేస్తున్నాను. వాడు అప్పులలో కూరుకుపోయాడు. మనం ఈ బడ్జెట్ ప్రసంగం చూసినట్లయితే స్థూల జాతీయోత్పత్తి ఒక లక్షా పదిహేడు వేల రెండు వందల ముప్పై నాలుగు కోట్ల రూపాయలు. పేద, మధ్యతరగతి వాళ్ల ఆస్తులు పెరుగుదలకు ఇది ఏ విధంగా అడ్డం పడుతుందని అడుగుతున్నాను. బిలో పావర్టీకి సంబంధించి చాలా మంది పేదలు ఇళ్లు లేకుండా ఉన్నారు. ఇందిరమ్మ పథకం ప్రవేశపెట్టారు. చాలా సంతోషం. గుడిసెలలో ఉన్నటువంటి వాళ్ల కొరకు ఈ పథకం ప్రవేశపెట్టారు. సరైనటువంటి మరుగుదొడ్లు లేని వాళ్లు అనేక రకాలుగా గత 58 సంవత్సరాల నుండి ఉన్నారు. ఇళ్లు లేకుండా ఉన్నటువంటి వాళ్లకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇళ్లు నిర్మిస్తామని చెప్పారు చాలా మంచిది. అది జరగాలి. మనం పథకాలు చాలా పెట్టుకుంటున్నాము. పథకాలు అమలైనప్పుడే, ప్రజలు అనుభవించినప్పుడు దానివల్ల ప్రయోజనం ఉంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. ఇది ఒక మంచి కార్యక్రమమని నేను అభిప్రాయపడుతున్నాను. సెలక్షన్‌లో రాంగ్ ఉంది అని నేను అనడం లేదు. ఉండేవి ఉండాయి. ఎవరైతే గుడిసెలలో ఉంటున్నారో వాళ్లకు ఇళ్లు ఇవ్వడం మంచి కార్యక్రమం. పన్నులకు సంబంధించి నాకు ఒక అభిప్రాయం ఉంది. ఈ విషయమై మొదటి బడ్జెట్ ప్రసంగంలో చెప్పా ను, రెండవ బడ్జెట్ ప్రసంగంలో చెప్పాను, ఇప్పుడూ చెబుతున్నాను. రియల్ ఎస్టేట్స్ సంస్థల నుండి, కార్పొరేట్ సంస్థల నుండి పన్నులు వసూలు చెయ్యకుండా పేద వర్గాల సంక్షేమంలో మాత్రం కోత విధిస్తున్నారు. పేద వర్గాల సంక్షేమానికి ఏ విధమైన పథకాలు అందించారని అడుగుతున్నాను. ఇందిరమ్మ రాజ్యమని చెబుతున్నారు. ఉన్న వాళ్ల దగ్గర నుండి పన్నులు వసూలు చెయ్యకుండా పేద వాళ్లకు ఏ విధంగా సాయం చేస్తారని అడుగుతున్నాను. ఇదేమి అల్లాఉద్దీన్ అద్భుత దీపం కాదు కదా! ఉన్నవాడు కోట్లకు పడగలెత్తుతున్నాడు, దరిద్రుడు మరింత దరిద్రుడవుతున్నాడు. టాక్సులు వేసినా వసూలు చెయ్యడం లేదు. ప్రెజర్స్ వస్తున్నాయి, మేము ఏమి చెయ్యలేమని చాలా చోట్ల అధికారులు చెబుతున్నారు. ఇలాంటి దశలో ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించాలని కోరుతున్నాను. వ్యవసాయానికి సంబంధించి, నూటికి డెబ్బై శాతం మంది వ్యవసాయం మీదే ఆధారపడి బ్రతుకుతున్నారు. వర్షాలు బాగా పడ్డాయి, ప్రకృతి కరుణించింది, పంటలు బాగా పండాయి. తలసరి ఆదాయం కూడా బాగా పెరిగింది. చాలా సంతోషం. ఈ సంవత్సరంలో బడ్జెట్ కేటాయింపులు చూస్తే రెండవ ప్రణాళికలో 6.9 శాతం, మూడవ ప్రణాళికలో 6.3 శాతం, నాల్గవ ప్రణాళికలో 6.1 శాతం, 5వ ప్రణాళిక నుండి తక్కువ వచ్చింది. 2006-07 సంవత్సరంలో 1788 కోట్ల రూపాయలకు ఫిగర్ పెరిగింది, పోయినసారి 2005-06 బడ్జెట్ ప్రతిపాదనలో 1579 కోట్ల కేటాయించినా, 1560 కోట్ల రూపాయలు ఖర్చు చేసారు. అప్పుడు 3.1 శాతం ఇప్పుడు 2.75 శాతం. ఫిగర్ పెరిగింది కాని పర్సెంటేజ్ తగ్గింది. వ్యవసాయానికి పెద్ద పీట వేసినా ప్రాధాన్యత రీత్యా చూస్తే తక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు నేను అభిప్రాయపడుతున్నాను. ఇదే కాంగ్రెస్ పార్టీ గతంలో ఆరు శాతం ఇచ్చింది. అప్పుడు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా లేదు. గత పర్సెంటేజ్‌తో నెమరు వేసుకోవాలని రోశయ్య గారిని కోరుతున్నాను. అలాగే జయతి ఘోష్ సిఫార్సులను తప్పనిసరిగా పరిశీలించి, వెంటనే అమలు చెయ్యాలని కోరుతున్నాను. అవసరమైతే ఆల్ పార్టీస్‌ని పిలవాలని కోరుతున్నాను. ఈ సంవత్సరం బ్రహ్మాండంగా క్రాప్ లోన్స్ ఇచ్చామని చెబుతున్నారు. పదమూడు వేల కోట్ల రూపాయల క్రాప్‌లోన్స్ ఇచ్చామని చెబుతున్నారు. మంచిదే. ఇవి సరిపోయాయా అని అడుగుతున్నాను. ఇవి సరిపోలేదని నేను భావిస్తున్నాను. నా దగ్గరకు చాలా మంది రైతులు వచ్చి, మేనేజర్స్ మాకు ఇవ్వడం లేదని చెబుతున్నారు. అలాగే సహకార బ్యాంకుల నుండి ఈ సంవత్సరం ఏమి ఇప్పించలేదని మనవి చేస్తున్నాను. ఇప్పుడు సహకార బ్యాంకుల పరిస్థితి చూస్తే పూర్తి సంక్షోభంలో ఉంది. రైతాంగం ఆవేదనలో ఉన్నారు. దీనికి సంబంధించి రోశయ్య గారు, ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. అదే విధంగా వాణిజ్య బ్యాంకులలో వన్ టైం సెటిల్‌మెంట్ ఇస్తున్నారు, ఇది వరకూ, ముఖ్యమంత్రి గారితో, మంత్రి గారితో నేను మాట్లాడాను. దివాళా తీసిన రైతులు, అప్పులలో కూరుకుపోయిన రైతులు, అనాధలుగా మిగిలిపోయిన రైతులు, చిన్న, సన్నకారు రైతులు, దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న రైతుల గురించి ఈ ప్రభుత్వం ఆలోచిస్తే మంచిది. ఒటిఎస్ గురించి ఆలోచిస్తే మంచిదని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ 3.00

అందువల్ల దీనిని గురించి కూడా ఆలోచన చేస్తే మంచిదని తమరి ద్వారా నేను అడుగుతున్నాను. ఈ ప్రణాళికలకు సంబంధించి నేను ఇందాక చెప్పినట్లు వ్యవసాయం, పశుపోషణ, ఉద్యానవనాలు, కోళ్ల పరిశ్రమ వీటి అన్నిటికి కలిపి ఒకటే కేటాయింపులు చేస్తున్నారు. ఈ ఒకటే కేటాయింపులు వ్యవసాయ శాఖ క్రింద ఉన్నందువల్ల ఆ కేటాయింపులు భారీగా కనిపిస్తాయి. కాని వాటిని వేటికవి విడదీసి చూస్తే చాలా తక్కువ. మా నర్సింహయ్య గారు సామెతలు చెబుతారు. ఈకలు తీసి వేస్తే కోడి మిగులుతుంది అని. ఆ రకమైన కేటాయింపుల గురించి కూడా ఆలోచన చేస్తే మంచిది అని ప్రత్యేకంగా అభిప్రాయపడుతున్నాను. విద్యకు సంబంధించి ఈ ప్రాథమిక విద్య వరకు కొంత పట్టించుకున్నట్లుగా పరిస్థితి కొనసాగుతున్నది. నేను తీసివేసినట్లుగా, అనవసరమైన విషయాలను కానీ మాట్లాడవలసిన అవసరం లేదు. ముఖ్యంగా ఒక విషయం మీ దృష్టికి తెస్తున్నాను. 2003 తరువాత డి.ఎస్.సి లేదు. ఈ సంవత్సరం పెడతామని ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రి గారి నుంచి కొన్ని వదంతులు వస్తున్నాయి. చాలా ఖాళీలు ఉన్నాయి. డి.ఎస్.సి పెట్టి ప్రాథమిక విద్యను కాపాడాలని కోరుతున్నాను. అందులో 20 సంవత్సరాల నుంచీ స్వీపర్స్‌గా రు.300 నుంచి 600 లవరకు పని చేస్తున్న వారు ఉన్నారు. వారికి బ్రతుకు తెరువు లేదు. నిజంగా వారు బజారు పాలయ్యే పరిస్థితి ఉంది. దానిని గురించి కూడా కొంచెం ఆలోచిస్తే మంచిదని ప్రత్యేకంగా అభిప్రాయపడుతున్నాను. అలాగే జూనియర్ కళాశాలలకు వచ్చేసరికి 711 మాత్రమే ప్రభుత్వ కళాశాలలు ఉన్నాయి. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు 178 ఉన్నాయి. కనీసం ఒక్కో కాన్‌స్టిట్యుయన్సీకి ఒక్కోడిగ్రీ కళాశాల లేని పరిస్థితులలో ప్రభుత్వం ఆలోచన చేయకపోతే కష్టం. కళాశాలలు ప్రైవేట్ పరం అయినందున దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ఎస్‌సి, ఎస్‌టి, బిసి, పేద వారి పిల్లలు అయోమయానికి గురవుతున్నారు. చదువు మానివేసే పరిస్థితి. పదవ తరగతి తరువాత చదువుకునే వీలు లేక డ్రాపౌట్స్ ఉంటున్నాయి. మొత్తం 178 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు అంటే చాలా బాధాకరంగా ఉంది. దానిని కూడా గుర్తించమని బడ్జెట్ కేటాయింపులు చేయాలని కోరుతున్నాను. 2005-2006 కు సంబంధించి విద్యకు మొత్తం మీద 10.4 శాతం ఉంటే ఇప్పుడు 9.33 శాతానికి తగ్గించారు. వైద్యానికి సంబంధించి ఈ సంవత్సరం పోయిన సంవత్సరం కంటే కేటాయింపులు ఎక్కువ చేశారు. రు.2113 కోట్లు అంటే 3.3 శాతం ఎక్కువ చేశారు. కొంత ఫర్వాలేదు. ఏది ఏమైనా ఈ కేటాయింపులు అమలు చేసే పరిస్థితి జరగాలని నేను అభిప్రాయపడుతున్నాను. వైద్య రంగం చాలా కీలకమైనది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి సంబంధించి ప్రభుత్వ వైద్య శాలలు ఉన్నాయి. కార్పొరేట్ వైద్యశాలలు వచ్చిన తరువాత దీని పైన ఎక్కువగా ఏస్.సి., బిసిలు పేద వర్గాల వారు ప్రభుత్వ వైద్యశాలల పైన ఆధారపడి ఉంటున్నారు. అయినప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో ఎటువంటి పరిస్థితి ఉంది అంటే ఎఎన్ఎమ్‌లు కాని, పి.హెచ్‌సికి ఒక డాక్టర్ కానీ వెళ్లి అక్కడ ఉండవలసిన పరిస్థితి ఉండాలని చెప్పాము. రోశయ్య గారు పెద్దలు వారు ఆరోగ్య శాఖ మంత్రిగా ఫ్లోర్ లీడర్స్‌ను, ఎమ్ఎల్ఏలలో డాక్టర్లగా ఉన్నవారిని పిలిచి మీటింగ్ పెట్టారు. అప్పుడు మేము కూడా చెప్పాము. అది అమలు చేసే పరిస్థితి వస్తే తప్ప లాభం లేదు. అంతవరకు ఎన్ని డబ్బులు ఖర్చు పెట్టుకున్నా ఫలితం ఉండదు. రు.2113 కోట్లు పెట్టారు. రావలసిన ప్రయోజనం రాదు. ప్రభుత్వ వైద్యం పేద ప్రజానీకానికి అందవలసిన దశ రావాలి. వాటి పైన డ్రైవ్ జరగవలసిన అవసరం ఉంది. అందుకొరకు జిల్లా స్థాయిలో ఒక మంచి మార్పు తీసుకురావలసిన అవసరం ఉంది. జిల్లా స్థాయిలో సిబ్బందికి మానసిక మార్పు రావాలి. నా నియోజక వర్గంలో పెద్ద మీటింగ్ పెట్టి వారిలో మానసిక మార్పు తీసుకు రావడానికి ప్రయత్నం చేశాను. అటువంటి పని ప్రభుత్వం వైపు నుంచి రావాలని మానసిక మార్పు తీసుకు రావడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

అలాగే గ్రామీణ అభివృద్ధికి సంబంధించి పరిస్థితి ఎలా ఉందంటే 2005-2006 లో 4.55 శాతం ఖర్చు అయితే 2006-2007 సంవత్సరానికి 3.99 శాతం అయింది. చాలా అన్యాయంగా ఉంది. గ్రామీణాభివృద్ధి అంటే మొత్తం డిఆర్‌డిఏ, హార్టికల్చర్ అన్నిటికీ సంబంధించి 3.99 శాతం అంటే చాలా అన్యాయంగా ఉంది. దీని కేటాయింపులు పెంచాలని నేను అభిప్రాయ పడుతున్నాను.

ఎలక్ట్రిసిటీకి సంబంధించి 2004-2005 సంవత్సరంలో రు.2187 కోట్లు కేటాయించారు. సవరించిన అంచనాలు రు.1712 కోట్లు ఖర్చు చేశారు. 4.5 శాతం కట్ చేశారు. మళ్లీ దానిలో అసలు ఖర్చు చేసింది 4.3 శాతమే. ఈ సంవత్సరం 2006-2007 లో రు.1536 కోట్లు కేటాయించారు. అంటే 3.95 శాతం. చాలా తక్కువ కేటాయింపులు చేశారు. ఫిగర్ పడిపోయింది. పర్సెంటేజ్ పడిపోయింది. ప్రభుత్వం ఉచిత విద్యుత్తును ఇస్తున్నది. సంస్కరణల ద్వారా తప్పనిసరిగా ఇది వెసులుబాటు అవుతున్నది. అయితే ఈ రకమైన పద్ధతులలో ప్రభుత్వానికి ఎక్కువ బడ్జెట్ కేటాయింపులు చేయకున్నా ఆ సంస్థ కొంత నిర్వహణ చేసుకుని ఆ సంస్థే నిర్వహించుకోవాలి. నమ్మకం ఉన్నదో లేదో తెలియదు కానీ ఇక్కడ కూడా సమస్యలు చాలా ఉన్నాయి. విద్యుత్తు రంగంలో చూస్తే కింది స్థాయిలో సిబ్బంది లేరు. అనేక సార్లు చెప్పాను. గ్రామనికి ఒక అసిస్టెంట్ లైన్‌మెన్ లేరు. పది ట్రాన్స్‌ఫార్మర్స్ ఉంటే ఒక హెల్పర్ కూడా లేరు. విలేజెస్‌లో హెల్పర్ కానీ ఎవరూ లేనందు వల్ల వాటిని నిర్వహించడంలో చాలా ఇబ్బందులు పడుతున్నారు. మేము గ్రామాలకు వెళితే జవాబు చెప్పే పరిస్థితి లేదు. అందువల్ల క్రిందిస్థాయి సిబ్బందిని నియమించకపోతే అనేకమైన ఇబ్బందులు ఎదుర్కునే పరిస్థితి ఉంది. దానికి సంబంధించి నేను ప్రత్యేకంగా కోరేది విద్యుత్ శాఖలో కూడా సంస్కరణలు, మార్పులు తీసుకురావాలి. ప్రభుత్వం కొత్తగా కెపాసిటర్స్, ఫుట్‌వాల్వ్స్ పెట్టుకుంటేనే విద్యుతు ఇస్తాము లేకపోతే ఇవ్వము, లేకపోతే వరిపంట వేసుకోమని చెబుతోంది. దీని వల్ల రైతులు మానసిక క్షోభకు గురయ్యే ప్రమాదం ఉంది. మా పార్టీ వైపు నుంచి ప్రభుత్వ విధానం స్పష్టంగా ఉండాలని కోరుతున్నాము. ఎందుకంటే మీరు మొదలు ఉచిత విద్యుత్తు ఇస్తామని అన్నారు. మళ్లీ నియమనిబంధనలు పెట్టి రైతాంగాన్ని గందరగోళం చేయకండి. మంచి పద్ధతులలో వ్యవహరించండి. రైతులకు మేలు చేసే ప్రభుత్వంగా ఇప్పటిదాకా పేరు తెచ్చుకున్నట్లుగానే ఇక మీదట కూడా మంచి పేరు తెచ్చుకోమని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎక్స్‌పోర్ట్ లైన్‌కు సంబంధించి పళ్లు, పూలు వేయాలని అన్నారు. కానీ వాటిని ఎవరు పండిస్తారు? ఎటువంటి వారు పండిస్తారు? సన్నకారు, చిన్నకారు రైతాంగాం ఉన్నారు. వారికి ప్రయోజనకరంగా ఉండేట్లుగా లేదు. ఇది ఎక్కువగా పెద్ద రైతులకు ప్రయోజనంగా ఉంటుంది. సన్నకారు, చిన్నకారు రైతులకు దీనిలో తర్ఫీదు ఇచ్చి వారిలో కొంచెం మానసిక మార్పు తీసుకు వచ్చి చేస్తే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను.

ప్రధానంగా ఒకటి రెండు విషయాలు పాయింట్ అవుట్ చేయవలసిన అవసరం ఉంది అనుకుంటున్నాను. ఎందుకంటే రాష్ట్రం యొక్క ఆర్థిక భారానికి సంబంధించి చెప్పదలచుకున్నాను. తెలుగు దేశం ప్రభుత్వం గత 2003-2004 లో ఈ రాష్ట్రానికి 58 వేల కోట్ల రూపాయలు ఇచ్చింది. ఇప్పుడు అది రు.82,720 కోట్లకు పెరిగింది. అయితే ఇప్పుడు ఈ ప్రభుత్వం మొత్తం మీదఉత్పత్తి రంగంలో ఏమి ఖర్చుపెడుతున్నది అని నాకు ఉన్న అభిప్రాయం.

మ. 3.10

గతంలో అనుత్పాదక రంగాలకు ఖర్చు పెట్టినందువల్ల రాష్ట్రానికి అప్పుల భారం పెరిగిందని మేము మా అసంతృప్తిని, వ్యతిరేకతను ఆనాడు తెలియజేశాము. ఇప్పుడు ఉత్పాదక రంగాలకే పెట్టారు కాని ప్రపంచబ్యాంకు షరతులకు, నియమనిబంధనలకు లొంగకూడదని కోరుతున్నాము. మిత్తి, అంటే యింటరెస్టు కట్టవలసి వుంటుంది. ఈ ప్రభుత్వం స్మాల్ సేవింగ్స్ నుండి అప్పులను ఎక్కువగా సేకరిస్తున్నారు. ఇది మంచి పరిణామం . దీనివల్ల వడ్డీ అంతా చిన్న, చిన్న ఖాతాదారులకు పోతుంది. అప్పులకు సంబంధించి, రుణభారం వుండడం అనేది ప్రమాదకరం . రుణ విముక్తి ప్రణాళికలను పాటిస్తారా? అప్పుల ఊబి నుండి బయటపడడానికి ఏమి చేస్తారు? దీనిని గురించి ఆలోచించవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇండస్ట్రీస్‌కు సంబంధించి పెద్ద పరిశ్రములు, మధ్యతరహా, చిన్న తరహా, చిట్టి పరిశ్రములు, వీటన్నింటిపై స్పష్టమైన విధానం ప్రభుత్వానికి వుండాలి. భారీ పరిశ్రమల ద్వారా మాత్రమే అభివృద్ధి సాధ్యం అనేది తప్పు. చైనాలో చిన్న, చిన్న కుటీర పరిశ్రమల ద్వారా దేశం సమగ్రాభివృద్ధిని చెందుతోంది. చాలామంది చైనాకు వెళ్లి వచ్చిన వారు అక్కడి గ్రామాల అభివృద్ధి పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ కూడా చిన్న పరిశ్రమలు, చిట్టి పరిశ్రమలు, వీటిని ఎక్కువగా ప్రోత్సహించడం కోసం యిన్‌ఫ్రాస్ట్రక్చర్

డెవలప్ చేయడానికి ఆలోచన చేయాలని ప్రధానంగా ఈ ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. అందుకోసం ఒక స్పష్టమైన పాలసీ వుంటే మంచిదని అభిప్రాయపడుతున్నాను.

చేనేత కార్మికులకు సంబంధించి ప్రభుత్వం నుండి ఈ మధ్య ఒక ప్రకటన వచ్చింది. చేనేత కార్మికులలో ఆత్మహత్యలు చేసుకున్న వారికి, రైతుల ఆత్మహత్యలకు సంబంధించి నష్టపరిహారం యిస్తున్న విధంగానే రు. 1 లక్షా 50 వేల వరకు ఒక ప్యాకేజ్ యిస్తామని ప్రకటించారు. ఈమధ్య కాలంలో పోచారం, సిరిసిల్ల , కరీంనగర్ ప్యాకేజ్ కాకుండా , వారి వృత్తులను పరిరక్షించడం కోసం ఆప్కోకు ఆర్థిక సహాయం అందించడం అవసరం . చేనేత సహకార సంఘాలకు ఆర్థిక సహాయం అందించి నిలబెట్టే ప్రయత్నం జరుగుతే గ్రామీణ ప్రాంతాల చేనేత కార్మికులకు వెసులుబాటు కలుగుతుంది. వారు గణనీయంగా వున్నందున వారిని కాపాడాలని, వారికి సపరేట్‌గా బడ్జెట్ యివ్వాలని నేను అభిప్రాయపడుతున్నాను.

గీత కార్మికులకు సంబంధించి ఎక్సయిజ్ చట్టం వచ్చిన తరువాత వారు ఆవేదన చెందుతున్నారు. హైదరాబాదుకు సంబంధించి కల్లును నిషేధించిన తరువాత వారంతా నిరాశానిస్పృహలతో వున్నారు. దానికి సంబంధించి వారికి ఎక్స్‌గ్రేషియా అందడం లేదు. మేము ఎక్కడికి వెళ్లినా మమ్ములను అడుగుతున్నారు. చెట్టుమీద నుండి పడి ఒకటి, రెండు సంవత్సరాలు గడిచినా ఎక్స్‌గ్రేషియా అందడం లేదని అంటున్నారు. తగిన బడ్జెట్ కేటాయింపులు లేవని ఈ సందర్భంగా చెప్పదలచుకున్నాను. వారికి వృద్ధాప్యపు పెన్షన్స్ లేవు. వారికి ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయింపులు వుంటే మంచిదని నా వుద్దేశం .

గొర్రెల పెంపకందార్లకు సంబంధించి , మత్స్య కార్మికులకు సంబంధించి, చేతి వృత్తుల వారికి సంబంధించి, బిసి వెల్‌ఫేర్‌కు సంబంధించి బడ్జెట్ కేటాయింపులు తక్కువగా వున్నాయి. జనాభాకు సరిపడినంతగా నిధులు లేవనేది నా అభిప్రాయం . గతంలో గొర్రెలు చనిపోతే సబ్సిడీ యిచ్చి, బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయం అందించి ఆదుకునే విధంగా పథకాలు వుండేవి. నేను నా కాన్‌స్టిట్యుయెన్సీలోని గ్రామాలకు వెళ్లినప్పుడు ' మా ఊరిలో 200, 300 దాకా గొర్రెలు చనిపోయినాయి. మమ్ములను ఆదుకోండి' అని కోరారు. వారిని ఆదుకునే పరిస్థితి లేకుండా పోతున్నది. గొర్రెలకు సంబంధించి కూడా సపరేట్ బడ్జెట్ వుంటే మంచిదని అభిప్రాయపడుతున్నాను.

నూతన ఆర్థిక విధానం ప్రవేశపెట్టబడిన తరువాత కొత్త, కొత్త మిషన్స్ వచ్చిన తరువాత స్వర్ణకారులు, యితర చేతి వృత్తుల వారు బజారు పాలు అవుతున్న పరిస్థితి ఏర్పడుతోంది. వారి విషయంలో కొత్త ఆలోచన చేయవలసిన అవసరం వుందని ప్రత్యేకంగా అభిప్రాయపడుతున్నాను. వీరికి సంబంధించి సీరియస్‌గా ఒక ప్రయత్నం చేస్తే మంచిదని ఈ సందర్భంగా అభిప్రాయపడుతున్నాను.

చైర్మన్: వెంక టరెడ్డిగారూ, త్వరగా కంక్లూడ్ చేయండి.

శ్రీ చాడా వెంకటరెడ్డి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి బడ్జెట్‌లో 90 శాతం కేంద్రప్రభుత్వం , 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెడుతోంది. ఏప్రిల్ 2 నుండి ఈ పథకం అమలు కాబోతోంది. గతంలో వున్న అనేక పథకాల కంటే ఇది భిన్నమైన పథకం . కేంద్రంలో చట్టం అయింది. గతంలో చేసిన పథకాలకు సంబంధించి జరిగినట్లుగా ఈ పథకం విషయంలో తప్పులు జరగకుండా నిక్కచ్చిగా అమలుచేయవలసిన అవసరం వుంది. దీనికి సంబంధించి ఒక సిస్టం ఎవాల్వ్ చేసుకొని సరియగు పద్ధతిలో అమలుచేయాలి. రాజకీయాలకు అతీతంగా ఈ చట్టాన్ని సక్రమంగా అమలుచేయాలనేది మా అభిప్రాయం .

భూముల పంపిణీ విషయంలో నేను పదే పదే చెబుతూ వచ్చాను. రెవిన్యూ మంత్రిగారు కరీంనగర్ వచ్చినప్పుడు దీనికి సంబంధించి ఒక ప్రకటన చేశారు. మేము చెప్పేది ఒకటి, వారు చెప్పేది మరొకటిగా కనబడుతోంది. భూసంస్కరణ చట్టానికి ఒక సవరణ తీసుకురావలసిందిగా మేము పదేపదే చెప్పినా ఈ ప్రభుత్వం వినడం లేదు. గతంలో చట్టం చేస్తే అది చెల్లదు అని సుప్రీంకోర్టు చెప్పింది. చట్టానికి సవరణ తీసుకువస్తే 12 లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేసే అవకాశం వుంది. దానివల్ల నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుంది. ప్రభుత్వం ఈ మధ్య నక్సలైట్స్‌తో మొదటి విడత చర్చలు జరిపింది. ఇది కేవలం శాంతిభద్రతల సమస్య మాత్రమే కాదు, సామాజిక, ఆర్థిక సమస్యగా కూడా గుర్తించాము. ఈ భూపంపిణీవల్ల నిరుద్యోగ సమస్య తీరి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అందువల్ల ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతోంది? దాన్ని గురించి ఆలోచించవలసిందిగా పదేపదే చెబుతున్నాము. దేవాదాయ భూములు, అటవీ భూములు, బంజరు భూములు వున్నాయి. ఈ సమస్యకు సత్వర పరిష్కారం లభిస్తే మంచిదని నా అభిప్రాయం .

అధ్యక్షా, రాజీవ్ యువశక్తి పథకానికి రు. 140 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇది ఏమాత్రం సరిపోదు. ఈనాడు నిరుద్యోగ సమస్యతో కొట్టుమిట్టాడుతూ యువత నిరాశానిస్పృహలతో వుంది. నిరుద్యోగ యువకులను ఆదుకోవడం కోసం , వారిలో మానసికంగా మార్పు తీసుకురావడం కోసం , వారిలో కొత్తదనం నింపడం కోసం , వారిలో ఆశలు రేకెత్తించి వారి చేతి నిండా పని కల్పించడం కోసం బడ్జెట్‌లో తగు కేటాయింపులు చేస్తే మంచిదని నేను అభిప్రాయపడుతున్నాను. ఈ పద్ధతుల ద్వారా వారిలో మార్పు తీసుకురావాలి.

బిసి, యస్‌సి, యస్‌టి సంక్షేమానికి సంబంధించి , హాస్టల్స్‌లో దినసరి వేతనంతో పనిచేసే వారు వున్నారు. వారు గత పది, పదిహేను సంవత్సరాలుగా దినసరి వేతనంతో పని చేస్తున్నా యింకా రెగ్యులరైజ్ కాకుండా వున్నారు. వారి పరిస్థితి అయోమయంగా వుంది . ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించాలని ప్రత్యేకంగా అభిప్రాయపడుతున్నాను.

చైర్మన్: త్వరగా కంక్లూడ్ చేయండి.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అనేక సందర్భాల్లో చెప్పడమే కాకుండా ఈరోజు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ కూడా యిచ్చాము. ప్రాంతీయ బోర్డ్ పునరుద్ధరణకు సంబంధించి కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా చెప్పారు. తమ పార్టీ మేనిఫెస్టోలో వున్నట్లుగా గాదె వెంకటరెడ్డి కూడా చెప్పారు. తప్పకుండా పునరుద్ధరించవలసిన అవసరం వుంది. ప్రాంతీయ అసమానతలు పెరుగుతున్న దశలో ఈ బోర్డును పునరుద్ధరించవలసిందిగా మేము పదేపదే చెబుతున్నాము. ప్రాంతీయ బోర్డుల పునరుద్ధరణకు సంబంధించి వెంటనే చేయవలసిందిగా కోరుతున్నాను. 610 జీవో అమలుకు సంబంధించి మంత్రివర్గం ఆమోదించింది. అయినా ఎందుకు తాత్సారం చేస్తున్నారో అర్థం కాదు. వీలైనంతవరకు అమలు కోసం ప్రయత్నిస్తే మంచిది.

CHAIRMAN: We can have detailed discussion at the time of demands. Please co-operate because other Members have to speak.

శ్రీ చాడా వెంకటరెడ్డి: ఈమధ్య కాలంలో గ్రామాలకు వెళ్లినప్పుడు అనేక ఫిర్యాదులు వస్తున్నాయి. బిసి, యస్‌సి కార్పొరేషన్స్ ద్వారా సిఐ వెల్స్ పనులు చేసుకున్నారు. పనులు చేసిన వారికి సకాలంలో బిల్స్ రావడం లేదు అనేది ఫిర్యాదు. రిలీజెస్ లేవని చెబుతున్నారు. యస్‌సి, బిసి, కార్పొరేషన్స్‌కు సరిపడ నిధుల కేటాయింపు లేదు. ఈ కార్పొరేషన్స్‌లో నిధుల కొరత వున్న విషయం స్పష్టంగా అర్థం అవుతోంది.

మ.3.20

అందువల్ల నీటికి సంబంధించిన విషయంలో కొంత నిధులు కేటాయించే ప్రయత్నం చేస్తే బాగుంటుందని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే చాలా వరకు నిధులు లేనందు వల్ల చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. నేను ఇదివరకు కూడా చెప్పాను గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే సందర్భంగాచేసిన ప్రసంగంలో. ఐటిడిఏలకు నిధులు లేని పరిస్థితి ఉంది. నిధులు లేకపోతే, విధులు జరగవు. పనులు చేసిన వారికి ఇంత వరకు బిల్లులు పే చేయడం లేదంటూ డి.ఓ. లెటర్లు కూడా వ్రాయడమయింది.....

ఛైర్మన్ : వెంకటరెడ్డిగారూ మీరు స్పెసిఫిక్‌గా చెపుతున్నారు కాబట్టి సంబంధిత మంత్రితో మాట్లాడండి. త్వరగా పూర్తి చేయండి.

శ్రీ చాడా వెంకట రెడ్డి : సార్, బడ్జెట్ మీద చర్చ జరిగే సమయంలో కూడా ప్రజలకు సంబంధించిన సమస్యలు ప్రస్తావించకపోతే ఎట్లా? తప్పనిసరిగా ప్రస్థావించడం ప్రతిపక్షనాయకులుగా ఉన్నప్పుడు మాకు తప్పదు. కాబట్టి ఎక్కువ సమయం ఇవ్వాలి.

అధ్యక్షా, ఐటిడిఏలకు సంబంధించి నిధులు విడుదల కావడం లేదు. గిరిజన సంక్షేమానికి సంబంధించి నిధులు లేవనే మాట వినిపిస్తోంది. నిధులు విడుదల చేయాలని పదే పదే మేము ప్రభుత్వానికి రిప్రజెంట్ చేస్తున్నాము. ఇప్పుడు కూడా తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నాము. దీనికి సంబంధించి అడిగినపుడు మొన్ననే ముఖ్యమంత్రిగారు చెప్పారు, అయినప్పటికీ కూడా నిధులు విడుదల చేయలేదు. పనులు చేసిన వారు నిరాశ నిస్పృహలకు గురవుతున్నారు.

అధ్యక్షా, ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రయివేటీకరణ వచ్చిన తరువాత చేతి వృత్తులకు సంబంధించి వడ్రంగి, కమ్మరి, కుమ్మరి వంటి చేతి వృత్తుల వారి పరిస్థితి మొత్తం మారిపోయింది. వాళ్ల వృత్తులను కోల్పోయే ప్రమాదం ఉంది. ప్రత్యామ్నాయం లేదు. దాని వల్ల గ్రామీణ చేతి వృత్తుల వారు గందరగోళంలో కొట్టుమిట్టాడుతున్నారు. వారికి సంబంధించి బడ్జెట్‌లో కేటాయింపులు లేవు. నేను ఎందుకు చెపుతున్నాను అంటే మానవాభివృద్ధి జరగాలంటే, ఒక సగటు మానవుడి, ఒక నిరుపేద వాడి, ఆకలితో అలమటిస్తున్న వాడి యొక్క అభివృద్ధిని ప్రధానంగా ఎంచుకోవాలి. వారిని దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి చేసే వైపు ఆలోచిస్తే బాగుంటుందని నా యొక్క అభిప్రాయం. ఆ విధంగా ఆలోచన చేసినపుడు నిజమైన అభివృద్ధి జరుగుతుందనేది ప్రధానంగా నా యొక్క అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాను. అందువల్ల ఆ రకమైన పద్ధతుల్లో మన బడ్జెట్ రూపకల్పన జరగాలని అభిప్రాయం పడుతున్నాను. అట్లాగే ప్రధానంగా నేను చెప్పదలచుకునేదేమిటంటే, బడ్జెట్‌లో కేటాయింపులు చేయడమే ప్రధానం కాదు, చేసిన కేటాయింపులు సక్రమంగా ఖర్చు పెట్టి పథకాల అమలుకు కృషి చేయాలి. కేటాయింపులు కేవలం కాగితాలకే పరిమితం కాకూడదు, అమలు కావాలనేది నా ఆఖరి అభిప్రాయంగా చెపుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, రోశయ్యగారు ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్‌కు మద్ధతు తెలియచేస్తూ, కొన్ని సూచనలు కూడా చేస్తాను.

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు అంటే అగ్రికల్చర్ లేబర్ గురించి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌గారు గాని, మా నాయకురాలు సోనియా గాంధీగారు గాని జాతీయ ఉపాధి హామి పథకం చట్టాన్ని తీసుకుని వచ్చినందు వల్ల, ఈ ప్రాజెక్టుల మీద ఆధారపడకుండా, రేపొద్దున వర్షాలు లేక రైతులు ఏదైనా ఇబ్బందులకు లోనయితే, వారికి సంవత్సరానికి కనీసం100 రోజులు

వారికి పని కల్పించాలనే ఉద్దేశ్యంతో చట్టాన్ని తీసుకుని వచ్చారు. అది చాలా మంచి చట్టమని చెప్పి వారిని నేను అభినందిస్తున్నాను.

ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి 51 శాతం నిధులు బడ్జెట్‌లో కేటాయించామని చెప్పారు. బాగానే ఉంది. కాని దానితోపాటు, మిగిలిన 49 శాతం ఉన్న రంగాలు అంటే హాస్పిటల్స్, స్కూల్స్, ఫ్యాక్టరీలు, వెల్ఫేర్ సెక్టార్‌కు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బిసిల సంక్షేమం వైపు కూడా కాన్సన్‌ట్రేషన్ చేస్తే బాగుంటుంది.

అధ్యక్షా, చాలా సంవత్సరాల నుండి ఇచ్చంపల్లి ప్రాజెక్టు పెండింగులో ఉంది. గత 50 సంవత్సరాల నుండి ఈ ప్రాజెక్టును చేపట్టాలని చెపుతూ వస్తున్నారు. ఈ ప్రాజెక్టును తెచ్చినట్లయితే ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, మెదక్ జిల్లాలకు వ్యవసాయపరంగా బాగుంటుంది. అటువంటి ముఖ్యమైన ప్రాజెక్టు గురించి బడ్జెట్‌లో మాట్లాడకపోవడం కొంత బాధ కల్గిస్తోంది అని మీ ద్వారా మనవి చేస్తున్నాను. దీని విషయంలో మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వాలతో మాట్లాడి, పనులు చేపట్టినట్లయితే రైతులకు ఎంతో సహాయంగా ఉంటుంది.

అదే విధంగా నేను మీ ద్వారా మనవి చేసేదేమిటంటే, పోలవరం ప్రాజెక్టు విషయంలో కూడా గిరిజనులు చాలా ఆందోళనకరంగా ఉన్నారు. ఆ ప్రాజెక్టును తీసుకుని రావడంలో కొద్దిగా ఇబ్బంది అయినా, ఎక్కువ నష్టం, ఎక్కువ ఇబ్బంది కలుగకుండా చేపట్టడం అవసరం అని మనవి చేస్తున్నాను. అక్కడి గిరిజనుల్ని ఆదుకోవడం ముఖ్యం. ఎందుకంటే ఎప్పుడూ హరిజనులు, గిరిజనులు ఇందిరమ్మను జ్ఞాపకం చేస్తుంటారు. ఇందిరమ్మకు కూడా పేద ప్రజలు అంటే ప్రాణం లెక్క చూసేవారు. కావున గిరిజనులకు ఎటువంటి అన్యాయం జరగకుండా చూడాలి.

అధ్యక్షా, హైదరాబాద్ నగరానికి కృష్ణా జలాల్ని తీసుకుని వచ్చే విషయంలో మేము 15 సంవత్సరాల కిందటనే ఖాళీ కుండలతో ధర్నాలు, ఆందోళనలు చేశాము. ఆనాడు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని అన్ని మున్సిపాల్టీల్లో నివసించే మహిళలు నెత్తి మీద ఖాళీ కుండలు, చంకలో బిడ్డల్ని ఎత్తుకుని ఎర్రటి ఎండలో ఆందోళనలు చేపట్టారు. 1985లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు హైదరాబాద్‌కు కృష్ణా జలాల్ని తీసుకుని వచ్చే విషయంలో రాజారావు అనే సి.ఇ. ఆధ్వర్యంలో ఒక కమిటీని వేశారు. ఆయనతోపాటు ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాలకు చెందిన ముగ్గురు ఇంజనీర్లను కూడా వేయడం జరిగింది. కృష్ణా జలాలు తేవాలా, గోదావరి జలాలు తేవాలా అనే విషయం మీద అభిప్రాయ సేకరణ కొరకు ఆనాడు జూబ్లీహాల్‌లో ఒక బహిరంగ సభ పెట్టి మేధావుల్ని పిలిచి, అన్ని పార్టీలకు చెందిన ఎం.ఎల్.ఏ.లను, ఎం.పి.లను, నాయకులను పిలిచి, వారి అభిప్రాయం తీసుకున్నారు. హైదరాబాద్‌కు కృష్ణా జలాల్ని మూడు దశల్లో తీసుకుని రావాలని, మొదటి ఫేజ్‌లో 90 ఎంజిడిలు, రెండవ దశలో 5.5 టిఎంసిలు, మూడవ దశలో 5.3 టిఎంసిల నీటిని తీసుకుని రావాలనే అభిప్రాయానికి రావడమయింది. అయితే చెన్నారెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత, ఈ కమిటీకి చెందిన వారు మన రాష్ట్రానికి చెందిన వారు కాబట్టి వారు సరిగా న్యాయం చేస్తారో లేదో అని, ఉత్తర ప్రాంతానికి చెందిన నిపుణులతో మరో ఎక్స్‌పర్ట్స్ కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీ వారు కూడా అందరితో మాట్లాడి, హైదరాబాద్‌కు కృష్ణా జలాల్ని తీసుకుని రావడం మంచిది అని చెప్పారు. హైదరాబాద్‌కు కృష్ణా జలాల్నే ఎందుకు తీసుకుని రావాలంటే, కృష్ణా నది తెలంగాణలో సుమారు 70 శాతం ప్రవహిస్తుంది, కాబట్టి కృష్ణా జలాలు చాలా అవసరం అని ఆలోచించి, నాగార్జునసాగర్ మేయిన్ కెనాల్ నుండి తీసుకుని రావాలని ఆ రోజున నిర్ణయించడం జరిగింది. విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత, దీనికి సంబంధించి సిడబ్ల్యుసి క్లియరెన్స్, ఫారెస్టు క్లియరెన్స్, ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ తీసుకుని వచ్చిన తరువాత, వేయి ఎకరాల స్థలాన్ని కూడా అక్వయిర్ చేయడం జరిగింది. ఆ విధంగా చేసిన తరువాత, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఫస్ట్ ఫేజ్, సెకండ్ ఫేజ్ పూర్తయ్యాయి. ఇప్పుడు మూడవ ఫేజ్ పనులు

జరగబోతున్నాయి.  అటువంటి సందర్భంలో మొన్నటి గవర్నర్ ప్రసంగంలో హైదరాబాద్‌కు గోదావరి జలాల్ని తీసుకుని రావడం జరుగుతుందని చెప్పారు.
మ. 3.30

ఇది సరైన న్యాయం కాదు.  హైదరాబాదుకు కృష్ణా నదీ జలాలు 3వ ఫేజ్ తెచ్చిన తర్వాత మీరు ఎక్స్‌పర్టు ఇంజనీర్సును వేసి, ఎంక్వయిరీ వస్తే  బాగుంటుంది గాని యూనిలేట్రల్‌గా డెసిషన్ తీసుకుని, గోదావరి నుంచి తెస్తామనడం న్యాయం కాదు. నేను మనవి చేసేది, ఎక్స్‌పర్ట్సు చెప్పింది గతంలోను, ఇప్పుడు చెప్పింది, థర్డ్ ఫేజ్‌లో కృష్ణా నది నుంచి తెస్తామని ఆ విధంగా చేయాలని మనవి చేస్తున్నాను.  అధ్యక్షా, నేను ఎక్కువ సమయం తీసుకోను.  ముఖ్యంగా కృష్ణా వాటర్ 811 టిఎంసి ఆంధ్ర ప్రాంతానికి, రాయలసీమ ప్రాంతానికి, తెలంగాణా ప్రాంతానికి ఎలొకేషను చేయడం జరిగింది.  ఈ రోజు ప్రజలలో ఆందోళన ప్రాజెక్టుల గురించి, జలాల గురించి వస్తోంది.  ముఖ్యమంత్రి గారు, ఫైనాన్సు మినిస్టరు గారు వీరి అనుమానాలు తీర్చాలి.  3 ప్రాంతాల ప్రజలకు నమ్మకం, విశ్వాసం కలగాలి.  తెలంగాణా, ఆంధ్ర, రాయలసీమ వారికి ఇది పాకిస్థాన్, ఇండియా క్రికెట్ మ్యాచ్‌లాగా యుద్ధం వస్తున్నట్లు భయాందోళనలు కలిగిస్తోంది.  ఈ 3 ప్రాంతాల ప్రజలకు సంతృప్తి కలగాలంటే, ఒక ఎక్స్‌పర్టు కమిటీ వేయాలి.  ఇది ఎప్పుడో వేయాలి. వెయ్యలేదు.  ఈసారైనా వేయాలి.  ఎక్స్‌పర్టు కమిటీలో  ఇంజనీర్లు  రిటైర్ అయిన వాళ్ళు, అనుభవం కలిగిన వాళ్లు ఉండాలి. ఆంధ్రప్రాంతం నుంచి ఒక రిటైర్డ్ చీఫ్ ఇంజనీరు, తెలంగాణా, రాయల సీమల నుంచి ఒక్కొక్కరు రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్లను వేస్తే సరిగా ఎలొకేషను ఆయా ప్రాంతాలకు చేస్తారు.  ఒక ఛైర్మన్ నార్త్ ఇండియా నుండి సిడబ్ల్యుసిలో రిటైర్ అయిన చీఫ్ ఇంజనీరును పెడితే, ఆయన ఈ ముగ్గురు ఇంజనీర్ల వాదనలు విన్నాక, వారికి  ఈ మూడు ప్రాంతాలలో ఏ ప్రాంతంతోనూ సంబంధం ఉండదు కాబట్టి, వారు తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉంటారు కాబట్టి, ఈ తగాదాలు లేకుండా ఉంటాయని మనవి చేస్తున్నాను.

ఎగ్జాంపుల్‌కి పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు తీసుకుంటే, దాని విషయంలో ఫ్లడ్ వాటర్ తీసుకుంటామని చెబుతున్నారు. ఫ్లడ్‌వాటర్ మెకానిజం ఏమిటంటే చెప్ప లేని పరిస్థితిలో ఉన్నారు.    ఇరిగేషను మినిస్టరు వద్దకు వెడితే, ఇద్దరు ఇంజనీర్లను పిలిచి అడిగితే వారు కూడా చెప్పలేకపోయారు.  పోతిరెడ్డి పాడులో నష్టపోయేది ఎవరు?  శ్రీశైలంలో 260 టిఎంసి నీళ్లు ఉంటే, దానిలో 3 జీవోలు మారాయి.  112 టిఎంసి పోతిరెడ్డిపాడు ఫ్లడ్ వాటర్ తీసుకువెడితే, వర్షాలు లేకపోతే 260 టిఎంసిలో 148 టిఎంసి మిగులుతాయి.  90 టిఎంసి డెడ్ స్టోరేజి వాటర్.  మిగిలింది ఏమిటి?  58 టిఎంసిలు ప్రకాశం గాని, కృష్ణా గాని, గుంటూరుకు గాని ఎట్లా ఇస్తారు?  తెలంగాణా ప్రాంతంలో ఏ విధంగా ఇస్తారు?  ఖమ్మం గాని, మహబూబునగరు గాని, నల్గొండ గాని ఈ ప్రాంతాలకు, ఇంకా హైదరాబాదుకు డ్రింకింగ్ వాటరు ఏ విధంగా ఇస్తారు?  సంతోష్ రెడ్డి గారు ఇందాకా చెప్పారు. మాకు సింగూరు వాటర్ నిజామాబాదుకు కావాలని.  సింగూరు నిజామాబాదుకు తీసుకువెడితే హైదరాబాదుకు త్రాగడానికి ఎట్లా? ఇక్కడ రియల్ ఎస్టేట్ ధరలు ఏ విధంగా పెరుగుతున్నాయో తెలుసు. లక్షా 40 వేలు గజం చొప్పున పోయింది. ఆ విధంగా రియల్ ఎస్టేటు పెరుగుతూ ఉంది.  కాని త్రాగడానికి నీళ్లు లేవు హైదరాబాదు ప్రజలకు.  వారికి వసతులు కల్పించకపోతే ఎట్లా? హైదరాబాదుకు ఎంత ప్రాముఖ్యత ఉందో ఆలోచించాలి.  అమెరికా అధ్యక్షులు బుష్ గారు ఢిల్లీ రాజధాని తర్వాత హైదరాబాదుకే వస్తున్నారు. హైదరాబాదుకు అమెరికా అధ్యక్షుడు ఇచ్చినట్లే మనం కూడా ప్రాధాన్యత నివ్వాలి.  ఈ నదీ జలాల తగాదాలు పోవాలంటే ఈ 3 ప్రాంతాల ప్రజలకు విశ్వాసం కలగాలంటే, ఈ సమస్య పరిష్కారం కావడానికి ఎక్స్‌పర్టు కమిటీని వేసి, 3 ప్రాంతాల వారిని వేసి, మళ్లీ రిపీట్ చేస్తున్నాను, నార్త్ ఇండియా ఛైర్మన్‌ను పెడితే ఈ తగాదాలు రావు.  ఇది చాలా ఇంపార్టెంటు. అంతేకాకుండా కృష్ణా థర్డ్ ఫేజ్ చాలా అవసరమని మనవి చేస్తున్నాను.

మీ ద్వారా మనవి చేసేది, హైదరాబాదులో రద్దీ. నా నియోజకవర్గం అసెంబ్లీ నుంచి బిహెచ్ఇఎల్ వరకూ ఉంది. అక్కడకు వెళ్లాలంటే సుమారు 4 గంటలు పడుతుంది. ఇక్కడ నుండి మల్‌రెడ్డి గారి నియోజకవర్గానికి పోవడానికి 4 గంటలు

పడుతుంది. అక్బర్ గారి నియోజకవర్గానికి 4 గంటలు పడుతుంది. ఏ ప్రాంతానికి అయినా 4 గంటలు పడుతోంది. ఈ హైదరాబాదులో ఎంతో ఆదాయం కమర్షియల్ టాక్సు, ఇతర టాక్సుల నుండి వస్తోంది. కాని ప్రజలు ఏమి చూడాలి? చార్మినార్ పాతబడింది. ఎన్‌టిఆర్ గార్డెన్, హైటెక్ సిటీ, సాఫ్ట్‌వేర్ అంటూ సంతోషపడాలి గాని అందులో ఉద్యోగాలు ఉండవు ఈ ప్రాంతం వాళ్లకు.

ఇప్పుడు మెట్రో రైల్ అవసరం ఉంది. అధ్యక్షా, మీరు ఢిల్లీ వెళ్లి ఉండవచ్చు. మెట్రో ట్రైన్ చూస్తే అక్కడ రోజుకి 9 లక్షల ప్రయాణీకులు ప్రయాణిస్తున్నారు అందులో. మన్మోహన్‌సింగు గారు ప్రారంభోత్సవం చేశారు. సోనియా గాంధీ గారు ప్రారంభోత్సవం చేశారు. వాజ్‌పేయి గారు ప్రారంభోత్సవం చేశారు. ఢిల్లీలో ఉన్నటువంటి మెట్రోరైలు వస్తే , హైదరాబాదులో బిఓటి కింద కాంట్రాక్టు తీసుకుంటున్న వాళ్ల మీద వదలివేసి చేస్తే కొద్ది రోజుల తర్వాత అవి పిల్లలు ఆడుకునే ట్రెయిన్ లాగా అయిపోతాయి. హైదరాబాదులో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని చిత్తశుద్ధి ఉంటే, ఢిల్లీలో ఏ విధంగా మెట్రో ట్రెయిన్ ఉందో ఆ విధంగా చేయాలి. మీకు తెలుసు, జయపాల్‌రెడ్డి గారు కేంద్రంలో అర్బన్ డెవలప్‌మెంటు మంత్రిగా ఉన్నారు. లక్షల కొద్దీ, కోట్ల కొద్దీ డబ్బు ఉంది వాళ్ల వద్ద. ఆ డబ్బు తెచ్చి ఖర్చు చేయడానికి మెట్రో ట్రెయిన్‌కి మేము వెళ్లి అడిగితే సరే అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నపుడు రోడ్సు, హైటెక్ సిటీ, ఎన్‌టిఆర్ గార్డెన్ అంటూ వాటితోనే గడిపేశారు. కాని, హైదరాబాదు సిటీ వైపు మళ్లి చూడలేదు. నేను మనవి చేసేది, రోశయ్య గారికి మనవి చేసేది, ఢిల్లీ టైపులో మెట్రో రైలును తీసుకురండి. శ్రీధర్ గారు అనుభవజ్ఞులు. మనకు కావలసిన వ్యక్తి కూడా కాడు. కొంకిణి రైలు డిజైన్ చేశారు. ఈ రోజు బెంగుళూరులో, కేరళలో, అహ్మదాబాదులో ఇది వస్తోంది. కలకత్తాలో ఉంది. బాంబేలో ఉంది. హైదరాబాదు సిటీలో ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు. చాలా ఇంపార్టెంట్ విషయం.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజి. ఎక్కడైనా కొద్దిగా వర్షాలు పడితే ఎక్కడి రోడ్లు అక్కడ బ్లాక్ అయిపోతాయి. వర్షాలు పడితే మ్యాన్‌హోల్సు ఓపెన్‌గా ఉండి ప్రమాదాలు జరుగుతున్నాయి. మొన్న భార్యాభర్తలు బ్యాంకు ఉద్యోగస్థులు స్కూటర్ తీసుకుని వెడుతూ అందులో పడి, భార్య మూసీ నదిలో తేలింది. కవాడీగూడాలో ఒక విద్యార్థి అతని తల్లిదండ్రులకు ఒక్కడే కొడుకు. స్కూలుకు వెడుతూ, మ్యాన్‌హోల్‌లో పడి చనిపోయాడు. వర్షాలు పడినపుడే గాని వర్షాలు లేనపుడు వాటి గురించి మాట్లాడకపోవడం చాలా ఇబ్బందికరమైన పరిస్థితి. కిర్లోస్కర్ కంపెనీ వారు డిజైన్ చేసి, ఏ విధంగా రీమోడలింగ్ చేయాలో అనేదాని మీద గతంలో ఎన్నోసార్లు మా వెంట రెవెన్యూ మినిస్టరు గారు వచ్చి చూశారు.చాలామంది మినిస్టర్లు వచ్చి చూశారు. షబ్బీర్ అలీ గారు చూశారు. లక్ష్మయ్య గారు చూశారు. అప్పుడు పట్టించుకున్నారు గాని, తర్వాత మరిచిపోయారు. హైదరాబాదుకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజి తీసుకురావాలని, సిస్టంను రీమోడల్ చేయాలని మనవి చేస్తున్నాను. ఇది చాలా అవసరం. హైదరాబాదులో ఎక్కడ యాక్సిడెంట్సు అవుతాయో అని భయం వేస్తుంది.

హైదరాబాదులో పేదప్రజలకు పట్టాలు లేవు అంటున్నారు. ఇళ్లు కట్టుకోవాలంటే ఎక్కడకు పోవాలి? రంగారెడ్డి జిల్లా లో ఉట్టిగా సత్యం వాళ్లకు, నాగార్జున కన్‌స్ట్రక్షను వారికి పెద్ద పెద్ద బిల్డర్సుకు అప్పజెబుదామా? హైదరాబాదు సిటిలో ఎక్కడైనా భూమి ఇవ్వాలంటే , ప్లాటింగ్ చేయండి. లాటరీ సిస్టం పెట్టండి. మిడిల్ క్లాస్ వాళ్లకు వచ్చేలా చేయండి. కాని మనం ఒక వ్యాపార రీతిగా పోతే, ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది. రాబోయే కాలంలో ఇబ్బంది అవుతుందని మనవి చేస్తున్నాను.

మ . 3 . 40

ఆక్షన్ సిస్టం వదిలివేయాలి . హౌసింగ్ బోర్డు పరిస్థితి అట్లాగ ఉంది . గత డిసెంబరులో హౌస్‌కమిటీ వేస్తే దానిని ఇంతవరకు ఫాం చేయలేదు . దీనిపై ఎంక్వయిరీ చేయాలి . చాలా తక్కువ రేటుకు ఇచ్చారు . పెద్ద ఆక్షన్స్ పెద్ద పెద్ద వారు తీసుకుంటే, పేదవారికి గవర్నమెంట్ ఓల్డ్, ఈనాం భూములు – నిజాంపేటలో 15 సంవత్సరాల నుండి ఉన్న

ఇండ్లను కూలగొట్టి పంపారు. పేదప్రజల ఇండ్లు ఈ విధంగా కూలగొట్టి రోడ్‌పాలుచేసి డబ్బు కలవారికి, కోట్లు ఉన్నవారికి నేను ఇప్పటివరకు చెప్పిన పేర్లు మొత్తం హైదరాబాదు, రంగారెడ్డి మునిసిపాలిటీలలో, ప్రతి మునిసిపాలిటీలోను వెయ్యి, రెండువేల గజాల స్థలాలు ఉన్నాయి. ఇది ఏమి చేస్తారో అర్థం కావడంలేదు. మొత్తం ఆ విధంగా ఇన్వెస్ట్ చేస్తున్నారు. దీనివలన పేదప్రజానీకం ఇబ్బంది పడుతున్నందున దీనిపై ఆలోచించాలని కోరుతున్నాను.

మొన్న జేమ్స్ దివాకర రెడ్డి అనే సర్కిల్ ఇనస్పెక్టర్ పంజాగుట్ట, హైదరాబాద్ సెంట్రల్ దగ్గర బార్‌షాపుకు లైసెన్సు ఇస్తే 12 తరువాత ఓపెన్ ఉంటే క్లోజ్ చేసి వస్తుంటే ఎవరో మోటార్ సైకిల్ మీద కొడితే కొద్దిదూరం వెళ్లి పడడం జరిగింది. వెంటనే నిమ్స్‌కు తీసుకుని పోతే అటువంటి హాస్పిటల్‌కు ఒక ఇనస్పెక్టర్ వెళితే అటువంటి పరిస్థితి ఉంటే సామాన్యుడికి ఎటువంటి పరిస్థితి ఉంటుందో ఒకసారి రోశయ్యగారు బాగా ఆలోచించాలి. సిటి స్కాన్ లేదని అక్కడనుండి పంపివేశారు. రాత్రి 12 గంటలకు అంత పెద్ద నిమ్స్ హస్పిటల్లో సిటి స్కాన్ లేకపోతే బాధ్యులైన అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని మీ దృష్టికి తస్తున్నాను. ఒక సర్కిల్ ఇనస్పెక్టర్ ఆన్ డ్యూటీలో యాక్సిడెంట్ జరిగి నిమ్స్‌కు వెళితే ట్రీట్‌మెంట్ లేకపోతే సామాన్యుడికి ఎక్కడ జరుగుతుందో ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. ఆయన ఇప్పుడు యశోద హాస్పిటల్లో చావుబ్రతుకులలో వున్నారు. పోలీసు అధికారులు గానీ, ప్రభుత్వోద్యోగులు గానీ విధి నిర్వహణలో ప్రాణాలు అరచేత పట్టుకుని రోడ్‌మీద పనిచేస్తారు. ఎట్లా అయిందో తెలియదు గానీ యాక్సిడెంట్ అయినప్పుడు ట్రీట్‌మెంట్ సరిగా జరగాలి కాని జరగలేదని మనవిచేస్తున్నాను. గాంధీ హాస్పిటల్లో తోటి కార్యకర్త తల పగిలి రాత్రి 12 గంటలకు హాస్పిటల్‌కు తీసుకుని వెళితే రెండవ రోజు ఉదయం రమ్మని అన్నారు. మళ్లీ ఉదయం 8 గంటలకు పోతే స్కానింగ్ మిషన్ లేదని అన్నారు. అంత పెద్ద హాస్పిటల్ కట్టి ఎక్విప్‌మెంట్ లేకపోతే ఎట్లా? మందులు లేకపోతే కష్టం అవుతుంది. గ్రామీణ ప్రాంతాల నుండి పేద ప్రజలు, నగరంలో మురికివాడలలో నివసించే ప్రజలు హాస్పిటల్స్‌కు వస్తుంటారు. అటువంటి వారిని ఆదుకోవాలని కోరుతున్నాను. ఇది చాలా అవసరం.

రేషన్‌కార్డులపై పింక్ కార్డులకు 2 లీటర్లు కిరోసిన్ ఇస్తున్నారు. అది ఇప్పుడు ఇవ్వడంలేదు. ఎప్పుడో సిటీ రేషన్‌కార్డులకు గ్యాస్ సిలెండర్లు సరఫరా చేయడం జరిగింది. కొద్దిమంది కొనుక్కోలేని పరిస్థితి ఉంది. అటువంటి వారికి కిరోసిన్ ఎక్కడా దొరకడం లేదు. ఇటువంటి వాటిపై ప్రభుత్వం చర్య తీసుకోవాలి.

జూనియర్ కాలేజ్‌ల విషయంలో హైకోర్టు కూడా చెప్పడం జరిగింది. ప్రకటనలు ఇచ్చి విద్యార్థులను ఆకట్టుకుని సూసైడ్‌కు బాధ్యత వహించము అంటున్నారు. నారాయణ కాలేజ్‌లో చదివే ఒక అమ్మాయి ఉంది. ఆ అమ్మాయి సెన్సిటివ్, మంచి ఇంటెలిజెంట్ కూడ.. అక్కడ ఉండే యాజమాన్యం ఆమెకు 25 మార్కులే వేశారు. కసితో వేశారని చెబుతారు. తల్లిదండ్రులు వెళ్లి తక్కువ మార్కులు వేశారు కారణం ఏమిటంటే, దానిని టీచర్ 15 మార్కులు చేస్తే ఆ అమ్మాయి సూసైడ్ చేసుకుని చనిపోతే, మేనేజ్‌మెంట్ లవ్ ఎఫైర్ వలన చనిపోయింది అంటారు. ఇదా పద్ధతి ? నా దగ్గరకు వచ్చిన తరువాత రాత్రి 12 గంటలకు తల్లిదండ్రులు భయపడుతూ ఉంటే స్వయంగా వెళ్లి పోలీసుస్టేషన్లో కంప్లయింట్ ఇచ్చాము. అటువంటి యాజమాన్యం మీద హయ్యర్ ఎడ్యుకేషన్ మినిస్టరుగారి దృష్టికి తెచ్చాను. అటువంటి విద్యాసంస్థలకు పర్మిషన్లు క్యాన్సిల్ చేయాలి. విద్యార్థుల ప్రాణాలు తీయడానికే స్కూల్స్, కాలేజ్‌లు ఉన్నాయా ? డబ్బులు కడుతూ వాళ్ల ప్రాణాలు వారి చేతిలో పెట్టడం న్యాయమా ? ఈ విధంగా చాలాకాలం నుండి జరుగుతున్నది. ఇటువంటివి జరగకుండా చూడాలని మనవిచేస్తున్నాను. దీనిపై కంట్రోల్ ఉండాలి. జూనియర్ కాలేజ్‌లు, పెద్ద పెద్ద కార్పొరేట్ కాలేజ్‌లు డబ్బు సంపాదించడం తప్ప ఏమీ లేదు. ఈ డబ్బు ఎక్కడ నుండి వస్తుందో మాకు అర్థం కాదు. భూములు కొనడానికి గజానికి 1 లక్ష 40 వేలు కడతారు, కాలేజ్ అంటే ఎంత అంటే అంత ఎడ్మిషన్ ఫీజు కడుతున్నారు.

ఇది మాకు అర్థం కావడంలేదు, దీనిపై ఆలోచించవలసి ఉందని మనవి చేస్తున్నాను. స్కూల్స్‌ను, కాలేజ్‌లను కంట్రోల్ చేయకపోతే సమాజం బ్రతకదని నాతోపాటు చాలామంది సోదరులు అంటున్నారు.

గ్రేటర్ హైదరాబాద్ అని కూకట్‌పల్లి మునిసిపాలిటి చుట్టుప్రక్కల ఎలక్షన్స్ జరపడంలేదు. గ్రేటర్ విశాఖ అని మూడు అసెంబ్లీ కానిస్టిట్యుయెన్సీలకు విశాఖపట్టణం మునిసిపాలిటి ఉంటే దానికి మరొక అసెంబ్లీ స్థానం కలిపి మొత్తం స్థానాలకు గ్రేటర్ విశాఖపట్టణం అని పేరుపెట్టారు. హైదరాబాదులో గ్రేటర్ హైదరాబాద్ అని పెట్టడం వలన కూకట్‌పల్లి చుట్టుప్రక్కల ప్రాంతాలలో ఎలక్షన్లు ఆగిపోవడం జరిగింది. ప్రజా ప్రతినిధులు లేకపోతే చాలా ఇబ్బంది ఉంటుంది. దీనిని ఉన్నది ఉన్నట్లుగా గ్రేటర్ హైదరాబాద్ అనవచ్చు. ఇటువంటి ప్రాంతాలలో ఎన్నికలు జరపాలి. ఉన్నది ఉన్నట్లుగా ఉంచాలి గానీ, గ్రేటర్ హైదరాబాద్ చేయాలని, ఎవరి కోసం చేస్తున్నారో మాకు అర్థం కావడంలేదు.

ఈరోజు చేనేత కార్మికులు స్పిన్నింగ్ మిల్స్‌లో పనిచేసే కార్మికులు మెదక్ జిల్లాలోని నర్సాపూర్ ప్రాంతంలో సత్యం, సామ్రాట్ స్పిన్నింగ్ మిల్స్ కార్మికులకు పిఎఫ్, గ్రాట్యుటీ ఇవ్వకుండా అందరినీ తీసివేశారు. వారి భవిష్యత్తు ఏమిటి ? డిబిఆర్ మిల్ టిడిపి హయాంలో మూలపడింది. అజాంజాహి, డిబిఆర్‌మిల్స్‌కు చాలా విలువైన భూములు ఉన్నాయి. ఈ కార్మికుల పి. ఎఫ్, గ్రాట్యుటీ గురించి పరిశ్రమల మంత్రిగారిని అడిగితే లేబర్ మంత్రిగారిని అడగమని అంటారు, లేబర్ మంత్రిగారిని అడిగితే పరిశ్రమల మంత్రిగారిని అడగమని ఫుట్‌బాల్ లాగా మా పరిస్థితి అయితే ఎట్లా ? దీనిపై వారు జాయింట్ రెస్పాన్సిబిలిటీ తీసుకోవాలి . ఆకలిచావులు చస్తున్నారు. డిబిఆర్, అజాంజాహి మిల్స్‌లో కార్మికులు , సామ్రాట్ మిల్ లో కూడా కార్మికులు చనిపోయారు. మూతపడిన ఫ్యాక్టరీలు రిపబ్లికన్ ఫోర్జ్ టిడిపి కాలంలో ఇతరులకు అప్పగించారు. ఎ. పి ఆటో, ఎ. పి స్కూటర్స్ కర్మాగారాలు మూత పడ్డాయి. అమ్మివేశారు, ఆక్షన్ వేశారు. ఇవన్నీ ఆలోచించండి. పేద కార్మికులు ఎక్కడకు పోతారు ? ఇందులో సెటిల్‌మెంట్ చేయడానికి ఒక కమిటీ వేసే ప్రయత్నం చేయండి. గజం అమ్మితే 1 లక్ష 40 వేలు వస్తున్నది అంటున్నారు. వారికి ఒక్కొక్కరికీ ఒక గజం చొప్పున ఇస్తే ఐపోతుంది. అంత ఘోరమైన పరిస్థితి ఉంది. మహబూబ్ నగర్, కరీంనగర్ నుండి కార్మికులు పొట్టచేత పట్టుకుని అస్సాం పోతే వారికి జీతాలు సరిగా ఇవ్వక, తిండి తినడానికి వారి పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉందని జీవన్‌రెడ్డిగారు దుబాయికి వెళ్లిన కార్మికుల గురించి క్వశ్చన్ కూడా వేశారు. తిండిలేక, దిక్కు లేక ఎలాగో బయట దేశాలకు వెళ్లినా శని వారిని వదలడంలేదు. ఈ విధంగా ఉన్నవారి గురించి స్టేట్ గవర్నమెంట్ ఒక కమిటీ వేసి ఎక్కడెక్కడ ఎవరెవరు ఉన్నారు వారిని ప్రభుత్వం వెనుకకు తీసుకుని వస్తే కూలో, నాలో చేసుకుని బ్రతుకుతారు. ఎక్కువ కూలి ఇస్తామని అంటే వారు అక్కడకు వెళ్లడం జరిగింది. దీనివలన చాలా ఇబ్బంది కలుగుతున్నది. చాలా గొడవలు జరుగుతున్నాయి. దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

నా కానిస్టిట్యుయెన్సీలో, ఇది చాలా ముఖ్యమైన అంశం. నల్లగండ్ల, నానక్‌రాం గూడ లలో సుమారు 70 మంది రైతులకు ఒక్కొక్కరికి అరఎకరం, ఎకరం ఉంది. అక్కడ పనిచేసుకుంటున్నారు. ఎప్పుడో ఔరంగజేబు ఇక్కడకు వచ్చినపుడు వారు వచ్చారు. ఇప్పుడు టిడిపి గవర్నమెంట్ ఆ భూములు ఎం. ఆర్ ప్రాపర్టీస్‌కు ఇచ్చారు.
మ.3.50

గోల్ఫ్ కోర్ట్ అనీ, మల్టీ యూజ్ అనీ ల్యాండ్ ఇచ్చేసారు. అక్కడ కోనేరు ప్రసాద్ అనే ఆయన వున్నాడు. ఆయనకు రూల్ లేదు, ఏమీ లేదు. మొత్తం ల్యాండ్ అంతా ప్లాట్స్ క్రింద చేసుకుని, వెయ్యి గజాలను రు.2 కోట్లకు అమ్ముకున్నాడు. రైతులు ఇబ్బంది పాలవుతున్నారు. ఫార్ములా రేస్ 1 కార్లు గురించి మేము చెబితే గతంలో అది క్యాన్సిల్ అయింది. గతంలో మేము తెలుగుదేశం ప్రభుత్వంలో సాఫ్ట్‌వేర్ వారికి ఇచ్చిన భూములను గురించి శాసన సభలో రెయిజ్ చేసినపుడు ముఖ్యమంత్రిగారు

సమాధానం చెబుతూ, రోశయ్య గారి అధ్యక్షతన ఒక క్యాబినెట్ సబ్ కమిటీని వేయడం జరిగిందని, వారు రిపోర్టు ఇచ్చిన తరువాత చర్య తీసుకుంటామని అన్నారు. మరి రోశయ్య గారి రిపోర్టులో ఏమి చెప్పారో, ఆ రిపోర్టును హౌజ్‌లో పెడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

ఎం.ఆర్. ప్రాపర్టీస్ వారికి భూములను ప్రభుత్వం ఇచ్చింది. ఆ రైతులు నా నియోజక వర్గంలో వున్నారు. వారు నన్ను అక్కడకు రానివ్వడం లేదు. ఇటువంటి ఇంపార్టెంట్ ఇష్యూస్ చాలా వున్నాయి. కోపరేటివ్ బ్యాంకులు వున్నాయి. చార్మినార్ బ్యాంకు, కృషి బ్యాంకు, ప్రూడెన్షియల్ కోపరేటివ్ బ్యాంకు, ఇంకా అనేక చిట్ ఫండ్ కంపెనీలూ వున్నాయి. వారు ఈ రోజు బోర్డు పెట్టి తెల్లారి ఎత్తేస్తున్నారు. మీరు ఆ విషయాలను గురించి ఆలోచిస్తున్నారా ? ఆ బ్యాంకులలో ఎవరు డిపాజిట్లు పెడుతున్నారు? ? టాటాలు, బిర్లాలు, సత్యం కంప్యూటర్స్ వారు, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ వారు పెట్టడం లేదు. ఉద్యోగం నుంచి వి.ఆర్.ఎస్. తీసుకున్న వారు, రోజుకు 5 రూపాయల చొప్పున దాచుకోవాలనుకునేవారు, పేదవారు, కూలీలు, వడ్డీ ఎక్కువ వస్తుందనే ఉద్దేశ్యంతో ఆ బ్యాంకులలో దాచుకుంటున్నారు.

ఆ బ్యాంకులను, చిట్‌ఫండ్ కంపెనీలనూ మూసివేయడం వల్ల పేద, మధ్య తరగతి వారూ, అందులో పని చేసే సిబ్బందీ అవస్థలు పడుతున్నారు. ఈ విధంగా ప్రజలను మోసం చేసే వారిని నడి రోడ్డు మీద ఉరి తీయాలి. అప్పుడు దొంగ బ్యాంకులను పెట్టాలనుకునే వారు భయపడతారు. గీత కార్మికులు వున్నారు. వారంతా ఇప్పుడు నిరుద్యోగులైపోయారు. వారికి బ్రతుకు తెరువు లేకుండా పోయింది. ఇప్పుడు ఏ బార్ చూడండి, అక్కడ జనాలు విపరీతంగా వుంటారు. ఈ మధ్య కాలంలో ప్రభుత్వం జనతా బార్ షాప్‌లకు కొత్తగా లైసెన్స్‌లు ఇచ్చింది. గీత పనివారు కల్తీ కల్లు అమ్మితే, పనిష్‌మెంట్ ఇవ్వండి కాని, వారి బ్రతుకుతెరువును పోగొట్టకండని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

అట్లాగే చేనేత కార్మికులు, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, మత్స్య కార్మికులు వున్నారు, గొర్రెల పెంపకందారులున్నారు. వారంతా మనకు ఓట్లు వేసే సమయంలో పనికొస్తారు కాని, మళ్లీ 5 సంవత్సరాల వరకూ వారిని మనం పట్టించుకోము. వారి సంక్షేమం గురించి కూడా మనం కృషి చేయవలసిన అవసరం ఎంతైనా వుంది, వారికి జీవనోపాధిని కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సాఫ్ట్‌వేర్ కంపెనీలలో సిబ్బందికి జీతాలు ఎక్కువగా వుంటాయి. సాఫ్ట్‌వేర్ కంపెనీలకు భూములను ఇచ్చేటపుడు ప్రభుత్వం ఒక కండిషన్‌ను పెట్టాలి. ఆ కంపెనీని ఏ కారణంగానైనా తీసివేస్తే, వారు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుని, భూములను అమ్మేయకుండా, ఆ భూములను ప్రభుత్వానికే తిరిగి ఇచ్చెయ్యాలి. ఇక్కడ ఇండియన్ బిజినెస్ స్కూల్ పెట్టినపుడు మేము అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని నిలదీయడం జరిగింది. 5 శాతం సీట్లను ఆంధ్రప్రదేశ్‌లో చదువుకునే వారికి రిజర్వ్ చేయాలని కోరడం జరిగింది. ఆయన ఇవ్వలేదు, పోయాడు.

ఇప్పుడు సాఫ్ట్‌వేర్ వారికి మనం భూములను ఇచ్చేటపుడు కూడా లోకల్‌గా వుండే వారికి 5 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని కండిషన్ పెట్టాలి. ఆ మేరకు మనం ఒక చట్టం కూడా తీసుకొస్తే బాగుంటుంది. ఇక 610 జి.ఒ. గురించి గాదె వెంకట రెడ్డి గారు హైదరాబాద్ ఫ్రీ జోన్ అన్నారని చెప్పడం జరిగింది. ఆయన ఎప్పుడూ 610 జి.ఒ.కు వ్యతిరేకంగా మాట్లాడ లేదు. మేము మొదటి నుంచీ ఆయనతోనే వున్నాము. ఆయన సి.ఎల్.పి.కి డెప్యూటీ లీడర్‌గా వున్నపుడు కూడా 610 జి.ఒ.కు వ్యతిరేకంగా మాట్లాడ లేదు. ఆయన 610 జి.ఒ. అమలు కావాలనే కోరారు. మరి ప్రభుత్వం వీలైనంత త్వరగా ఒక నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది. ఉద్యోగస్తులు కాని వారు ఈ ప్రాంతాలలో వుండేవారు కొద్దిమంది వున్నారు. 610 జి.ఒ.లో కవర్ కాని వారు, అండర్‌టేకింగ్స్‌లో పని చేసే వారు, ప్రైవేటు కంపెనీలలో పని చేసే వారు, చిన్న చిన్న వ్యాపారస్తులు, అనేక మంది వున్నారు. ఈ 610 జి.ఒ. వారి మధ్యన కూడా చిచ్చు రేపుతోంది. ఇది ప్రెసిడెన్షియల్ ఆర్డర్. దానిని ఎవరూ కాదని అనలేము. అందువల్ల ప్రభుత్వం ఈ 610 జి.ఒ. మీద ఎంత త్వరగా నిర్ణయం తీసుకుంటే అంత బాగుంటుంది.

నేను మాట్లాడే విషయాలు ఇంకా చాలా వున్నాయి, మీరు అనీజీగా వున్నారు కాబట్టి, నాకు ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) : అధ్యక్షా, గత బడ్జెట్‌లో అంచనాలకూ, సవరణకూ ఎంత తేడా వుందో రోశయ్య గారు చెప్పారు. ఆ మేరకు బడ్జెట్‌లో కూడా కోత విధించడం జరిగింది. ఈసారి అదే తమాషా పునరావృతం కాదని ఆర్థిక మంత్రి రోశయ్య గారు ఈ సభకు హామీ ఇవ్వాలని కోరుతున్నాను. రోశయ్య గారు చాలా అసాధ్యులు, సీనియర్లు, అనుకున్నది చేస్తారు.

కేటాయింపులను వాస్తవంగా తగ్గించి చూపిస్తే విమర్శలు ఎదుర్కోవాలనే దురుద్దేశ్యంతో ఒక చమత్కారమైన బడ్జెట్‌ను పెద్దలు రోశయ్య గారు ప్రవేశ పెట్టారు. పి.సి.సర్కార్ మ్యాజిక్ షోలో నోట్లను మాయం చేసినట్లుగా వచ్చే సంవత్సరం ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాలలో మన ఆర్థిక మంత్రిగారు కోట్లను మాయం చేస్తారు. పోయిన సంవత్సరంలో రు.5000 కోట్లను మాయం చేసారు. అదే విధంగా వచ్చే సంవత్సరంలో కూడా కోట్లను మాయం చేస్తారనే సంపూర్ణమైన విశ్వాసం నాకుంది.

తమ కష్టాలు కడతేరతాయని కోటి ఆశల, ఊహల పల్లకిలో ఊరేగే నిరుపేద రైతులు కాని, వ్యవసాయ కార్మికులు కాని, నిరుద్యోగ యువకులు కాని, మహిళలు కాని, మధ్యతరగతి ప్రజానీకం కాని, – వీరందరి ఆశలపైనా ఈ బడ్జెట్ నీరు చల్లిందని చెప్పక తప్పదు. వచ్చే ఏడాది ఇదే సంవత్సరానికి అసెంబ్లీకి సమర్పించే సవరించబడిన బడ్జెట్‌లో ఈ ఏడాది మాదిరిగానే భారీ కోతలు వుండవని ఆర్థిక మంత్రి రోశయ్య గారు హామీ ఇస్తారా అని అడుగుతున్నాను. బడ్జెట్ సైజ్ పెరిగింది, భారీ బడ్జెట్‌ను రూపొందించారు. నిధులు ఎక్కడవి ? మీరు చూపించిన ఆదాయ మార్గాలలో ప్రధానంగా రు.400 కోట్లు మద్యపానం మీదనే వేస్తున్నట్లుగా చూపించారంటే ఈ రోజు రాష్ట్రంలో ప్రజలకు బలవంతంగా త్రాగించి, తద్వారా ఖజానా నింపుకోవాలనే దురుద్దేశ్యంతో రోశయ్య గారు బడ్జెట్ ప్రవేశపెట్టినట్లుగా వుంది, అది చాలా బాధాకరం.

ఇది సామాజిక బాధ్యత లేని ప్రభుత్వం, సామాజిక బాధ్యత లేని బడ్జెట్ అని, మద్యపానం మీద ఆదాయం పెంచుకోవడం చాలా దురదృష్టకరమని నేను మనవి చేస్తున్నాను. రోశయ్య గారు చెప్పారు, కొత్త పన్నులు వుండవని. అదే సమయంలో ఆదాయం పెరుగుతుందని చెబుతున్నారు. కేంద్రం ఇచ్చే పన్నుల వాటా ద్వారానే ఈ పెంపు సాధ్యమని అంటే నమ్మలేము. కనబడకుండా పన్నుల వాయింపులు వుంటాయనే అనుమానం నాకు వుందని చెబుతున్నాను. వ్యవసాయ అనుబంధ రంగాలకూ, ప్రణాళిక, ప్రణాళికేతర పద్దులలో ఈ రోజు కేటాయింపులు తగ్గాయి. విద్యుత్ సబ్సిడీ కూడా రు.215 కోట్ల మేరకు కేటాయింపులను తగ్గించారంటే ఉచిత విద్యుత్ పథకానికి ఏ రకంగా తూట్లు పొడవాలని ప్రభుత్వం ఆలోచిస్తోందో గమనించాలని కోరుతున్నాను.

సా. 4.00

అదనంగా వీరు పెద్ద ఎత్తున విద్యుత్ కనెక్షన్స్‌కొత్తవి ఇవ్వబోతున్నామని అంటున్నారు. సబ్సిడీలు తగ్గిస్తున్నారు. కొత్త కనెక్షన్స్ ఇస్తున్నామని అంటున్నారు. ఏ విధంగానూ పొంతన లేని పరిస్థితి బడ్జెట్‌లో చూపించారు. వ్యవసాయం, విద్యుత్, వైద్యం, విద్య, ఉపాధి రంగాలలో నిధులు పెంచినట్లు గొప్పగా చెప్పారు. ప్రతీ ఒకటీ మనం పరిగణనలో తీసుకుంటే ఈ పెంపు ఒక పెంపాఅనిపిస్తుంది. చాలా మంది ఆర్థిక నిపుణులు పెదవి విరుస్తున్నారు. కేటాయించిన నిధులను ఖర్చు చేస్తారా? చేయడానికి అంత వ్యవస్థ ప్రభుత్వ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కి ఉందా? ఇది ఆలోచించవలసిన అవసరం ఉంది. సంక్షేమ రంగాలకు నిధులు పెంచుతున్నామని అన్నారు. రెండు సంవత్సరాలు కోత విధించి దానిని పోలుస్తూ నిధులు పెంచుతామన్నారు. 2004–05, 2005–06వ సంవత్సరంలో వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్స్‌కి విపరీతంగా కోత విధించారు. అప్పటి రేటు చెబుతూ, 2005–06

సంవత్సరానికి వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కి సంక్షేమానికి నిధులు పెంచడం అనేది నిజంగా మోసం అవుతోంది. 82,000 కోట్ల రుణంతో సగటు వ్యక్తి మీద రు.10,000 అప్పుల భారం ఉంది. గత సంవత్సరం బడ్జెట్‌ని ప్రణాళికా సంఘం ఆమోదించింది. ఈ సంవత్సరం ఆమోదిస్తుందన్న విషయం ఈ రోజు ఉంది. స్పోర్ట్స్‌కి తగ్గించడం జరిగింది. ప్రస్తుతం క్రీడలకు విపరీతమైన ప్రధాన్యత ఉంది. మన రాష్ట్రంలో జరిగిన ప్లీనరీ మహాసభ జరిగింది . అది కూడా ఈ క్రీడలకు సంబంధించిన కేంద్రమే. మన రాష్ట్రం అంతర్జాతీయ స్థానంలో ప్రాముఖ్యతను పెంచింది. ఇటీవల అంతర్జాతీయ స్థాయి క్రీడా వసతులను రాష్ట్ర రాజధానిలో ఏర్పాటు చేసుకొన్న పరిస్థితిలో 20 శాతం తగ్గించడం అంటే, ఆ నిధులు ఆ కాంప్లెక్స్‌ల మెయిన్‌టైనెన్స్‌కి సరిపోయే పరిస్థితిలో లేదు. వీరు కేటాయించిన రు.39 కోట్లకు ఈ సంవత్సరం రు.30 కోట్లకు తగ్గించారు. రు.7 కోట్లు ఉద్యోగుల జీతభత్యాలకు పోయే పరిస్థితి ఉంది. ఒక కోటి రూపాయలు హైదరాబాదులోని ఒకటి, రెండు స్టేడియంలకు ఖర్చు అవుతుంది. ఈ క్రీడలకు సంబంధించిన మంత్రిగారు పెద్దలు ఎం.ఎస్.ఆర్ అలిగిపోయిన పరిస్థితి ఉంది. నా డిపార్ట్‌మెంట్‌కి న్యాయం జరగలేదు, నేను మంత్రిగా ఉండి వేస్ట్ అన్న పరిస్థితి ఏర్పడింది. ఈ విషయంలో రోశయ్యగారు ఆలోచన చేయవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. ఈ రోజు రోశయ్యగారు స్వయంగా హెల్త్ మినిస్ట్రీని చూస్తున్నారు. అందులో కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది. గత సంవత్సరం మొత్తం బడ్జెట్‌లో 4.6 శాతం ఉన్న వైద్యశాఖ కేటాయింపులో ఈ సంవత్సరం 3.29 శాతంకి పడిపోయింది. కుటుంబ సంక్షేమ విభాగానికి సంబంధించి రు.20 కోట్లు కోత విధించారు. ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించి ఒక బెడ్‌కి రు.12,000 అయితే, రు.9,000 మాత్రమే ప్రతీ బెడ్ నిర్వహణకి కేటాయించారు. రాష్ట్రంలో అనేక మంది చిదరకి చిన్నారులు గుండె వైద్యం కోసం ఎదురు చూస్తున్న పరిస్థితిలో రు.8 కోట్లు గత సంవత్సరం కేటాయిస్తే, ఈ సంవత్సరం రు.8 కోట్లు , ఇది ఏ విధంగానూ సరిపోయే పరిస్థితి లేదు. బోధనా ఆసుపత్రులకు సంబంధించి వాటిని అప్‌గ్రేడ్ చేయడం కోసం తగిన నిధులు కేటాయిస్తామన్నారు. గుండె ఆపరేషన్లకు సంబంధించి కూడా నిధులు కేటాయిస్తామన్నారు. ప్ర భుత్వం హామీ ఇచ్చింది. ఈ రోజు ఆ హామీ నుండి వెనక్కి పోవడం అనేది అన్యాయం అని

అంటున్నాను. ప్రభుత్వం మాకు ఫరవాలేదు, మీకు సహాయం చేస్తామని చెప్పడం జరిగింది. అన్ని రకాలుగా చేస్తామని చెప్పడం జరిగింది. ఆర్థిక శాఖామాత్యులు సభలోనే ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి ఏ విధంగా నిధులు తీసుకురాబోతున్నారు? ఈ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం లొంగిపోయి ఈనాడు రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టడం జరిగింది. రాజకీయ ప్రాబల్యం కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారుతప్ప కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉంటే వీరు వారి వారి పదవులు కాపాడుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాలు, రాష్ట్ర అప్పుల కోసం, నిధులు కోసం, ప్రాజెక్టుల కోసం కేంద్ర ప్రభుత్వం నుండి ఏ విధమైన సహాయం తీసుకువస్తున్నారో చెప్పవలసిన అవసరం ఉంది. ఇది మూడవ బడ్జెట్. రాష్ట్రానికి బడ్జెట్‌కి సంబంధించి అన్యాయం జరిగింది. ఏమీ చేయలేని నిస్సహాయ పరిస్థితిలో ఉన్నాము. రాష్ట్రంలో గత సంవత్సరం తీవ్రమైన కరువు పరిస్థితి ఏర్పడింది. 816 మండలాలను కరువు మండలాలుగా డిక్లేర్ చేస్తే రాష్ట్ర ప్రభుత్వం నుండి రు.1200 కోట్లు కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరితే, వారిచ్చింది రు.40 కోట్లు. 22.50 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కోరితే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చింది 2.20 లక్షల టన్నులు. తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొని ఉన్నాయి. 8,016 మండలాలు కరువు ప్రాంతాలుగా ప్రకటిస్తే రాష్ట్ర ప్రభుత్వం గిలాగిలా కొట్టుకుంటే ఇచ్చింది ఏమిటి? రెండు సార్లు ప్రకృతి బీభత్సాలు సంభవిస్తే రు.2,400 కోట్లు అడిగాము. కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు, కర్ణాటకకి, అస్సాంకి, ఒరిస్సాకి ఎక్కువగా ఇచ్చింది మన రాష్ట్రానికి ఇచ్చింది వాస్తవంగా ఫస్ట్ ఫేజ్‌లో రు.100 కోట్లు. సెకండ్ ఫేజ్‌లో రు.220 కోట్లు. వారు అడిగింది రు.3,200 కోట్లు. వరద, తుఫాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌కి నష్టం జరిగింది. 12.74 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కావాలని ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రధానమంత్రిగారిని అడిగితే 1.50 లక్షల మెట్రిక్ టన్నులు ఇచ్చారు. బాధితులను పరామర్శించడానికి ప్రధాన మంత్రి రాకపోయినా సుపర్ ప్రైమ్ మినిస్టర్ వచ్చారు. జరిగిందేమంటే, వరద బాధితులకు సహాయం చేయడం కోసం ఏమీ లేదు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి టీమ్స్ వచ్చాయి, వెళ్లిపోయాయి. అయినా మనకు మొండిచేయి చూపించారు. పరిస్థితి ఈ విధంగా విషాదకరంగా ఉంటే ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రిగారు సహాయం చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈనాడు నష్టపరిహారాలకు సంబంధించి, ప్రాజెక్ట్ ఎస్టిమేట్స్‌కి సంబంధించి అనేక మంది కలెక్టర్లు కేంద్ర ప్రభుత్వం నుండి

నిధులు వస్తున్నాయని అనేక ఆశలతో ప్లానింగ్ చేసి ఈనాడు శాశ్వత పునరుద్ధరణ పథకాలు, రీహ్యాబిలిటేషన్ కోసం ప్రణాళికలు రూపొందించారు. అవన్నీ ప్రతిపాదనలు యంఆర్ఓ., యండిఓ., కార్యాలయాల్లో పట్టించుకునే పరిస్థితి లేదు. కేంద్రంకానీ, రాష్ట్రం కానీ ఇచ్చే పరిస్థితి లేదు. ఒక్క కరీంనగర్ జిల్లాలోనే కరువు పనులకు సంబంధించి పనులు చేపట్టిన తరుహత సదరు కాంట్రాక్టర్లకి షుమారు రు.20 కోట్ల వరకూ ప్రభుత్వం బిల్లులు చెల్లించవలసి ఉంది. కరువు వచ్చి పోయిన తరువాత కూడా బిల్లులు ఇచ్చే పరిస్థితి లేదు. యు.పి.ఏ., ప్రభుత్వానికి మన రాష్ట్రం నుండి వెళ్లిన యం.పి.,లు మరే ఇతర రాష్ట్రాల నుండి లేరని , ఇంత పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నుండి వారు ఉన్నా కూడా మనకు ఏ విధమైన సహాయం అందలేదు. కాంగ్రెస్ పార్టీ పరిపాలిస్తున్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర్యంగా ఉన్న ఏకైక రాష్ట్రం. ఈ రాష్ట్రానికి న్యాయంగా రావలసిన నిధులు రావడంలో ఈనాడు ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖామాత్యులు విజయం సాధించారాఅని అడుగుతున్నాను. వ్యవసాయానికి సంబంధించి పరిస్థితి చాలా దారుణంగా ఉంది. రాష్ట్రంలో ఉన్న నల్గొండ, కరీంనగర్ జిల్లాలను మొన్న రెండు రోజులు నేను తిరిగి వచ్చాను. ముఖ్యమంత్రిగారు సభలో చెప్పారు. ఎక్కడైనా వ్యవసాయానికి సంబంధించి రైతాంగాన్ని అడగండి, ఎవరైనా చెబితే మీరు ఏమి చెప్పినా వింటానని వారన్నారు. ఆ మాటలు విని పోలీస్ అధికారులు, అనేక మంది ఉన్న పబ్లిక్ మీటింగ్‌లో రైతాంగాన్ని నేను అడిగాను. ఏ సమస్యా గ్రామీణ ప్రాంతాల్లో ఉండదు అంటే, వారంతా ఎలక్ట్రిసిటి గురించి చెప్పారు. తీవ్రమైన పరిస్థితి ఉందన్నారు. సమర్థించుకోవడం కోసం ఏమైనా చెప్పవచ్చు. విద్యుత్‌కి సంబంధించి రాష్ట్రంలో ప్రధానంగా వెనకబడిన జిల్లాల్లో ఈ సమస్య ఉంది. అటువంటి జిల్లాల్లో ఈనాడు కేంద్ర ప్రభుత్వం నుండి ఏమి తెచ్చారు? మేము అధికారంలో ఉన్నప్పుడు ఎన్.టి.పి.సి.,సింహాద్రి పవర్ ప్రాజెక్ట్ తెచ్చాము. వీరు ఎంత విద్యుత్‌ని ఎక్కడ తీసుకువచ్చారు.

సా. 4.10

ఎంత డబ్బు, అనుమతులను కేంద్రప్రభుత్వం నుండి తెచ్చుకొన్నారు. గ్యాస్ ఆధారిత పవర్ ప్రాజెక్టుల అనుమతి కోసం ప్రయత్నించి, కేంద్రం నుండి అదనంగా తెచ్చుకొన్న పరిసిస్థతులు ఉన్నాయా? కేంద్ర ప్రభుత్వం నుండి ఏ ఏ ప్రాజెక్టులను సాధిస్తున్నారని, ఆ విషయంలో మీరేమి చేస్తున్నారని అడుగుతున్నాను. ఈ రోజ పెద్ద ఎత్తున సాగు జరుగుతోందని, ప్రొడక్షన్ ఎక్కువగా వస్తోందని బడ్జెటు ప్రసంగంలో చెప్పారు. గత సంవత్సరం కరువు ఉన్నప్పుడు ప్రొడక్షన్‌కే గిట్టుబాటుధర లేక అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకొన్నారు. పండించిన పంటలు తమ చేతులతోనే మార్కెటు యార్డుల్లో కాల్చివేసిన పరిస్థితులను మనం చూశాము. నేడు అదనంగా ప్రొడక్షన్ రావడం జరుగుతోంది. గత సంవత్సరం గిట్టుబాటు ధర కోసం కేంద్ర ప్రభుత్వం ఏ రకమైన సహాయం చేసింది. అనాడు వాజపేయి గారి ప్రభుత్వంలో రాష్ట్రానికి సంబంధించిన గిట్టుబాటు ధర కోసం, ఏ రోజుకి ఆరోజు బేరీజు వేసుకొని రైతాంగాన్ని ఆదనుకోడానికి ప్రయత్నం చేశాము.. ఈ ప్రభుత్వం కనీసం అటువంటి ప్రయత్నం కూడా చేయడం లేదు. అలాగే, ఈ రోజు సాగునీటి కోసం పదివేల కోట్ల రూపాయలు కేటాయించినట్లుగా చెప్పారు. ఈ సాగునీటి ప్రాజెక్టుల కోసం కేంద్ర ప్రభుత్వం ఎంత ఇస్తోందో రోశయ్య గారు చెప్పాలి. జాతీయ ఉపాధి హామీ పథకం గురించి చెప్పారు. దీన్ని 8 జిల్లాల్లో పెట్టారు. దీన్ని 14 జిల్లాలకు ఎందుకు విస్తరించరు. పట్టణ ప్రాంతాలను ఎందుకు విస్మరిస్తున్నారు. వంట గ్యాస్ కొరత సృష్టించి కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుంటే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దాన్ని గురించి పట్టించుకోవడం లేదు. కిరోసిన్ కోటాపై కుడా కేంద్ర ప్రభుత్వం కోత విధించింది. దీని విషయంలో ఈ ప్రభుత్వం ఎందుకు ముందుకు వచ్చి తనకు రావాల్సిన వాట గురించి ప్రయత్నించడం లేదని అడుగుతున్నాను. ఆత్మ హత్యలను చేసుకొంటున్న రైతు కుటుంబాలను ఆదుకోడానికి ప్రధాన మంత్రిని తీసుకు వచ్చారు. చెక్కులు వారిచే ఇప్పించారు. దానికి సంబంధించిన సహాయం కూడా కేంద్రం నుండి తెచ్చుకోలేదు. 11వ, 12వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు మనకు రావాల్సిన నిధులను ఎందుకు తెచ్చుకోవడం లేదని అడుగుతున్నాను. ఎస్.సి. లకు సంబంధించిన వర్గీకరణపై తీర్మానం చేసి పంపించాము. దీని విషయమై ఆలోచించరు. దీన్ని యు.పి.ఏ. కోల్డ్ స్టోరేజీలో పెట్టారా, లేక కాంగ్రెస్ కోల్డు స్టోరేజీలో పెట్టారా అని అడుగుతున్నాను. బాసరలో ఐ.ఐ.టి. ఏర్పాటు గురించి మనం తీర్మానం చేసి పంపించాము అది ఏమైంది. నేషనల్ హై వేస్ ని వాజపేయిగారి ప్రభుత్వం ప్రిస్టేజీగా తీసుకొని చేస్తే

..... మేడ్చల్ రోడ్డు, కర్నాటక, బెంగుళూరు రోడ్లను చూడండి. రోడ్డు మధ్యలో తుమ్మ చెట్లు మొలుస్తున్నాయి. వాజ్‌పేయి ప్రభుత్వం ఆలోచన చేసి, రూపకల్పన చేసిన తరువాత వాటిని వీరు పట్టించుకోవడం లేదు. ప్రధానమంత్రి సడక్ యోజనా రాష్ట్రంలో ఉందా, ఎత్తి వేశారా? అడుగుతున్నాను. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వక, ప్రాజెక్టులు ఇవ్వక అన్యాయం చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రానికి ఒక్కటే న్యాయం జరిగింది. అదేమంటే, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్లీనరీని ఏర్పాటు చేయడమేనని తెలియజేస్తున్నాను. ఆంధ్ర ప్రదేశ్ ప్రజానీకం భారీ మెజారిటీతో కాంగ్రెస్‌ని గెలిపిస్తే, ఈ రెండు సంవత్సరాల కాలానికి గాను కాంగ్రెస్ పార్టీ ప్లీనరీని ఇచ్చిందే గానీ వేరేమి ఇవ్వలేదని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు పది సార్లు ఢిల్లీ వెళ్లారు. ప్రధానమంత్రి గారు నాలుగు పర్యాయాలు ఆంధ్ర ప్రదేశ్‌కి వచ్చారు. కానీ రాష్ట్రానికి ఏమిచేశారని అడుగుతున్నాను. అనేక మంది పేర్లను వివిధ పథకాలకు పెడుతున్నారు. ఇందిరమ్మ, స్వర్గీయ రాజీవ్ గాంధీ పేర్లను పెట్టారు. మీరు పేర్లు పెట్టుకోవచ్చు. కానీ అమలు కాని పథకాలకు పేర్లు పెట్టి ఆ పేర్లే వారిని గెలిపిస్తాయని అనుకొంటున్నారు. ఇందిరమ్మ, రాజీవ్‌గాంధీ పేరు పెట్టి పనులేమి చేయకుండా ఎన్నికల్లో ఆ పేర్లు గెలిపిస్తాయని అనుకొంటే వారిని అన్యాయం చేసిన వారౌతారని తెలియజేస్తున్నాను. ఆ పథకాలను సరిగా యింప్లిమెంట్ చేయాలని కోరుతున్నాను. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబునాయుడు గారు విపరీతంగా ప్రచారానికి ఖర్చు చేసుకొంటున్నారని, ఆ ప్రచారానికి ఉపయోగించిన సొమ్ముతో ఉచితంగా విద్యుత్‌ని రైతులకు ఇవ్వవచ్చని అన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తరువాత పబ్లిసిటీ విషయంలో మీరు బడ్జెటు తగ్గించారా. చెప్పండి. అసెంబ్లీ ఎదురుగా ఉన్న రవీంద్రభారతిలో ఒక పెద్ద హోర్డింగ్, మెహిదీపట్నం దగ్గర ఒక హోర్డింగ్, పబ్లిక్ గార్డెన్ వద్ద ఒక హోర్డింగ్ ని అలా ప్రచారానికి ఎక్కువగా ఖర్చు చేస్తున్నారు. ఈ హోర్డింగ్స్‌పై 'ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం' అని ప్రచారం చేసుకొంటున్నారు. ఈ హోర్డింగ్స్‌లో ప్రధాన మంత్రి గారిని ఎంత అవమానం చేస్తున్నారో తెలుస్తుంది. ప్రధాన మంత్రి గారు ఇందిరమ్మ రాజ్యానికి, ఇంటింటా సౌభాగ్యానికి వ్యతిరేకమా. మరి ఆయన ఫొటో ఎందుకు వేయలేదు. మధ్యప్రదేశ్‌లో దిగ్విజయ్ సింగ్ గారు ప్రధాన మంత్రి గారి ఫోటోను బి.జె.పి. వారు అక్కడ వేయకపోతే పత్రికల్లో స్టేట్‌మెంట్ ఇచ్చారు. అక్కడ ఉన్న బి.జెపి. ప్రభుత్వ ప్రధాని ఫోటోను వేయలేదని అన్నారు. రోశయ్య గారు కారులో వెళుతూ వెళుతూ రవీంద్రభారతి వద్ద ఉన్న హోర్డింగ్‌ని ఒక సారి చూడాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం ప్రధానికి వ్యతిరేకమా అని అడుగుతున్నాను. ఇదేనా మీరు ప్రధాన మంత్రిగార్కి ఇస్తున్న గౌరవమని అడుగుతున్నాను.

సౌభాగ్యం గురించి చెప్పారు. అసలు సౌభాగ్యం ఎక్కడ ఉంది. బస్తీల్లోని వారు, రాజశేఖరరెడ్డి గారు చెప్పినట్లు 'సౌభాగ్యం మా ఇంట్లో లేదు గానీ మీ ఇంట్లోకి వచ్చిందా' అని ఒకరిని ఒకరు ప్రశ్నించుకొంటున్నారు. ఎక్కడ సౌభాగ్యం ఉంది, ఎవరింట్లో ఉందని నేను అడుగుతున్నాను. ఉచిత విద్యుత్ ఇస్తామంటే ఓట్లు వేశారు. కోత విధిస్తుంటే పంటలను కాపాడుకోలేని రైతుల ఇళ్లలో సౌభాగ్యం ఉందా, ఆత్మ హత్యలు చేసుకొంటున్న రైతు కుటుంబాల్లో సౌభాగ్యం ఉందా, చేనేత కార్మికుల ఇళ్లలో సౌభాగ్యం ఉందా. వంట గ్యాస్ సిలెండర్ పై వంద రూపాయల సబ్సిడీఇస్తామని ఎత్తివేశారు. వంటగ్యాస్ వినియోగదారుల ఇళ్లలో సౌభాగ్యం ఉందా. బి.సి. విద్యార్థులకు స్కాలర్ షిప్ ఇస్తామని చెప్పి ఇవ్వలేదు వారిళ్లలో సౌభాగ్యం ఉందా. 5 లక్షల ఫీజు రీ ఇంబర్స్ చేస్తామని చెప్పి ఇవ్వనందుకు ఆ బి.సి. విద్యార్థుల ఇళ్లలో సౌభాగ్యం ఉందా. 70వేల ఎస్.సి. ఎస్.టి. బ్యాక్‌లాగ్ భర్తీ చేస్తామని చెప్పారు. ఆ ఆశను పెట్టుకొని మిమ్మల్ని గెలిపించిన నిరుద్యోగ యువకుల ఇళ్లలో సౌభాగ్యం ఉందా. రేషన్ కార్డులు అందని కుటుంబాల్లో సౌభాగ్యం ఉందా చెప్పాలని కోరుతున్నాను. సాగునీటి ప్రాజెక్టుల్లో అనేక ఎకరాల భూములను కోల్పోతున్న గిరిజనుల ఇళ్లలో సౌభాగ్యం ఉందా? ఎ,బి,సి,డి వర్గీకరణ ద్వారా న్యాయం జరుగుతుందనుకొన్న దళితుల ఇళ్లల్లో సౌభాగ్యం ఉందా మీరే చెప్పాలి. ప్రాజెక్టుల క్రింద నిర్వాశితులౌతున్న వారి పునరావాసం కోసం ఈ రోజు రోడ్డెక్కి ఉద్యమం చేస్తుంటే వారిపై లాఠీ ఛార్జీ చేయిస్తున్నారు. ఆ పునరావాసం కోసం అడుగుతున్న బాధితుల ఇళ్లలో సౌభాగ్యం ఉందా చెప్పాలని కోరుతున్నాను. ఒకటి మాత్రం నిజం. సౌభాగ్యమైతే వచ్చింది ఎక్కడంటే, సాగునీటి ప్రాజెక్టులు చేపట్టిన మీ పార్టీ కాంట్రాక్టర్లు, పార్టీ నాయకుల ఇళ్లలోనూ, కోట్లాది రూపాయలను దండుకొంటున్న వారిళ్లలోనూ సౌభాగ్యం వచ్చింది. దాంట్లో అనుమానం లేదని తెలియజేస్తున్నాను.

ఛైర్మన్ :- కిషన్‌రెడ్డి గారు ముగించండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి :- అధ్యక్షా, తెలంగాణా విషయం గురించి చెపుతాను. ఈ విషయంలో, తెలంగాణా భాషలో చెప్పినట్లు మీరు తొండి మాటలు మాట్లడుతున్నారు. తెలంగాణా రాష్ట్ర సమితితో పొత్తు పెట్టుకొని ఎన్నికల్లో గెలిచి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో వాటా పంచుకొని 21 నెలలు గడుస్తున్నా ఇంకా కాంగ్రెస్‌పార్టి తెలంగాణా విషయంలో తన వైఖరి ప్రకటించకపోవడం ఆ పార్టి అనుసరిస్తున్న శిఖండి వైఖరికి నిదర్శనమని తెలియజేస్తున్నాను. తెలంగాణా విషయం ఢిల్లీలో సోనియా గాంధీ దగ్గర ఉందని అంటున్నారు.

సా.4.20

అధ్యక్షా, స్పోర్ట్స్ విషయంలో సంతోష్‌రెడ్డిగారు మాట్లాడుతూ సత్యనారాయణరావు గారు బడ్జెట్ ఎక్కువ కావాలన్నారంటూ కామెంట్ చేశారు. ఆయన స్పోర్ట్స్‌కు కొంత బడ్జెట్ ఎక్కువ యివ్వాలని అడిగారు. ప్రభుత్వం కూడా అదే విధంగా స్పందించవచ్చు. బ్రిటన్ నుండి మనకు ఒక పార్లమెంటరీ సాంప్రదాయం వచ్చింది. ప్రతి మంత్రి తన డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ఎలకేషన్ విషయంలో ఆర్థిక మంత్రితో సంప్రదించి ఎలకేషన్‌ను ఎక్కువ చేయడానికి ప్రయత్నించవచ్చు. సత్యనారాయణరావు గారిని సంతోష్ రెడ్డి క్రిటిసైజ్ చేస్తూ వెళ్లిపోయారు. కేంద్రంలో అర్జున్‌సింగ్ గారు అన్నారు తమ డిపార్ట్‌మెంట్ బడ్జెట్ పెంచవలసిందిగా. మణిశంకర్ అయ్యర్ కూడా కేంద్ర ఆర్థిక మంత్రిని అదే విధంగా కోరారు. నేను కోనేరు రంగారావు గారి దగ్గరకు పోయి నా నియోజకవర్గంలో రింగ్ రోడ్ యివ్వవలసిందిగా అడగవచ్చు. అదే విధంగా రామమోహనరావు గారిని కూడా అడగవచ్చు. Absolutely there is no wrong in asking for more Budget Allocation. అధ్యక్షా, ప్రైమరీ ఎడ్యుకేషన్, హైయ్యర్ ఎడ్యుకేషన్ విషయానికి వచ్చినప్పుడు ఒక విప్లవాత్మకమైన మార్పు వచ్చింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యార్థుల సౌకర్యాలకోసం, సదుపాయాల కోసం హైయ్యర్ ఎడ్యుకేషన్‌లోను, స్కూల్ ఎడ్యుకేషన్‌లోను అనేక అభివృద్ధి కార్యక్రమాలను తీసుకున్నారు. అధ్యక్షా, తమ ద్వారా ఒక విషయం ప్రభుత్వ దృష్టికి, విద్యా శాఖ మంత్రి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. అధ్యక్షా, నా నియోజకవర్గంలోని మన్నెగూడం గ్రామంలో 60 మంది పైగా చదువుకునే విద్యార్థినులు వున్నారు. చాలా రోజులుగా నేను ఈ విషయం చెబుతున్నాను. ఆ రూరల్ విలేజ్‌లో యస్‌యస్‌సి ఎగ్జామినేషన్ సెంటర్ కావాలని అడుగుతే , దానికి ఎన్నో కథలు చెప్పి ఎగ్జామినేషన్ సెంటర్ యివ్వలేము అని అన్నారు ఎగ్జామినేషన్స్ కమిషనర్ సుబ్బారావు గారు. Definitely, he is an incompetent man. ఆ విషయంలో ముఖ్యమంత్రిగారికి రిప్రజెంట్ చేస్తున్నాను. వారిని ఆ పోస్టు నుండి తీసివేయండి. వేరే వారిని వేయండి. 60 మంది విద్యార్థినులకు బస్ సౌకర్యం లేదంటే అక్కడ సెంటర్ వేయలేదు. గరల్స్ ఎడ్యుకేషన్ ప్రోత్సహించడం కోసం మన్నెగూడెం విలేజ్‌లో ఎగ్జామినేషన్ సెంటర్ యివ్వవలసిందిగా కోరుతున్నాను. అక్కడ ఆర్‌టిసి బస్సులు సరిగా వుండవు. వారు 20 కిలోమీటర్ల దూరం పోయి పరీక్షలు వ్రాయడం కష్టసాధ్యం .

హైయ్యర్ ఎడ్యుకేషన్ విషయంలో కామ్రేడ్ చాడా వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రతి కాన్‌స్టిట్యుయెన్సీ లెవెల్‌లో , తాలూకా లెవెల్‌లో డిగ్రీ కాలేజ్ కావాలని అడిగారు. ఇంత వరకు ఏ కాలేజ్ రాలేదు. ఈ బడ్జెట్‌లో అయినా కాన్‌స్టిట్యుయెన్సీ హెడ్‌క్వార్టర్స్‌లో డిగ్రీ కాలేజ్ యివ్వాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా రోశయ్య గారు తమ బడ్జెట్ ప్రసంగంలో పులివెందులలో జెయన్‌టియు ఇంజనీరింగ్ కాలేజ్ యిస్తామని అన్నారు. మెట్‌పల్లి గురించి నేను చెబుతే అందరూ నవ్వుతున్నారు. ఇంతకు ముందు మెట్‌పల్లిలో తిరుమల ఇంజనీరింగ్ కాలేజ్ అనే ప్రైవేట్ కాలేజ్ వుండేది. ఆ తరువాత ఆ కాలేజ్‌ను హైదరాబాదులో పెట్టారు. యస్‌యస్‌సి ఎగ్జామినేషన్ సెంటర్ కావాలంటే చెప్పిన విధంగా రూల్స్ చెప్పకుండా , హైయ్యర్ ఎడ్యుకేషన్ మంత్రిగారు సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. నక్సలైట్ రిమోట్ విలేజ్‌లో వున్న ఇంజనీరింగ్ కాలేజ్‌ని అక్కడ నుండి హైదరాబాదుకు తెచ్చారు. తిరిగి దాన్ని అక్కడ యివ్వాలని కోరుతున్నాను.

హెల్త్‌కు బడ్జెట్ ఎలకేషన్ కొంత తక్కువగా వుంది. రూరల్ ఏరియాస్ విషయంలో శ్రద్ధ తీసుకొని అక్కడ పిహెచ్‌సిలు ఏర్పాటు చేయాలని తమ ద్వారా మనవి చేస్తున్నాను. సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ విషయంలో వంద మంది దాకా హాస్టల్ స్టూడెంట్స్ చనిపోవడం జరిగింది. దానికి రెడ్యానాయక్‌గారు స్పందించారు, ప్రభుత్వం స్పందించింది. హాస్టల్స్‌ను యింప్రూవ్ చేయడం కోసం సంబంధిత వ్యక్తుల మీద చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. వీకర్ సెక్షన్స్ హాస్టల్స్‌లో యింకా భయపడే అవకాశం వుంటుంది. దానిపై చర్యలు తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. అక్కడ పర్సెంటేజ్ ఆఫ్ పాస్ 74.4 శాతం అని చెప్పారు. బాయ్స్ అండ్ గరల్స్ పాస్ స్టేట్ ఏవరేజ్ కంటే ఎక్కువ అయినప్పటికీ , ఈ స్టూడెంట్స్ ముఖ్యంగా ప్రభుత్వంపై డిపెండ్ అయి వుంటారు కనుక వారికి స్పెషల్ క్లాసెస్ పెట్టి, ట్యూషన్స్ పెట్టి యింకా ఎక్కువ మంది పాస్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, బడ్జెట్ ఎలకేషన్ పెంచాలని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ట్రైబల్ వెల్ఫేర్‌కు సంబంధించి ఈ ప్రభుత్వం ఒక గొప్ప నిర్ణయం తీసుకుంది. No eligible S. T student will be denied hostel seat. ఎవరికీ హాస్టల్ సీట్ డెనై చేయము అన్నారు. అదే పాలసీని బ్యాక్‌వార్డ్ క్లాసెస్ విషయంలో, యస్.సి ల విషయంలో మైనారిటీస్ విషయంలో కూడా తీసుకుంటే పేద విద్యార్థినీ విద్యార్థులకు, గ్రామాలలో హాస్టల్ సదుపాయం లేక చదువుకోలేక పోతున్న వారికి మేలు చేకూరుతుంది. ట్రైబల్ స్టూడెంట్స్ విషయంలో తీసుకున్న నిర్ణయం యస్‌సి, బిసి, మైనారిటీస్ విషయంలో, నిరుపేదల విషయంలో తీసుకోవలసిందిగాను , వీరందరికి హాస్టల్స్‌లో అడ్మిషన్స్ వచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలని మనవి చేస్తున్నాను.

మైనారిటీస్‌కు సంబంధించి రిజర్వేషన్స్ యిచ్చినందుకు ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. తప్పకుండా ప్రభుత్వం సుప్రీంకోర్టులో గెలిచే అవకాశం వుంది. గెలవనట్లయితే కాన్‌స్టిట్యూషనల్ ఎమెండ్‌మెంట్ తెచ్చి అయినా సరే వారికి యిచ్చే విధంగా గ్యారంటీ యివ్వాలని కోరుతున్నాము.

రాజీవ్ యువశక్తి పథకం ద్వారా రుణాలు యిచ్చే విషయంలో ప్రభుత్వం ఎంత కృషి చేసినా బ్యాంకర్స్ ముందుకు రావడం లేదు. కొలేటరల్ సెక్యూరిటీ, యితర సెక్యూరిటీస్ అడుగుతున్నారు. యూత్‌ను ఎంకరేజ్ చేయడం కోసం , బ్యాంకర్స్ లోన్స్‌ను అన్నింటిని గ్రౌండ్ చేసే విధంగా చూడాలని, ఆ విధంగా ప్రభుత్వం హామీ యివ్వాలని కోరుతున్నాను.

ఇండస్ట్రీస్ విషయంలో ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక ఫ్రెండ్లీ ఎట్మాస్ఫియర్ కనబడుతోంది. ఇక్కడ యిండస్ట్రీస్ ఎస్టాబ్లిష్ చేద్దాము అనే భావం ఎంటర్‌ప్రెన్యూర్స్‌లో వచ్చింది. దానికి నిదర్శనం మన పొరుగున వున్న కర్నాటకకు పోవలసిన ' ఫ్యాబ్ సిటీ' యిక్కడకు రావడమే. 20 వేల ఎంప్లాయీస్‌తో ఆదిదాస్ కంపెనీ, ఐటి రంగం కూడా యిక్కడకు వచ్చింది.

Perhaps this is definitely great achievement for Dr. Y.S. Rajasekhara Reddy Government for the reason he has given stable Government. But for Dr. Y.S. Rajasekhara Reddy and Sri Kumaraswamy this has come to this City. నేను ఒక న్యూస్ ఐటం చూశాను. కర్నాటకలో కుమార స్వామి యొక్క అన్‌స్టేబుల్ గవర్నమెంట్ వుంటే, యిన్వెస్టర్ అక్కడికిపోడు.-ఈ గవర్నమెంట్ స్టేబుల్ గవర్నమెంట్ కనుక ఫ్యాబ్ సి టీ యిక్కడికి వచ్చిందని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, హ్యాండ్‌లూం యిండస్ట్రీ గురించి బడ్జెట్‌లో ప్రస్తావించారు.

ఛైర్మన్: త్వరగా ముగించండి.

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, పవర్ సెక్టార్ విషయంలో ఎంతమంది ఏ రకంగా క్రిటిసైజ్ చేసినా , దానికి గోల్డెన్ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ అవార్డ్ వచ్చింది. పవర్ సెక్టార్‌ను ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి పర్‌ఫెక్ట్‌గా హ్యాండిల్ చేస్తున్నారు. దానికి ఈ అవార్డు రావడమే నిదర్శనం . పవర్ సెక్టార్ గణనీయంగా అభివృద్ధిని సాధించడమే కాకుండా రైతులకు సంతృప్తికరంగా పవర్ యిస్తున్నందుకు అభినందిస్తున్నాను.

కల్చరల్ ఎఫైర్స్ విషయంలో రవీంద్ర భారతిని రిన్నొవేట్ చేస్తామన్నారు. ఇప్పటివరకు నెగ్లెక్ట్ చేశారు. ఫండ్స్ ఎలకేట్ చేసినందుకు మళ్లీ ఒకసారి అభినందిస్తున్నాను.
సా. 5.40

( గౌరవ ముఖ్యమంత్రి హస్‌లోకి వస్తూ కనబడ్డారు )

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో వున్నందున నా నియోజక వర్గానికి సంబంధించిన ఇంజనీరింగ్ కాలేజ్ విషయం మరొకసారి ప్రస్తావించదలచాను. ఫైనాన్స్ మినిస్టర్ గారు తమ బడ్జెట్ ప్రసంగంలో పులివెందులలో జెయన్‌టియు ఇంజనీరింగ్ కాలేజ్‌ని యిచ్చే విషయం ప్రస్తావించారు. ఆన్ పార్ మెట్‌పల్లిలో కూడా యింజనీరింగ్ కాలేజ్ యివ్వవలసిందిగా అడుగుతున్నాను.రూరల్ నక్సలైట్ జోన్ అయిన మెట్‌పల్లిలో వున్న తిరుమల ఇంజనీరింగ్ కాలేజ్‌ని గత ప్రభుత్వం కొందరు పెద్దలకు లాభం చేయడం కోసం హైదరాబాదుకు షిఫ్ట్ చేసింది. చాలా సార్లు సభ దృష్టికి, ముఖ్యమంత్రి దృష్టికి, టెక్నికల్ ఎడ్యుకేషన్ మినిస్టర్ దృష్టికి తీసుకువచ్చాను. రూల్స్, రెగ్యులేషన్స్ అని ఏమీ చెప్పకుండా , పులివెందులకు యిచ్చినట్లు సర్కార్ కాలేజ్ యివ్వకపోయినా, ఈ తిరుమల కాలేజ్‌ని తిరిగి మెట్‌పల్లిలో పెట్టవలసిందిగా కోరుతున్నాను. హైదరాబాదు నుండి కాలేజ్ ఎత్తివేసి మెట్‌పల్లిలో యివ్వకపోతే నా నియోజకవర్గానికి అన్యాయం చేసిన వారు అవుతారు. The licence has been given to start the College at Metpally and therefore, the College has to be given to Metpally.

ఇది పూర్ పీపుల్ ఓరియెంటెడ్ మరియు ప్రజలకు నిజమైన మేలు చేసే బడ్జెట్. పూర్ పీపుల్‌కు, వీకర్ సెక్షన్స్‌కు లాభం కలిగించే బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన రోశయ్యగారికి, ముఖ్యమంత్రి గారికి నా అభినందనలు. వారిని కాంప్లిమెంట్ చేస్తున్నాను. ఫైనల్‌గా నా యొక్క మెట్‌పల్లి నియోజకవర్గాన్ని ఎడాప్ట్ చేసుకోవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. మొట్టమొదట మెట్‌పల్లికి మునిసిపాలిటీ హోదా యిచ్చారు. డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ టేకప్ చేశారు. ముఖ్యమంత్రిగారు రాజీవ్ పల్లెబాట సందర్భంగా అక్కడికి వచ్చినప్పుడు మొట్టమొదటి రెవిన్యూ డివిజన్ చేస్తామని అన్నారు. ఈ బడ్జెట్‌లో చేయాలని ఆర్థిక మంత్రిగారిని కోరుతూ, మరొకసారి వారిని అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను, నమస్కారం .

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి (రామన్నపేట): అధ్యక్షా, రోశయ్య గారు షడ్రసోపేతమైన వంటకాలను వడ్డించినట్లు ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. దీనిలో ఏమాత్రం లొసుగులకు, విమర్శలకు తావు లేదు. ఎవరైనా లొసుగులకోసం దీనిలో చూస్తే అది వారి దృష్టిలోపం తప్ప మరొకటి కాదు. సర్, మన పూజ్య నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారు నుడివిన మాటలు I believe in the greatest good of the greatest number. అంటే అత్యధిక సంఖ్యాకులకు అత్యంత మేలు చేకూరాలని అన్నారు. ఈ బడ్జెట్ అదే. ఎవరినీ వదలకుండా , ఏ తరగతులను, కులాలను, గ్రామాలను, పట్టణాలను వదలకుండా అందరికీ లాభం చేకూర్చే బడ్జెట్ ఇది. తొలిసారిగా మన ఆంధ్రప్రదేశ్‌లో యిటువంటి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇది సమతుల్యమైన బడ్జెట్. గాంధీగారి కలలను సాకారం చేసే బడ్జెట్. ఇందిరమ్మ ' గరీబీ హటావో' ఉద్యమానికి ఊపునందిస్తున్న బడ్జెట్. అధ్యక్షా, మన జనాభాలో 70 శాతం మంది గ్రామాలలో నివశిస్తున్నారు. అందులో పరోక్షంగా గాని, ప్రత్యక్షంగా గాని అందరూ వ్యవసాయం మీద ఆధారపడిన వారే. వారికి మేలు చేకూర్చాలనే వుద్దేశంతో ఎన్నడూ లేని విధంగా వారికి కావలసిన రెండు అతిముఖ్యమైన కరెంట్, సాగునీరు, నీటి విషయంలో రాజశేఖర రెడ్డి గారు అత్యంత ప్రాముఖ్యతనిచ్చి , వాటికోసం ఎంత ఖర్చయినా ఫరవాలేదని కేటాయింపులు చేయడం జరిగింది. అధ్యక్షా, తమకు తెలుసు, రాజశేఖర రెడ్డిగారు పదవిలోకి వచ్చిన మొదటి రోజే, ప్రమాణస్వీకారం చేసిన వెంటనే ఉచిత కరెంట్ ఫైల్‌పై సంతకం చేయడం జరిగింది. రు. 1200 కోట్ల రూపాయల విద్యుత్ బకాయిలను మాఫీ చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ వారన్నారు ' ఇది అయ్యేదా, పొయ్యేదా? ఉచిత కరెంట్ యిస్తారా? వరల్డ్ బ్యాంక్ వారు యివ్వనిస్తారా? ఇది జరిగేది కాదు' అన్నారు పాపం . ఉచిత కరెంట్ యిచ్చిన తరువాత ' ఎట్లా యిచ్చారో అర్థం కావడం లేదు. ఉచిత కరెంట్ యిచ్చే సమస్యే లేదు. వీరు యివ్వలేరు' అన్నారు. మేము ఉచిత కరెంట్ యిస్తున్నాము, వారు చూస్తున్నారు. ఆ తరువాతేమో ' ఈ కరెంట్ సరిగా నడవదు. క్వాలిటీ కరెంట్ యివ్వలేరు. కాబట్టి కరెంట్ తీగల మీద బట్టలు ఆరవేయడానికే అవి పనికివస్తాయి' అన్నారు. చాలా సంతోషం . నేను ఈమధ్య పాదయాత్ర చూశాను అధ్యక్షా. ఆ పాదయాత్రలో దయాకర్‌రావు గారు వీల్ ఛెయిర్‌లో వస్తున్నారు పాపం . అంతకుముందే వారన్నారు ' ఈ కరెంట్ తీగల్లో కరెంట్ లేదు. షాక్ కొ ట్టదు. బట్టలు ఆరవేయడానికే పనికివస్తుంది' అన్నారు. వారు కరెంట్ తీగలు పట్టుకోవడానికి ప్రయత్నించినప్పుడు కాలు ఫ్రాక్చర్ అయిందని అందరూ అనుకుంటున్నారు. దయాకర్‌రావుగారు, సుబ్బారాయుడు గారు అన్నది ఏమంటే ' మా ప్రభుత్వం రోజుకు 9 గంటలు కరెంట్ యిచ్చింది. తొమ్మిది గంటలు నిలకడగా యిచ్చాము. మీరు యిచ్చేది రోజుకు ఏడు గంటలే. అంటే రోజుకు రెండు గంటలు తక్కువ యిస్తున్నారు. ఆ రెండు గంటలు రోజుకు తక్కువ యిచ్చినందువల్ల రు. 500 కోట్లు గవర్నమెంట్‌కు ఆదా అవుతున్నాయి' అని చెప్పారు. ఈ వాదన నాకు అర్థం కాలేదు. కేశవులు గారు చాలా ఉదార స్వభావంతో ఒక మాట అన్నారు ' మీరు ఉచిత కరెంట్ యిచ్చారు కాని కెపాసిటర్స్ యివ్వలేదు. వాటిని కొనే శక్తి ప్రజలకు వుందా? కాబట్టి కెపాసిటర్స్ కూడా కొనండి' అన్నారు. మరొక ఆయన అన్నారుకదా 'మోటర్స్ కూడా కొనండి' అని. ఏమిటి, తమాషానా? అవహేళన చేయడం కాదా? మీరు కరెంట్ ఉచితంగా యివ్వరు. దయాకరరావు గారు అంటారు కదా ' మా కాలంలో ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోయిన 24 గంటల్లో వారికి యివ్వలేకపోతే ఏ.ఇ. లను సస్పెండ్ చేశాము' అని. అబ్బ, అబ్బ, ఏమి చేశారండీ? యంపి ల్యాడ్స్ క్రింద యిచ్చిన ఫండ్స్‌ను మేము ట్రాన్స్‌ఫార్మర్స్‌కు పెట్టాము. చిన్న చిన్న వాటికి, వైర్స్, పోల్స్ యిప్పుడు ఎవరూ కొనడం లేదు. అన్నీ ప్రభుత్వం యిస్తోంది. ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఒక తీరు, దిగిపోయిన తరువాత ఒక తీరుగా మాట్లాడడం సమంజసం కాదు.

సా.5.50

అధ్యక్షా, ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు జలయజ్ఞం పేరుతో రూ.46 వేల కోట్లు వెచ్చించి, 26 ప్రాజెక్టులను పూర్తి చేయాలని నిర్ణయించుకున్నారు. దానిని కూడా అపహాస్యం చేశారు. ఆ, ఏదో ఊరికే అంటున్నాడు, డబ్బు ఎక్కడిది అన్నారు. అది మొదలు పెట్టేక ఎందుకు చేస్తున్నాడంటే కమిషన్ల కోసమే అని, వేల కోట్లు డబ్బు తింటున్నారు మొదలు కాదు అన్నారు. తీరా మొదలు పెట్టాక కేంద్రం వీరికి పర్మిషను ఇస్తుందా? ప్రజలు ఒప్పుకోకూడదు అంటూ ముంపు గ్రామాల వారిని రెచ్చగొట్టడం. మేము జలయజ్ఞం పెడితే, వారు జల సాధన అని తిరిగి వచ్చారు. కాపీ. దానికి దేవేందర్‌గౌడ్ గారు నాయకత్వం. తిరిగి వచ్చేరు, చాలా సంతోషం. తిరిగి వచ్చేక చంద్రబాబు నాయుడు గారు ఏమన్నారంటే మా పాదయాత్ర ప్రజల కోసం, కాంగ్రెసు వారి

పాదయాత్ర పదవి కోసం అని. దేనికోసమో వాళ్లే అర్థం చేసుకోవాలి. చిన్న సామెత ఉంది రష్యాలో. జార్ చక్రవర్తి ఉన్నపుడు ఈస్టర్ పండుగకు అందరినీ పిలిచేవాడు. తరగతుల వారీగా, తాహతు ప్రకారం వారికి డ్రింక్సు ఇచ్చేవారు. జార్ చక్రవర్తి తాగేది లక్ష రూపాయల విలువైన బాటిల్. మిగతా వాళ్లకిచ్చేది తగ్గుతగ్గుతూ వచ్చేసరికి సామాన్యుడికి ఓడ్కా ఇచ్చేవారు. చక్రవర్తి అంటే ఇట్లా ఉండేది, మా ఖర్మ అని. తర్వాత బోల్షివిక్ పార్టీ లెనిన్ నాయకత్వంలో వచ్చింది. అక్టోబరు రివల్యూషనుకి పిలిచారు ప్రజల్ని. మళ్లీ కూర్చున్నారు అదే రీతిగా లెనిన్, పోలిట్ బ్యూరో సభ్యులు. మళ్లీ లెనిన్ తాగుతున్నాడు అదే డ్రింక్. సామాన్యుడికి ఓడ్కా వచ్చింది. ఒకడు అడిగేడు. 'మనం ఏమో అనుకుంటున్నాం, జార్ ఏది తాగేడో లెనిన్ కూడా అదే తాగుతున్నాడు.' His neighbour said, "You bloody fellow, you don't know the difference. Czar was drinking for his own pleasure, whereas our comrade is drinking for our pleasure" అన్నాడు. ఇట్లా ఉంది వీరి వ్యవహారం. This is with no ill-feeling, Narsimhaiah Garu.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, లెనిన్ ఫొటోతో చాలా కథలున్నాయి. మా పిల్లలకు కూడా ఎల్‌కేజీలో చాలా ఇచ్చాను. మరి పురుషోత్తమరెడ్డి గారికి ఈ కథ ఎక్కడ దొరికిందో తెలియదు. చెబితే చెప్పారు గానీ రోశయ్యగారు పాలపీకల్లో తాపిస్తున్నారని కేశవ్ గారు చెబుతున్నారు.

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి : ఇందులో బాధ పడాల్సింది లేదు. ఇది జరుగుతోంది. క్రెమ్లిన్‌లో ఉన్నారు వాళ్లంతా. జార్ చక్రవర్తితో అదే ప్రొటోకాల్. నేను అంతా తెలుసుకున్నాను. ఏది ఏమైనప్పటికీ 71 లక్షల ఎకరాలు సాగులోకి వస్తున్నాయి. 21 లక్షల 32 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించడం జరుగుతుంది. చిన్న నీటి వనరులను కూడా చేపట్టడం జరుగుతుంది. లక్ష్మయ్య గారికి ఒకటే మనవి చేస్తున్నాను. వారి నియోజకవర్గం, నా నియోజకవర్గం పక్కపక్కనే ఉంటాయి. దేవాదుల 3వ ఫేజ్ వస్తే గాని మాకు నీళ్లు రావు. మంత్రి అయిన నీవే నీళ్లు తెచ్చుకోలేకపోయావు అంటే, పక్కనే మంత్రిని పెట్టుకుని నువు తెచ్చుకోలేదని నన్ను అంటున్నారు. మరాఠీలో ఒక సామెత ఉంది. '' పహలే పటావా, బాద్‌మే విఠోబా '' అంటే మొదలు కడుపు, అంటే తిండి, తర్వాత విఠోబా దేవుడు అని. మొదలు మనది చూడాలి అని.

ఇంతకంటె మంచి బడ్జెట్ ఎక్కడ వస్తుంది? ఎవరినీ వదలకుండా అందరికీ అన్ని సౌకర్యాలూ ఇచ్చేది ఇది. ఇందిరమ్మ పథకం కింద 3 సంవత్సరాల లోపున ఇళ్లు లేని వారందరికీ ఇళ్లు కట్టి ఇవ్వాలని ఎవరినీ వదలిపెట్టకుండా ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఇస్తున్నాము. గతంలో మరుగుదొడ్ల పేరు మీద తిన్నవాళ్లున్నారు. ఇప్పుడు అది జరగదని అనుకుంటున్నాను. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి. త్రాగునీటి సౌకర్యం. మురుగు కాల్వలు. ప్రతి గ్రామానికి విద్యుత్ సౌకర్యం. అంగన్‌వాడీలు. ఏ ఆసరా లేని వృద్ధులు, వికలాంగులు, వయోవృద్ధులైన చేనేత కార్మికులు, భర్తలను కోల్పోయిన మహిళలకు పింఛన్ల పంపిణీ. ఇది కాక గ్రామీణ హామీ పథకం కింద 100 రోజులపాటు పని. ఇంకేం చేయాలి? పూర్వం ఎవడో అన్నాడట. ఇంత చేసినా వాడికి నచ్చలేదు. అమ్మ పెట్టే రెండూ కావాలని. ఎంతసేపూ తినకపోతే, రెండు వేసింది. అప్పుడు ఆగేడు. అట్లాగే వాతలు పెడితే సంతోష పడేట్లున్నారేమో గాని ఇంకేమి చేయాలి చెప్పండి. ఎవరికి మిగిలిపోయింది? వృద్ధులకు, వితంతువులకు పింఛను. కావలసిన అన్ని సౌకర్యాలూ ఇచ్చిన తర్వాత ఇంటర్నల్ రోడ్సు. ఇది కాక మీరు ఇంతకు ముందు ఎప్పుడు మాట్లాడినా డ్వాక్రా, డ్వాక్రా అనేవారు చంద్రబాబు నాయుడు గారు. అప్పుడేమి ఇచ్చారు? మీటింగ్సుకు పిలవడానికి పనికి వచ్చింది. ఇప్పుడు పావలా వడ్డీకి ఇస్తున్నామా లేదా? ఈ సంవత్సరం 2,200 కోట్ల రూపాయలు ..

(తెలుగుదేశం పక్షం నుంచి అంతరాయం)

1 లక్షా, 40 వేల వికలాంగులకు రూ.9.6 కోట్ల సహాయం. అంటే ఎవరినీ వదలిపెట్టకుండా ఎవరు ఏ ప్రాంతంలో ఉన్నా అందరికీ అన్ని సౌకర్యాలూ కల్పించడం జరిగింది.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం) : పురుషోత్తమ రెడ్డి గారూ, ఇవన్నీ మన రాష్ట్రంలోనే జరుగుతున్నాయా?

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి : ఇది మన రాష్ట్రంలోనే జరుగుతోంది. కాని మీరింకా చంద్రలోకంలోనే ఉన్నారు. కాబట్టి మీకు కనబడవు. చంద్రబాబు నాయుడు గారన్నారు, ఈ మధ్య 5 సంవత్సరాలు సరిపోవట పూర్తిగా పని చేయడానికి. అందుకే 2020 విజన్ పెట్టారట. అంతవరకూ ఆయన్ని ఉంచలేదట. లేకపోతే ఇవన్నీ తను ఆలోచించినవే నని,రాజశేఖర రెడ్డి గారికి ఎక్కడివి అంటున్నారు. ఇవన్నీ నా ఐడియాస్, మళ్లీ నన్ను ఎన్నుకుంటే, చేసే వాడిని అన్నాడు ఈ మధ్య. మీ మాదిరిగా మేము చేయకుండా ఉంటామంటున్నారు. కిలో 2 రూ. బియ్యం అన్నారు. చేశారా? మధ్యలో పోయింది. హార్సుపవర్ కి రూ.50 అన్నారు. ఇచ్చారా? సారా నిషేధం అన్నారు. ఛఛ కాదు, మద్య నిషేధం అన్నారు. ఎన్‌టి రామారావు గారు మద్య నిషేధం అందరికీ అంటే బాగుండదు, కొందరు పురుషోత్తమ రెడ్డి లాంటి వృద్ధులున్నారని వాళ్లకు అలవాటు ఉండవచ్చని, డాక్టర్సు ప్రిస్క్రిప్షన్ చేస్తే వాళ్లు తాగవలసి వస్తుంది.

సా . 6 . 00

ఆ తరువాత బాలింతలకు అవసరం . వారికి కూడా బ్రాందీ ఇస్తారు . క్రైస్తవులకు వైన్ అవసరం అని పాపం ఆయన పర్మిట్ ఇస్తామని చెప్పారు . ఈ మహానుభావుడు అది కూడా వద్దు సంపూర్ణ మద్య నిషేధం అని ఇది కూడా తీసివేశారు . రామారావుగారు అటు జరగగానే వెంటనే ఫుల్ మద్యపాన నిషేధం ఉన్నా కూడా బాగ్‌పైపర్ సీసాలు ఏ గ్రామాలలో కూడా లారీలకొద్దీ అమ్మారు గాని తక్కువగా అమ్మలేదు . ఇవన్నీ చేసి మమ్ములను అంటే, మీరు తప్పు ఒక్కటయినా గుర్తించాలి . మీరు పెసరచేలో పోగొట్టుకుని తప్పెటికలో దేవులాడితే ఏం లాభం ? దొరకదు .

(అంతరాయం )

శ్రీ కె . రోశయ్య : అధ్యక్షా, ఆయనకు ఎలాట్ చేసిన సీట్లో ఆయన ఉన్నారు . ముందు సీట్, ముందు సీట్ అడ్డుకుంటాయా ? మీ ముందు సీట్లో ఒకాయన, వెనుక సీట్లో ఇంకొకకాయన ఉంటే వారికి అభిప్రాయబేధం ఉందా ?

శ్రీ కె . కళా వెంకట రావు (ఉణుకూరు): రాజశేఖర రెడ్డిగారు పవర్‌లోకి వచ్చే వరకు మేము స్నేహితులము . పవర్‌లోకి వచ్చిన తరువాత దూరం అయ్యాము అన్నారు . దగ్గర అయితే మాకు అభ్యంతరం లేదు గానీ మమ్ములను తిట్టవద్దు .

శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి : మీకు దగ్గరగా ఉన్న బిజెపి వారు పాపం సంఖ్య ఎంత తగ్గిపోయింది, క్షీణించిపోయారు . మీ దగ్గరకు వస్తే మా పని అంతే అవుతుంది . చంద్రబాబుగారు ఎప్పుడు మాట్లాడినా ఫార్ములా వన్ తీసుకుని వచ్చి తీరతాను అన్నారు . మీరు పోయారు, అనుకున్న దానిని తీసుకుని రాలేకపోయారు . మనం అన్నదానిని రెండు సంవత్సరాలలో ఫ్యాబ్‌సిటీ వచ్చింది . ఆడిడాస్ ఫ్యాక్టరీ వచ్చింది . వోక్స్ వ్యాగన్ పోయింది అని గొడవ చేసినా వాళ్లు వస్తుంది, విశాఖలో పెడతామని అంటున్నారు . గార్మెంట్స్ ఫ్యాక్టరీలు వస్తున్నాయి . ఇన్ని చేసినా ఏమీ కనిపించడంలేదా ? రాజశేఖర రెడ్డిలో ఆ లోపం ఉంది, ఈ లోపం ఉందని అని చెప్పడం తప్ప మన రాష్ట్రానికి జరిగే మంచి చెడు ఆలోచించారా ? మా మిత్రులు ఈ మధ్య కొంచెం దూరం అవుతున్నారు గానీ వారికి కొంచెం కోపం వస్తున్నది . కోపంలో

సరైన అవగాహన ఉండదు . దయచేసి మా మిత్రులు కోపం తగ్గించుకుంటే అందరికీ మేలు జరుగుతుందని భావిస్తున్నాను . ఇది కామ్రేడ్స్ కానీ, ఎవరన్నా కానీ మా మిత్రుల గురించి చెబుతున్నాను . ఈ పనులు నెమ్మదిగా, నిలకడగా తప్పటడుగులు లేకుండా పూర్తి చేస్తారనే నమ్మకం ఉంది .

మన తెలుగు భాష గురించి మొన్ననే మన చీఫ్ జస్టిస్ సింధీగారు మాట్లాడుతూ హిందీలో మాట్లాడారు . ఎందుకు మాట్లాడాను అంటే నా మాతృభాష హిందీ కాబట్టి మాట్లాడాను . ఇంతకుముందు మాట్లాడిన వక్తలు ఇంగ్లీషులో మాట్లాడారు . దాని బదులు వారి మాతృభాషలో మాట్లాడితే బాగుంటుంది . కోర్టులలో, ఆఫీసులలో అంతా తెలుగులోనే కార్యకలాపాలు జరిగితే సామాన్యుడికి అర్థం అవుతుందని ఆయన చెప్పారు . ఎంత మంచి సలహా ఇచ్చారు . మనం ఇంతవరకు చేయలేకపోతున్నాము . ఎప్పటినుండో అనుకుంటున్నాము . మన ప్రథమ స్పీకర్ విశాలంధ్ర వాది . తెలుగులో మాట్లాడితే అది, ఒకడు తెలుగును టెలుగు పేపర్ తేరా అంటారు . హిందూ అనేదానికి హిండూ అంటారు . ఈ రకంగా ఉంటుంది కాబట్టి తెలుగును ఆంగ్లేయుడు అయిన బ్రౌన్ ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ అన్నారు . కన్నడ మాతృ భాష అయిన శ్రీకృష్ణదేరాయలు దేశభాషలందు తెలుగులెస్స అన్నారు . ఈస్ట్ కవి ఎవిరీ సిటిజెన్, ఎవిరీ సివిలైజ్డ్ నేషన్ స్పీక్స్ ఇన్ ఇట్స్ ఓన్ మదర్‌టంగ్ అన్నారు . ఇంత అన్నా ఎందుకు వెనక్కు పోతున్నాము ముఖ్యమంత్రిగారికి ఉంది, ప్రతిపక్ష నాయకుడికి అభిమానం ఉంది . కాని అంత పట్టించుకోవడంలేదు అని ఇప్పుడైనా చెప్పాల్సిన అవసరం ఉంది . ఇంటికి పోతే చిన్నపిల్లలు అప్పుడే పుట్టినవాడు మమ్మీ, డాడీ అంటాడు . మనకు తెలుసు మమ్మీ అంటే పార్థివ శారీరాన్ని రసాయనం పూసి ప్రిజర్వ్ చేయడం . డాడీ అంటే బహుశా డాడ్ అంటే పనికిరాని వాడు అని అర్థం . దీనికంటే అమ్మ, నాన్న అంటే ఎంత అందంగా ఉంటుంది ? ఇంగ్లీషు నేర్చుకోకపోతే నష్టపోతాము, ఇంగ్లీషు కూడా నేర్వాలి గానీ తెలుగు అసలు మర్చిపోయి ఇంగ్లీషువైపు చూడడం మంచిది కాదు . ముఖ్యమంత్రిగారు దీనిపై శ్రద్ధ తీసుకోవాలి కోరుతున్నాను .

ఇక సినిమాల దుష్ప్రభావం చెప్పేది లేదు . అందరం చూస్తున్నాము . ప్రధానమంత్రి ప్రథమ దేశద్రోహి, ముఖ్యమంత్రి ఆయన సీటు ముందుంటారు . హోంమినిస్టరు అవతల వారితో కలిసి ఉంటారు . స్మగ్లర్స్ అందరూ రాత్రి కాగానే మందు త్రాగుతారు . నేను మార్చివేస్తాను బామ్మర్ది అంటాడు . ఏమిటి ఇదంతా ? హీరోయిన్స్ మా కాలంలో అంజలీదేవి, రాజసులోచన వాళ్లందరూ ఉన్నా కానీ బట్టలు ఒక ఇంచ్‌కూడా పైకి లేవలేదు . అమ్మాయిలు పేలికలు కత్తిరించి అవి తీసుకునిపోయి కుట్టించుకుని ఎందుకు ఎగురుతున్నారు . ఇప్పుడు బికినీలు కూడా పోయాయి . ఇది ఎందుకు ఎలా చేస్తున్నారు ? దీనికి తోడు హింస కూడా పెరిగిపోతున్నది . పాటలు చూస్తే ఒకపాట ఉదాహరణకు నాలోనే నువ్వు, నాతోనే నువ్వు , నా చూపులో నువ్వు, నేనంతా నువ్వు, నా పెదవిపైన నువ్వు, నా మెడవంపులో నువ్వు, నా గుండెమీద నువ్వు, నా వొళ్లంతా నువ్వు, ఇది ఎట్లాగండీ ?

( అంతరాయం )

ఇది బడ్జెట్ మీదనే మాట్లాడుతున్నాను . బడ్జెట్ మీద ఏమన్నా మాట్లాడవచ్చు . ఇవి పాటలు . మా మిత్రుడు సత్యనారాయణ ఉంటే బాగుండేది . ఆయన సినిమాటోగ్రఫీ మినిస్టరుగా ఉన్నారు . సెన్సారు వారు, ప్రభుత్వం దీనిని పట్టించుకుంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను . మన శాసనసభ విషయం తుదిగా మాట్లాడుతున్నాను . నేను కొంత కాలంగా చూస్తూ వస్తున్నాను . సభలో లేనప్పుడు కూడా 1952 నుండి చూస్తున్నాను . కాశీనాధ రావు వైద్య అని స్పీకరుగా ఉన్నారు . ఆయన లేచి నిలబడి అయామ్ ఆన్ మై లెగ్స్ అంటే అందరూ కూర్చునేవారు . అట్లా వుంది . స్పీకరుగారికి గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందా లేదా ? సభా నాయకుడు అంటే ఎంతో గౌరవం ఇచ్చేవాళ్లము . ప్రతిపక్ష నాయకుడు అంటే ఎంతో గౌరవం ఇచ్చేవాళ్లము . అలాంటిది గోల, ప్లే కార్డులు పట్టుకుని ఎర్రరంగు, పచ్చరంగు, మూడు రంగులు ఇవన్నీ నిషేధించాలి .

సా.6.10

బయట ఎన్ని పార్టీలతో ఎన్ని ఎఫిలియేషన్స్ వున్నప్పటికీ, అవన్ని సభలో మరచిపోయి, కేవలం ఒక శాసన సభ్యుడిగానే ఇక్కడ భావించే రోజు రావాలి. దాని మీద కొంచం కఠినంగా వుండాలని కోరుతూ, నాకు మాట్లాడేందుకు ఈ సమయాన్ని కేటాయించినందుకు గాను తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి డి.కె.అరుణ (గద్వాల) : అధ్యక్షా, గౌరవనీయులైన ఆర్థిక శాఖా మంత్రి రోశయ్య గారు ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తూ, సాగునీటి ప్రాజక్టులకు అత్యధిక నిధులను కేటాయించి, మిగిలిన రంగాలను కూడా నిర్లక్ష్యం చేయకుండా తగిన ప్రాధాన్యతలను కల్పించడం జరిగింది. బడ్జెట్ ప్రవేశపెట్టడంలోనే తనదైన ప్రత్యేకతను చాటుకున్నారు, ఇంత మంచి బడ్జెట్ ప్రవేశపెటినందుకు మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మొట్టమొదటగా వ్యవసాయానికి సంబంధించి, మన రాష్ట్రంలో 70 శాతం మంది ప్రజలు వ్యవసాయం పైననే ఆధారపడి జీవిస్తున్నారు. రైతే దేశానికి వెన్నెముక అనే నానుడిని సార్థకం చేస్తూ, రైతు సంక్షేమమే రాష్ట్ర సంక్షేమమని భావించి వ్యవసాయాభివృద్ధికి పెద్ద పీట వేయడం హర్షదాయకం. పాలమూరు జిల్లా తెలంగాణాలోనే వెనుకబడిన జిల్లా అని అందరికీ తెలుసు. వరుస కరువులతో అలమటిస్తున్న పాలమూరు జిల్లాలోనే కాకుండా రాష్ట్రమంతా కురిసిన మంచి వర్షాల వల్ల ఈ సంవత్సరం మంచి పంటలే పండాయి, పండించారు, పండిస్తున్నారు. కేవలం పంటలు మంచిగా పండడంతోనే సరిపోదు. పండించిన పంటలకు సరసమైన ధరలు లభించినపుడే రైతు సంతోషంగా వుంటాడు. ఆ విషయంపై ప్రభుత్వం దృష్టి సారించవలసిన అవసరం వుంది. రైతు చైతన్య యాత్రల ద్వారా నిర్వహించిన కార్యక్రమాలు రైతులకు చాలా ఉపయోగకరంగా జరిగాయి. అదే విధంగా హార్టీ కల్చర్‌లో కూడా అటువంటి చైతన్య యాత్రను జరుపవలసిన అవసరం వుంది. పండ్ల తోటలు హార్టీ కల్చర్ ద్వారా జరిగితే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. ఆ పండ్లతోటలకు అధిక దిగుబడులు రావాలన్నా, మేలైన రకాల పండ్ల ఉత్పత్తులు జరగాలన్నా వారికి సరియైన సలహాలూ, సూచనలూ ఇచ్చే విధంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లయితే బాగుంటుంది.

ఇక సాగునీటి ప్రాజక్టులకు సంబంధించి, గత దశాబ్ద కాలంలో కుంటుపరచిన వ్యవసాయ రంగాన్ని రైతు బాంధవుడు, కలియుగ భగీరథుడు, మన ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో 26 భారీ ప్రాజక్టులు, 17 మధ్య తరహా ప్రాజక్టులు, 4 మెగా ప్రాజక్టులను చేపట్టడం జరిగింది. అంతే కాకుండా ఈ సంవత్సరం అత్యధికంగా రు.10,000 కోట్ల నిధులను కేటాయించడం కూడా చాలా హర్షదాయకమైన విషయం. మా వెనుకబడిన మహబూబ్‌నగర్ జిల్లాలోనే 4 ప్రాజక్టులను చేపట్టడం జరిగింది. గతంలో వున్న జూరాల ద్వారా కాని, ఆర్.డి.ఎస్. ద్వారా కాని ఇతర చిన్న చిన్న చెరువులు, కుంటలు ద్వారా కేవలం 2 లక్షల ఎకరాల లోపు ఆయకట్టుకు నీరు అందించగలిగేవారం.

అటువంటి జిల్లాలో నెట్టెంపాడు, బీమా, కల్వకుర్తి, కోయిల్‌సాగర్ – ఈ 4 ప్రాజక్టుల పనులను చేపట్టడం జరిగింది. ఈ 4 ప్రాజక్టుల ద్వారా దాదాపు 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే కార్యక్రమం చేపట్టినందుకు ముఖ్యమంత్రి గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇక్కడ నెట్టెంపాడు ప్రాజక్ట్ గురించి నిన్న నాగం జనార్ధన రెడ్డి గారు మాట్లాడారు. నెట్టెంపాడు ప్రాజక్ట్ పనులు ప్రారంభం కాకుండా అడ్డు తగులుతున్నారు. అక్కడ మాజీ శాసన సభ్యులు రైతులను రెచ్చగొట్టి, వారి

భూములకు రు.4 లక్షలు, రు.3 లక్షలు కావాలని అడగాల్సిందిగా వారిని ఉసిగొల్పుతున్నారు. మరి నేను అడుగుతున్నాను, కల్వకుర్తిలో ఆ విధంగానే వారి హయాంలో రేట్లు ఇప్పించారా ? ఏ మేరకు పనులను పూర్తి చేయగలుగుతామో ఆ విధంగా పూర్తి చేయాలి కాని ఈ విధంగా చేయడం సబబు కాదు. వెనుకబడిన మా మహబూబ్ నగర్ జిల్లాలో ఆ ప్రాజక్టులను పూర్తి చేసుకునేందుకు లేక లేక ఈ అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కలిగింది, దానిని ఏ విధంగా సద్వినియోగం చేసుకుని, ఈ ప్రాజక్టులను పూర్తి చేసుకోవాలనే జ్ఞానం లేకుండా ప్రాజక్ట్ పనులకు వారు అడ్డం పడుతున్నారు.

నిన్న రైతులందరినీ డిస్ట్రిక్ట్‌లో నెగోషియేషన్స్ కోసం పిలవడం జరిగింది. ఒక చోట పనులు జరుగుతుండగా, అక్కడకు వీరు వెళ్లి, కలెక్టర్ గారు వస్తున్నారని చెప్పి, రైతులకు మభ్యపెట్టే మాటలు చెప్పి, ప్రాజక్ట్ పనులు జరుగకుండా అడ్డుకున్నారు. వారికి ప్రాజక్టులను అడ్డుకోవలసిన అవసరం ఏమొచ్చిందని అడుగుతున్నాను. ఈ ప్రాజక్టులు కడితే వారి ఉనికిని కోల్పోతారనే ఉద్దేశ్యంతోనే వారు అడ్డుకుంటున్నారు. గత 2 ఏళ్ల నుంచీ అక్కడ కనపడని వారి పార్టీ నాయకులు ప్రాజక్ట్ పనులు మొదలు కాగానే మళ్లీ అక్కడకు రావడం ప్రారంభించారు. అక్కడ వుండే తోటి శాసన సభ్యులను, అక్కడ మీటింగ్ జరిగినపుడు కేవలం పర్సంటేజ్‌ల కోసమేనని మాట్లాడడం జరిగింది.

ఆయన తన గత చరిత్రను చూసుకోమనండి, వారి నాయకుడి గత చరిత్రను చూసుకోమనండి. ఇన్నాళ్లుగా అసలు ఎటువంటి వునికీ లేకుండా వున్న వారు, నెట్టెంపాడు దగ్గర కాంట్రాక్టర్లను బెదిరిస్తున్నారు. మరి వారు ప్రాజక్టులకు అడ్డం పడాలనుకుంటున్నారో, కావాలనుకుంటున్నారో తెలియదు. నెట్టెంపాడు ప్రాజక్ట్‌కు వాటర్ స్టోరేజ్ కోసం రిజర్వాయర్ ఏర్పాటు చేయడం జరిగింది. జనార్ధన రెడ్డి గారు మాట్లాడుతూ మాకు కల్వకుర్తిలో రిజర్వాయర్ పెట్టలేదు, రిజర్వాయర్ పెట్టాలని కోరుతున్నారు. మా దగ్గర రిజర్వాయర్ పెడితే, వారి పార్టీ నాయకులు రైతులతో చెబుతున్నారు, ' మీ చెరువులు నిండితే సరిపోతుంది, రిజర్వాయర్లు అవసరం లేదు, రిజర్వాయర్లు లేకపోయినా ఫరవాలేద 'ని కనీస సంస్కారం లేకుండా డబ్బుల కోసం రిజర్వాయర్లు ఏర్పాటు చేస్తున్నారని చెప్పడం జరుగుతోంది. జనార్ధన రెడ్డిగారు ఇక్కడేమో నెట్టెంపాడు, బీమా ప్రాజక్టులకు రిజర్వాయర్లు పెట్టారు, మా దగ్గర రిజర్వాయర్ లేదని చెబుతున్నారు.

ఇక విద్యుత్ విషయానికి వస్తే, ఈ సంవత్సరం మంచి వర్షాలు కురవడం వల్ల గత ఎన్నో ఏళ్లుగా ఎండిపోయిన బోర్లు అన్నీ రీఛార్జ్ అయ్యాయి, అందువల్ల డిమాండ్ బాగా పెరిగింది. వెనుకబడిన మా మహబూబ్ నగర్ జిల్లాలో బోర్ల మీద ఆధారపడి వ్యవసాయం చేసుకునే వారు ఎక్కువగా వుండడం వల్ల మా దగ్గర డిమాండ్ చాలా పెరిగింది. అయినప్పటికీ 7 గంటల పాటు నిరంతరాయంగా కరెంట్ ఇచ్చే ప్రయత్నం జరుగుతోంది. లో-ఓల్టేజ్ వున్న చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే ఇప్పించడం జరుగుతోంది. ఎన్నో ఏళ్ల నుంచి అక్కడున్న సమస్యలను ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి దాదాపు 6 సబ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నాము. గతంలో వారి ప్రభుత్వ హయాంలో ఎలక్షన్ల ముందు 3 సబ్ స్టేషన్లకు శంకుస్థాపనలు చేసారు. ఆదరాబాదరాగా శిలాఫలకాలపై వారి పేర్లు చూసుకోవాలనే కంగారుతో శంకుస్థాపనలు చేసారు కాని, ఒక్క దానికి కూడా ఫైనాన్షియల్ శాంక్షన్ లేదు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ 3 సబ్ స్టేషన్లే కాకుండా, ఇంకా అదనంగా మరో 3 సబ్ స్టేషన్లకు ప్రతిపాదనలను పంపించడం జరిగింది. నిన్న జనార్ధన రెడ్డి గారు మాట్లాడుతూ, ఇచ్చారంలో పంట ఎండిపోయింది, నేను అక్కడకు వెళ్లి చూసి వచ్చానని చెప్పారు. ఆ ప్రాంతంలో గత 12 సంవత్సరాల నుంచీ సబ్ స్టేషన్లు కావాలని కోరుతున్నారు. గతంలో వారికి పట్టలేదు కాని, ఇప్పుడు రైతులు గుర్తుకొచ్చారు. వారి నాయకుడు 15 నిమిషాల సేపు అక్కడి రైతులతో ఫోన్‌లో మాట్లాడారు. గతంలో కరెంట్ ఇవ్వమని రైతులు అడిగినా, వారు ఆత్మహత్యలు చేసుకున్నా రైతులు కనపడ లేదు. ఈ రోజు రాజకీయం చేయడానికి రైతులు

గుర్తుకొస్తున్నారు. రైతులకు మేము అండగా వుండి, అక్కడ కరెంట్ ఇచ్చే ఏర్పాట్లు చేసి, లో ఓల్టేజ్ సమస్యలను పరిష్కరిస్తున్నాము.
సా.6.20

గతంలో వీరున్నప్పుడు 6.8 మిలియన్ యూనిట్స్ ప్రతి రోజూ ఉండింది. దానిని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 7.8కి పెంచారు. ఈనాడు అక్కడున్న డిమాండ్‌ని బట్టి 9.9 ఇస్తున్నారు. గతంలో వీరు ఎప్పుడైనా అలా ఇచ్చారాఅనేది ఒక్కసారి లెక్కలు చూసుకోమనండి. అదే విధంగా రైతులకు సబ్‌స్టేషన్స్‌వారీగా కొందరికి 7 గంటలు కంటిన్యూగా ఇవ్వాలని రైతులు చెబుతున్నారు. కానీ కొందరు రైతులు అభ్యంతరం చెబుతున్నారు. నీరు ఉన్న వారు 7 గంటలు కంటిన్యూగా అడుగుతున్నారు. నీరు లేని రైతులు బోర్లలో మెటార్స్ కొట్టలేని వారు మూడు, నాలుగు గంటలు కావాలని కోరుతున్నారు. అక్కడున్న సబ్ స్టేషన్లవారీగా అధికారులను, రైతులను సమావేశపరచి వారికి ఏ విధంగా అనుకూలంగా ఉందో ఆ విధంగా తీసుకోమని ప్రభుత్వానికి కోరుతున్నాను. ఇందిరా క్రాంతి పథకం గురించి చెప్పాలి. ఈ పథకం ద్వారా మహిళా సంఘాలకు ఈ రోజు కోట్ల రూపాయలు పావలా వడ్డీ ద్వారా ఇవ్వడం జరుగుతోంది. గతంలో వారికి రుణాలు ఇచ్చారో లేదో తెలియదు, ఏ సంఘం వారిని బయట చూసినా, మేము సంవత్సరం నుండి డబ్బు కడుతున్నాము, మాకు లోన్ రాలేదనేవారే తప్ప లోన్ వచ్చిన వారిలో పావలా భాగం కూడా ఉండేవారు కాదు. ఈ రోజు ఇటువంటి సంఘాలకు కోట్లాది రూపాయలు లోన్ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అందుకుగాను ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ మహిళలందరికి, మండలవారీగా, ఒక్కో మండలానికి ఒక్కోటి చొప్పున కాటేజ్ ఇండస్ట్రీని, మహిళా ఉపాధికి చిన్న చిన్న ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను.

వైద్య విషయానికి వస్తే, అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యాధునిక రోగ నిర్ధారణ సదుపాయాలను క్రమంగా ఏర్పాటు చేసి నిరుపేద ప్రజలకు ఉచిత సేవలు అందచేయాలని ప్రభుత్వం సంకల్పించింది. అందుకుగాను చాలా సంతోషం. మొట్టమొదట ఏరియా ఆసుపత్రులలో ఉండవలసిన సదుపాయాలను మెరుగుపరచవలసిన అవసరం ఉంది. డాక్టర్లు సరిగ్గా ఉండడం లేదు. ఉన్న వారితోనే వైద్యం చేయడానికి సరైన సదుపాయాలు లేవు. వేకెన్సీ పోస్టులు భర్తీ చేసి ఆ ఏరియా ఆసుపత్రులలో సదుపాయాలు కల్పించాలనీ, ఎమర్జెన్సీ కేసులు వస్తే చాలా ఇబ్బందిగా ఉంది. నేనొక ఉదాహరణ చెప్పదలచాను. గద్వాలు నుండి కర్నూలుకి అంబులెన్స్‌లో వెళ్లాలంటే, డీజిల్ ఉండదు. పేషంట్స్ డీజిల్ పోయించుకుని వెళ్లే పరిస్థితి ఉంది. అక్కడికి వచ్చే వారంతా పేదవారుంటారు. వారు ఏ విధంగా ఖర్చు పెట్టాలి. కాబట్టి వారికి నిధులు ఇచ్చి ఈ బీద వారిని ఆదుకోవాలని కోరుతున్నాను. చిన్న చిన్న ఎమర్జెన్సీ మందులను వెంటనే తెప్పించవలసిందిగా కూడా కోరుతున్నాను. యాక్సిడెంట్స్ అయినప్పుడు ముఖ్యంగా ఉపయోగపడతాయి. మొన్ననే నేను రాత్రి 11 గంటలకు గద్వాల్ నుండి బయలు దేరి వస్తుండగా, ఒక 10 నిమిషాలు కూడా ప్రయాణం చేయలేదు. ఒక సైకిల్ మీద పోతున్న అతనిని లారీ ఢీకొని వెళ్లిపోయింది. ఆ మనిషి చనిపోయాడో, ఏమో నాకు తెలియలేదు. ఎందుకంటే నా వెనక సెక్యూరిటీ ఉండడం వల్ల వారే క్రిందకు దిగి వెంటనే కర్నూలు ఆసుపత్రికి అతనిని తరలించారు. అయితే అక్కడ ఎవరూ లేరు. యాంబులెన్స్ డ్రైవర్, డాక్టర్లు ఎవరూ లేరు. అటువంటి ఎమర్జెన్సీ సమయాల్లో చికిత్స చేయడానికి ఆసుపత్రులలో సరైన సదుపాయాలు కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

విద్య గురించి చెప్పదలచాను. అక్షరాస్యతలో మనం చాలా వెనకబడి ఉన్నామనే అభిప్రాయం ఉంది. అక్షరాస్యతా స్థాయిని 90 శాతానికి తీసుకుపోవాలనేది ప్రభుత్వ ధ్యేయం. 244 ప్రాథమిక ఉన్నత పాఠశాలలని ఉన్నత పాఠశాలలుగా మార్చాలని చెప్పారు. సర్వశిక్షాఅభియాన్ కార్యక్రమం క్రింద 366 కొత్త ప్రాథమిక ఉన్నత పాఠశాలలను ప్రారంభించాలన్నారు. చాలా సంతోషం. ఆ పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రస్తుతం భవనాలను నిర్మించవలసి ఉంది. కనీస

అవసరాలు కల్పించవలసిన అవసరం ఉంది. చాలా చోట్ల ఉపాధ్యాయులు లేరు. ఒక్కో గ్రామంలో 300 మంది విద్యార్థులు ఉంటే ఇద్దరు టీచర్లు ఉన్నారు. అటువంటి పాఠశాలలు ఎన్నో ఉన్నాయి కాబట్టి, సరైన సదుపాయాలు ఉపాధ్యాయులను నియమించగలిగితే నా అభిప్రాయం ప్రకారంగా ప్రభుత్వ ధ్యేయం నెరవేరుతుంది. ఉన్నత విద్యా విషయానికి వస్తే ప్రతీ మండల హెడ్ క్వార్టర్స్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాలను స్థాపించవలసిన అవసరం ఉంది. బీద పిల్లలకు ప్రైవేట్ కాలేజీలో ఫీజు చెల్లించే స్తోమత లేదు. ప్రతీ నియోజకవర్గంలో హెడ్ క్వార్టర్స్‌లో ప్రభుత్వం మహిళా జూనియర్ కాలేజ్‌ని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఈనాడు పదవ తరగతి ఉత్తీర్ణులైన బాలికలు ఇతర ఊళ్లకు వెళ్లి చదువుకోవడానికి ఇబ్బంది అవుతుంది. వారి ఆర్థిక స్థితి కూడా లేదు. ఆ విధంగా ఉంది కాబట్టి తప్పక మహిళా జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలనీ, ముఖ్యంగా డివిజన్‌కి ఒక్కటయినా చేయాలని కోరుతున్నాను. డివిజన్‌లో ఒక్కో ఐటిఐ కాలేజ్ కూడా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. టెక్నికల్ కోర్సుల ఆవశ్యకత ఎంతైనా ఉంది. ప్రతీ డివిజన్‌లో ఒక ఐటిఐ కాలేజ్ ఏర్పాటు చేయడానికి చర్యలు గైకొనాలని కోరుతున్నాను.

జాతీయ గ్రామీణ ఉపాధి పథకం గొప్ప పథకం, ముఖ్యంగా మాలాంటి మహబూబ్‌నగర్ జిల్లాలో వలస పోయేటటువంటి మా పాలమూరులో చాలా మంది కూలీలకి ఇది ఉపాధి కల్పించినట్లుంది. వారి జీవితాలలో వెలుగు నింపే పథకం. మహబూబ్‌నగర్ జిల్లాలో గతంలో సంవత్సరానికి దాదాపు 14 లక్షల మంది వలస పోయేవారు. ఈ సంవత్సరం వర్ష పడడం వల్ల వలస పోయేవారి సంఖ్య తగ్గింది. జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా వలస సంఖ్య పూర్తిగా నివారించబడతాము. ఇటువంటి గొప్ప పథకం, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలిపి నిర్వహించడం వల్ల ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

ఇక రేషన్ కార్డుల విషయానికివస్తే, గతంలో ఇచ్చినవి వాస్తవంగా పేదవారికి ఇవ్వలేదు. అప్పుడు పార్టీలో ఉన్న కార్యకర్తలు డబ్బులు తీసుకుని చేశారు. అటువంటి వారికే అందాయి. ఈనాడు ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వడం వల్ల ప్రతి ఒక్క పేదవారు లబ్ధి పొందుతున్నారు. మున్సిపాలిటీలలో ఇచ్చారు. గ్రామాలలో మొదలు పెట్టారు. ఇది చాలా గొప్ప కార్యక్రమం. అందుకుగాను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

ఇక ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలు. ఇందిరమ్మ పేరుతోనే ప్రజలకు పెద్ద నమ్మకం ఏర్పడింది. కూడు, గూడు లేకుండా ఏళ్ల తరబడి తపించిన వారికి ఈ ఆదర్శ గ్రామాల పేరుతో వారందరికి గూడు దొరికింది. ఆ గ్రామాల్లో త్రాగునీటి వసతులు లేవు. మురికి కాలువలు ఉండేవి. ఇళ్ల ముందు నుండే మురికి కాలువ పారేది, ఈగలు, దోమలకు వారు గురయ్యేవారు. ఇప్పుడు ఈ సమస్యలు వారికి ఇందిరమ్మ గ్రామాల ద్వారా తొలగిపోతాయి.

ఇక ఫించను విషయానికి వస్తే, గతంలో బాగా ఉన్న వారికే ఇచ్చేవారు. ఆ ఊళ్లో ఆమెకు ఇచ్చారని అడిగితే, ముసలావిడను నేనా అని ఆమె అన్నప్పుడు అడిగిన వారికే సిగ్గనిపించేది. ఈనాడు అర్హత కలిగిన వారికి 65 సంవత్సరాలు దాటిన వారికి వికలాంగులకు, వితంతువులకు ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతోంది. ఇది ఒక గొప్ప కార్యక్రమం.

ఇక 610 ఉత్తర్వుకి సంబంధించి ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా అది అమలు చేయడానికి రంగం సిద్ధమయింది. టైమ్ బౌండ్ పెట్టి అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

పట్టణాల్లో మున్సిపాలిటీలలో రోడ్ల పరిస్థితి చాలా అధ్వాన్న పరిస్థితిగా ఉంది. ప్రాజెక్టులకు నిధులను పెద్ద ఎత్తున ఖర్చు పెడుతున్నాము. రోడ్లకు కూడా కొంత పెట్టవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా మా మున్సిపాలిటీలో చాలా రోడ్లు అధ్వాన్నంగా

ఉన్నాయి. నగర బాట సంధర్భంగా ముఖ్యమంత్రిగారు గద్వాల్‌కు రావడం జరిగింది. చాలా ఘోరంగా రోడ్ల పరిస్థితి ఉంది. మున్సిపాలిటీ నిర్వహించుకోలేకపోతే ఆ రోడ్లను ఆర్ అండ్ బి.,కి అప్పచెప్పాలని, వాటికి కొంత డబ్బు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

దేశం మొత్తంలో ఫ్యాబ్ సిటి కోసం ఎంతో మంది ముఖ్యమంత్రులు ప్రయత్నించినప్పటికీ, మన ముఖ్యమంత్రిగారు ఆ విషయంలో విజయవంతం అయినందుకుగాను వారికి సభాముఖంగా అభినందనలు తెలియచేస్తున్నాను. దాని ద్వారా ఎంతో మందికి ఈనాడు ఉపాధి కలుగుతున్నందుకు చాలా సంతోషం కలుగుతోంది.

సా.6.30

రాజీవ్ యువశక్తి పథకంలో లోన్స్ ఇస్తున్నా, బ్యాంకులు సహకరించడం లేదు. చర్చలు జరిపి లోన్స్ సక్రమంగా ఇచ్చేట్లు చేయాలి. వర్షాలు రాకున్నా, కరువు వచ్చినా, ఏ పరిస్థితులనైనా తట్టుకొని ప్రజల వెంట ఉండి ముందుకు నడిపించి వారి కనీస మౌలిక అవసరాలైన కూడు, గుడ్డ, భూమి, నీరు, విద్యా వైద్యం కి లోటులేకుండా రూపొందించగల్గడమే ఈ ప్రభుత్వ విజయమని తెలియజేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(గౌ.సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

శ్రీ జె.కృష్ణారావు (కొల్లాపూర్) :- అధ్యక్షా, 2006-07వ సంవత్సరానికి రైతు బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు, తరతరాలుగా సమస్యలతో సతమతమౌతున్న రైతాంగాన్ని ఆదుకోడానికి బడ్జెటును ప్రవేశపెట్టినందుకు ఆర్థిక శాఖ మంత్రిగార్ని ముఖ్యమంత్రి గార్ని అభినందిస్తున్నాను. ఒకవైపున పెద్దఎత్తున ఈ సాగునీటి ప్రాజెక్టులు చేపట్టి, జలయజ్ఞం ద్వారా కార్యక్రమాలు చేస్తుంటే, కొందరికి వాస్తవాలు కనిపించడం లేదు. గత శాసనసభలో జల యజ్ఞం అన్నారు కానీ ప్రాజెక్టులు కట్టలేదు. మేము చదువుకొంటున్నప్పుడు యజ్ఞం, యాగం అంటే ఒక బృహత్తరమైన కార్యక్రమం చేపడితే దాన్ని యజ్ఞం గా అనేవారు. భగీరథుడు ఆకాశ గంగను తెచ్చాడని అంటారు. బృహత్తర కార్యక్రమం చేస్తే యజ్ఞం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇంకుడు గుంటలు ఇతరత్రా పనులను యజ్ఞం అన్నారు. నిజమైన జలయజ్ఞం ఈ బడ్జెటులో సొమ్ముని కేటాయించడం ద్వారా స్పష్టమైంది. గత పది సంవత్సరాల్లో సంవత్సరానికి మూడు నాలుగు వందల కోట్లు కూడా ఖర్చు చేయని ప్రభుత్వం ఉండేది. ఈ ప్రభుత్వం గత రెండు సంవతసరాల్లోనే దాదాపు 9వేల కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది. ఈ బడ్జెటులో మరో పదివేల కోట్ల రూపాయలు కేటాయించినందుకు పాలమూరు జిల్లా రైతాంగం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలకు పైబడింది. కానీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. రైతాంగం కలలు సాకారం చేసే పరిస్థితి వచ్చింది. మిత్రులు కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అన్న ప్రభుత్వ నినాదంపై స్పందించారు. ఏ ఇంట్లో సౌభాగ్యం ఉందని అడిగారు. వారు తెలుగుకి తన పాండిత్యాన్ని జోడించి చెప్పారు. గత ఎన్నికల్లో వాజపేయ్ గారు మొదలుకొని కిషన్‌రెడ్డి గారి దాకా, మొత్తం బి.జె.పి. నాయకులు భారతదేశం వెలిగి పోతోందని ఊకదంపుడు ప్రచారం చేశారు. ఏమీ చేయకుండా కేవలం హై వే రోడ్లను వేసే భారత దేశం వెలిగిపోతోందని అంటే మరి భారతదేశంలో ఏ ప్రభుత్వం, ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా, ఒక బృహత్తర కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేంది. రైతులను ఆదుకోడానికి రూ. పదివేల కోట్లు కేటాయించడం జరిగింది. వచ్చే మూడు, నాలుగు సంవత్సరాల్లో మరో 40వేల కోట్లు ఖర్చు చేస్తే దాదాపు 65లక్షల ఎకరాలకు నీరు అందిస్తే, రైతాంగ కుటుంబాలలో సౌభాగ్యం కనిపించూ. ఇందిరమ్మ కార్యక్రమాల ద్వారా ప్రధానంగా పాలమూరు వంటి జిల్లాలోని ప్రతి ఇంటిలో, ఇల్లులేని పేదవారు, గుడిసెలు ఉన్న వారికి ఊహించిన దాని కంటే ఎక్కువ ఇళ్లను ఇచ్చే కార్యక్రమాన్ని పార్టీలకు అతీతంగా చేసినప్పుడు, రేషన్ కార్డుల ఇచ్చే కార్యక్రమం చేసినప్పుడు, ఆలన పాలన లేని ముసలి వారికి పెన్షన్ ఇచ్చినప్పుడు వారి ఇళ్లలో సౌభాగ్యం రాదా అని అడుగుతున్నాను. కేవలం రాజకీయం కోసం తప్పుడు ప్రచారంచేసే కార్యక్రమాన్ని ప్రతిపక్షాలు చేస్తున్నాయి. నిన్న మాట్లాడిన ప్రధాన ప్రతిపక్ష శాసనసభ్యులు తమ రెండు గంటల

ఉపన్యాసంలో రాష్ట్రం తగులబడిపోతోందని , పాలమూరు కి అన్యాయం జరిగిందని, ప్రాజెక్టులు కుదిస్తున్నారని అన్నారు. వాస్తవాలను వక్రీకరించే కార్యక్రమం చేయడం జరిగింది. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి గా ఉన్న చంద్రబాబునాయుడు గారు పాలమూరు జిల్లాను దత్తత తీసుకొన్నారు. మా జిల్లాలో ఇతర స్కీమ్స్ వద్దని సంవత్సరానికి వంద కోట్లు ఖర్చు చేసి ప్రాజెక్టులు కట్టి పాలమూరు జిల్లాను ఆదుకోవాలని అంటే 5 సంవత్సరాల్లో 5 కోట్లు కూడా ఖర్చు చేసిన పాపాన పోలేదు. ఈ ప్రభుత్వం 6వేల కోట్ల రూపాయలు కేటాయించి, 9 లక్షల ఎకరాలకు నీరు ఇస్తే ఈజిల్లాకి అన్యాయం జరుగుతోందా. రాష్ట్రంలో 50వేల కోట్లు ఖర్చు చేసి 65 లక్షల ఎకరాలకు నీరు ఇస్తున్నందుకు రాష్ట్రం తగులబడుతోందా అని అడుగుతున్నాను. వాస్తవాలు తెలుసుకోకుండా రాజకీయం కోసం తప్పుడు ప్రచారం చేసి ఈ ప్రాజెక్టుల సామర్థ్యాన్ని కుదిస్తున్నారు. రాష్ట్రం మొత్తం మీద 40 ప్రాజెక్టులకు సంబంధించిన సమాచారం వారి వద్ద ఉందని, ప్రాజెక్టుల్లో ఎక్కువ అవినీతి కోసం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. వాస్తవాలు చూస్తే పాలమూరు జల్లాకి సంబంధించి కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ గురించి మాట్లాడారు. ఈ ప్రాజెక్టుని ఎ.ఎమ్.ఆర్. ప్రాజెక్టు చేపట్టిన పద్ధతిలో చేపడతామని చెప్పడం జరిగింది. నిన్న వారు మాట్లాడుతూ, రూ.370కోట్లు ఉన్న ఫస్ట్ లిఫ్ట్ ని రాత్రికి రాత్రే రూ.470 కోట్లకు పెంచామని అన్నారు. గతంలో వారి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వారి అంచనా ప్రకారం వంద మేగావాట్ల సామర్థ్యంతో వారు చేస్తే దానికి 300 కోట్లు అవుతుందని చెప్పారు. కల్వకుర్తి లిఫ్ట్ మొదట 50వేలు ఎకరాలకు ప్రపోజ్ చేశారు. 1995–1999 ఎన్నికల ముందు 50 లక్షల ఎకరాలకు రూ.270 కోట్లతో వారు ఫౌండేషన్ స్టోన్ వేశారు. ఆ 50 వేల ఎకరాలకు వారు ఇచ్చిన అంచనా ప్రకారం, మొదటి జి.ఓ.నెం.692 తేదీ 3.7.1999లో రూ.233.72లక్షల అంచనా వేశారు. ఇదే 50వేల ఎకరాలకు 2000–01వ సంవత్సరంలో రూ.380 కోట్లతో జి.ఓ. జారీ చేశారు. ఒక సంవత్సర కాలంలో 50 వేల ఎకరాలకు ఈ ఎస్.ఎస్. ఆర్. రేట్లు మారడం వల్ల రూ.120కోట్లు పెంచడం జరిగింది. ఫస్ట్ లిఫ్ట్‌కి సంబంధించి వంద మేగా వాట్లకు వారి అంచనా ప్రకారం రూ.370 కోట్లు అయితే, ఈ రోజు 150 మేగావాట్లకు పెంచి రెండు లక్షల 50 వేల ఎకరాలకు బదులుగా నాలుగు వేల క్యూసెక్కులతోబాటు 4లక్షల80వేల ఎకరాలు పారే ఉద్ధేశ్యంతో 150 మేగావాట్లు ఆ లెక్కల ప్రకారం రూ. 490 కోట్లు అవుతోంది. దీనిని ట్యాక్స్‌తో కలుపుకొంటే రూ.37 కోట్లు, కేవలం ట్యాక్స్ మాత్రమే అవుతోంది. గవర్నమెంట్‌కి పే చేయాల్సిన ట్యాక్స్‌లు ఇవి కలుపుకొని రూ.520 కోట్లు అవుతోంది. ఒకసారి కంపేర్ చేస్తే, ఎ.ఎమ్.ఆర్. ప్రాజెక్టు 1998–99వ సంవత్సరం అంచనాల ప్రకారం, 72 మేగావాట్లు 2400 క్యూసెక్కులకు రూ. 270 కోట్ల ప్రకారం ఆ రోజు అలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు నిర్మాణం చేయడం జరిగింది.

సా.6.40

దానితో కంపేర్ చేసుకుంటే 2004 క్యూసెక్కులకు 270 కోట్ల రూపాయలు అయినప్పుడు ఈ రోజు 4 వేల క్యూ సెక్కులకు అంచనా వేసినపుడు ఈ ట్యాక్సిస్ కలుపు కుంటే 520 కోట్ల రూపాయలు అవుతుంది. ఈ వ్యవధి పిరియడ్‌లో 1998-99 కి ఇప్పటికి 5 సంవత్సరాలు వ్యవధి బేధం వున్నది. ఈ 5 సంవత్సరాలలో ఎస్ఎస్ఆర్ రేట్సు ఎంత పెరుగుతాయి. ఈ యొక్క ప్రాజెక్టు గురించి మా జిల్లాకు చెందిన శాసన సభ్యులు బహిరంగ సవాలు విసిరితే, సవాళ్ల ప్రతి సవాళ్ల పిలిస్తే పత్రికలకు మాత్రమే పరిమితమై ఉంటాయి. వీరు విసిరిన సవాళ్లను స్వీకరించి మా జిల్లా శాసన సభ్యులు అందరు కలసి ఇదే అసెంబ్లీలోని కమిటి హాలులో జర్నలిస్టులను మోడరేట్‌గా పెట్టుకొని మూడు గంటలు చర్చించడం జరిగింది. ఈ చర్చలో ప్రధానంగా నేను ఒకటి చెప్పాను మీరు ఇంత మాట్లాడుతున్నారు కదా, మీరు ఈ ప్రాజెక్టు ద్వారా నీళ్లు రావు, నీళ్లు బయటకు రావు, అచ్చంపేట, కల్వకుర్తి నియోజవర్గాలకు నీళ్లు రావు అనే పద్దతిలో ఆరోపణలు చేశారు. ఈ యొక్క చర్చలో ఆ పార్టీకి సంబంధించిన ఇంజనీరు మారుతీగారు అక్కడ ఉన్నారు. స్పష్టంగా అడగడం జరిగింది. ఈ ఇపిసి విధానం పిలవవలసిన పరిస్థితి ఎందుకు వచ్చింది. మీరు గత 10, 15 సంవత్సరాలలో కనీసం ప్రపంచ బ్యాంకు నుంచి 50 వేల కోట్ల రూపాయలు అప్పులు తీసుకొని వచ్చినా కూడా కనీసం సర్వే చేసి ఎస్టిమేట్ వేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఈ యొక్క ఇపిసి ద్వారా 520 కోట్ల రూపాయలకు టెండరు పిలిస్తే 30 కోట్ల రూపాయలు ప్రభుత్వ ఎస్టిమేట్ కంటే తక్కువ కోట్ చేసి ఆయొక్క కాంట్రాక్టు తీసుకోవడం జరిగింది. ఇపిసి టెండర్ డాక్యుమెంటు పిల్చినదానికి టెండర్ సబ్‌మిట్ చేసినప్పుడు వీళ్లే డిజైన్ చేశారు, సి.ఇ.

గారు ఒప్పుకున్నారు. 4వేల క్యూసెక్కులు నీరు పంపింగ్ చేయాలి 95 మీటర్ల లిఫ్టు డిజైన్ చేసుకోమని ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ఇచ్చిన డిజైన్‌లో 870 మీటర్లు మెజర్‌మెంటు వుంటే 250 మీటర్లకు మెజర్‌మెంటు తగ్గించి వెలాసిటి పెంచి ఆయొక్క టెండర్ కోడ్ చేయడం జరిగింది. చేశారు టన్నులు గురించి పూర్తిగా చర్చ జరిగింది. ఒకవైపు ఏమో ఎఎంఆర్ ప్రాజెక్టు గురించి మాట్లాడడం జరిగింది. ఎఎంఆర్ ప్రాజెక్టులో 3200 క్యూసెక్కులు పంపింగ్ చేయడం కొరకు 1000 చదరపు మీటర్లు సజ్జపూల్ వున్నది. గవర్నమెంటు విధించిన టెండర్ డాక్యుమెంటులో 4 వేల క్యూసెక్కులకు 4 వేల చదరపు మీటర్లు చూపించారు. It is only a benchmark for reference purpose. ఎంత ఉండాలో మీరు చెప్పండి అంటే ఎంతైనా ఉండవచ్చు అని వారు అన్నారు, వీరు అన్నారు. ఈ డయామీటరుకు సంబంధించి కూడా 2 1/2మీటర్సుకు కాంట్రాక్టర్ కోడ్ చేశారు, 3 మీటర్లు టెండరు డాక్యుమెంటులో వున్నది. బిహెచ్ఇఎల్ మోటార్సు కావాలని మేము ప్రభుత్వం మీద ఒత్తిడి తేవడం జరిగింది. ఆ ప్రకారంగా బిహెచ్ఇఎల్ వాళ్లు ఇచ్చింది 2 మీటర్సు డయామీటర్ ద్వారా ఒక మోటరు ద్వారా 800 క్యూసెక్కులు చొప్పున 5 మోటర్లకు 4 వేల క్యూసెక్కులు డిస్‌చార్జ్ అయ్యేలా స్పష్టంగా వాళ్లు ఇవ్వడం జరిగింది. ఉన్న వాస్తవాలు ఈ విధంగా వుంటే కేవలం తప్పుడు ప్రచారం చేసి, ఆరోపణలు చేసి, పక్కదారి పట్టించే కార్యక్రమం చేస్తున్నారు తప్ప మరొకటి లేదు. రెండవ లిఫ్టు గురించి కూడా మోటార్లు మార్చారు అన్నారు. టెక్నికల్‌గా ఈ యొక్క కల్వకుర్తి లిఫ్టు కాని మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టులు మొత్తానికి వర్టికల్ ప్రానిస్సు టర్బైన్సు మోటార్సు కావాలనే ఉద్దేశ్యంతోటి ఆ మోటార్సు కావాలని డిమాండ్ చేయడం జరిగింది. ఆ ప్రకారం మా జిల్లాకు సంబంధించి అవే మోటర్సు పెట్టడం జరిగింది. ఎవరైనా టెండర్సు పిల్చినప్పుడు ఏ టైపు మోటారు కావాలనో అడుగుతారు తప్ప నీవు ఫలానా కంపెనీ మోటార్సు పెట్టి వేయమని టెండర్సు పిలుస్తారా? వారు కూడా 10 సంవత్సరాలు మంత్రిగా ఉన్నారు. ఈ విధంగా ఇది చెప్పవలసిన అవసరం వున్నది. ఎందుకంటే జిల్లా రైతాంగానికి మొత్తాన్ని తప్పుదోవ పట్టించే పద్దతిలో మాట్లాడే కార్యక్రమం చేస్తున్నారు. గతంలో మీరు 15 సంవత్సరాలలో చేయలేని కార్యక్రమాన్ని 5 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చే కార్యక్రమం చేస్తావుంటే నీళ్లు రావని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ రోజు వారు మాట్లాడే విధానం ఈ రాష్ట్రంలో కట్టిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాని శ్రీశైలం ప్రాజెక్టు కాని , పవర్ హౌసెస్‌లో పెట్టిన మోటార్సు, ఇవి అన్ని నాగం జనార్దనరెడ్డిగారు డిజైన్ చేస్తేనే పెట్టినట్లు వారు లేకపోత ఈ రాష్ట్రంలో ప్రాజెక్టులు అంటే తెలియని విధంగా వారికి ఒక్కరికే తెలుసు అని పద్దతిల్లో మాట్లాడడం జరిగింది. మూడు గంటల సమావేశంలో వాస్తవాలు అన్ని బయటకు వచ్చాయి. వాళ్లు మధ్యలోనే లేచిపోయే కార్యక్రమాలు చేశారు. వాళ్లు చెప్పిన ప్రకారంగా డయామీటరు మెజర్‌మెంట్ తగ్గిస్తే ఈయొక్క రికరింగ్ పవర్ చార్జీస్ పెరిగేటటువంటి పరిస్థితి వున్నది. మొన్న వారు మాట్లాడుతూ మేము ప్రాజెక్టులు అడ్డుకోలేదు ప్రాజెక్టులు చేయాలి అంటే మాపైకి దండ యాత్రలు చేసి రాళ్లు పైకి విసరే కార్యక్రమం చేయమని ఒక ఆరోపణ చేయడం జరిగింది. ఆరోజు జొన్నలపగ దగ్గర సెకండ్ లిఫ్టు ఫౌండేషన్ కార్యక్రమం చేసినప్పుడు ఇరిగేషన్ మంత్రి లక్ష్మయ్యగారిని పిల్చినప్పుడు అక్కడికి వారిని కూడా ఆహ్వానించడం జరిగింది. ఆ మీటింగ్‌కు వచ్చినప్పుడు మీ పేరు పెట్టడం జరిగిందని అక్కడ ఉన్నటువంటి ఇంజనీర్సు స్పష్టంగా చెప్పడం జరిగింది. మీరు ఇక్కడే ఉండండి ఇక్కడ కొబ్బరికాయకొట్టి వేసి కార్యక్రమం చేసి పోవాలంటే ఇక్కడ నాకేమి పని వుంది ఆ మీటింగ్ దగ్గరకు పోతాను అని చెప్పి పబ్లిక్ మీటింగ్ దగ్గరకు పోయారు. ఈ యొక్క ఫౌండేషన్ కార్యక్రమానికి పబ్లిక్ మీటింగ్ కార్యక్రమానికి సుమారు కిలోమీటరు దూరం వున్నది. అది పార్టీ పరంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం . అక్కడకి వెళ్లి అక్కడ రభస చేసి రొచ్చుచేసి ఏదో రకంగా ఈ ప్రాజెక్టు అడ్డుకుంటామని వారుస్టేట్‌మెంట్ కూడా ఇచ్చారు. పాలమూరు జిల్లాకు మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని రానివ్వమని చెప్పి, ప్రాజెక్టులను అడ్డుకోవడానికి పేపర్ ప్రకటన ఇవ్వడం జరిగింది. ఒకసారి వాస్తవాలు తెలుసుకొనే అవసరం వున్నది. ఈ యొక్క ప్రాజెక్టుకు సంబంధించి గత ప్రభుత్వం 2 లక్షల 50 వేల ఎకరాలకు నీరు ఇస్తే ఈ ప్రభుత్వం 5 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చే కార్యక్రమానికి ముఖ్యమంత్రిగారికి జిల్లాకు చెందిన శాసన సభ్యులు అందరం కూడా విజ్ఞప్తి చేయడం జరిగింది. 4వ లిఫ్టులు చేపట్టడం కొరకు సర్వేచేసి తద్వారా 6 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడానికి ముఖ్యమంత్రిగారు సానుకూలంగా స్పందించారు. ఆ యొక్క సర్వే కార్యక్రమం కూడా జరుగుతావున్నది. ఆరోజు ఈ యొక్క చర్చలో భాగంగా ఇన్ని ఆరోపణలు చేశారు,ఇన్ని సవాళ్లు చేశారు ఆ రోజు మేము స్పష్టంగా చెప్పడం జరిగింది. మీరు మీ ఆరోపణపై కట్టుబడి నిలబడ్డట్లైతే ఈ యొక్క ప్రాజెక్టు ద్వారా ఒక్క క్యూసెక్కు నీరు తక్కువ

వచ్చినా అదే విధంగా 2 సంవత్సరాల లోపల మొదటి పంపు పూర్తి అయి ఈ యొక్క సాగు నీరు సప్లయి చేయకున్నా కూడా మా పదవులకు రాజీనామా చేస్తామని ఆ రోజు లెటరు కూడా ఇవ్వడం జరిగింది.
సా.6.50

అధ్యక్షా, వారు ఆరోపణలుచేస్తూ ఈ పనులు సబ్‌కాంట్రాక్టర్లు చేస్తున్నారు, సబ్‌కాంట్రాక్ట్‌కు ఇచ్చుకుంటూ పర్సంటేజ్‌లు తీసుకుంటున్నారని ఆరోపణలు చేశారు. ప్రాజెక్ట్‌లలో సబ్‌కాంట్రాక్ట్ చేస్తున్నది ఎవరు? నాగం జనార్దనరెడ్డిగారి సొంత కుమారుడు, తమ్ముడు. ఇదే మధుకాన్ కంపెనీద్వారా వారు సబ్‌కాంట్రాక్ట్ చేస్తున్నారు. వారే చేస్తున్నారు. కోట్ల రూపాయల పనులుచేసే కార్యక్రమం చేస్తున్నారు. అవినీతి ఆరోపణలగురించి మాట్లాడితే, ఒక్కసారి గత చరిత్ర చూస్తే మంచినీటి ప్రాజెక్ట్‌లలో, రామంపాడు మంచినీటి ప్రాజెక్ట్‌లో, రూ.62 కోట్ల ప్రాజెక్ట్ కేవలం అతని నియోజకవర్గానికి నీరు తీసుకువెళుతూ దానికి 5% ఎక్సెస్ ఇచ్చి వారి కుటుంబ సభ్యులద్వారా పనులుచేసే కార్యక్రమం చేశారు. అధ్యక్షా, వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారితోపాటు, మంత్రులతోపాటు శాసనసభ్యులందరిపైన ఆరోపణలుచేస్తూ ఆవిధమైన అవినీతి కార్యక్రమాలకు పాల్పడితే చైనా ప్రభుత్వంలో అయితే షూట్‌చేసేవారని అన్నారు. అదే వాస్తవం అయితే గతంలో వారు మంత్రిగా ఉన్నప్పుడు వారి సొంత నియోజకవర్గంలోని మరికెల్ గ్రామంలో ఒక్క ఇంచ్ కూడా రోడ్డు వేయకుండా 10 లారీల బియ్యాన్ని అమ్ముకునే కార్యక్రమం చేశారు. బియ్యంపల్లి మండలంలో……………….. (అంతరాయం)

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు): అధ్యక్షా, సభలో ఇంతకుముందు ఎన్నోసార్లు చెప్పారు. వారు చెప్పే గౌరవసభ్యులు సభలో లేరు. వారు చాలా చెప్పారు, ఆరోపణలు చేస్తున్నారు. మీకేదైనా నోటీసు ఇచ్చారా? నోటీసు ఇచ్చి ఆరోపణలు చేస్తున్నారా? చెప్పండి. నాగం జనార్దనరెడ్డిగారు మాట్లాడుతూ ఏమి చెప్పారు? ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లలో అవినీతి జరుగుతోందంటూ దానికి సంబంధించి ఆయనవద్ద ఉన్న సమాచారం ముఖ్యమంత్రిగారికి పంపించారు. ప్రభుత్వం వారివద్ద ఉన్నది. అధికారం వారివద్ద ఉన్నది. వారు చెప్పిన దానిపై వెరిఫై చేయవచ్చు. ఇంత చర్చ అనవసరం. వారు, మేము మాట్లాడే బదులు ఫైల్స్ మీవద్ద పెడితే సభాసమయం వేస్ట్‌కాకుండా అందరం ఆ ఫైల్స్ చూసి నిజమా, కాదా అనేది తేల్చుకోవచ్చు. మీరు ఆవిధంగా ప్రభుత్వాన్ని డైరెక్ట్ చేయండి.

మిస్టర్ స్పీకర్: నిన్న చాలాసేపు డిబేట్ అయినది. కాబట్టి ఆ డిబేట్‌పైన he is only giving his version.

శ్రీ జె. కృష్ణారావు: అధ్యక్షా, వారు రొంప చేశారు కాబట్టి నేను మాట్లాడుతున్నాను. నిన్న వారు మాట్లాడుతూ ప్రుడెన్షియల్ బ్యాంక్‌గురించి మాట్లాడారు. ఎటువంటి తప్పు చేయలేదు. మేము సొంత ఆస్థిపెట్టి అప్పు తీసుకుంటేనే దానిని తప్పుగా భావించి ఆరోపణలు చేస్తున్నారు. అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లుగా ప్రభుత్వ ధనాన్ని దానం చేశారు. కారుకొండలో టాయిలెట్స్‌కు 7.446 క్వింటాళ్ళు ఇస్తారా?

MR. SPEAKER: Come to the subject and conclude.

శ్రీ జె. కృష్ణారావు: అధ్యక్షా, నిన్న వారు మాట్లాడుతూ చైనాలో అయితే ఉరితీస్తారని అన్నారు కదా? అటువంటి చట్టాలు మనవద్ద కూడా రావలసిన అవసరం ఉన్నది. అదే వాస్తవం అయితే గత 9 సంవత్సరాలలో మీ పాలన వలే మేము కూడా చేస్తే అసలు ప్రతిపక్షం ఉండేదా? మీకు మాట్లాడే అవకాశం వచ్చేదా? భూముల కుంభకోణంలో ………….. (అంతరాయం)

MR. SPEAKER: Please conclude.
రా. 7.00

SRI J. KRISHNARAO: I am just concluding. గౌరవ ముఖ్యమంత్రిగారికి నేను సవినయంగా మనవిచేసేదేమంటే ఏ పనిచేయాలన్నా ధైర్యసాహసాలు ఉండాలి. గత 59 సంవత్సరాలలో జరగని కార్యక్రమాలు ఈ ప్రభుత్వంద్వారా, ముఖ్యమంత్రిగారిద్వారా చేపట్టబడుతూండటంవలన రాష్ట్రం నిజంగా పచ్చదనంలో కలకలలాడుతోంది. పచ్చదనం అంటే పసుపుపచ్చ కాదు, ఆకుపచ్చ. దీనితోపాటు ముఖ్యమంత్రిగారికి సవినయంగా మనవిచేసేదేమంటే జలయజ్ఞంతోపాటు మీరు అదే స్థాయిలో, అదే పట్టుదలతో వ్యవసాయరంగంతోపాటు విద్యారంగాన్ని కూడా సమూలంగా మార్చవలసిన అవసరం ఉన్నది. వాస్తవంగా మన 59 సంవత్సరాల సాతంత్ర్య చరిత్రలో గ్రామాలలో ఈ పరిస్థితి ఎందుకు ఉన్నది? ఇటువంటి నిర్ణయాలు తీసుకోని కారణంగానే ఈ పరిస్థితి ఉన్నది. సాగునీటి రైతులను ఆదుకోవటంతోపాటు విద్యారంగాన్ని కూడా ఆదుకోవాలి. ఈ రంగం చాలా ఇబ్బందులలో ఉన్నది. రాజీవ్ ఇంటర్‌నెట్‌ద్వారా గ్రామాలలో ఇంటర్‌నెట్ సౌకర్యం ఏర్పాటుచేస్తున్నాము. ప్రతి గ్రామంలో ఎలిమెంటరి స్కూల్, హైస్కూల్, ఇంటర్‌నెట్ కనెక్షన్ ఇచ్చి ప్రతి స్కూల్‌లో కంప్యూటర్ ఉండేవిధంగా చూడాలి. గ్రామాలలో వాస్తవంగా చదువుచెప్పే టీచర్స్ ఉండటంలేదు. వారి స్టాండర్డ్స్ చాలా తక్కువగా ఉంటున్నాయి. భవిష్యత్తులో అటువంటి పరిస్థితులను మార్చి మానవ వనరులను సద్వినియోగం చేసుకుంటూ పోటీ ప్రపంచంలో ప్రపంచ స్థాయికి అనుగుణంగా గ్రామస్థాయి విద్యార్థులను కార్పొరేట్ రంగానికి తగ్గట్టుగా తీర్చిదిద్దేవిధంగా పెద్దయెత్తున కార్యక్రమాలు తీసుకుని విద్యారంగాన్ని మార్చాలని కోరుతూ శెలవుతీసుకుంటున్నాను.

MR. SPEAKER: Now, winding up speech.

శ్రీ డి. నరేంద్రకుమార్: ఒక సబ్‌మిషన్ సర్. 5 గంటలకు సభ క్లోజ్ చేసుకుందామని అనుకున్నాము. అందరూ సహకరించారు. వైండింగ్ అప్ స్పీచ్ రేపు మార్నింగ్ పెట్టుకుందాము.

మిస్టర్ స్పీకర్: రేపు 304లు కూడా లిస్ట్ అయి ఉన్నాయి. 15 నిమిషాల్లో పూర్తిచేస్తే రేపు నేరుగా రిప్లై ఉంటుంది.

శ్రీ డి. నరేంద్రకుమార్: సభ్యుడు కూడా లేరు కాబట్టి మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాము.

శ్రీ కె. రోశయ్య: మార్నింగ్ తమ ఛాంబర్‌లో ఇన్‌ఫార్మల్‌గా మాట్లాడుకున్నప్పుడు అందరం ఒక అభిప్రాయానికి వచ్చాము. ఈరోజు డిస్కషన్ అయిపోతే రేపు రిప్లై చెప్పటానికి అనుకూలంగా ఉంటుంది. గౌరవసభ్యులు ప్రసంగించే ప్రసంగంలో నేను తెలుసుకుని జవాబు చెప్పవలసినవి విషయాలు కొన్ని ఉంటాయి. తెలుసుకునేందుకు సమయం కూడా ఉండాలి. గౌరవసభ్యులు రేపు మార్నింగ్ వైండింగ్ అప్ స్పీచ్ చేస్తే ఇమ్మీడియెట్‌గా లేచి వారి ప్రశ్నలకు ఏమి జవాబు చెప్పగలను? జవాబు చెప్పకపోతే నా ప్రశ్నలకు జవాబు చెప్పలేదని అంటారు. గౌరవసభ్యులు మాట్లాడుతూ 5 గంటలకే ముగుస్తుందని అనుకున్నామని అన్నారు. రఫ్‌గా ఎస్టిమేట్‌చేసి అన్నారు తప్ప 5 గంటలకే ముగియాలని అనలేదు. సాయంత్రం వరకు కూర్చుని ఈరోజు చర్చ ముగిద్దాము, రేపు సమాధానం చెప్పాలని అనుకున్నాము. దయచేసి ఒకవేళ మీరు అనుకున్నవారు లేకపోతే, మీరందరూ capable, ఈరోజు మాట్లాడండి. ఈరోజు డిస్కషన్ ముగిస్తే రేపు సమాధానం చెప్పవచ్చు.

శ్రీ డి. నరేంద్రకుమార్: అధ్యక్షా, ఇందాక చాలామంది సభ్యులు మాట్లాడారు. రోశయ్యగారికి ఈ సభలో 8 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన అనుభవం ఉంది. ఆయన సమర్థతగురించి ఎవరికీ అనుమానంలేదు. ఎప్పుడు, ఎవరు ఏవిధంగా ప్రశ్నలు అడిగినప్పటికీ సమాధానం చెప్పగలిగే సమర్థత వారికి ఉంది. మాట్లాడించదలచుకున్న గౌరవసభ్యులు సభలో లేరు కాబట్టి మార్నింగ్ 15 మినిట్స్ వారికి ఇస్తే బాగుంటుంది.

MR. SPEAKER: Considered your request. The House is adjourned to meet again at 8.30 A.M. tomorrow i.e., Wednesday, the 1st day of March, 2006.

(Then the House adjourned at 7.02 P.M. to meet again at 8.30 A.M. tomorrow i.e., Wednesday, the 1st day of March, 2006.)